ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్ కార్యకలాపాలు
ANDHRA PRADESH
LEGISLATIVE COUNCIL DEBATES

అధికార నివేదిక

# OFFICIAL REPORT

గురు వారం, ఫిబ్రవరి 28, 2008
నాలుగవ సమావేశము, సంపుటము 3 నంబరు 2
సర్వజిత్ నామ సంవత్సర మాఘ బ.7.

**THURSDAY, THE 28th FEBRUARY, 2008**

**FOURTH SESSION, VOLUME 3, NO.2**

**9 PHALGUN, 1929 SE**

* * * * *

శాసన పరిషత్తు సచివాలయము
పబ్లిక్ గార్డెన్స్,
హైదరాబాద్ – 500 004.

**LEGISLATURE SECRETARIAT,**
**PUBLIC GARDENS,**
**HYDERABAD - 500 004.**

## ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్తు
## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| ఛైర్మన్ | : | డా. ఎ. చక్రపాణి |
| డెప్యూటీ ఛైర్మన్ | : | శ్రీ మహ్మద్ జానీ |
| ఉపాధ్యక్షుల పేర్ల పట్టిక | : | శ్రీ వాసిరెడ్డి. వరద రామారావు |
| | | శ్రీ బి. కమలాకర రావు |
| | | డా. రాయపాటి శ్రీనివాస్ |
| | | డా. మసాల పద్మజ |
| కార్యదర్శి | : | శ్రీ కె. తుల్జానంద్ సింగ్ |
| ప్రత్యేక కార్యదర్శి | : | శ్రీ కె. గోపాల కృష్ణయ్య |
| అదనపు కార్యదర్శి | : | శ్రీ ఎస్. రాజ సదారామ్ |
| సంయుక్త కార్యదర్శులు | : | శ్రీ ఎన్ అంజయ్య |
| | | శ్రీ డి. శివరావు |
| ఉప కార్యదర్శులు | : | శ్రీ ఎం.వి.వి. సత్యానందం |
| | | శ్రీ పి. సీతారాములు |
| | | శ్రీ కె.ఎ. నరసింహరాజు |
| | | శ్రీ డి. నర్సింహులు |
| | | శ్రీ పి. సత్యనారాయణ |
| సహాయ కార్యదర్శులు | : | శ్రీ కె. సుభాష్ చంద్రబోస్ |
| | | శ్రీ డి. సత్యనారాయణ |
| | | శ్రీ ఎ. రాంరెడ్డి |
| | | శ్రీ టి. రాంచందర్ |
| | | శ్రీమతి వి. గిరిజాసుందరి |
| | | శ్రీ ఎస్. జయరాం |
| | | శ్రీ కె. సత్యనారాయణరావు |
| | | శ్రీ కె. జగన్నాధరావు |
| | | శ్రీ మహ్మద్ జహీరుద్దీన్ |
| | | శ్రీమతి ఎ. సాయి లక్ష్మి |
| | | శ్రీ ఎం. నాగూరామ్ |
| | | శ్రీమతి పి. సుబ్బమ్మ |
| | | శ్రీమతి ఎస్.ఎ. జ్యోతి |
| | | శ్రీ జి. వెంకట కృష్ణ |
| | | శ్రీ పి. బాలకృష్ణమాచార్యులు |
| మార్షల్ | : | శ్రీ కె . సత్యనారాయణ రావు |
| చీఫ్ రిపోర్టర్ | : | ఎన్ . స్వతంత్ర కుమార్ |

* * * *

# ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్తు కార్యకలాపములు
# అధికార నివేదిక

## గురు వారం, ఫిబ్రవరి 28, 2008

### విషయ సూచిక

1. సభా కార్యక్రమము :
 విషయం: వాయిదా తీర్మానముల అనుమతి గురించి.

2. నక్షత్రపు గుర్తు గల ప్రశ్నలు – వాగ్రూప సమాధానాలు :

3. స్వల్ప వ్యవధి ప్రశ్నలు :

4. ప్రకటన :
 విషయం: గౌరవ సభ్యులకు వర్కింగ్ లంచ్ ఏర్పాటు చేయడం గురించి.

5. సభా కార్యక్రమము :
 విషయం: వాయిదా తీర్మానముల అనుమతి గురించి

6. 311వ నిబంధన క్రింద సభ దృష్టికి తీసుకురాబడిన అంశములు :
 i. విషయం: రాష్ట్రంలో షెడ్యూలు కులాల, షెడ్యూలు తెగల సంక్షేమం కోసం కేటాయించిన బడ్జెటు గురించి.
 ii. విషయం: బెంగుళూరు లోని ఐ.ఐ. ఎమ్. నివేదికను అమలు పరచుటం గురించి.

7. అనధికార తీర్మానములు :

8. 2008 - 2009 సంవత్సర ఆదాయ వ్యయ పట్టిక (బడ్జెట్) పై సాధారణ చర్చ (కొనసాగింపు):

9. అనుబంధము.

* * * * *

ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్

**2008, ఫిబ్రవరి 28వతేదీ, గురువారం**

**నవలుగవ సమావేశపు 14 వ రోజు**

**( సభ ఉదయం 10.00 గం.లకు సమావేశమైంది. మిస్టర్ ఛైర్మన్ అధ్యక్ష స్థానంలో ఉన్నారు)**

**సభా కార్యక్రమము**

**వాయిదా తీర్మానముల అనుమతి గురించి**

శ్రీ దాడి వీరభద్రరావు :అధ్యక్షా, మేము అడ్జర్న్‌మెంట్ మోషన్ ఇచ్చాము.

శ్రీ పువ్వాడ నాగేశ్వరరావు :అధ్యక్షా, బేగం పేట ఎయిర్‌పోర్టు గురించి అడ్జర్న్‌మెంట్ మోషన్ ఇచ్చాము. డొమెస్టిక్ ఏయిర్‌పోర్టుగా బేగంపేట ఎయిర్‌పోర్టుని ఇక్కడే కంటిన్యూ చేయాలి. మీరు దయచేసి అడ్జర్న్‌మెంట్ మోషన్‌ని అలౌ చేయాలి. మీ నాయకత్వంలో ఒక తీర్మానం చేస్తే బాగుంటుందని కోరుతున్నాను.

శ్రీ చేరుపల్లి. సీతారాములు : అంగన్‌వాడీ వర్కర్స్ పెద్దఎత్తున ఆందోళన చేస్తున్నారు. వారి జీతాలు పెంచాలని గత రెండు రోజులుగా ఆందోళన చేస్తున్నారు. వారి సమస్యల పరిష్కారం చేయాలని విజ్ఞప్తి చేస్తున్నాను. మంత్రి గారు వారు ధర్నా చేస్తున్న ప్రదేశానికి వెళ్లి వచ్చారు. కానీ వారికి ఎటువంటి హామీ ఇవ్వలేదు. ముఖ్యమంత్రి గారు జీతాలు పెంచుతామని ఇంతవరకు ప్రకటించలేదు. తమిళ నాడు రాష్ట్రంలో ఇస్తున్న మాదిరిగానే ఈ రాష్ట్రంలో కూడా వీరికి జీతాలు ఇస్తే బాగుంటుంది. ఈ విష యంపై చర్చిస్తే వారికి న్యాయం జరుగుతుందని తెలియజేస్తున్నాను.

శ్రీ ఎమ్.వి.ఎస్. శర్మ : అధ్యక్షా, అంగన్ వాడీ వర్కర్లకు కేంద్ర ప్రభుత్వం వెయ్యి రూపా యలు, హెల్పర్స్‌కి రూ. 500 లు ఇస్తోంది. మన రాష్ట్ర ప్రభుత్వం అదనంగా వర్కర్లకు నాలుగు వందలు హెల్పర్స్‌కి రెండు వందలు ఇస్తోంది. తమిళనాడు ప్రభుత్వం అదనంగా రూ. 1865 లు అదనంగా కలుపుతోంది. బీహార్‌లో రూ. 900 లు అదనంగా కలుపుతున్నారు. ముఖ్యమంత్రి గారు చెప్పినట్లు బెని ఫిట్స్ అన్ని క్రిందకు ఫ్లో కావాలని చెప్పారు. అలా ఫ్లో కావాలంటే అందరికంటే అందుకోవాల్సిన వారు అంగన్ వాడి వర్కర్లు, హెల్పర్సే. వీరు లక్షా 74 వేల మంది ఉన్నారు. వీరి విషయంలో మంత్రి గారు నిర్దిష్టమైన హామీ ఇవ్వాలి. ప్రభుత్వం నుండి నిర్దిష్టమైన హామీ వచ్చే వరకు ధర్నా ప్రదేశాన్ని వదలమని వారు ఆందోళన చేస్తున్నారు. వీరి విషయమై ప్రభుత్వం ప్రకటన చేయాలని కోరుతున్నాను.

శ్రీ దాడి వీరభద్రరావు : రైల్వే బడ్జెట్‌లో మన రాష్ట్రానికి సరైన నిధులు రాలేదు.

మిస్టర్ ఛైర్మన్ : నిన్న మీరు ఇదే సబ్జక్ట్‌పైన ఇచ్చారు. దీనిపైన మెన్షన్ చేశారు. ఇది యూని యన్ గవర్నమెంట్‌కి సంబంధించింది. నిన్ననే అడ్జర్న్‌మెంట్ క్రింద వచ్చింది. Same subject, can it come before the House the very next day? Enlighten me the Rules.

శ్రీ దాడి వీరభద్రరావు : నా రిక్వెస్ట్ ఏమంటే, మనం ఇక్కడ తీర్మానం చేస్తే కేంద్రంపై వత్తిడి పెరుగుతుంది. కేరళ రాష్ట్రం వారు ప్రవేశపెట్టారు. ఆ రకంగా మన రాష్ట్రంలో కూడా ప్రవేశపెడితే మన రాష్ట్రంలో కూడా పెరిగే అవకాశం ఉంటుంది. కాంగ్రెస్ ఎం.పి.లు కూడా దీని విషయంలో ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

మిస్టర్ ఛైర్మన్ : ఆలోచిద్దాం.

శ్రీ ఎన్. రఘువీరారెడ్డి : అధ్యక్షా, మీ ద్వారా మేము తెలుసుకోవాల్సింది ఏమిటంటే, వాయిదా తీర్మానం అనేది ఈ కౌన్సిల్ సమావేశాలు ప్రారంభమైనప్పటి నుండి క్వశ్చన్ అవర్ తరువాత మీరు వాటిని రిజక్ట్ చేశారా ఏమిటి అన్నది చెప్పే వారు. ఈ రోజు వీరికి అవకాశం ఇవ్వడం జరిగింది.

MR. CHAIRMAN : Only to mention. Not for discussion.

శ్రీ ఎన్. రఘువీరారెడ్డి : అధ్యక్షా, To set the records straight, సీతారాములు గారు, శర్మ గారు అంగన్‌వాడి వర్కర్స్ గురించి చెప్పారు. ముఖ్యమంత్రి గారు, సంబంధిత మంత్రి గారు చాలా క్లియర్‌గా చెప్పారు. మన ప్రక్క రాష్ట్రంలో ఏవైతే వేతనాలు ఇస్తున్నారో, వాటికి తక్కువ లేని రీతిలో ఇస్తామని, అక్కడకి ఒక టీమ్‌ని పంపిస్తామని చెప్పడం జరిగింది. రిపోర్టు వచ్చిన వెంటనే చెప్పడం జరిగింది. రెండవది ప్రైవేటైజ్ చేస్తున్నారనే అపోహాలేవో ఉన్నాయి అది చేసే సమస్యే లేదు. మా ప్రభుత్వం వచ్చిన తరువాత ఇప్పటికే వేతనాలు పెంచడం జరిగింది. వారు ఆందోళనను విరమించాల్సిందిగా మేము రిక్వెస్ట్ చేస్తున్నాము. రైల్వే బడ్జెట్‌కి సంబంధించింది నేడు అది ఇర్రిలవెంట్. నిన్న బడ్జెట్ అయిపోయింది. ఒక తీర్మానం చేసి, దానిపైన మళ్లీ మాట్లాడడం సరైంది కాదు. We have tried our best.

శ్రీ చేరుపల్లి. సీతారాములు : మంత్రిగారు ఇచ్చిన సమాధానం సంతృప్తికరంగా లేదు. మా పార్టీ తరఫున మేము వాకౌట్ చేస్తున్నాము.

( సి.పి.ఐ.ఎమ్. సభ్యులు సభ నుండి వాకౌట్ చేశారు)

మిస్టర్ ఛైర్మన్ : దీని విషయంలో వాకౌట్ ఏమిటి?

శ్రీ డి. రామిరెడ్డి : అధ్యక్షా, వారు పరిశీలన చేస్తామన్నారు. మీరు ఒప్పుకొన్నామన్నారు. ఒప్పుకొన్నట్లు స్టేట్‌మెంట్ ఇస్తే బాగుంటుంది. మీరేమో ఇక్కడ ఒక రకంగా, అక్కడ ఒక రకంగా చెపుతున్నారు. ఇతర రాష్ట్రాల్లో చెల్లిస్తున్న మాదిరిగా రిపోర్టు తెప్పించుకొని దాన్ని పరిశీలిస్తామని అన్నారు. మీరు సభలో చెపితే బాగుంటుంది.

శ్రీ ఎన్. రఘువీరారెడ్డి : అధ్యక్షా, మంత్రి గారు నిన్నటి రోజు అసెంబ్లీలో క్యాటగారికల్‌గా ఒక సేట్‌మెంట్ ఇచ్చారు. నోముల నర్సింహయ్య గారు ప్రస్తావించినప్పుడు, మన పొరుగు రాష్ట్రాలకు ఒక టీమ్‌ని పంపిస్తామని చెప్పారు. అక్కడ వారికిఇస్తున్న సొమ్ముకు తక్కువ కాకుండా, అంతకంటే, అవసరమైతే పది రూపాయలు ఎక్కువే ఇస్తామని స్పష్టంగా చెప్పారు. దీంట్లో సమస్యే లేదు. ఆ కన్‌సర్న్ మాకు ఉంది. ఇప్పటికే పెంచాము. గత రెండు సంవత్సరాల క్రితమే బాగా పెంచడం జరిగింది. అంగన్ వాడి వర్కర్స్ కూడా మా కుటుంబ సభ్యులుగానే ఈ ప్రభుత్వం భావిస్తోంది. అనవసరంగా

వారిని మరో రాజకీయ ప్రయోజనం కోసం వీరు వాడుకొంటే మాకు తెలియదు కానీ, మేము అన్ని విధాలుగా వారిని ఆదుకోడానికి తోడ్పాటు ఇవ్వడానికి ఈ ప్రభుత్వం చేస్తోంది. ఆ విషయమే ముఖ్య మంత్రి గారు, మంత్రి గారు కూడా చెప్పారు. This is the stand of the Government.

మిస్టర్ ఛైర్మన్ : ప్రశ్న నెం.131

నక్షత్ర గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు

గిరిజన బి.ఎడ్ / డైట్ కళాశాలల స్థాపన

ప్రశ్న నెం. 131 (1263)

సర్వశ్రీ చుక్కా రామయ్య, డా. కె. నాగేశ్వర్, ఎమ్.వి.ఎస్. శర్మ

గౌరవనీయులైన గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

అ) అదిలాబాదు జిల్లా ఉట్నూరు, విశాఖపట్టణం జిల్లా అరకులో గిరిజన బి.ఇడి కళాశాలలను ఖమ్మం జిల్లా భద్రాచలం వద్ద డైట్ కళాశాలను ఏర్పాటు చేయాలనే ప్రతిపాదనలు ఏమైనా ఉన్నాయా?

ఆ) అయితే, ఎప్పటిలోగా ఈ కళాశాలలు పనిచేయడం ఆరంభిస్తాయి:

ఇ) అరకు, ఉట్నూరు వద్ద ఉన్న గిరిజన డైట్ కళాశాలలను పునరుద్ధరించే ప్రతిపాదన ఏదైనా వున్నదా?

గిరిజన సంక్షేమ శాఖ మంత్రి ( శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్ )

అ) అవునండి. అయితే, డి.ఐఇటి కళాశాలలను రంపచోడవరంలో మంజూరు చేయడమయింది. భద్రాచలంలో కాదు.

ఆ) వచ్చే విద్యా సంవత్సరం నుండి ఆ సంస్థలు పని చెయడం ప్రారంభిస్తాయని ఆశించడమయింది.

ఇ) లేదండి.

***

శ్రీ చుక్కా రామయ్య : అధ్యక్షా, డైట్ కళాశాలు ఉట్నూరులో పెట్టడానికి కారణం మరోమారు చెపుతున్నాను. ప్రైమరీ స్కూల్స్‌లో చాలా వాటిలో అన్ ట్రేన్డ్ టీచర్స్ ఉన్నారు. భద్రాచలం ఏరియాలో కూడా చాలా మంది అన్ ట్రేన్డ్ టీచర్స్ ఉన్నారు. వీరిని ట్రెయిన్ చేయడానికి, సుశిక్షితులైన ట్రైనింగ్ గిరిజనులకు ఇవ్వడానికి డైట్ స్కూల్స్ భద్రాచలంలోనూ, ఉట్నూరులోనూ ఏర్పాటు చేయడానికి ప్రభుత్వం ఇప్పటికైనా గుర్తిస్తుందా అని అడుగుతున్నాను.

శ్రీ బి. మోహన్‌రెడ్డి : అధ్యక్షా, ఈ డైట్ కళాశాలల్లో ఉపాధ్యాయుల కొరత ఉంది. వారిని భర్తీ చేసే అవకాశం ఉందా?

శ్రీ పి. సుధాకర్ రెడ్డి :అధ్యక్షా, గిరిజన ప్రాంతాల్లో జి.ఓ.ఎమ్.ఎస్. నెం.3 ప్రకారం గిరిజనులను మాత్రమే నియామకం చేయాలన్న ఆదేశాలు ఉన్నాయి. ఆ ఆదేశాల ప్రకారం, గిరిజనులకు ట్రైనింగ్ సౌక ర్యాలు కల్పించకుండా ఏట్లా ఉపాధ్యాయ నియామకాలు చేస్తారు? గిరిజన ప్రాంతాల్లో ఎక్కడైనా డైట్ కళాశా లలు కొన్ని బి.ఇడి. కళాశాలలు ఏర్పాటు చేయాలన్న ప్రతిపాదన ఉన్నప్పుడు, ఆ ప్రతిపాదనకు అనుగుణంగా ఎందుకు ఏర్పాటు చేయడంలేదో ఆ సమాచారాన్ని స్పష్టంగా ఇవ్వాలని కోరుతున్నాను.

ఉ.10.10

శ్రీ దాచూరి రామిరెడ్డి : అధ్యక్షా, మీరు ఏర్పాటు చేయబోయే ఈ కళాశాలల్లో అందరినీ బయటనుంచి ఫ్రెష్‌గా రిక్రూట్ చేసుకుంటారా ? లేక ఇన్ సర్వీసు వారికి కోటా ఇస్తారా? ఎందు కంటే వారు చదువుకుని చాలా ఏళ్లు అయివుంటుంది కాబట్టి, ఇక చదువు మరచిపోయే పరిస్థితి ఉంటుంది కాబట్టి, ఆ విధంగా 75 పర్సెంట్ ఇన్ సర్వీసు వారిని ఇన్ టేక్ తీసుకుని మీరు 25 పర్సెంట్ బయటి వారిని తీసుకుని ఒకటి రెండు సంవత్సరాలు గడిపితే అందరూ కూడా ట్రైన్డ్ అయిపోతారు. కాబట్టి ఆ విషయాన్ని పరిశీలిస్తారా?

శ్రీ ఎమ్.వి.ఎస్. శర్మ : సార్, అరకులో ఒకటి. అది విశాఖపట్నం , ఒకటి ఉట్నూరు, అది ఆదిలాబాదు జిల్లా. ఇవి మోస్ట్ బ్యాక్ వర్డ్ ట్రైబల్ ఏరియాలు. అరకులో డైట్ ఉండేది. దానిని మూసి వేశారు. అక్కడ ట్రైబల్సు 5 లక్షల మంది ఉన్నారు. అక్కడ నాన్ ట్రైబల్సు అపాయింట్ అవడానికి వీలు లేదు. దానిని రివైజ్ చేయాలని ఎప్పటినుంచో కోరుతున్నారు. మంత్రి గారు దానిని తమ సమా ధానంలో తిరస్కరించినట్లుగా కనపడుతున్నది. అలాగే ఇదిలాబాదు జిల్లా ఉట్నూరు కూడా చాలా అవసరం అధ్యక్షా. ఈ రెండింటినీ పునరాలోచన చేసి తెరిపించే ఆలోచన , నిర్ణయం ఏమైనా చేస్తారా అని తమ ద్వారా మంత్రి గారిని అడుగుతున్నాను.

డా. కె. నాగేశ్వర్ : అధ్యక్షా, మన రాష్ట్రంలో ఒక సాంప్రదాయం ఉంది. మీరు గమనించి ఉంటారు. యూనివర్శిటీ పెట్టాలన్నా, ట్రిపుల్ ఐటి పెట్టాలన్నా, తెలంగాణా, రాయలసీమ , కోస్తాలో ఒక్కొక్కటి ఇస్తున్నారు. అలాగే వీటిని కూడా ఈ మూడు ప్రాంతాలలో పెడితే ఉపయోగం వుంటుంది.

శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్ : అధ్యక్షా, వాస్తవంగా ఈ ప్రశ్న స్కూలు ఎడ్యుకేషన్‌కు వేయవల సిన ప్రశ్న . అయినా కూడా నా దగ్గరున్న సమాచారం నేను చెబుతాను. చెప్పాను. ఇప్పటికే అధ్యక్షా బిఇడి కాలేజీలు మంజూరు చేసి ఉత్తర్వులు కూడా ఇవ్వడం జరిగింది. జీవో ఎమ్ఎస్ నెంబర్ 34 ఎడ్యుకేషన్ డిపార్టుమెంట్ 23-02- 2008 న విశాఖపట్నం జిల్లాలోని అరకులో ఒక బిఎడ్ కాలేజీని, ఆదిలాబాదు జిల్లాలోని ఉట్నూరులో ఒక బిఎడ్ కాలేజీని మంజూరు చేయడం జరిగింది. వీటితో బాటు భద్రాచలంలోని బిఎడ్ కాలేజీలో అదనంగా ఇంకో వంద సీట్లు పెంచడానికి కూడా ప్రభుత్వం నిర్ణయం చేయడం జరిగింది. ఇదే కాకుండా రంపచోడవరంలో కూడా ఒక బిఎడ్ కాలేజీని మంజూరు చేసి ఉత్తర్వులు ఇవ్వడం జరిగింది.

అది కాకుండా తమరు చెప్పినట్లుగా అరకులో, ఉట్నూరులో డైట్ కాలేజీలకు సంబంధించి వివరాలు మా వద్ద ఉన్నాయి. చాలా మంది సభ్యులు చెప్పారు. ట్రైబల్ ఏరియాలలో పని చేసే

టీచర్సు ఇంకా చాలా మంది ట్రెయినింగు పొందవలసి ఉంది అని చెప్పారు. అది కరెక్టు కాదు. మా ట్రైబల్ టీచర్సు ఇప్పటికే ఇప్పుడు పని చేస్తున్న వారు రెగ్యులర్ టీచర్సు అందరికీ కూడా ట్రైనింగ్ ఇవ్వడం జరిగింది. ఒక్కరు కూడా మిగిలి లేరు. ఎందుకంటే, గతంలో 2 సంవత్సరాలు దాకా ఈ ట్రైనింగ్ ఇచ్చే పద్ధతి ఉండేది. కార్యక్రమం ఉండేది. కాని దూర విద్యా పద్ధతి ద్వారా, భీముని పట్నం బిఎడ్ కాలేజీ ద్వారా 4 నెలలు అందరికీ కూడా ట్రైయినింగు ఇవ్వడం జరిగింది. ఇంకా ఎవరూ మిగిలి లేరు. అయినప్పటికీ కూడా పరిస్థితులను దృష్టిలో పెట్టుకుని ఖాళీలు ఉన్నాయి కాబట్టి , వాటిని భర్తీ చేయడానికి, మనకు ట్రైయిబల్ టీచర్సు దొరకడం కష్టంగా ఉంది కాబట్టి , ఒక వేళ ట్రైయినింగు లేకపోయినా వారిని రిక్రూట్ చేసుకుని, వారికి ట్రెయినింగు ఇవ్వవలసిన అవసరం ఉందన్న ఉద్దేశ్యంతో ఈ రోజు రంపచోడవరంలో బిఎడ్ కాలేజీ ఇవ్వడం జరిగింది. 100 సీట్లు పెంచడం జరిగింది. ఈ విధంగా అన్ని చర్యలూ ప్రభుత్వం తీసుకుంటున్నది. అలాగే సుధాకర్ రెడ్డి గారు ఏమన్నారంటే , జీవో ఎమ్మెస్ నెంబర్ 3 ద్వారా అందరు ట్రైబల్సునూ నింపాలి కదా అన్నారు. అన్నీ చేస్తున్నారు. మా ట్రైయిబల్ ఏరియాలలో, అన్ని డిపార్టుమెంట్సులో కింది క్యాటగిరీ వాళ్లందరినీ ట్రైబల్స్ ద్వారానే రిక్రూట్ చేస్తున్నాము. ఇప్పుడు తీసుకుంటున్న వారినందరినీ గెస్టు టీచర్సుగా, కాంట్రాక్టు బేసిస్‌లో తీసుకుంటున్నాం తప్ప, రెగ్యులర్ బేసిస్‌లో తీసుకోవడం లేదు. కాబట్టి ఆ విధంగా అపోహ పడవసిన అవసరం లేదు. ప్రభుత్వం ప్రతి గిరిజన ప్రాంతంలోనూ పోస్టులన్నీ కూడా గిరిజనులతోనే భర్తీ చేస్తున్న దని తెలియజేస్తున్నాను. ఈ ప్రభుత్వం ఎంతో కమిట్‌మెంట్‌తో ఉంది. ఏజెన్సీ ప్రాంతాలలో ఉన్నటు వంటి విద్యార్థులకు మేలు చేయాలన్న ఉద్దేశ్యంతో 5 డిగ్రీ కాలేజీలను కూడా మేం ఏర్పాటు చేయడం జరిగింది. గతంలో అంటే మనకు స్వరాజ్యం వచ్చి 60 ఏళ్లు అయినా ఇన్ని కాలేజీలు లేవు. మేం ప్రత్యేకంగా గిరిజనుల కోసం 5 డిగ్రీ కాలేజీలు పెట్టడం జరిగింది. రాజశేఖర రెడ్డి గారి ప్రభుత్వం, ఇంటర్మీడియట్ అయిన తర్వాత దూర ప్రాంతాలకు పోయి చదువుకోవలసి వస్తుందని విద్యార్థులు డ్రాప్ అవుట్ అవుతారేమోనన్న ఉద్దేశ్యంతో 5 డిగ్రీ కాలేజీలను ఏర్పాటు చేయడం జరిగింది. పిల్లల ఇబ్బందులను తొలగించడం కోసం ప్రతి కాలేజీకి ఒక బాయిస్ హాస్టలను, ఒక గరల్స్ హాస్టలను మంజూరు చేయడం జరిగింది.

అలాగే 10 వ తరగతి పూర్తి చేసిన గిరిజన అమ్మాయిలు డ్రాపౌట్ అవుతున్నారన్న ఉద్దేశ్యంతో 5 రెసిడెన్షియల్ జూనియర్ కాలేజీలు కూడా ఏర్పాటు చేయడం జరిగింది. ఈ ప్రభుత్వం గతంలో ఎప్పుడూ లేని విధంగా ఎన్నో కార్యక్రమాలు చేస్తున్న విషయాన్ని తమకు తెలియజేస్తున్నాను అధ్యక్షా.

శ్రీ దాచూరి రామి రెడ్డి : అధ్యక్షా మంత్రి గారు ట్రెయినింగు లేకుండా ఉన్న వారు ఎవరూ లేరని అంటున్నారు. ఒక వేళ వుంటే, అలాంటి వారికి ప్రాధాన్యత ఇచ్చి ట్రెయినింగు ఇస్తారా? ఆ ఒక్క మాట చెప్పండి సార్.

శ్రీ డి.ఎస్. రెడ్యా నాయక్ : అధ్యక్షా, వారడిగిన ప్రశ్నకు తావే లేదు. మా గిరిజన శాఖ నా అండర్‌లో ఉన్న శాఖ . మా వద్ద అందరు టీచర్సుకూ మేం ట్రెయినింగు ఇచ్చాం . కాబట్టి ఆ డౌటే లేదు. అది రావలసిన అవసరం లేదు.

శ్రీ చుక్కా రామయ్య : అధ్యక్షా, ముఖ్యంగా వారు డిగ్రీ కాలేజీల గురించి ప్రస్తావన చేయలేదు. నేను అడిగింది కేవలం డయట్ గురించి అడుగుతున్నాను. డయట్‌లో ప్రైమరీ స్కూల్సులో చాలా మంది టీచర్సు నాకు తెలిసినంత వరకూ , మంత్రి గారికి నాకన్నా ఎక్కువ వాస్తవాలు తెలిసివుండవచ్చు ,నాకు తెలిసినంతవరకూ చాలా మంది అన్‌ట్రెయిన్డ్ టీచర్సు ఉన్నారని నాకు తెలుసు. దానిని అక్కడ వారు ఖండిస్తే ఖండించనీయండి గాని , ఉన్నట్లైతే వారికి మొదటి ప్రిఫరెన్సు ఇవ్వడం వాస్తవమని చెబుతున్నాను. అదే కాకుండా ఉట్నూరులోపట ఒక డయిట్ ఏర్పాటు చేయవలసిందని కనీసం రెండు సంవత్సరాల నుంచి అడగడం జరుగుతున్నది.

అలాగే, భద్రాచలం ఏరియాలో కూడా డైట్ ఏర్పాటు చేయవలసిందిగా అడగడం జరుగుతున్నది. చివరకు ఈ డయట్ ఏర్పాటు చేయడంలో ఈ రెండు ప్రాంతాలను ఉపేక్షించడం ఎంతవరకు సమంజసమని , భావ్యమని నేను మినిష్టరు గారిని అడగదలచుకున్నాను.

శ్రీ డిఎస్. రెడ్యానాయక్ : అధ్యక్షా, అక్కడ మూసి వేశారు గాని. అరకులో కూడా ఆఫీసరు ఉన్నారు. ఇప్పుడు లేరని కాదు. అభ్యర్థులు లేరు ట్రెయినింగు ఇవ్వడానికి . మళ్లీ రిక్రూట్ చేస్తే తప్ప ఇన్ సర్వీసులో ఉన్న వారికి ట్రెయినింగు ఇవ్వడానికి. అందుకోసం మూసేసే సమస్య లేదు. పెద్దలు చుక్కా రామయ్య గారు నా కంటే అనుభవజ్ఞులు. వారు విద్యావేత్తలు. వారి ముందు నేను చాలా చిన్న వాణ్ణి. అందులో డౌట్ లేదు. నేను ఈ శాఖకు చెందిన మంత్రిని కాబట్టి నా వద్ద వున్న సమాచారాన్ని మాత్రమే చెబుతున్నాను. అయితే మీరేమంటున్నారంటే భద్రాచలంలో గాని, ఉట్నూరులో గాని కావాలంటున్నారు దానికి నేను తప్పక ప్రయత్నం చేస్తాను.

ఉ. 10.20

శ్రీ పి.సుధాకర్ రెడ్డిః మన రాష్ట్ర ప్రభుత్వం 167 బి.ఇ.డి కాలేజస్ ఏన్.సి.టి.ఇ రెండు సంవత్సరాల క్రితం అనుమతిచ్చింది. గిరిజన శాఖా మంత్రిగారే ఒప్పుకున్నారు. ఇది నాకు సంబంధించిన ప్రశ్నకాదు, విద్యాశాఖ మంత్రిగారు సమాధానం ఇస్తే బాగుండేదనే మాట వాస్తవం. ఎందుకొరకంటే, ఈ డి.ఇ.డి యొక్క అనుమతి పాఠశాల విద్యాశాఖ మంత్రిగారు ఇవ్వాలి. 167 డి.ఇ.డి కళాశాలలకు ఎన్.సి.టి.ఇ పర్మిషన్ ఇచ్చినప్పటికీ కూడా మనం వారి ఒక్కొక్కరి నుంచి రు.75 వేలు వరకు ఇదివరకే కార్పస్ ఫండ్ క్రింద వసూలు చేసుకున్నాం. వారందరూ కూడా వేలాదిమంది అభ్యర్థులు మాకు శిక్షణ కావాలని కోరుతున్నారు. అయినప్పటికీ, మనం ఇంతవరకు అటువంటి కళాశాలలు ఎందుకు ఏర్పాటు చేయడం లేదు.

మిష్టర్ ఛైర్మన్ః There is no question coming from you. ఏమి క్వశ్చన్ వేసినట్లు.

శ్రీ పి.సుధాకర్ రెడ్డిః బి.ఇ.డి కళాశాలలు ఎందుకు ఏర్పాటు చేయడం లేదు? 167 డి.ఇ.డి కళాశాలలు ఇంతవరకు ఎందుకు ఇవ్వడం లేదు?

మిష్టర్ ఛైర్మన్ః దాని గురించి మంత్రిగారు మెట్టమొదటే చెప్పారు.

శ్రీ డి.ఎస్.రెడ్యా నాయక్ః అధ్యక్షా గౌరవ సభ్యులు చాలా విషయాలు చెప్పారు. మీరు వేరే ఫామ్‌లో రండి డిటేయిల్‌గా చెపుతాను.

## హనుమకొండ – ఖాజీపేటల మధ్య రెండవ రైల్వే ఓవర్ బ్రిడ్జి

ప్రశ్న నెం. 132 (1095)
శ్రీ గండ్ర వెంకటరమణా రెడ్డి

గౌరవనీయులైన రోడ్లు, భవనాల శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారాః

అ) ట్రాఫిక్ సమస్యను అధిగమించడానికి హనమకొండ –ఖాజీపేట మధ్యలో మరొక రైల్వే ఓవర్ బ్రిడ్జ్‌ను నిర్మించే ప్రతిపాదన ఏదైనా ఉందాః
ఆ) అయితే, ఆ వివరాలేమిటి?

గౌరవనీయులైన రోడ్లు, భవనాల శాఖ మంత్రిగారు (శ్రీ టి.జీవన్ రెడ్డి)

అ) అవునండీ.
ఆ) భూ సేకరణ, వినియోగాల తరలింపు కోసం, ఒక కోటి రూపాయల మొత్తానికి సంబంధించిన ప్రతిపాదనలను కేంద్రప్రభుత్వ ఎస్ ఆర్ టి హెచ్ మంత్రిత్వ శాఖకు పంపడమయింది.

శ్రీ గండ్ర వెంకటరమణా రెడ్డిః అధ్యక్షా, ఇది వరంగల్– ఖాజీపేటకు లింకు అయ్యేటువంటి రైల్వే ఓవర్ బ్రిడ్జి. ఇది 1975లో ఆనాడు ఉండే వాహనాలను దృష్టిలో పెట్టుకొని ఆనాడు బ్రిడ్జి కట్టినారు. ఈ రోజు వాహనాల సంఖ్య బాగా పెరిగిపోవడం వల్ల, ప్రయాణించే వాహనదారులందరికీ ఇబ్బందికలుగుతున్నది. నేషనల్ హైవే వాహనాలు కూడా అదే బ్రిడ్జ్ మీద నుండి ప్రయాణించాలి కాబట్టి, ప్రతిపాదనలు పంపడమైనదని చెప్పారు. ఎప్పటిలోగా ఈ రైల్వే ఓవర్ బ్రిడ్జీని ప్రభుత్వం పూర్తిచేస్తుందని తమ ద్వారా గౌరవ మంత్రిగారిని అడుగుతున్నాను.

శ్రీ పుల్లా పద్మావతిః అధ్యక్షా, క్రొత్త బ్రిడ్జి వేస్తామని అంటున్నారు కరెక్టేగాని. అంతకంటే ముందు ఈ సంవత్సరంలో ఒక నాలుగుసార్లు పేపర్లో ఇప్పుడున్న బ్రిడ్జ్ పరిస్థితి చాలా దయనీయంగా ఉందని, మొక్కలు, రాగిచెట్లు పెరుగుతున్నాయని ఫోటోలతో న్యూస్ పేపర్లో అనేక సార్లు వచ్చింది. దాని రిపేర్ల విషయం గురించి మీరు ఆలోచించాలి. ఎందుకంటే, ఈ సంవత్సరంలో ఒక అయిదు సార్లు పేపర్లో విత్ ఫోటోస్ వేశారు. వాహనదారులు ఆ బ్రిడ్జీ మీద నుండి ప్రయాణించడానికి భయపడుతున్నారు. చాలా దయనీయ స్థితిలో ఉందనే విషయం వాస్తవం. దాని విషయాన్ని మీ దగ్గర ఏమైనా చర్య ఉందా అని అడుగుతున్నాను.

శ్రీ చేరుపల్లి సీతారాములుః అధ్యక్షా, మా నల్గొండ జిల్లాలో మూసి వంతెన మీద బి.ఓ.టి క్రింద బ్రిడ్జీ మంజూరు ఇస్తామని చెప్పారు, ఎప్పుడిస్తున్నారు తమ ద్వారా మంత్రిగారిని అడుగుతున్నాను.

శ్రీ చుక్కా రామయ్యః అధ్యక్షా, ఆ బ్రిడ్జీ చుట్టూ క్రొత్తగా ఎన్నో హైస్కూల్స్ వచ్చాయి. సెయింట్ గాబ్రియేల్ స్కూల్, ఇవికాకుండా ఎన్నో ప్రయివేటు స్కూల్స్ వచ్చాయి. చిన్నపిల్లలు ఆ బ్రిడ్జీ మీద తిరుగుతున్నారు, ఈ వత్తిడిని దృష్టిలో పెట్టుకొని కనీసం దానిని తొందరగా వర్క్ చేస్తారా అని గౌరవ మంత్రిగారిని తమ ద్వారా అడుగుతున్నాను.

శ్రీ టి.జీవన్ రెడ్డిః అధ్యక్షా, గౌరవ సభ్యులు సూచన చేసినట్లు వాస్తవంగా ఎన్.హెచ్.202 పైన ఉన్న రైల్వే ఓవర్ బ్రిడ్జీ వంతెన ఇది. అక్కడ పెరిగిన ట్రాఫిక్ రద్దీని దృష్టిలో ఉంచుకొని, అదనముగా ఇంకో వంతెన నిర్మాణం గాని లేక ఈ వంతెనను వెడల్పు చేయాల్సిన అవశ్యకతను కానీ దృష్టిలో ఉంచుకొని, కేంద్ర ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించడం జరిగింది.

దానికి సంబంధించిన బడ్జెట్ అంచనాలు కూడా సైట్ క్లీరెన్స్ కొరకు రూపొందించాము. తప్పకుండా, 2008-09 లో ఈ సైట్ క్లీరెన్స్ అనుమతి పొంది. సాధ్యమైనంత తొందరలో అదనపువంతెన నిర్మాణానికి కావలసిన చర్యలు చేపట్టడం జరుగుతుందని మనవిచేస్తున్నాను. గౌరవ సభ్యురాలు ప్రస్తుతం ఉన్న వంతెన కొంత దెబ్బతిన్నదని చెప్పడం జరిగింది. వాస్తవంగా ఫ్యూట్ క్యారీ వే ఏదైతే ఉందో, కొంత రిపేర్స్ అవసరమైన పరిస్థితులలో తగు రిపేర్లు కూడా చేపట్టడం జరిగింది. ఆ వంతెనను కాపాడడానికి తగు మరమ్మత్తులుకానివ్వండి, దానితోబాటు అదనపు వంతెన నిర్మాణం కోసం కూడా తగు చర్యలు చేపట్టడం జరుగుతుందని మనవిచేస్తున్నాను.

శ్రీ చేరుపల్లి సీతారాములుః మంత్రిగారు మా నల్గొండ విషయం చెప్పండి సార్.

శ్రీ టి.జీవన్ రెడ్డిః This is pertaining s to ROB. బి.వో.టి పిలిచినటువంటి వంతెన ఏదైతే ఉన్నదో, బి.వో.టి ఆ వంతెన భారం ప్రజలపై పడుతుందనే భావనతోని, వేరే యాన్యుటీ పథకం ద్వారా దానిని చేపట్టాలని మార్పుచేయడం జరిగింది.

**SOLAR WATER HEATERS**

Q No. 133 (1277) :
Sri Reddivari Reddppa Reddy

Will the Hon'ble Minister for Energy and Coal Minority Welfare, Wakf & Urdu Academy may be pleased to state:

a) Whether there is any proposal to encourage the use of solar Water Heaters as a measure to save power in the long run;
b) If so, the details thereof?

Minister for Energy and Coal Minority Welfare, Wakf & Urdu Academy
(Sri MD. Ali Shabbir)

a) Yes Sir,
b) The Municipal Administration & Urban Development (M) Department vide G.O.Ms.No.302 MA dtd. 03.08.2004 has issued mandatory orders for installation of solar system in hospitals, nursing homes, hotels, guest houses, lodges and multi-storied buildings. Ministry of New & Renewable energy, Government of India is providing Bank finance at 2% interest for residential purpose. Banks are also providing finance at 3% and 5% respectively to institutions and commercial establishments for installation of Solar Water Heating systems. The interest subsidy is directly released by the Ministry to the participating Banks through Indian Renewable Energy Development Agency (IREDA).

శ్రీ ఆర్.రెడ్డెప్ప రెడ్డిః This issue is pertaining to the environment. కాబట్టి, దానికి సోలార్ ఎనర్జీని ఎక్స్‌టెన్సీవ్‌గా ఎక్కడైతే టెక్నాలజీ డెవలప్ అయ్యిందో, అక్కడ ఆల్టర్‌నేటీవ్‌గా వాడడం అప్రోప్రియేట్. అందుకే ఈ ఆర్డర్స్ చేపట్టడం, మేన్‌డేటరీ అయినా కూడా ఇంప్లిమెంటేషన్ లో there is no seriousness. మనకు బైయింగ్ కెపాసిటీ ఉందని చెప్పి, మనీ పవర్ ఉందని చెప్పి, ఎన్విరాన్‌మెంట్‌కి ఎగనెస్ట్‌గా we cannot continue this. ఇందిరమ్మ ఇళ్లకు కూడా ఏమైనా ల్యాంప్స్ ఇస్తే మినిష్టర్ గారు, I request the Hon'ble Minister to kindly ensure that the orders are implemented. It is the responsibility of every one of us to protect the environmental interests.

శ్రీ మల్లు భట్టి విక్రమార్కః అధ్యక్షా, గతంలో ఇ.సి.ఐ.ఎల్ వాళ్లు రాజీవ్ జ్యోతి అనే ఇందిరమ్మ ఇళ్లకోసం, ఇంటికో బల్బ్ అనే దానిక్రింద రాష్ట్ర ప్రభుత్వానికి ప్రజెన్‌టేషన్ కూడా ఇచ్చారు. రాష్ట్రాలు కట్టేటువంటి లక్షలాది ఇళ్లకు ఈ స్కీమును ఉపయోగించి వాళ్లకు లైట్స్ ఇచ్చేటువంటి విధానం. సోలార్ లైట్ తయారు చేసేటువంటి సిస్టం అది. తప్పనిసరిగా అదిగనుక చేసినట్లయితే, లక్షలాదిమంది కుటుంబాలకు ఉపయోగపడుతుంది. తప్పనిసరిగా తమద్వారా చేయడానికి ఏమైనా అవకాశం ఉందా, లేదా మంత్రిగారిని అడుగుతున్నాను.

డాక్టర్ కె.రాజ్యలక్ష్మి ః అధ్యక్షా, ముఖ్యంగా ఇప్పుడు మన మందరం కూడా సోషల్‌వెల్ఫేర్ హాస్టల్స్, ట్రైబల్ వెల్ఫేర్ హాస్టల్స్ గురించి మనం ఆలోచిస్తున్నాం. వాటిని మోడ్రనైజ్ చేయాలని కూడా అనుకొంటున్నాం. అందరు ప్రజా ప్రతినిధులవైపు చూడాలనుకొంటున్నాం. 400 మంది పిల్లలున్న స్కూల్స్‌లో టాయిలెట్స్ లేకపోగా, స్నానాలకు ప్రొవిజన్ లేనప్పుడు, వాళ్లకు ముందు పరిశుభ్రత గురించి చెప్పాల్సిన బాధ్యత మన మీద ఉన్నప్పుడు, అటువంటి హాస్టల్స్‌లో, ప్రథమంగా కొంత ఖర్చుపెట్టైనాగాని సోలార్ హీటర్స్ గనుక పెట్టినట్లయితే ఆ పిల్లలు ప్రతిరోజు స్నానాలు చేసుకోవడానికి అవకాశం ఉంటుంది.

ఈ యస్.సి, యస్.టి, బి.సి హాస్టల్స్‌లో 200 లకు మించి పిల్లలు ఉన్నటువంటివాటికి, ఇండస్ట్రీస్ వాళ్లందరికీ మనం ఇవిపెట్టుకోమని చెప్పడం కాకుండా, మన ప్రభుత్వ వసతి గృహాలలో ఇటువంటి సోలార్ హీటర్స్ పెడితే బాగుంటుందని నా అభిప్రాయం.

అంతేకాకుండా, 1వ తరగతి నుండి 5వ తరగతి వరకు చదువుతున్న పిల్లలు. వాళ్లంతట వాళ్లే బట్టలు ఉతుక్కోవాలి వారికి ఉతుక్కోవడం చేతగాక అవి అట్టల్లాగా తయారవుతాయి. అక్కడ కూడా నాన్ కన్వెన్షన్ ఎనర్జీ ప్రకారం ఏవైనా వాషింగ్ పర్పస్‌కి సోలార్ హీటర్స్ ఇవ్వడానికి అవకాశం ఉంటుందా? ఇది చాలా ముఖ్యమైన పరిణామం.

ఉ. 10.30

మిస్టర్ ఛైర్మన్:- ఈ సోలార్ విషయంలో కొంచెం పబ్లిసిటీ కూడా కావాలి ఎందుకంటే కామన్ మ్యాన్‌కు చాలా ఉపయోగము. చీప్ అని కొంతమంది అంటారు, కాస్లీ అని కొంత మంది అంటారు. దీనికి మెకానిజం ఎక్కడ దొరకడం లేదు. మా ఇంట్లో ఉంది కాని మెకానిక్ లేడు. అది అవుటా ఆర్డర్ అయ్యింది. దానికి పాపులారిటీ కొంచెం అవసరం

శ్రీ బి. చెంగల్ రాయుడు:- అధ్యక్షా, ఈ నాన్ కన్వెన్షనల్ ఎనర్జీ మన రెగ్యులర్ ఎనర్జీ కన్న చీప్ అవుతుందా, కాస్లీ అవుతుందా? సామాన్యుడికి అది అందుబాటులో ఉందా లేదా? ఇది కోటీశ్వరుడి సొత్తా, బీదవాడి సొత్తా? ఈ మూడింటికీ జవాబు చెబితే మంచిది .

శ్రీ జి. వెంకట రమణా రెడ్డి:- అధ్యక్షా, సరే మీరు కూడా అడిగారు. కాని ఈ రోజు సోలార్ ఎనర్జీని ఉపయోగించుకోవాలి. మొన్న మేము ఈ కమిటీ టూర్‌లో వెళ్లాము బండిపూర్‌లో, కర్నాటకలో, ఫారెస్ట్ ఏరియాలో అక్కడ కరెంట్ లేని దగ్గర చాలా సక్సెస్‌ఫుల్‌గా సోలార్ ఎనర్జీ నడుస్తున్నది. కాబట్టి ఎక్కడైనా ఈ రోజు గ్రామాలలో విద్యుత్తు అనుకున్నంత రావడం లేదు కాబట్టి సోలార్ ఎనర్జీని బాగా విరివిగా ప్రచారం చేస్తూ అందరికీ పేదవాళ్లకు కూడా అందుబాటులోకి తీసుకొచ్చే విధంగా మరి ప్రభుత్వం ఏమైనా సబ్సిడీపైన ఇస్తదా, ఇస్తే అది కొనుక్కోవడానికి, దాన్ని మెయింటెనెన్స్ చేయడానికి కూడా ఎప్పటికీ అందుబాటులోకి తీసుకువచ్చే ఆలోచన ఏదైనా ఉందా అని ఈ సందర్భంగా అడుగుతున్నాను?

శ్రీ మహమ్మద్ అలీ షబ్బీర్ :- అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పింది నేను టోటల్‌గా ఏకీభవిస్తున్నాను . తమరికి కూడా చెప్పడం జరిగింది. ఈ హీటర్స్ కాని సోలార్ కాని ఎలక్ట్రిసిటీ విషయంలో కానీ దీనిని డెవలప్ చేయాలా అనే ఉద్దేశ్యంతోనే మన ప్రభుత్వం ఈ ఆగస్ట్ 2004 లో మేం జి.ఓ కూడా ఇవ్వడం జరిగింది. ఈ జి.ఓ కొన్ని మున్సిపాలిటీస్ పాటిస్తున్నారు, కొన్ని మున్సిపల్ కార్పోరేషన్స్ పాటించడం లేదు. మల్టీస్టోరీడ్ బిల్డింగ్స్ విషయంలో కానీ లేకుంటే మన హోటల్స్, లాడ్జెస్, హస్పిటల్స్, హస్టల్స్ కూడా చెప్పినారు. అలాంటి చోట ఈ సోలార్ ఎనర్జీని తీసుకు రావాలి అనే ఉద్దేశ్యంతో ఉన్నాం. కానీ ఈ విషయం కాస్టు ఎక్కువ కావడం వల్ల ఎవరూ ముందుకు రావడం లేదు. కాని ఒక మూడు సంవత్సరాల్లో చూస్తే మనకు ఒక కామన్ హౌస్‌లో మూడు నుంచి నాలుగు యూనిట్ల కరెంటు మనకు అవసరం పడుతుంది. కానీ మనం ఈ యొక్క 15,000 నుంచి 16,000 మొట్టమొదటి సారిగా దానికి కొనవలసి ఉంటుంది కాబట్టి అంత కాస్టు ఎవరు పెట్టాలి అనే ఉద్దేశ్యంతో ముందుకు రావడం లేదు. దీని విషయంలో కేంద్ర ప్రభుత్వం చాలా సబ్సిడీతో ముందుకు వస్తుంది. పోయిన సంవత్సరం ఆగస్టులో నేషనల్ కాన్ఫరెన్స్ కూడా హైదరాబాద్‌లో జరిగింది. అన్ని గ్రామాలనుంచి విద్యార్థుల దగ్గర నుంచి మొదలు పెట్టుకుని ప్రతివాళ్లు దాంట్లో పార్టిసిపేట్ చేసి విలేజ్ వైజ్‌గా దీన్ని పబ్లిసిటీ కూడా చేస్తున్నాం. గవర్నమెంట్, కేంద్ర ప్రభుత్వం మీకు సబ్సిడీ ఇస్తుంది, కేంద్ర

ప్రభుత్వం లోన్ అరేంజ్‌మెంట్ చేస్తుంది కాబట్టి ఇన్షియల్ కాస్టు కొంచం ఎక్కువగా ఉన్నా లాంగ్ రన్‌లో, ఫ్యూచర్‌లో మీకు ఎంతో బెనిఫిట్ ఉంటుంది అని చెప్పడం జరిగింది. మెంబర్స్ అందరు కూడా చెప్పినారు దీన్ని మ్యాండేట్‌గా చేసేటందుకు చర్యలు తీసుకుంటాం.

శ్రీమతి పుల్లా పద్మావతి:- అధ్యక్షా, ఈ మధ్య నేను గెలిచిన దగ్గర నుంచి యస్.సి కాలనీస్‌లలో కరెంట్ తీసేసి పదిహేను రోజుల వరకు వాళ్లకు కరెంట్ ఇవ్వడం లేదు. అంటే వాళ్లు బిల్లు కట్టకపోతేనే తీసివేస్తున్నారు, కొంత మేర కట్టించి ట్రాన్స్‌కో వాళ్లను మేం ఎంత రిక్వెస్ట్ చేసినా కూడా వినటం లేదు. టోటల్‌గా మా కమ్యూనిటీ వాళ్లకు ఈ యొక్క బిల్స్ విషయంలో అవేర్‌నెస్ తక్కువ. అయితే నేను మీ ద్వారా ప్రభుత్వానికి విన్నవించుకునేది ఏమిటంటే మనకు సూర్యరశ్మి బాగా మెండుగా దొరుకుతుంది. అందువల్ల మీరు ఇది ఒక పెద్ద ప్రాజెక్టుగా తీసుకుని యస్.సి, యస్.టి కాలనీస్‌లలో వాళ్లకు సోలార్ ఎనర్జీ ద్వారా కరెంట్ ఇప్పించే ప్రతిపాదన మీరు ఆలోచిస్తే బాగుంటుందని నా అభిప్రాయం .

శ్రీ మహమ్మద్ ఆలీ షబ్బీర్ :- అధ్యక్షా, ఈసీఐఎల్ వాళ్లు రాజీవ్ జ్యోతి సోలార్ లైటు developed for weaker section housing గురించి ఈ స్కీం మొన్ననే గౌరవ ముఖ్యమంత్రిగారి దగ్గర వాళ్లు డెమోన్‌స్ట్రేషన్ చేశారు. ఇది పరిశీలనలో ఉంది. వీకర్ సెక్షన్ హౌసింగ్ కాలనీస్ ఎక్కడైతే కడుతున్నారో అట్లాంటి చోట ఈ సోలార్ హీటర్స్‌కు ఈ లైటు అక్కడ పెట్టించాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం పరిశీలనలో ఉంది. దీని విషయంలో కూడా అలోచిస్తాము .

## REHABILITATION FOR CHILD LABOUR

Q No. 134 (744) :
Sri B. Kamalaker Rao

Will the Minister for Labour & Employment be pleased to state:

a) Whether it is a fact that the Government has taken-up a drive to set free child labourers working in different sectors;

b) if so, the details thereof and

c) the district wise number of child labourers liberated during the last three years and the steps taken to rehabilitate them?

Minister for Labour & Employment (Sri G. Vinod)

a) Yes sir,

b) The details of activities performed under the drive in the last three years are as follows:

| | During the year | | |
|---|---|---|---|
| | 2005 | 2006 | 2007 |
| 1. No. of prosecutions filed | 1928 | 4826 | 6191 |
| 2. No. of claims filed under minimum Wages Act | 5531 | 16276 | 13505 |
| 3. No. of children liberated | 12669 | 36448 | 27932 |
| 4. No. of children admitted in NCLP Centres | 57400 | 48936 | 22932 |
| 5. Children mainstreamed | 33,133 | 35975 | to be Streamed in |

c) Number of child labour liberated in the last three years is like this: In 2005, 12669, in 2006, 36448 and in the year 2007 it is 27932 children. The children liberated from child labour are admitted in NCLP Centers under Rajiv Vidya Mission (Sarva Siksha Abhiyan) and later on mainstreamed in the regular system of education as a measure of rehabilitation. .

SRI B. KAMALAKER RAO: Mr. Chairman, Sir, I would like to know from the Government as to whether we are following the constitutional provisions for reduction of child labour up to the age of 14 years. Several multi-national companies in our state particularly in the districts like Mahabubnagar, Kurnool, Ranga Reddy Medak re employing the child labour thereby violating the provisions of various labour acts. Further, the Labour Act was enacted when Sri G. Venkataswamy was the Minister for Labour at Centre and how his son-in-law is the Minister for Labour. In this connection, I would like to know as to what action is going to be initiated by the Government to save these children from the clutches of the industrialists

డా. కె. రాజ్యలక్ష్మి:- అధ్యక్షా, బాల కార్మికులను విముక్తి చేయడానికి ప్రభుత్వం ఎన్ని కార్యక్రమాలు చేపట్టినా ఈ మధ్య కాలంలో పదవ క్లాసు పరీక్షకు వెళ్లడానికి కొంచం ఆలస్యంగా అప్లికేషన్‌ఫాం ఇచ్చారన్న వంకతో చాలా మంది పిల్లలను పంపడానికి నిరాకరించిన మాట వాస్తవమేనా? ఇప్పటికైనా పునరావాసంలో లేటుగా జాయిన్ అవ్వడం లేటుగా అప్లై చేయడం ఇటువంటివి కామన్ కాబట్టి ఇప్పటికైనా వారిని పరీక్షకు పంపిస్తున్నారా లేదా? ఇన్ని సంవత్సరాలు బ్రిడ్జి స్కూలులో ఎంతో కష్టపడి వాళ్లు చదువుకున్న తర్వాత ఒకటి రెండు రోజులు ఆలస్యం అన్న కారణంతో వాళ్లను పరీక్షకు పంపించకపోవడం చాలా దారుణం .

ఉ. 10.40

పదవ క్లాసు పరీక్షకు వెళ్లడానికి కొంచెం ఆలస్యంగా అప్లికేషన్ ఫారమ్స్ ఇచ్చారన్న వంకతో చాలా మందిని పరీక్షకు పంపడానికి నిరాకరించిన మాట వాస్తవమేనా. ఇప్పటికైనా పునరావాసంలో లేటుగా జాయిన్ కావడం, లేటుగా అప్లై చేయడం ఇటువంటివి జరిగేవి కామన్ కాబట్టి, ఇప్పటికైనా వారిని పరీక్షకు పంపిస్తున్నారా, లేదా. ఇన్ని సంవత్సరాలు బ్రిడ్జి స్కూలులో ఎంతో పాపం కష్టపడి చదువుకున్న, ఒకటి, రెండు రోజుల ఆలస్యం అనే కారణంతో వారిని పరీక్షకు పంపించకపోవడం అన్యాయమని తెలియజేస్తున్నాను.

శ్రీ యం .వెంకట శివా రెడ్డి: ఇప్పుడు ప్లాస్టిక్ అండ్ పాలిథిన్ అగ్రిగేషన్ యూనిట్‌లు జియాగూడలో చాలా మంది పిల్లలు వున్నారని చెప్పెసి వాలంటరీ ఆర్గనైజేషన్స్ కంప్లైంట్ ఇచ్చారు. కాని పోలీసు ఎంక్వయిరీలో ఓన్లీ 25 మందిని తీసుకురావడం, వాళ్లను ట్రాన్సిట్ హోమ్ కు మార్చడం జరిగింది. కాని ఇప్పటికీ అక్కడ వందల మంది ఈ పాలథిన్ అగ్రిగేషన్ యూనిట్‌లో వున్నారని అందరికి తెలిసిన విషయం. కాబట్టి దాని మీద చర్య తీసుకోమని, కేవలం ఇలాంటి ట్రాన్సిట్ హోమ్స్‌కు పంపడమే కాకుండా రిహబిలిటేషన్ చేసేటట్లు దానికేమన్న అలకేషన్స్ చేస్తున్నారా అనేది నా ప్రశ్న.

శ్రీ బి. రాధాకృష్ణయ్య: అధ్యక్షా, ఈ బాల కార్మికుల వ్యవస్థ అనేటటువంటిది చాలా సున్నితమైనటువంటి వ్యవస్థ.

మిష్టర్ ఛైర్మన్: డైరెక్టుగా ప్రశ్న వేయండి. ఉపోద్ఘాతం వద్దు.

శ్రీ బి.రాధాకృష్ణయ్య: అధ్యక్షా, ఉపోద్ఘాతం చేయడం లేదు. దయచేసి నేను చెప్పేది ఏంటంటే, రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు గాని, ఎన్.సి.ఎల్.పి. గాని ఎంతో చేసినప్పటికి కూడా బాల కార్మికుల వ్యవస్థ తగ్గ ముఖం అనుకున్నంత రీతిలో proportionate to the expenditure of the Government కావడం లేదు. దీనికి మైన్ రీజన్ ఏమంటే, దయచేసి నేను మంత్రి గారిని మీ ద్వారా కోరేదేమంటే ఇప్పుడు ఈ స్టూడెంట్స్‌ను తీసుకెళ్లి, చైల్డ్ లేబర్‌ను తీసుకెళ్లి, స్కూల్‌లో చేర్పించడం, వాళ్లు మళ్లీ డ్రాప్ ఔట్స్ కావడం మళ్లీ ఆ డ్రాప్ ఔట్స్ లెక్క పెట్టుకోవడం జరుగుతుంది. కాబట్టి, may not the question, awareness is an important one అనేటటువంటిది పేద ప్రజల్లో వాళ్ల పిల్లలను చదివించాలనేటటువంటి awareness is very important అనే విషయం ప్రభుత్వం గుర్తించిందా, లేదా, పోతే ఈ చైల్డ్ లేబర్ పద్నాలుగు ఏళ్ల వయస్సు వరకు చైల్డ్ లేబర్‌ను తీసుకెళ్లేటప్పుడు, ఇది ఇరాడికేట్ కావాలంటే unless it is linked with vocational training simultaneously, eradicate అయ్యే అవకాశం లేదు అనే విషయం ప్రభుత్వం వారు గుర్తించారా లేదా, అని చెప్పవల్సిందిగా కోరుతున్నాను.

శ్రీ బి.మోహన్ రెడ్డి: అధ్యక్షా, ఈ బాల కార్మికుల నిర్మూలన అనేటటువంటిది చాలా ముఖ్యమైనటువంటి అంశం . అయితే పద్నాలుగు సంవత్సరాల వయస్సు వున్నటువంటి పిల్లలు బడికి పోనటువంటి పిల్లలను అందరిని గూడా బాల కార్మికులుగా మరి గుర్తించే అవకాశం ఉందా లేదా మంత్రి గారు చెప్పాలి. కంపల్‌సరి అయినా, ఒక ఫ్యాక్టరీలోనైనా, ఒక హోటల్‌లోనైనా పనిచేస్తేనే ఆయన బాల కార్మికుడు కాదు.ఆయన స్కూలుకు వెళ్లడం లేదు అంటే, ఖచ్చితంగా బాల కార్మికుడుగా ప్రభుత్వం గుర్తిస్తున్నదా, లేదా, గుర్తిస్తే ఏమి చర్యలు తీసుకుంటున్నారు. ఎందరు మంది బాల కార్మికులు ఈ రాష్ట్రములో వున్నారు.

శ్రీ జి. వినోద్: సర్, గౌరవ సభ్యులందరూ చైల్డ్ లేబర్ గురించి ప్రత్యేకంగా చెప్పిన వ్యాఖ్యలను మేము నోట్ చేసుకున్నాం . ప్రత్యేకంగా ఏందంటే, yes, child labour is a real serious problem in the entire Country.

శ్రీ బి.మోహన్ రెడ్డి: మంత్రి గారు తెలుగులో చెప్పండి సార్.

శ్రీ జి. వినోద్: తెలుగులోనే చెబుతున్నాను సార్, I am putting both combined together. రెండు కంబైండ్ చేస్తున్నాను. మీరు తెలుగులో మాట్లాడమన్నారు.

శ్రీ యస్ .ఇంద్రసేనా రెడ్డి: ఇంగ్లీషులో మాట్లాడితే తప్పేమున్నది.

(అంతరాయం)

MR. CHAIRMAN : Indrasena Reddy always a side hero, not hero. He never put a question. But come to the question, he always wants to be a side hero. He doesn't wants to be a hero. Now, put your question, I will allow. మినిష్టరు గారు తెలుగులోనే మాట్లాడడానికి ప్రయత్నం చేయండి.

శ్రీ జి.వినోద్: సర్, చెబుతున్నాను కదా.

శ్రీ బి.మోహన్ రెడ్డి: మేము నేర్పించి, నేర్పించి చాలయ్యింది. అయిపోయాం . ఇంద్రసేనారెడ్డి గారికి తెలియదేమో. క్లాస్ పెట్టమను, నేర్పడానికి మేము సిద్ధంగా వున్నాము. మాకోసం కాదు. మనం తెలుగును ప్రోత్సహించాలి, తెలుగును మాట్లాడేందుకు ఇతరులను కూడా ప్రోత్సహిస్తే, అభివృద్ధి అవుతుంది. మాతృ బాష అని చెబుతున్నాం .

(అంతరాయం)

SRI G. VINOD : Sir, I respect the wishes of the members. ఏందంటే ఈ incidents of child labour అనే పాయింట్ చాలా ముఖ్యము. మొత్తం ఆంధ్రరాష్ట్రములోనే కాదు, మొత్తం భారత దేశంలో కూడా అంతే ముఖ్యం. ప్రత్యేకంగా ఆంధ్ర రాష్ట్రంలో మనం తీసుకున్న స్టెప్పును తెలియచేస్తాను. ప్రజాస్వామ్యంలో ఒక రెవల్యూషన్ రావాల్సిన అవసరం కూడా వుంది. రాష్ట్ర ప్రభుత్వం ద్వారా తీసుకున్న ప్రతి స్టెప్పు, we are doing our best. వీళ్లకు సరైన టీచింగ్ ఇవ్వాలని సర్వ శిక్ష అభయాన్ ద్వారా వాళ్లందరి పిల్లలను ఎవరెవరిని తీసుకుంటున్నామో, వాళ్లకు ఎన్.సి.ఎల్.పి. అనే పర్టికులర్ ఆర్గనైజేషన్స్‌లో వాళ్లకు ట్రైనింగ్ ఇచ్చే ఏర్పాటును రెగ్యులర్‌గా పెడుతున్నాం. దాంట్లో పెద్ద యెత్తున సక్సెస్ కావడానికి మేము పూర్తిగా ప్రయత్నిస్తున్నాం . రెండవ పాయింట్ ఏమంటే I am trying my best, next point ప్రతేకంగా మిడిల్ క్లాస్ రూరల్ బ్యాక్ గ్రౌండ్‌లో వున్న వారిని, ప్రత్యేకంగా పేరెంట్స్ అందరిని మేము చాలా పెద్ద యెత్తున రిక్వెస్టు చేసుకుంటున్నాం . ఎన్.జి.ఓ. ఆర్గనైజేషన్స్‌తో కూడా మాట్లాడడం జరిగింది. వాళ్లకు ప్రత్యేకించి ఒక అవేర్‌నెస్ క్యాంపు అనేటటువంటిది మన రాధాకృష్ణయ్య గారు చెప్పినట్లు పెట్టవలసి ఉంటుంది. వారి పాయింట్ గురించి కూడా ప్రత్యేకంగా మేము ఎన్.జి.ఓ.స్‌తో మాట్లాడి, రాష్ట్ర ప్రభుత్వం ద్వారా లేబర్ డిపార్టుమెంటుకు సంబంధించిన కన్‌సర్న్డ్ అథారిటీస్‌తో చర్చించి ప్రతి ఏరియాలో, కర్నూలు, ఇంకా ప్లాస్టిక్ ఇండస్ట్రీస్‌లో ఎక్కడెక్కడ ఈ కేసులు బుక్ చేయవలెనో ప్రత్యేకంగా దీన్ని టేక్ అప్ చేస్తున్నాం . ఇది పబ్లిక్ నుంచి రావలసిన రెవల్యూషన్, రాష్ట్ర ప్రభుత్వానికి వాళ్లు సపోర్టు చేస్తే బాగుంటుంది. వేరే డిపార్టుమెంటు వారిని మేము రిక్వెస్టు చేస్తున్నాం . we are trying to combine the unified effort to see the child labourను ఎంత తగ్గిస్తే బాగుంటుందా అని, ఆ కార్యక్రమాన్ని పెద్ద యెత్తున పెట్టుకుంటున్నాం. పెద్దలు రాజశేఖరరెడ్డి గారు తీసుకున్నటువంటి చైల్డ్ లేబర్ ఇరాడికేషన్ ప్రొగ్రాంను సక్సెస్ చేయడానికి ప్రత్యేకంగా మా డిపార్టుమెంటు ద్వారా ఎక్కడెక్కడ వాళ్లకు ఎడ్యుకేషన్ ఇచ్చి వాళ్లకు ఒక ట్రైనింగ్ కార్యక్రమాన్ని పెట్టి ప్రత్యేకంగా పిల్లలను ఎవరైనా సరే వాళ్లు స్కూల్ ఎడ్యుకేషన్ నుంచి బయటకు వచ్చిన తరువాత వొకేషనల్ ట్రేడ్స్ అయినటువంటి టైలరింగ్ మరియు ఎంబ్రాయిడరింగ్, పెయింటింగ్, చాక్‌పీస్ మేకింగ్, అగర్‌బత్తి మేకింగ్, బాస్కెట్, వుల్లన్ సెట్టింగ్, సోప్, లిక్విడ్ ప్రిపరేషన్, వంటివి వారికి నేర్పించాలని ఒక కార్యక్రమాన్ని ప్రత్యేకంగా పెట్టుకొని ఈ సర్వ శిక్ష అభయాన్, ఇంకా మా డిపార్టుమెంటు, వేరే, వేరే డిపార్టుమెంటులకు అందరికి చెప్పడం జరిగింది.

(అంతరాయం)

శ్రీ ఏ. రేవంత్ రెడ్డి: పేరు మారింది, సర్వ శిక్ష అభయాన్ కాదు, మంత్రి గారికి తెలియకపోతే, ఎట్లా, రాజీవ్ విద్యా మిషన్ గా పేరు మార్చారు.

(అంతరాయం)

మిష్టర్ ఛైర్మన్: రేవంత్ రెడ్డి, ప్లీజ్ మంత్రి గారిని చెప్పనీవు.

SRI G. VINOD : No, sir, let me make one submission to the House, whether it is Rajiv Vidya Mission or Sarva Siksha Abayan, ultimately we have to see, whether the purpose being served or not. Now Gentleman, if you want to accuse me that I do not know the name of the scheme or any thing of that kind, it is not only one Department which I am handling. It is connected with so many other Departments. You can't say so. I have got all the Departments under my control. Please try to understand. I am trying to make with more clarity.

(అంతరాయం)

మిష్టర్ ఛైర్మన్: మోహన్‌రెడ్డి గారు అదికాదండి మంత్రిగారూ ఒకటి 14, 15 సంవత్సరాల వయస్సు ఉన్నటువంటి వారు స్కూలుకు పోకుండా ఉన్నవారిని కూడా గుర్తిస్తారా ఈ చట్టం క్రింద? లేకపోతే ఏమి చర్య తీసుకుంటారు?

శ్రీ జి.వినోద్ : సార్, కొన్ని రూల్స్ అండ్ రెగ్యులేషన్స్, గైడ్ లైన్స్ ఫ్రేమ్ అయి వున్నాయి. మన మోహన్ రెడ్డి గారు రిక్వెస్టు చేసిన పాయింట్‌ను 14 సంవత్సరాల లోపున, it will not be recognized only which are above 15 only. We will recognize, ఇది ఏంటంటే, children who are below the age of 14 years are considered as child labour.

మిష్టర్ ఛైర్మన్: ఇక్కడ వయస్సు కాదు ప్రాబ్లమ్, 14, 15 అని కాదు. స్కూలుకు పోకుండా, ఇంటిలో వుండి, కార్మికుడిగా, లేకుండా ఇంటిలో వుంటే స్కూలుకు పోకుండా వుంటే, 14 గాని, 15 గాని, బాల కార్మికుల చట్టం క్రింద గుర్తించి ఏమైనా చర్య తీసుకుంటారా.

శ్రీ జి. వినోద్: సార్, ఇప్పుడు వాళ్ల ఎడ్యుకేషన్ తీసుకోవాలి. వాళ్లు ఏమి పనిచేయకపోతే, how will they be considered as child labour?

శ్రీ బి.మోహన్ రెడ్డి: జాతీయ, అంతార్జాతీయ స్థాయిలో చాలా సభలలో పాల్గొని ప్రసంగించాను. చాలా మేధావి వర్గం వాళ్లు కూడా దానిని రెకమెండ్ చేశారు. దయచేసి ఆయన హోటళ్లలోనూ, ఇండస్ట్రీస్‌లలోనూ పని చేయించాల్సిన అవసరం లేదు. 14 ఏళ్ల వయస్సు వున్న బాలుడు, ఖచ్చితంగా పాఠశాలకు వెళ్లాలి. పాఠశాలకు వెళ్లకపోతే బాలకార్మికునిగా గుర్తిస్తేనే మనం న్యాయం చేయగల్గుతాం .

శ్రీ పొంగులేటి సుధాకర్ రెడ్డి: అధ్యక్షా, మీ ద్వారా గౌరవ మంత్రి గారికి మనవి. ఇప్పుడు బాల కార్మికుల సమస్య విషయంలో ఒక మోడల్‌గా ప్రజాపతినిధులు అందరూ కూడా అసలు ముందు మనం పాటించి, క్రింద గ్రామ సర్పంచ్ దగ్గర నుంచి ఎం .ఎల్.ఏ.,ఎం .ఎల్.సి.,లు, జెడ్.పి.టి.సి.లు అంతా ఈ డెమాక్రటిక్ సెట్ అప్‌లో చట్టాన్ని స్ట్రిక్ట్‌గా ఇంప్లిమెంట్ చేయండి. నా వరకు నేను, నేను తప్పని సరిగా మా ఏరియా, మా ప్రాంతంలో తప్పని సరిగా చూస్తానని అదే అందరూ ప్రజా ప్రతినిధుల ద్వారా చేస్తే చాలా సిరియస్‌నెస్ వుంటుంది. అట్లా అవేర్‌నెస్ తీసుకుని వస్తామని చెప్పేసి, గౌరవ మంత్రి గారికి మీ ద్వారా నేను తెలియజేస్తున్నాను. దీన్ని స్ట్రిక్టుగా అట్లా చేస్తే తప్ప, ఆ రకంగా వస్తే తప్ప మనం దీన్ని ఇంప్లిమెంట్ చేయలేము.

ఉ. 10.50

నా వరకూ నేను తప్పనిసరిగా మా ప్రాంతంలో చేస్తాను. అందరూ ప్రజాప్రతినిధుల ద్వారా చేస్తేనే దాని సీరియస్‌నెస్ ఉంటుంది. అట్లా అవేర్‌నెస్ తీసుకువద్దామని గౌరవ మంత్రి గారికి తెలియ జేస్తున్నాను. డైరెక్టుగా చేస్తే తప్ప మనం దీనిని ఇంప్లిమెంటు చేయడంలో సీరియస్‌నెస్ ఉండదని మనవి చేస్తున్నాను.

Question No. 135 (981) and 136 (1147) :
MR. CHAIRMAN : Question No. 135 and 136 are postponed.

FREE POWER FOR AGRICULTURE

Question No. 137 (1293 ).
By Sarvasri Palle Raghunatha Reddy, Yalamanchili Venkata Babu, Rajendra Prasad, Dadi Veerabhadra Rao,

Will the Minister for Energy be pleased to state :

a) Whether it is a fact that the Government has given assurance to give 50,000 free power connections and 1,00,000 temporary connections per annum for agriculture;

b) The extent to which the said assurance has been implemented for the past four years;

c) The total number of illegal connections and the number of connections regularized and disconnected therein;

d) Whether it is a fact that due to shortage of power connections, the extent of lcultivable land has decreased; and

e) If so, the action taken in the matter?

Minister for Energy & Coal, Minorities Welfare, Wakf, Urdu Academy
(Sri Mohammed Ali Shabber)

a) Yes Sir,

b) Government has been approving release of 1,50,000 new agriculture services every year. 88,972 new agriculture services under free power category and 1,79,645 new agriculture services under Tatkal Scheme totaling to 2,68,617 were released since first April, 2004 till date.

c) Approximately 3 lakh un-authorised agriculture connections are existing in the State. Out of which, 1,67,357 connections are regularized to date and 25,828 un-authorized agriculture connections are disconnected till date. However, the DISCOMs are taking necessary steps to regularize the un-authorised agriculture connections.

d) No Sir,

e) Does not arise.

శ్రీ పల్లె రఘునాథరెడ్డి : అధ్యక్షా, ఈ ప్రభుత్వం అధికారంలోకి రాకముందు రైతులకు 12 గంటలపాటు ఉచిత విద్యుత్తును ఇస్తామని చెప్పారు. తర్వాత 9 గంటలని, అ తర్వాత 7 గంటలని అన్నారు.

( ట్రెజరీ బెంచీల నుంచి అంతరాయం)

తర్వాత 9 గంటలు ఇస్తామన్నారు. తర్వాత 7 గంటలని పగలు 4 గంటలు, రాత్రి 3 గంటలూ అన్నారు. ప్రజలు భయాందోళనలు, సందేహాలతో ఉన్నారు. ఎన్ని గంటలు నిరాటంకంగా ఇస్తారనేది మంత్రి గారు చెప్పాలి.

రెండవది, మంత్రి గారు స్టేట్‌మెంటు ప్రకారం 1 లక్షా 50 వేల కనెక్షన్సు ఇస్తామని అంటు న్నారు. 4 సంవత్సరాలు జరిగాయి. 6 లక్షల కనెక్షన్సు రావాలి. అడ్మిట్ అయ్యారు. 2,65,617 ఇచ్చా మన్నారు. మిగిలిన 2,31,383 ఇవ్వడానికి ప్రభుత్వం ఎందుకు విఫలమయ్యింది? అవి ఎప్పటిలోగా ఇస్తారు?

మూడవది, రాత్రివేళలో దయ్యాలు తిరిగే వేళ కరెంటు ఇవ్వడం వల్ల 2,600 మంది రైతులు విద్యుత్ షాక్ వల్ల మరణించారు. వారికి ఏమైనా ప్యాకేజి ఇచ్చారా? మిగిలిన వారికి ఎంతమందికి ఇస్తారు?

ఐఎస్ఐ మోటార్సు గాని, ఫుట్‌వాల్వ్సు గాని, కెపాసిటర్సు గాని మార్చడానికి రైతులకు సబ్సిడీ ఇస్తారా? కదిరి, నల్లమడల్లో రైతులు చాలా ఇబ్బందులు పడుతున్నారు. వారికి ప్రత్యేకమైన ప్యాకేజి ఇచ్చి, రైతులను ఆదుకునే ప్రయత్నం ఏదైనా ప్రభుత్వం చేస్తుందా? తమరి ద్వారా మంత్రి గారిని అడుగుతున్నాను.

శ్రీ వై.వి.బి.రాజేంద్రప్రసాద్ : అధ్యక్షా, గౌరవ మంత్రి గారు కనెక్షన్సు ఇస్తామన్నారు. సంతోషం. ఎందుకంటే, మీ ద్వారా మంత్రి గారిని రిక్వెస్టు చేసేది, గతంలో విద్యుత్ సంస్కరణలు తీసు కువచ్చింది చంద్రబాబు నాయుడు గారు. విద్యుత్ ఛార్జీలను స్వల్పంగా పెంచితే అవి తగ్గించాలని ఇప్పటి ముఖ్యమంత్రి, అప్పటి ప్రతిపక్ష నాయకులు రాజశేఖర రెడ్డి గారు ఆమరణ నిరాహార దీక్ష చేసిన విషయం అందరికీ తెలుసు.

ఆ రోజున మన ముఖ్యమంత్రి గారు విద్యుత్ ఛార్జీలను తగ్గించమని ఆమరణ నిరాహారదీక్ష చేశారు. మరి ఈ రోజు అధికారంలోకి వచ్చేక ఎందుకు విద్యుత్ ఛార్జీలను తగ్గించడం లేదు? రెండ వది, సంస్కరణలను ప్రవేశపెట్టడం ద్వారా విద్యుత్ ఛార్జీలు తగ్గుతాయని స్పష్టంగా చంద్రబాబు నాయుడు గారు ప్రకటించడం జరిగింది. దాని ప్రకారం ఈ రోజు చక్కగా విద్యుత్ లభిస్తోంది. మరి చంద్రబాబు నాయుడు గారు రాచబాట వేస్తే మీరు ఎందుకు తగ్గించరు? ఎందుకు దాటవేస్తున్నారు?

శ్రీ జి. వెంకట రమణా రెడ్డి : అధ్యక్షా, సబ్జెక్టుకు సంబంధం లేకుండా సభ్యులు మాట్లాడిన పుడు ఆ పద్ధతి తప్పు అంటారు. సభా సాంప్రదాయాలు అంటారు. దయచేసి, రైతులకు ఉచిత

విద్యుత్తు ఇస్తామని ప్రభుత్వం అన్నది, ఇస్తోందా లేదా అని అడగాలి. అంతే గాని ఛార్జీలు తగ్గిస్తే బాగుంటుందని మంత్రి గారిని అడిగితే, సరే. దానికి మంత్రి గారు చెబుతారు.

నేను ప్రశ్న అడుగుతున్నాను. తత్కాల్ స్కీము కింద 1 లక్షా 79 వేల 645 కనెక్షన్సు ఇచ్చినట్లు చెప్పారు మంత్రి గారు. తత్కాల్ స్కీములో ఒకసారి డబ్బులు కట్టించుకుంటారు. తర్వాత మళ్లీ వసూలు చేస్తారా? గతంలో ప్రభుత్వం వర్షాభావం ఉన్న ఏరియాలను కొన్నింటిని డార్క్ ఏరియాస్‌గా డిక్లేర్ చేసింది. మరి 4 సంవత్సరాలుగా వర్షాలు బాగా పడుతున్నాయి కాబట్టి, డార్క్ ఏరియాలను ఎత్తివేసి, విద్యుత్ కనెక్షన్సును ఇవ్వడానికి వెసులుబాటు కల్పించాల్సిందిగా కోరుతున్నాను.

శ్రీ ఆర్. గోపీనాథ్ : అధ్యక్షా, సభలో మీ ద్వారా చిన్న రిక్వెస్టు ఏమిటంటే, న్యాయంగా ఏం క్వశ్చను కావాలో అది తీసుకుంటే బాగుంటుంది తప్ప, సంబంధం లేని క్వశ్చను గురించి మాట్లాడుతున్నారు. కరెంటు ఛార్జీల విషయంలో గత ప్రభుత్వంలో 7 సార్లు పెంచారు. మన ప్రభుత్వంలో ఇంతవరకూ పెంచలేదు. కాంగ్రెసు ప్రభుత్వంలో పెంచలేదు. మంత్రి గారిని అడిగేది ఏమిటంటే, 7 గంటలు ఉచిత విద్యుత్తు ఇస్తామంటున్నారు. దానిని 9 గంటలు చేసే ఆలోచన ఏమైనా ఉందా? వర్షా కాలంలో 9 గంటలు చేసే ఆలోచన ఏమైనా ఉందా?

ఉ. 11.00

శ్రీ బి. చెంగళరాయుడు : అధ్యక్షా, రైతులకు ఉచిత విద్యుత్ ఇచ్చిన విషయం వాస్తవం. అందులో అనుమానం లేదు. ఇప్పుడే మంత్రి గారు రిఫామ్స్ గురించి చెప్పారు. 2020 విజన్ చెప్పి రాష్ట్రాన్ని 420 చేసి పెట్టారు. మళ్లీ మీరు మాట్లాడుతున్నారా?

(అంతరాయం)

శ్రీ మహమ్మద్ అలీ షబ్బీర్ : గౌరవ సభ్యులు మాట్లాడుతూ, ఈ ప్రభుత్వం సంవత్సరానికి ఒకటిన్నర లక్షల కనెక్షన్ ఇస్తామని చెప్పి, కేవలం రెండు లక్షల68 వేలు మాత్రమే అయ్యాయని ఎందుకంత తక్కువ అయ్యాయని అడిగారు. ఈ నాలుగు సంవత్సరాల్లో మాకు అప్లికేషన్స్ వచ్చాయి, 2004వ సంవత్సరంలో ఒక లక్ష 82 వేలు, 2004-05లో ఒక లక్ష 25 వేలు, 2005-06వ సంవత్సరంలో ఒక లక్షా16వేలు, 2006-07వ సంవత్సరంలో ఒక లక్షా, 2006–07 లో 76, మొత్తం ఆరు లక్షల18 వేల433 అప్లికేషన్స్ వచ్చాయి. డి.డి.లు మాత్రం కేవలం మూడు లక్షల 40 వేలు వచ్చాయి. ఈ మూడు లక్షల 40 వేలలో ఈ రోజు వరకు రెండు లక్షల6 వేల607 ఉంటే సుమారు 80 నుండి 85 శాతం చేశాము. మిగిలినవి, ఈ మార్చి వరకు వంద శాతం అంటే మూడు లక్షల డి.డి.లు ఎంతమందైతే ఇచ్చారో వారికి చేయాలన్నది ఈ ప్రభుత్వానికి ఉంది. ఒక్కటి కూడా పెండింగ్ లేదు. ఈ కాంగ్రేస్ ప్రభుత్వం అధికారంలోకి రాక ముందు, మేము మ్యానిఫెస్టోలో ఉచిత విద్యుత్ ఇస్తామని చెప్పాము. అలాగే అధికారంలోకి వచ్చిన వెంటనే ముఖ్యమంత్రి గారు ఛార్జీ తీసుకొన్న 13 నిమిషాల్లోనే రైతులకు ఉచిత విద్యుత్‌ని ఇచ్చే ఫైల్‌పై సంతకం చేశారు. గౌరవ ముఖ్యమంత్రి గారు పాదయాత్రకు వెళ్లినప్పుడు రాష్ట్ర రైతాంగం చేసుకొంటున్న ఆత్మహత్యల పట్ల చలించిపోయారు. రాష్ట్రంలో వర్షాలు పడకపోవడం, బోరు బావులు ఎండిపోవడం, బోర్స్ ఎండిపోయినా, వ్యవసాయం జరక్కపో

యినా విద్యుత్ శాఖ వారు ఒక హార్స్ పవర్‌కి గాను రూ.425 ల చొప్పున, సంవత్సరానికి రూ.2100లు వసూలు చేయాలని రైతులను ఇబ్బంది పెట్టారు. బకాయిలు కట్టని రైతులపై కేసులు పెట్టి, జైళ్లలో పెట్టిన ఘనత గత ప్రభుత్వానిదని తెలియజేస్తున్నాను. అన్నం పెట్టే సుమారు 46 వేల మంది రైతన్న లను జైళ్లకు పంపించారు. ఇది గమనించిన కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఉచిత విద్యుత్ ఇచ్చింది. మేము ఉచితంగా విద్యుత్ సరఫరా చేస్తామని చెపితే, ఆనాటి ప్రభుత్వం ఉచితంగా విద్యుత్ ఇస్తే కరెంటు తీగల్లో కరెంటు ఉండదు, కేవలం ఆ విద్యుత్ తీగలు బట్టలు ఆరేసుకోడానికే పనికి వస్తాయని అవహేళన చేశారు. కానీ మేము నేడు ఏడు గంటల పాటు నిరంతరరాయంగా విద్యుత్ సరఫరా చేస్తున్నాము. మమ్మల్ని చూసి పంజాబ్ వారు కూడా ఇస్తామని చెప్పి వెనక్కు వెళ్లారు. అలాగే ఆనాడు తమిళనాడు ముఖ్యమంత్రిగా ఉన్న జయలలిత కూడా ఉచిత విద్యుత్ ఇస్తామని చెప్పి చేయలేకపోయారు. మహారాష్ట్ర ప్రభుత్వం ఇంప్లిమెంట్ చేయలేదు. ఇక్కడ ఉచిత విద్యుత్ ఇవ్వడం అ న్నది డా. రాజశేఖరరెడ్డి గారి ఘనతే అని తెలియజేస్తున్నాను.

శ్రీ పల్లె రఘునాంథరెడ్డి : అధ్యక్షా, మంత్రి గార్ని ప్రశ్నకు సంబంధించి స్ట్రెయిట్‌గా సమాధా నం చెప్పమనండి.

శ్రీ మహమ్మద్ అలీ షబ్బీర్ : మీరు ప్రశ్న వేశారు. నన్ను సమాధానం చెప్పనీయండి. రబీలో రూ.2700 కోట్లతో కరెంటు కొని రైతులకు ఒక ఎకరం కాదు, ఒక గజం భూమి కూడా ఎండకుండా చేసే బాధ్యత ప్రభుత్వం పై ఉంది. ఆ విధంగా చేస్తున్నాము. రైతులకు సంబంధించిన రూ.1250 కోట్ల బాకీలను మాఫీ చేసిన ఘనత మాప్రభుత్వానిది. మేము తొమ్మిది గంటల పాటు విద్యుత్‌ని ఇచ్చాము. మీరు 12 గంటలపాటు ఇవ్వమని అంటున్నారు. ఏదైనా ఫైనాన్షియల్ ఇయర్ లో .....

శ్రీ దాడి వీరభద్రరావు : అధ్యక్షా, క్వశ్చన్‌కి సంబంధించిన సరైన సమాధానం చెపితే బాగుంటుంది.

శ్రీ మహమ్మద్ షబ్బీర్ అలీ : మీరు ఎన్ని గంటల పాటు విద్యుత్ సరఫరా చేస్తారని అడిగారు. దానికే సమాధానం చెపుతున్నాను. నా దగ్గర రికార్డు ఉంది. వారి ప్రభుత్వంలో రబి కాలంలో ఏడు గంటలు డే అండ్ నైట్ అని ఇచ్చిన ఆదేశాలు డాక్యుమెంటరీ ప్రూఫ్‌తో ఉంది. తమరు లెటర్ ఇస్తే ఇస్తాను. మీరు మెంబర్స్‌కి పంపించండి. 2003-04 వ సంవత్సరంలో వారి ప్రభుత్వం నుండి ట్రాన్స్ కోకు ఆదేశాలు వెళ్లాయి. మేము ఏడు గంటలే పవర్ ఇస్తామని అది కూడా డబ్బు తీసుకొనే ఇస్తామని అన్నారు. ఇప్పుడు మేము ఎంత సప్లై చేశామంటే, 2003-04వ సంవత్సరంలో 13363 మిలియన్ యూనిట్స్ వారు ఇస్తే, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత గత సంవత్సరం 15636 మిలియన్ యూనిట్స్ అంటే సుమారు 22% అదనంగా కరెంటు రైతులకు సప్లై చేసిన ఘనత ఈ ప్రభుత్వానిదేనని తెలియజేస్తున్నాను. వారి హయాంలో 19 లక్షల కనెక్షన్స్ ఉంటే, ఈ రోజు 26 లక్షల కనెక్షన్స్ ఉన్నాయి.

(అంతరాయం)

ఎందుకు భయపడుతున్నారు. రికార్డ్స్ ఉన్నాయి నేను చెప్పే నిజాలు వినే ప్రయత్నం చేయండి. మన రాష్ట్రంలో రెండు వందల్ల మేగావాట్ల జనరేషన్ ప్లాంట్స్ రెడీగా ఉన్నా గ్యాస్ లేకపోవడం

వల్ల ఈ స్టేషన్‌ని మూసివేశారు. అప్పుడు ఉన్న గౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు గారు, వారి తెలుగుదేశం పార్టీనే దీనికి కారణం. గ్యాస్ ప్రొడ్యూస్ చేసేది ఓ.ఎన్.జి.సి.

(అంతరాయం)

మీరు వినండి. ఎందుకు భయపడుతున్నారు?

శ్రీ దాడి వీరభద్రరావు : అధ్యక్షా, మంత్రులు ఉపన్యాసాలు ఇచ్చి ఎక్కువ సమయం తీసుకోరాదని మనందరం కలిసి బి.ఎ.సి.లో నిర్ణయం తీసుకొన్నాము. నేడు ఉపన్యాసాలకే ఎక్కువ సమయం అవుతోంది.

శ్రీ మహమ్మద్ అలీ షబ్బీర్ : గౌరవ సభ్యులు నన్ను ప్రశ్నలు అడిగారు.

ఉ.11.10

అధ్యక్షా, నేను ఉపన్యాసం ఇవ్వడం లేదు. వారు ప్రశ్న అడిగేరు ఎన్ని గంటల పవర్ ఇస్తున్నారని. మా గవర్నమెంటులో ఇంత చేస్తున్నారని సమాధానం చెప్పాలి కదా. అవును. మీరు 7 గంటలు ఇచ్చారు. వ్రాత పూర్వకంగా ఆర్డర్సు ఇస్తాను. 2004 వ సంవత్సరంలో మేము అధికారంలోకి వచ్చిన తర్వాత అదే 7 గంటలు పవర్ ఇస్తున్నాము. కాని మీరు డబ్బులు తీసుకుని ఇచ్చారు. మేము ఫ్రీగా ఇస్తున్నాము. మీరు రైతులను జైలుకు పంపించారు. మేము ఒక్క రైతును కూడా జైలుకు పంపించలేదు. గతంలో చాలా మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారు.

ఒక గౌరవ ప్రతిపక్ష సభ్యులు : మంత్రి గారు ఉపన్యాసం ఇస్తున్నారు. ప్రశ్నలకు సమాధానం ఇస్తారా?

శ్రీ మహ్మద్ ఆలీ షబ్బీర్ : అధ్యక్షా, వారు నాలుగు ప్రశ్నలు వేశారు. అన్ని క్వశ్చన్సుకూ జవాబులు ఇవ్వాలా వద్దా? అదే ఇస్తున్నాను. ఎందుకు తొందర పడతారు? ఓపికగా వినండి. మీరు 6-7 ప్రశ్నలు వేశారు నేను జవాబులివ్వాలి కదా?

( అంతరాయం)

అధ్యక్షా, సభను ఆర్డరులోకి తీసుకురావాలి.

మిస్టర్ ఛైర్మన్ : మినిస్టరు గారూ, Can I postpone the question?

శ్రీ మహ్మద్ ఆలీ షబ్బీర్ : నేను 100% సమాధానం చెబుతాను. సభ ఆర్డరులో లేదు, వారిని కూర్చోబెట్టండి. గౌరవ సభ్యులు చెప్పారు. గతం నుంచి 7 గంటలే ఉంది. కాని ఈ రోజు 1100 మెగావాట్ల పవర్ షార్టేజి అడిషనల్‌గా ఉంది. దానికి గౌరవ ముఖ్యమంత్రి గారు స్పెషల్ అడిషనల్ పవర్ పర్చేజ్ గురించి రూ.2,700 కోట్లు ఇచ్చారు. దాని వల్ల మేము ఈ రోజు 4 రకాలుగా పవర్ కొంటున్నాము. ఒకటి, నాఫ్తా. నాఫ్తా పవర్ రూ.8.62 ఒక్కొక్క యూనిట్‌కు. సామాన్యంగా రూ.2 లకు థర్మల్ పవర్ అయితే, ఇది రూ.8.62 ద్వారా సుమారు 300 మెగావాట్లు తయారు

చేస్తున్నాము. అలాగే పవర్ పర్చేజ్ బయట నుంచి 300 మెగావాట్ల వరకూ రూ.5 నుంచి రూ.6.40 వరకూ కరెంటు కొంటున్నాము. మూడవది, సెంట్రల్ గ్రిడ్ నుంచి అడిషనల్ పవర్ పర్చేజ్ చేస్తే, వాళ్లు.

శ్రీ దాడి వీరభద్ర రావు : అసలు ఇస్తారా లేదా చెప్పండి.

శ్రీ మహ్మద్ ఆలీ షబ్బీర్ : మీరు చెప్పగానే చెప్తామా? అధ్యక్షా, నేను చెబుతున్నాను. మా వద్ద కరెంటు ఇచ్చే పరిస్థితి లేనందువల్ల మేము బయట నుంచి కరెంటు కొనుక్కొని రూ.2,700 కోట్లు అడిషనల్‌గా కరెంటు కొని రైతులకు సప్లయి చేస్తున్నాము. ఒక్క గజం వ్యవసాయ భూమి కూడా ఎండిపోకుండా చూడ వలసిన బాధ్యత ప్రభుత్వం మీద ఉంది. రైతులకు ఎలాంటి ఇబ్బందీ కలగకుండా ఒక్క అంగుళం పంట ఎండిపోకుండా చూసే బాధ్యత ప్రభుత్వానికి ఉంది. కంపల్సరీగా ఈ వ్యవసాయ భూమిని మేము కాపాడతాము.

శ్రీ దాడి వీరభద్రరావు : అధ్యక్షా, ఇంతింత సేపు ఉపన్యాసం ఇస్తే సమయం దుర్వినియోగం అవుతుంది. అక్కడితో ఆపుచేస్తే బాగుంటుంది. బిఎసిలో నిర్ణయం తీసుకోవాలండీ. మంత్రులు ఉపన్యాసాలు ఇవ్వకూడదు. రెలెవెంట్ జవాబులు ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నాము. ఆ నిర్ణయానికి బద్ధులమై ఉం టామని మంత్రి గారు కూడా హామీ ఇచ్చారు. ఆ హామీని అమలు చేయకపోతే ఎలాగండీ? సమయం వృధా అవుతుంది. క్వశ్చనవర్ పోతుంది. తర్వాత బడ్జెట్ పోతుంది. దీని వల్ల అన్నీ పోతున్నాయి.

Question No. 138 (1225) :

MR. CHAIRMAN : Q.NO. 138 (1225) IS POSTPONED.

## రైతు బకాయిలు

ప్రశ్న నెం. 139 (1295)

సర్వశ్రీ/శ్రీమతి

సిద్ధా రాఘవ రావు, పల్లె రఘునాథరెడ్డి, పొగాకు యాదగిరి, మల్లుల లక్ష్మీనారాయణ, నిమ్మకాయల చినరాజప్ప, మసాల పద్మజ

గౌరవనీయులైన మార్కెటింగ్ శాఖా మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా;

అ. గతంలో రాష్ట్రంలో ఉన్నట్టి రైతు బజార్ల సంఖ్య ఎంత?

ఆ. అమ్మివేసిన భూములలో, రైతు బజార్లకు చెందిన భూముల సంఖ్య ఎంత?

ఇ. గత నాలుగు సంవత్సరాలలో ఏర్పాటు చేసిన రైతు బజార్ల మొత్తం సంఖ్య ఎంత? ప్రస్తుతం పని చేస్తున్న వాటి సంఖ్య ఎంత?

ఈ. రైతు బజార్లను ప్రోత్సహించడానికి తీసుకునే చర్య లేమిటి?

మార్కెటింగ్ శాఖా మంత్రి (శ్రీ ఎం. మారెప్ప) :

అ. 107

ఆ. ఏమి లేవండీ.

ఇ. ఎనిమిది (8), ప్రస్తుతం అన్ని రైతు బజార్లు పని చేస్తున్నాయి.

ఈ. 1. ఉత్పత్తిదారులకు సముచిత రేట్లు, వినియోగదారులకు కూరగాయలు, పండ్లు లభ్యమయ్యేలా చూడటానికి రైతు బజార్ల కింద గ్రామాలలోని కూరగాయలు, పండ్లు పెంపకందారులను మరింత మందిని తీసుకుని రావడం.

2. కూరగాయలు/పండ్ల ఉత్పత్తిదారుల ఇబ్బందులను తీర్చేందుకు, వారితో తరచుగా సమావేశాలను నిర్వహించడం.

3. ఉత్పత్తిదారుల, వినియోగదారులు ఇద్దరికీ సహాయం చేయడం కోసం ప్రతి రైతుబజార్లలో " వినియోగదారుల వారాన్ని " నిర్వహించడం.

4. ఉత్పత్తిదారులకు సహాయం చేయడం కోసం మొబైల్ రైతుబజార్ల నెట్‌వర్కును పటిష్టపరచడం.

శ్రీ పల్లె రఘునాథరెడ్డి : అధ్యక్షా, తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలో ఉన్నపుడు 116 రైతు బజార్లు ఉన్నాయి. మంత్రి గారు 8 రైతు బజార్లు ఏర్పాటు చేశామన్నారు. అంటే, మొత్తం 18 రైతు బజార్లు మూసి వేశారా?

మిస్టర్ ఛైర్మన్ : స్టార్టు చేస్తారు మీరు. అందుకుంటారు వారు. అగ్ని వస్తుంది. దానికి నెయ్యి కలుపుతారు. ఆరంభం అక్కడ నుంచి అంతం ఇక్కడ నుంచి. వీరభద్రరావు గారూ, ఆరంభం అక్కడ నుంచి, ఆజ్యం ఇక్కడ నుంచి.

శ్రీ దాడి వీరభద్రరావు : అధ్యక్షా, కొంచెం రిలెవెంట్ వాటినే అనుమతించాలని కోరుతున్నాను.

మిస్టర్ ఛైర్మన్ : ఇదెలా వుందంటే, నా వరకూ బాగానే ఉంది. మీరందరూ బాగుండండి. అందరూ అంతే. ఒక్కరు కాదు.

ఉ. 11.20

శ్రీ పల్లె రఘునాధ రెడ్డిః అధ్యక్షా, 17 రైతు బజార్లు క్లోజ్ చేసేశారు. ఎక్కడెక్కడ కోజ్ చేశారు? ఎందువల్ల క్లోజ్ చేశారు? వాటిని తిరిగి ఓపెన్ చేసే ప్రయత్నం ప్రభుత్వం ఏమైనా చేస్తోందా?

రెండవది, చిన్నకారు రైతులు పండించిన కాయగూరల ధరలకు గిట్టుబాదు ధర వచ్చేదానికి రైతు బజార్లలో ధర స్థిరీకరణ నిధిని ఏమైనా ఏర్పాటు చేశారా? ఏర్పాటు చేసి ఉంటే ఎంత ఏర్పాటు చేశారు?

శ్రీ యం.మారెప్పః అధ్యక్షా, గౌరవ సభ్యులు పల్లె రఘునాధ రెడ్డిగారు, 17 రైతు బజార్లు మూసివేసిన సంగతి అని చెపుతున్నారు. కాని సంబంధిత మంత్రిగా నాకు తెలియదు. కాని గత ప్రభుత్వంలో వారు మూసివేసిన సంగతి గౌరవ సభ్యులకు తెలుసు. ఎందుకంటే, ఈ రోజు 107 రైతు బజార్లు పని చేస్తున్నాయి. మా ప్రభుత్వం వచ్చిన తరువాత ముఖ్యమంత్రి డా. వై.యస్.రాజశేఖర్ రెడ్డిగారు 8 రైతు బజార్లను అదనముగా మంజూరు చేయడం జరిగింది. అవి నడుస్తున్నాయి. అంతేకాకుండా, 7 అండర్ కన్‌స్ట్రక్షన్ లో ఉన్నాయి. ఎక్కడా మూతవేసిన దాఖలాలు లేవు. గత ప్రభుత్వంలో రైతులకు ఎలాంటి సహాయసహకారాలు అందించకపోవడం వల్ల, కరెంటు లేకపోవడం వల్ల, నీళ్లు ఇవ్వకపోవడంవల్ల, బ్యాంకు రుణాల సౌకర్యాలు కల్పించపోవడం వల్ల. వ్యవసాయమే దండగని వారు మెండుగా నిండుగా చెప్పడం వల్ల. ఆ రోజు మూత పడ్డాయేమోగాని. మా ప్రభుత్వం వచ్చిన తరువాత అలాంటి ప్రసక్తే లే దు. ఇది రైతుల ప్రభుత్వం, సంక్షేమ ప్రభుత్వం కాబట్టి. మూతవేయలేదు, పార్లమెంటులో ఇటువలే, ఇన్ఫర్‌మోషన్ యాక్ట్ అనేది ఒకటి వచ్చింది. కావాలంటే సభ్యులు సమాచారం తెప్పించుకోవచ్చు. 23 జిల్లాలలో గౌరవ సభ్యులను వచ్చి తిరగమనండి. ఎక్కడ మూతపడ్డాయో వాటి మీద చర్యతీసుకోవడానికి మేము సిద్ధంగా ఉన్నామని కూడా ఈ సభాముఖంగా తెలియజేస్తున్నాను.

శ్రీ పువ్వాడ నాగేశ్వరరావుః అధ్యక్షా, పేపర్లల్లో గాంధీ భవన్ సాంకేతాలు కొన్ని విన్నాం. ఇంకా మావరకు, జనమువరకు ఇంకా వెళ్లలేదు. కాని, ఎలక్షన్ ఎట్మాస్ఫియర్ వచ్చింది అప్పుడే. ఎన్నికల వాతావరణంలో ఉపన్యాసాలిచ్చుకుంటామే, ఆ వాతావరణం వచ్చేసింది. ఇక ఓట్లు కావాలని అడగడానికి ఉపన్యాసాలు తయారు చేస్తున్నారు. వీరు అదే పాయింట్‌లో ఏదైనా దొరుకుతుందేమోనని క్వశ్చన్స్ వేస్తున్నారు. వారు అదే ఛాన్స్ తీసుకొని ఆన్సర్ చేస్తున్నారు సార్. మధ్యలో మీరు, మేము లాఠీచార్జ్‌కి గురవుతున్నాము, దయచేసి రక్షించండి.

శ్రీ కన్నా లక్ష్మీనారాయణః అధ్యక్షా, గౌరవసభ్యులు నాగేశ్వరరావుగారు చెప్పారు కాదనను. కచ్చితంగా ఇక్కడ పొలిటికల్ పార్టీస్ ఉన్నాయిసార్. పొలిటికల్ పార్టీసు, ఎలక్షన్స్ ఇవన్నీ జరుగుతాయి. కాని ఒక్కొక్కళ్లకు ఒక్కొక్క అవకాశం వస్తుంది సార్. ప్రజలు పొలిటికల్ పార్టీస్‌కి అవకాశం ఇస్తారు. పాలసీలవల్లగాని, ఉన్న ఎలెక్షన్ మ్యానిఫెస్టో వల్ల గాని అవకాశం ఇస్తారు. ఆ performance parameter of the leadership qualities. అవన్నీ అవకాశం వచ్చినప్పుడే ఆ మనిషియొక్క పద్ధతులన్నీ తెలుస్తాయి. అధికారం పరంగా వచ్చిన అవకాశం. ఖచ్చితంగా అవకాశం మనకు వచ్చినప్పుడు మనం నిద్రపోయి. ఆంధ్ర రాష్ట్రంలో చాలా ఎక్కువ కాలం ముఖ్యమంత్రిగా పని చేసే అవకాశం గతంలో వారికి ప్రజలు కల్పించినారు. కల్పించినప్పుడు మనం మర్చిపోయి, మనం మర్చిపోయినవన్నీ కూడా ఇప్పుడిప్పుడే నిద్ర లేచినట్లు మాట్లాడుతూ వుంటే. ఖచ్చితంగా గుర్తుచేయాల్సిన అవసరం కూడా మాకు ఉంటుంది నాగేశ్వరరావుగారు తప్పదు. గుర్తుచేయాల్సిన అవసరం ఉంటది. ఎందుకంటే, మనకు అవకాశం వచ్చినప్పుడు, ప్రజలు మనకు అవకాశం ఇచ్చినప్పుడు. మనమేమి చేశాం, ఇప్పుడేమి మాట్లాడుతున్నాము అనేది ఆలోచించాలి. మనకు

ఎప్పుడు అవకాశం రాకపోతే అది వేరు. నాకు అవకాశం వస్తే నేను ఇది చేస్తాను. నాకు అవకాశం వచ్చి ఉంటే నేను ఇది చేసి ఉండేవాడిని అని చెప్పడానికి ఒక అవకాశం ఉంటుంది. కాని ప్రజలు మనకు ఎక్కువ కాలం పరిపాలించడానికి అవకాశం ఇచ్చినప్పటికీ కూడా. దానిని సద్వినియోగం చేసుకోకుండా, దుర్వినియోగం చేసుకొని నిద్రపోయి. ఇప్పుడు లేచి, నేను చేసి ఉండాల్సింది, చేసి ఉండేవాడిని, అన్నప్పుడు. మేము గుర్తుచేయాల్సిన అవసరం ఖచ్చితంగా ఉంటుంది. దాంట్లో సమస్యే లేదు. ఖచ్చితంగా ఉంటుంది, చెప్పవలసిన బాధ్యత కూడా మామీద ఉంటుంది.

శ్రీ వై.వి.బాబు రాజేంద్ర ప్రసాద్ః ఎలెక్షన్స్ వస్తున్నాయి, ప్రజలే చూపెడతారు.

(టి.డి.పి నాయకుల నుండి అంతరాయం)

శ్రీ దాడి వీరభద్రరావుః అధ్యక్షా, మంత్రిగారిని అడుగుతున్నాను, విశాఖపట్నంలోని యం.వి.పి కాలనీలో ఉన్న రైతు బజారుని, ఆ స్థలాన్ని అమ్మివేయడానికి హుడాకి హ్యాండ్ ఓవర్ చేస్తున్నటువంటి విషయంలో, ఏదైనా ప్రతిపాదన ఉందా? ఉంటే దాని తాలూకు విషయం ఏమిటి? రెండవది, రెతు బజార్ల తాలుకు పరిస్థితి ఏమిటి? రైతు బజార్లకు గతములో ఆర్.టి.సి బస్సుల స్పెషన్‌గా రైతులకి వేసేవారు. అంటే, ఎక్కడైతే పంటలు పండించేవారో, ఆ పంటలు పండించే ప్రాంతం నుంచి కూరగాయలు, ఇవన్నీ ట్రాన్సిపోర్టేషన్ కొరకు రైతు బజార్లకు స్పెషల్ బస్సులు వచ్చేవి. వాటిలో చాలా వరకు బస్సులను 70 శాతం బస్సులను విత్‌డ్రా చేసేశారు. రైతులు వెళ్లడానికి, రైతు బజార్లకు సప్లై చేయడానికి అవకాశం లేకుండా పోయింది. వాటిన్నింటిని కూడా మీరు ఆర్.టి.సితో చర్చించి రెస్టోర్ చేయడానికి తగిన ప్రయత్నం చేస్తే తప్ప, రైతు బజార్లు స్ట్రెంతెన్ అవవండి. ఆ ప్రయత్నం మీరేమైనా చేస్తారా? తరువాత మన మంత్రిగారు చెప్పారు. ఎలెక్షన్ వచ్చినప్పుడు తప్పనిసరిగా ఎవరి విధి వారు నెరవేరుస్తారు. మా చంద్రబాబు నాయుడుగారు 9 సంవత్సరాలు అవకాశాన్ని వినియోగించుకోలేదన్నారు. మేము కూడా అంగీకరిస్తున్నాము. చంద్రబాబునాయుడుగారు అవకాశాన్ని వినియోగించుకోలేకపోయారు. రాజశేఖర్ రెడ్డిగారు మళ్లీ వస్తామో రామో అని చెప్పేసి, ఉన్న నాలుగు సంవత్సరాలలో కూడా మొత్తం దోచుకు తినేయడానికే ప్రయత్నం చేస్తున్నారు.

(మైక్ కట్ అయ్యింది)

(ట్రెజరీ బెంచీల నుండి అంతరాయం)

శ్రీ యం. మారెప్పః అధ్యక్షా, గౌరవనీయ యం.ఎల్.సి గారు దాడి వీరభద్రరావు గారు అడిగినట్లు. విశాఖపట్నంలోని యం.వి.పి కాలనీ షిఫ్టింగ్ ప్రతిపాదనలు ప్రభుత్వానికి వచ్చిన ధాఖలాలు అంటూ ఏమి లేవు. అలాంటి, ప్రతిపాదనలు అంటు ఇంతవరకు మాదగ్గర లేవు. అవి ఊహించుకోవద్దు. ఎందుకంటే, మేము షిఫ్టింగ్‌లకు, దోచుకోవడానికి రాలే దు. ఎందుకంటే, మేము ప్రజలను బాగుచేయడానికి వచ్చింది మా ప్రభుత్వం. కాబట్టి, నీతిగా, నిజాయితీగా, ఉన్నది ఉన్నట్లుగా చెప్పాలి. దాడి వీరభద్రరావుగారు ఎంతో అనుభవజ్ఞులు. మాటమాటకు ఏమిటి అధ్యక్షా వాళ్లు మా ముఖ్యమంత్రిగారిని అనేది. దోచుకునేది, దాచుకునేది, మీకు అలవాటు. ఎందుకంటే, 6 సంవత్సరాలు ష్యాడో ముఖ్యమంత్రిగా పనిచేశాడు. 9 సంవత్సరాలు ఆయన నకిలీ ముఖ్యమంత్రిగా

చేశాడు, హోం మంత్రిగా చేశాడు, దోచుకోవడం, దాచుకోవడం మీ విధానము, మీ లక్ష్యము, మీ ధ్యేయం. ఆయన గారు మా ముఖ్యమంత్రిగారిని వీరప్పన్‌తో పోల్చుతున్నాడు.

(ట్రెజరీ బెంచీల నుండి అంతరాయం)

శ్రీ జి.వెంకట రమణారెడ్డిః అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు దోచుకుంటున్నారు అన్నారు. తక్షణమే ఆ పదాలను విత్‌డ్రా చేసుకోవాలి.

(ఆ పదాలను విత్‌డ్రా చేసుకోవాలని ట్రెజరీ బెంచీల నుండి అంతరాయం)

శ్రీ కన్నా లక్ష్మీనారాయణః అధ్యక్షా, నేను మాట్లాడింది మీరు రికార్డ్సు చూడండి. నేను ఎవరినీ పర్సనల్‌గా విమర్శించే పరిస్థితి లేకుండా నేను మాట్లాడినాను. ఇంతకుముందు అవే మాట్లాడినాను. ఎందుకంటే, ఇది పెద్దల సభ అని. అదే అసెంబ్లీలో అయితే ఇంకోరకంగా మాట్లాడేవాడిని. ఇది పెద్దల సభ అని చాలా గౌరవంగా మాట్లాడినాను. కాని, ఈ దోచుకోవడం, రాజశేఖర్ రెడ్డిగారు అని వీరభద్ర రావుగారు అన్నారు. మేము ఓపెనగా చెపుతున్నాం, గాలి మాటలు మాట్లాడి, ఒక గాలి మాటని వంద సార్లు మాట్లాడితే, ఒక అబద్దాన్ని అదే నిజమౌద్దనే విధంగా. ద డే బిగినింగ్ 2004 మే 14 తారీకు నుండి ఈ రోజు వరకు వీళ్లకు ఇంకొక మాట లేదు. ఆ మాట తప్పా. 14వ తారీకు ఆయన ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారు. ఇప్పుడే కాదు వాళ్ల నాయకుడి చరిత్ర డిస్కషన్ పెట్టండి సార్, ఎవరి నాయకుడి చరిత్ర ఏమిటనేది. చంద్రబాబు నాయుడు చరిత్ర ఏమిటో, రాజశేఖర్ రెడ్డి గారి చరిత్ర ఏమిటో డిస్కషన్ పెడదాం. మీ నాయకుడి చరిత్ర సంగతి చెపుతాం. వారి నాయకుడి సంగతి వారిని చెప్పమనండి. గాలి మాటలు మాట్లాడితే ఎట్లా? మీ నాయకుడి చరిత్ర ఏమిటో, మీ నాయకుడి బ్రతుకు ఏమిటో, చరిత్ర చర్చ పెట్టి చెపుతాం. మీ నాయకుడి పని 24 గంటలు ఈ రాష్ట్రాన్ని దోచినాడు సార్. 9 సంవత్సరాలు చాలలేదా? ఈ రాష్ట్రాన్ని దోపిడి దొంగవలె దోచాడు. ఈ రాష్ట్రాన్ని దోపిడి దొంగలు దోచినట్లు దోచారు తప్పా, ఇంకొకటి లేదు. లేకపోతే ఏమిచేశాడో చెప్పండి?

(అంతరాయం)

శ్రీ దాడి వీరభద్ర రావుః అధ్యక్షా, we are ready, రెండు రోజులు డిస్కషన్ పెడదాం. మేము రెడిగా ఉన్నాం.

(ట్రెజరీ బెంచీల నుండి అంతరాయం)

ఉ. 11.30

శ్రీ బి. మోహన్ రెడ్డి:- ముఖ్యమంత్రి గారిని ఎట్లా అంటే అట్లా అనడం మంచిది కాదు, అందుకని రికార్డులో నుంచి తీసివేయాలి.

(అంతరాయం)

**రామభద్రపురం – రాజంరోడ్డు**

ప్రశ్న నెం. 140 (1237),

శ్రీ వాసిరెడ్డి వరదరామారావు

గౌరవనీయులైన పంచాయతీరాజ్ శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

అ) ప్రధాన మంత్రి గ్రామ సడక్ యోజన పథకం క్రింద తెర్లం మడలం రామభద్రాపురం-రాజం రోడ్డు నుండి కలంరాజుపేట వరకు రోడ్డు మంజూరు అయిన మాట వాస్తవమేనా;

ఆ) రోడ్డు పనులు ఇప్పటి వరకు ప్రారంభం కాలేదన్న మాట కూడా వాస్తవమేనా;

ఇ) అయితే, దానికి కారణాలేమిటి, దానిని ఎప్పటిలోగా ప్రారంభిస్తారు ఎప్పుడు పూర్తి చేస్తారు?

**పంచాయతీరాజ్ శాఖ మంత్రి, శ్రీ జె.సి. దివాకర్‌రెడ్డి**

అ) అవునండీ

ఆ) అవునండీ

ఇ) 5 సార్లు టెండర్లు పిలవగా స్పందన రాలేదు . 6వ సారి టెండరును పిలవగా స్పందన వచ్చింది . దానిని 11-2-08వ తేదీన అంగీకరించడం జరిగింది . ఈ పనిని ఒప్పందం కుదిరిన వెంటనే ప్రారంభించడమవుతుంది. ఒప్పందం కుదుర్చుకున్న తేదీ నుండి 9 నెలలలోపు పూర్తి చేయడం జరుగుతుంది .

శ్రీ వి. వరద రామారావు:- అధ్యక్షా, సంవత్సరం క్రిందట ఈ పనిని ఒక కాంట్రాక్టుకు ఇవ్వడం అది అగ్రిమెంటు అవడం, ఆ పని ప్రారంభిస్తామన్న సమయానికి రేట్లు పెరిగాయన్న దురుద్దేశ్యంతో ఆ పని క్యాన్సిల్ చేసుకుంటున్నానని చెప్పడం ఇంజనీరు తాలూకు వైఫల్యం. ఇంజనీర్లు కుమ్మక్కై ఆ పని ప్రారంభించకుండా ఆపి పెట్టారని అక్కడ ప్రచారం జరుగుతున్నది, గ్రామాలలో కూడా ఈ రోడ్డు క్యాన్సిల్ అయ్యిందని చెప్పడం జరుగుతుంది . దయచేసి తమరి ద్వారా మంత్రి గారిని ఈ విషయం వాస్తవమేనా అని అడుగుతున్నాను?

శ్రీ జె.సి.దివాకర్ రెడ్డి:- అధ్యక్షా, ఈ పని శాంక్షన్ చేయడానికి ఏప్రిల్, 2007 లో జరిగింది . టెండర్ మే, 2007 లో ఫస్ట్ టెండర్ పిలవడం జరిగింది . అయిదు మార్లు టెండర్లు పిలిస్తే కూడా ఎవరూ రాలేదు . ఆరవ మారు టెండరు వేశారు . ఇది ఈ టెండర్‌ను ఆక్సెప్ట్ చేయడం కూడా జరిగింది . 11.02.2008 వ సంవత్సరంలో 146 లక్షల 78 వేల రూపాయలతో ఉండేటువంటి పని . ఇది మూడు విలేజెస్‌ను కూడా కవర్ చేస్తుంది కాబట్టి తప్పకుండా ఈ పని టేకప్ చేయడం జరుగుతుంది, తొమ్మిది మాసాలలో పూర్తి చేయడం జరుగుతుంది. ఇందాక గౌరవ సభ్యులు చెప్పినట్లుగా ఎవరికో ఇవ్వడం ఆయన క్యాన్సిల్ చేసుకోవడం అన్నటువంటి మాట కరెక్ట్ కాదు, అది సరైనటువంటిది కాదు. మొట్టమొదటి సారిగా ఇవ్వాళ టెండర్ ఆక్సెప్ట్ చేశాం, దీన్ని పూర్తిగా తొమ్మిది మాసాలలో ఖచ్చితంగా పూర్తి చేయడం జరుగుతుందని మరోమారు గౌరవ సభ్యులకు తెలియజేసుకుంటున్నాను.

MR. CHAIRMAN : I am going to the next question, supplementary .

శ్రీ వి . వరద రామారావు:- ఈ తొమ్మిది నెలల్లో కొంచెం బాధ్యతగా ఆ పని పూర్తి చేసేటట్లుగా దయచేసి మంత్రిగారు చెప్పాలని చెప్పి తమరి ద్వారా అడుగుతున్నాను .

మినిస్టర్ పంచాయతీరాజ్(శ్రీ జె.సి.దివాకర్ రెడ్డి):- అధ్యక్షా, తప్పకుండా పూర్తి చేస్తాము .

**స్వల్ప వ్యవధి ప్రశ్నలు**

MR. CHAIRMAN : Short notice question, question no.140 ఎ, Mr.P.Narsimha Reddy please put your question to the Minister for energy.

స్వల్ప వ్యవధి ప్రశ్న నెం. 11- ఎ

సర్వశ్రీ పుట్టా నరసింహారెడ్డి, మరియు

బి.చెంగల్‌రాయుడు

గౌరవనీయులైన ఇంధనం శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా;

అ) థర్మల్ యూనిట్ల నుండి ఫ్లై యాష్ విడుదల అవుతుందన్న విషయం వాస్తవమేనా;

ఆ) అయితే, యూనిట్ వారీగా, షిఫ్ట్ వారీగా విడుదలయ్యే ఫ్లై యాష్ పరిమాణం ఎంత;

ఇ) టెండర్ లేదా ఇతర విధంగా ఫ్లై యాష్‌ను విక్రయిస్తారా?

ఇంధనం శాఖ మంత్రి గారి సమాధానం (శ్రీ మహమ్మద్ అలీ షబ్బీర్)

అ) అవునండీ.

ఆ) ఫ్లై యాష్ వినియోగదారులకు స్టేషన్ వారీగా ఫ్లై యాష్ ఇష్యులు ఈ క్రింది విధంగా ఉన్నాయి:

| స్టేషను | సగటున ప్రతి దినం ఇష్యులు టన్నులలో | | వార్షిక ఇష్యులు లక్షల టన్నులలో | |
|---|---|---|---|---|
| | 2006-07 | 2007-08 | 2006-07 | 2007-08 (12/2007 వరకు) |
| విజయవాడ టిపిఎస్ (6X250 మెగా వాట్స్) | 3090 | 4843 | 11.28 | 13.32 |
| కొత్తగూడెం టిపిఎస్ స్టేజ్-V (2X 250 మెగా వాట్స్) | 804 | 1078 | 2.93 | 2.96 |
| రాయలసీమ టిపిపి (4X210 మెగావాట్స్) | 1265 | 1720 | 4.62 | 4.73 |
| రామగుండం టిఎస్ (1X62.5 మెగా వాట్స్) | 146 | 242 | 0.53 | 0.67 |

.......................................................................................................................................

ఇ) లేదండీ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉత్తరువులు, ఎపిజెన్‌కో విధానాల ప్రకారం వివిధ వినియోగదారులకు ఫ్లై యాష్ ఇవ్వడమవుతుంది.

శ్రీ బి. చెంగల్ రాయుడు :- ఫ్లై యాష్ ఉపయోగం ఇప్పుడు ఎక్కువైంది, ఇందిరమ్మ హౌజెస్ వచ్చిన తర్వాత, కన్‌స్ట్రక్షన్ మెటీరియల్ అంతా ఈ ఫ్లై యాష్ ద్వారా తయారు చేస్తున్నారు . ఏదో అక్కడ టెండర్సు ఇవ్వడం లేదు, అక్కడున్నటువంటి అధికారులు బాగా ఇష్టా రాజ్యంగా అమ్ముకుంటున్నారు. దీనికొక సైంటిఫిక్ మెథడ్‌లో టెండర్ సిస్టమ్ ద్వారా ఫ్లై యాష్ నుండి ఆ డబ్బులతో అక్కడ ఉన్నటువంటి కాలనీని డెవలప్ చేసే విధంగా ఏదైనా చర్యలు తీసుకుంటారా?

శ్రీ మహమ్మద్ అలీ షబ్బీర్ ః అధ్యక్షా, గవర్నమెంట్ ఆఫ్ ఇండియా పాలసీ ప్రకారంగా ఫ్లై యాష్ ఫ్రీగా ఇవ్వాలి . కాబట్టి అదే గవర్నమెంట్ ఆఫ్ ఇండియా పాలసీ 2009 వరకు ఫ్రీ ఇవ్వాలని ఉంది . ఆ పాలసీ ప్రకారంగా మనం 50 శాతం small industries బ్రిక్స్ చేసే వాళ్లకి ఇస్తున్నాం, 50 శాతం సిమెంట్ వాళ్లకి ఇస్తున్నాం . వాళ్లతో ఈ రోడ్ రిపేర్స్ అలాంటివి వాలంటరీగా పది పది రూపాయలు గానీ కొన్ని చోట్ల వసూలు చేసి ఆ హెవీ ట్రక్స్ పోవడం వలన రోడ్ రిపేర్ కానీ, మిల్లీనియం డెవలప్‌మెంట్ కానీ లేక అక్కడ చుట్టుపక్కల్లో చిన్న చిన్న డ్రింకింగ్ వాటర్ అస్సెట్స్ ఉంటే సపోర్ట్ చేస్తున్నాం కానీ టెండరు ఎందుకు పిలవలేదో పాలసీకి విరుద్ధంగా ఉంటుంది . పాలసీ గవర్నమెంట్ ఆఫ్ ఇండియా పాలసీ కానీ దాంట్లో మేం ఉచితంగా, ఫ్రీగా స్మాల్ ఇండస్ట్రీస్‌కి, బ్రిక్ ఇండస్ట్రీస్‌కి ఇచ్చేదుంది, 2009 వరకు టెండరు పెట్టేటందుకు వీలు లేదు.

మిస్టర్ ఛైర్మన్ :- Short notice question no.2(పువ్వాడ నాగేశ్వర రావు) Q.No.140.B(స్వల్ప వ్యవధి ప్రశ్న 14 X)

స్వల్ప వ్యవధి ప్రశ్న నెం. 140 బి.

సర్వశ్రీ పువ్వాడ నాగేశ్వరరావు, జల్లి విల్సన్, పోచింరెడ్డి సుబ్బా రెడ్డి

గౌరవనీయులైన రోడ్లు, భవనాల శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా;

అ) రాష్ట్రంలో గత రెండు సంవత్సరాలలో సిఆర్ఎఫ్ (కేంద్ర రోడ్డు నిధులు) నుండి మరమ్మతుల కోసం మంజూరు చేసిన మొత్తాలను రోడ్లు, భవనాల శాఖకు చెందిన రోడ్డు వారీగా తెలియజేస్తారా;

ఆ) నిర్ధిష్టపరిచిన విధంగా అట్టి రోడ్ల మరమ్మతు కోసం మంజూరైన మొత్తాన్ని పూర్తిగా ఖర్చు చేసారా;

ఇ) లేనట్లయితే, అందుకు గల కారణాలేమిటి;

ఈ) గతంలో కేటాయించిన మొత్తాన్ని సక్రమంగా, సకాలంలో ఖర్చు చేయనందున తాజాగా మంజూర్లు చేయని విషయం కూడా వాస్తవమేనా;

ఉ) అయితే, ఈ విషయంలో తీసుకునే చర్య లేమిటి?

రోడ్లు, భవనాల శాఖా మంత్రి, (శ్రీ టి.జీవన్‌రెడ్డి) .

అ) కేంద్ర ప్రభుత్వ ఎస్‌ఆర్‌టిహెచ్ మంత్రిత్వ శాఖ విడుదల చేసిన నిధులను సంవత్సరం వారీగా దిగువ పేర్కొనడమయింది.

| సంవత్సరం | మంజూరైన పనులు | స్వీకరించినమొత్తం |
|---|---|---|
| 2005-2006 | రూ. 175.69 కోట్లు (73 పనులు) | రూ. 107.12 కోట్లు |
| 2006-2007 | రూ. 55.17 కోట్లు (22 పనులు) | రూ. 49.80కోట్లు. |
| 2007-2008 | రూ. 164.50 కోట్లు ( 69 పనులు) | రూ. 117.57 కోట్లు |

ఇటీవల కేంద్ర ప్రభుత్వం నుండి 35 పనులకు గాను రూ. 82.27 కోట్లకు 7-2-2008 తేదీన అనుమతి లభించింది.

నిధులను ఖర్చు చేసిన/విడుదల చేసిన రోడ్ల వివరాలను సభ ముందు పొందుపరచడమైనది.

ఆ) అవునండీ.

ఇ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

ఈ) లేదండీ.

ఉ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

ఉ. 11.40

శ్రీ పువ్వాడ నాగేశ్వరరావు : సార్, మిత్రులు జీవన్ రెడ్డిగారు తనకున్న సమాచారం మేరకు మన ముందు సమాచారం ఇచ్చారండి. ఇందులో (b) ప్రశ్న ముందు చదివి answer తరువాత చెబుతాను. "whether the amount so sanctioned has been fully spent for the repairs of those roads as specified". ఏ అమౌంట్ అయితే శాంక్షన్ అయ్యిందో ఆ అమౌంట్ ఖర్చు పెట్టారా లేదా? ఇక్కడ వారు డీటైల్స్ ఇచ్చారు. శాంక్షన్ అయినటువంటి అమౌంటు 2005-06 లో Rs.175.69 crores, amount received Rs.107.12 crores. అట్లాగే 2006-07, sanctioned amount is Rs.55.17 crores, amount received Rs.49.80 crores and 2007-08 amount sanctioned is Rs.164.50 crores and the amount received is Rs.117.57 crores. ఇప్పుడు ప్రశ్న ఏంటంటే నేను అడిగిన దాంట్లో వారికి ఏమన్న ఇబ్బందేమో నాకు తెలియదు. ఈ శాంక్షన్ అయినటువంటి అమెంట్ పూర్తిగా ఖర్చు చేశారా లేదా అని అడిగాను. వారికి రావడమే తక్కువైతే, రావడం తక్కువైంది, శాంక్షన్ అయినంత రాలేదని చెప్పొచ్చు. శాంక్షన్ అయ్యిందంతా మేము ఖర్చు చేశామన్నారు. నాకున్న సమాచారం లేకపోతే నాకుండే జనరల్ నాలెడ్జ్ ప్రకారంగా శాంక్షన్ అయినటువంటి అమెంట్ అంతా మొత్తం ఖర్చు చేస్తే, క్రొత్త sanctions ఇంకా తెచ్చుకోవడానికి అవకాశం వుంది. ప్రతి పనికి utilization certificate ఇస్తే క్రొత్త sanctionsవస్తాయి. కారణాలు ఏమైనా కానివ్వండి మనకు సెంట్రల్ రోడ్ ఫండ్స్ నుంచి వచ్చేటటువంటి అదనపు నిధులు ఈ సంవత్సరంలో రాబట్టడంలో మనం విఫలమయ్యామనే అభిప్రాయంతోటి వున్నాం . ఒక వేళ కాదనుకోండి. కాదని చెప్పండి. మాకేమి అభ్యంతరం లేదు. కాని

మొత్తం వచ్చింది. మొత్తం ఖర్చుపెట్టాం. సమాధానంలో Does not arise, Does not arise. It arises from your answer. సార్, మూడేళ్లల్లో, రూ. 395.00 కోట్ల రూపాయలు సాంక్షన్ అయితే, received and spent only Rs.265.00 crores. అంటే Rs.134 crores sanctioned, but you did not receive or you did not spend, accept either this or that. so, ఎందుకు ఈ రకమైనటువంటి anwer రూపంలో, if, that is the correct, answer b should be plain and frank. Does not arise అనేది కాదు. మీరు అనుకున్న శాంక్షన్ అయినటువంటి అమోంటు, పూర్తిగా రాలేదు. విఫలమయ్యాం రాబట్టడంలో, లేదా ఖర్చు పెడ్తామని చెప్పండి. అంటే open facts అనేది మీ దగ్గర వుంది సార్. రూ. 395.65కోట్లు మూడేళ్లల్లో వస్తే, రూ. 265.37 కోట్లు మాత్రమే ఖర్చు పెట్టారు, or received. దీని గురించి దయచేసి వివరణ ఇవ్వమని కోరుతున్నాను.

శ్రీ టి.జీవన్ రెడ్డి: అధ్యక్షా, ఈ సెంట్రల్ రోడ్డు ఫండ్‌కు సంబంధించి ఇది గవర్నమెంటు ఆఫ్ ఇండియా పెట్రోలు మరియు డీజెల్ పై విధించినటువంటి ఒక సెస్ నుండి రాష్ట్రాల వారిగా మరి సేకరించిన సెస్‌కు సంబంధించి నిధులు విడుదల చేయడం, దానికి సంబంధిత రోడ్లు మంజూరు చేయడం జరుగుతుంది. గౌరవ సభ్యులు ఏవైతే మనవిచేసినారో, అవి వాస్తవంగా 2005-06కు సంబంధించి Rs. 175.69 crores విలువగల పనులు మంజూరు అయితే ఇంతవరకు రూ. 107.00కోట్ల విలువగల పనులకు నిధులను వెచ్చించడం జరిగింది. అంటే spent amount. sanctioned amount is Rs.175.00 crores, the rest of the works are in progress. ఇది సెంట్రల్ రోడ్డు ఫండ్‌కు సంబంధించి మనం నిధులు ఖర్చు చేయడంతోటి, ఖర్చు చేసిన తదుపరి దాన్ని గవర్నమెంట్ ఆఫ్ ఇండియాకు రి-ఎంబర్స్ చేయడం జరుగుతుంది. అట్లాగే 2006-07కు సంబంధించి Rs.55.17 crores విలువగల పనులకు మంజూరు పొందితే, we spent Rs. 49.80 crores. అంటే ఖర్చు చేయవల్సింది ఇంకా కేవలం ఆరు కోట్ల రూపాయలు మాత్రమే మిగిలిపోయింది. The other works, they are in progress. నేను దీనికి సంబంధించిన వివరాలు కూడా గౌరవ సభ్యులకు నేను తెలియజేయదలచుకున్నాను. వాస్తవంగా ఈ పెట్రోల్ సెస్ గవర్నమెంట్ ఆఫ్ ఇండియా 2000 సంవత్సరంలో ఆరంభం చేయడం జరిగింది. 2000-01కు సంబంధించి మన రాష్ట్రానికి రూ. 81.00కోట్లు మనకు రావల్సింది వుండేది. అట్లాగే 2001-02కు సంబంధించి కూడా రూ.81.00కోట్లు, 2002-03కు సంబంధించి కూడా రూ. 81.00 కోట్లు, 2003-04కు సంబంధించి కూడా రూ. 77.00 కోట్లు, 2004-05కు సంబంధించి కూడా రూ. 77.00 కోట్లు, 2005-06కు సంబంధించి రూ.131.71కోట్లు, 2006-07కు సంబంధించి రూ.131.71కోట్లు అట్లాగే 2007-08కు సంబంధించి కూడా రూ. 131.71 కోట్లు. టోటల్ అంటే we are supposed to receive Rs. 793.23 crores. దానికి సంబంధించి మనం ఇంతవరకు రూ. 982.00కోట్ల విలువగల పనులను మంజూరు పొందడం జరిగింది. అంటే మనకు రావల్సిన నిధుల కంటే కొంత శాతం అధికంగా మనం మంజూరు చేసుకోవడం జరిగింది. ఇంతకంటే అధికంగా చేసుకోగలిగినపుడు మాత్రమే మనం ఖర్చు పెట్టగలిగేటటువంటి ఆవశ్యకత మనకు వుంది. Out of which, so far, we have spent Rs.637.86 crores. ఇంతవరకు ఈ 2007-08, ఈ ఎనిమిది సంవత్సరాల కాలంలో మన రాష్ట్రానికి కేటాయింపు చేయబడేటటువంటి రూ.793.23కోట్లకు గాను, మనం రూ. 635.86కోట్లు మాత్రమే ఖర్చు పెట్టాం. దానికి సంబంధించి కేంద్ర ప్రభుత్వం నుండి మనం రూ. 629.58 కోట్లు receive చేసుకున్నాం. అంటే we are yet to receive some 7, 8 Crores

అంటే మనకు రావల్సిన డబ్బులో నుండి దాదాపు రూ.160.00 కోట్ల వరకు మనం ఖర్చు పెట్టుకోవడమనేటటువంటి ఆవశ్యకత వున్నది. ఈ రూ.160.00 కోట్లు కూడా ఈ వేసవి ముగిసే లోపు ఖర్చు పెట్టడం జరుగుతుంది. మీరన్నట్టూ గతంలో 2004-05వ సంవత్సరానికి గానూ మనకు జీరో శాంక్షన్స్ వున్నాయి. 2004-05కు సంబంధించి. దాని పర్యావసానంగా మనం ఈ 160.00 కోట్ల రూపాయల నిధులు ఖర్చు కాకుండా మిగిలిపోయినాయని చెప్పక తప్పదు. ఏదైనప్పటికి 160.00కోట్ల రూపాయల మిగులు నిధులు దానికి తోడు 2008-09కు సంబంధించి మనం we are accepted to get another Rs.240 or 250 Crores. ఇవి తప్పకుండా ఈ వేసవి లోపు వీటిని ఖర్చు చేస్తాం . ఈ మధ్యనే ఇంకొక 80.00 కోట్ల రూపాయల విలువచేసే పనులను కూడా మనం మాంజూరు పొందామని సభకు తెలియజేయడం కూడా జరిగింది. కేంద్ర ప్రభుత్వం నుండి 35 పనులకు గాను రూ.82.27 కోట్లు విలువ చేసేటటువంటి పనులకు 7.2.2008వ తేదిన అనుమతులు పొందడం జరిగింది. తప్పకుండా పూర్తి స్థాయిలో కేంద్ర ప్రభుత్వం నుండి మనకు రావల్సినటువంటియొక్క నిధులను రాబట్టుకోవడంలో కానివ్వండి, వాటిని ఖర్చు చేయడంలో గాని, డిపార్టుమెంటు ఏదైతే వుందో శాయశక్తులా పనిచేస్తుందని మనవి చేస్తున్నాను.

శ్రీ పువ్వాడ నాగేశ్వరరావు: అధ్యక్షా, మంత్రి గారు స్లోగా ఇన్‌ఫర్మేషన్ ఇస్తున్నారండి. ఇప్పుడు 900 కోట్ల రూపాయలు మనకు రావాలండి. మనం వర్క్స్ చూపెట్టాం కేంద్ర ప్రభుత్వం దగ్గర. మనకు ఏడువందల చిల్లర కోట్ల వరకూ వాస్తవంగా రావల్సింది. రూ.900.00 కోట్లకు మనం projections ఇచ్చాం . we have sent. ఇప్పుడు రూ.600. 00కోట్లు వచ్చినాయి. అంటే ఇంకా దాదాపు రూ.300.00 కోట్ల మేరకు దాదాపు పనులు జరగాలి. డబ్బు కూడా రావాలి. ఇప్పుడు నేను చెప్పే ఇన్‌ఫర్మేషన్ 2001 నుంచి 2004 వరకు ఆ మూడేళ్లు కూడా రూ. 51.00 కోట్లు పెట్టాల్సినటువంటి ఖర్చును తెప్పించి ఖర్చు పెట్టడంలో విఫలం అవటం వల్ల, ఇప్పుడు మిగిలిపోయినటువంటి సంవత్సరాలలో తక్కువ amounts వచ్చినాయని నా ఆవేదన. ఇప్పుడు కూడా sanction అయినటువంటి amountsను, లేకపోతే మనకు రావల్సిన amountsను claim చేసి, క్రొత్తగా మళ్లీ works తీసేదానికి మనం ప్రయత్నం చేయకపోతే మన రాష్ట్రానికి నష్టం జరుగుతుందనే అభిప్రాయంతోటి ఈ ప్రశ్నను నేను వారికి వేయడం జరుగుతుంది. రాష్ట్ర ప్రభుత్వం యొక్క hands ను strengthen చేసి ఆ డబ్బును కేంద్రం నుంచి వచ్చేదానికి అవకాశం వుంటే, దాన్ని సంపాదించడానికి ప్రయత్నం చేయాలనే అభిప్రాయంతో నేను ప్రస్తావిస్తున్నాను. అందుకే there is a discrepancy in your answer. I request him to again either to supplement it or to get our share. రూ.900.00కోట్ల కూడా చూపెట్టామన్నారు కదా, ఆ డబ్బును సంపాదించి, ఖర్చు పెడతామంటే in timeలో నాకు మీరు promise చేస్తే I will be very happy sir.

ఉ. 11.50

శ్రీ టి. జీవన్ రెడ్డి : అధ్యక్షా, నేను చాలా వివరంగా చెప్పడం జరిగింది. మన రాష్ట్రానికి రావలసిన రూ.793.23 కోట్లకు గాను మొత్తం రూ.982 కోట్లు విలువైన పనులు మంజూరు పొందడం జరిగింది. రూ. 793.23 కోట్లు రావలసిన నిధులు ఏవైతే ఉన్నాయో అందులో ఇంతవరకూ రూ.633.56 కోట్లు ఖర్చు చేశాము. We are short of Rs.160 crores. ఈ రూ.160 కోట్లకు గాను మార్చి నెల మిగిలి ఉంది. We are at the fag end of February. సాధారణంగా ఆర్ అండ్ బి డిపార్టుమెంటుకు సంబంధించి నవంబరు నుంచి స్పీడప్ చేసుకోగలుగుతాము. ఎందు

కంటే, జులై నుంచి నవంబరు వరకూ వర్షాకాలం ఉండటం చేత ఫాస్టుగా వర్క్ చేసుకునే అవకాశం ఉండదు. ఈ రూ.160 కోట్లు వేసవిలో ఖర్చు చేయడమే కాకుండా 2008-09 సంవత్సరానికి సంబంధించి మనకు అదనంగా రావలసిన నిధులను కూడా పనులు మంజూరు పొంది వాటిని కూడా పూర్తి చేసుకుంటామన్న విశ్వాసాన్ని సభకు వ్యక్తం చేస్తున్నాను.

శ్రీ పువ్వాడ నాగేశ్వర రావు : అధ్యక్షా, వారి ప్రయత్న లోపం అని కాదు. వేసవి లోపల ఖర్చు చేస్తామంటున్నారు. బడ్జెటు సంవత్సరం 31 మార్చి. ఒకవేళ మిగిలిపోతే చెప్పాలి. సప్లిమెంటరీ బడ్జెట్ అని పెట్టుకుంటారు. కాంట్రాక్టర్లతో పనులు చేయించి, ఏప్రిల్ వరకూ ఆపించడం గతంలో విన్నాం. వారిని కోరేది, సెంట్రల్ ఫండ్సు రావలసినదానిలో సరైన టైములో ఖర్చు చేసి, ఆ డబ్బులు తీసుకునే విషయంలో విఫలం చెందకుండా మన డబ్బులు మనం రాబట్టడంలో మీరు జయప్రదం కావాలనే. అటువంటి ప్రయత్నం చేస్తారా? రూ.900 కోట్లు ప్రాజెక్షనిచ్చారు. వర్క్స్ చేపడతామన్నారు. రూ.900 కోట్లు ఖర్చు చేయాలి, రూ.700 కోట్లు కాదు. ఈ మార్చి నెలలో ఖర్చు చేస్తారా? It will definitely ఇంకో ఫైనాన్షియల్ ఇయర్‌లో ఖర్చు పెడతారు. అందువల్ల వచ్చే సంవత్సరంలో ఎమౌంటు తగ్గుతుందేమోననే అభిప్రాయంతో నేను మీ ద్వారా ప్రభుత్వాన్ని అడుగుతున్నాను. మనకు రావలసిన ఎమౌంటు రావడంలో విఫలం చెందకుండా ప్రయత్నాలు కొనసాగిస్తారా?

శ్రీ టి. జీవన్‌రెడ్డి : గౌరవ సభ్యుల ఆందోళన గ్రహిస్తున్నాను. సాధారణంగా రోడ్సుకు సంబంధించి 1 నుంచి 1.25 గాని 1 నుంచి 1.50 వరకూ శాంక్షను తీసుకోవడం ఆనవాయితీ. సభ్యులకు కూడా తెలుసు. రూ.982 కోట్లు విలువ గల పనులు మంజూరు పొంది, ఇంతవరకూ రూ.630 కోట్ల పనులకు ఖర్చు చేశాము. అంటే we are short of only Rs.130 crores. శాంక్షన్డు వర్క్స్ చూస్తే రూ.250 కోట్లు వరకూ ఉంటుంది. కాని మనకు రిలీజ్ ఆఫ్ గ్రాంట్ రూ. 793 కోట్లు వస్తుంది ఎక్కువ రాదు. This is not lapsable amount. గవర్నమెంట్ ఆఫ్ ఇండియా గ్రాంటు లాప్సబుల్ కాదు. కాబట్టి నిధులు కోల్పోయే ప్రసక్తే ఉత్పన్నం కాదు. ఈ మిగిలిన రూ.130 కోట్లు మార్చి 31 లోపున ఖర్చు చేయడమే కాకుండా 2008-09 కి చెందిన పనులను కూడా ఈ మార్చిలోపలే మంజూరు పొంది 2008-09 ముగిసే లోపు గతంలో మనకు షార్ట్‌ఫాల్ ఏదైతే ఉందో దానిని ఓవర్‌కం చేస్తామన్న విశ్వాసాన్ని సభకు వ్యక్తం చేస్తున్నాను అధ్యక్షా.

**ప్రకటన**

**విషయం : గౌరవ సభ్యులకు వర్కింగ్ లంచ్ ఏర్పాటు చేయడం గురించి.**

MR.CHAIRMAN: I am to announce to the House that working lunch has been arranged in the dining hall of the Jubilee Hall, hence I request the Members to attend the same. I also request the Press to attend the same. Separate lunch arrangement has been made to the representatives of various TV channels and others in the dining hall.

Now tea break for ten minutes.

(The House then adjourned at 11.55 a.m. for tea break for ten minutes)

మ. 12.10

( The House reassembled at 12.17 noon. Mr. Chairman in the Chair.)

## సభా కార్యక్రమము

## వాయిదా తీర్మానము అనుమతి గురించి

శ్రీ పువ్వాడ నాగేశ్వరరావు : అధ్యక్షా, బేగంపేట ఎయిర్‌పోర్టుని డొమెస్టిక్ సర్వస్‌కి ఉపయోగిస్తే మంచిదన్న అభిప్రాయంతో మేము ఉదయం అడ్జర్న్‌మెంట్ మోషన్ ఇచ్చాము. ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్టుగా శంషాబాద్‌ని వినియోగిస్తూ...

మిస్టర్ ఛైర్మన్ : క్వశ్చన్ అవర్ అయిన తరువాత అడ్జర్న్‌మెంట్ మోషన్‌పై చెప్పే విషయంలో నిబంధనను మీరు ఒక్కరే ఫాలో అవుతున్నారు.

శ్రీ పువ్వాడ నాగేశ్వరరావు : అందరూ ఫాలో అవుతారు. రేపు కూడా ఫాలో కావాలి. మీ అడుగుజాడల్లో నడవాల్సిందే. ఈ సభ బాగా జరుగుతోందని బయట చెప్పుకొంటున్నారు. అసెంబ్లీలో వారు కూడా అనుకొంటున్నారు. చివరిదాకా అన్ని అంశాలు పూర్తి చేస్తూ సభ నడుపు కొంటున్నారని చెప్పుకొంటున్నారు. ఈ సాంప్రదాయాన్నే కొనసాగిద్దాము. ఇప్పుడు వీలైతే అందరం కలిసి రిజొల్యూషన్‌ని పాస్ చేస్తే సరి. లేకపోతే చర్చకు మీరేమైనా అనుమతి ఇస్తే మంచిది. బేగంపేట ఎయిర్‌పోర్టుని డొమెస్టిక్ సర్వస్‌కి ఉపయోగించడానికి అందరం ఏకాభిప్రాయంతోనే ఈ సభలో విజ్ఞప్తి చేస్తున్నాము. మీరు స్పెషల్ డిస్కషన్‌కి అలా చేసినా ఫర్వాలేదు.

MR. CHAIRMAN : You have given it under Rule 311. It is admitted and it will come soon before the House for discussion.

మ. 12.20

311వ నిబంధన క్రింద సభ దృష్టికి తేబడిన అంశములు ః

1. విషయం ః రాష్ట్రంలో షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగల సంక్షేమం కోసం కేటాయించిన బడ్జెటు గురించి.

శ్రీ జూపూడి ప్రభాకర రావు : అధ్యక్షా, ఈ రాష్ట్రంలో స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి దళితుల కోసం పరి పాలించినటువంటి నాయకులు, పార్టీలూ అనేక సందర్భాలలో కొన్ని లక్షల కోట్ల రూపాయలు ఖర్చు పెట్టినట్లుగా బడ్జెటులో చూపిస్తున్నారు. అదే క్రమంలో ఎస్‌సి, ఎస్‌టిల అభివృద్ధి కోసం ఒక ప్రత్యేకమైనటువంటి డిపార్ట్‌మెంట్సు ఓపెన్ చేసి, వారికి కొంత టార్గెట్ ఇచ్చి వీరి అభివృద్ధిని చాలా స్పీడుగా చేయాలి, ఈ అభివృద్ధిలో సైంటిఫిక్ వాలిడిటీ కూడా ఉండాలి. అన్ని ప్రభుత్వాలూ తీసుకున్న క్రమంలో బయట వున్న వాతావరణం ఎక్కడ వేసిన గొంగళి అక్కడే ఉంది అన్నట్లుగా అక్కడే ఉంది. దళితుల అభివృద్ధి ఓవరాల్‌గా చూసినప్పుడు బడ్జెటు కేటాయింపులలో ఫిగర్సు చక్కగా కనపడతాయి గాని, ఖర్చులు ఎటో వెళ్లి పోతున్నాయి అని వివిధ దళిత సంఘాల అభి ప్రాయం.

శ్రీ కన్నా లక్ష్మీ నారాయణ : అధ్యక్షా, ప్రభాకర రావు గారూ ఇప్పుడు, మంత్రి గారి సమా ధానం మీ దగ్గర ఉందా? నేను మీ ద్వారా గౌరవ సభ్యులను అడిగేదేమంటే, మంత్రి గారు దీని మీద

ఇచ్చిన సమాధానం ప్రభాకర రావు గారు చూసి ఉంటే దాని మీద క్లారిఫికేషన్ ఉంటుంది. లేకపోతే మంత్రి గారు స్టేట్‌మెంట్ చేస్తారు సార్. దానిపైన ప్రభాకర రావు గారు డౌట్స్ ఉంటే మాట్లాడవచ్చు.

శ్రీ డి.ఎస్. రెడ్యా నాయక్ : అధ్యక్షా, నేను జవాబు చదివిన తర్వాత, మా సహచర మంత్రి గారు చదివిన తర్వాత వారు ఏదైనా అడిగితే బాగుంటుంది సార్.

శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్ ః గిరిజనుల ఏకీకృత, సమగ్రాభివృద్ధి కోసం గిరిజన సంక్షేమ శాఖ అంకితమై ఉంది. 2001, జనాభా లెక్కల ననుసరించి, రాష్ట్రంలో షెడ్యూల్డు తెగల జనాభా 50.24 లక్షలు. ఇది రాష్ట్రం మొత్తం జనాభాలో 6.59 శాతంగా వుంది.

2. గత ఐదు సంవత్సరాలుగా గిరిజన సంక్షేమ శాఖ వ్యయం ఈ క్రింది విధంగా వుంది:

| సంవత్సరం | వ్యయం |
|---|---|
| 2003-04.1.1 | 408.56 |
| 2004-05.1.1 | 496.80 |
| 2005-06.1.1 | 466.85 |
| 2006-07.1.1 | 544.41 |
| 2007-08.1.1 | 326.68 |

(2007 డిసెంబరు వరకు)

3. బడ్జెటును కేటాయించే సందర్భంలో రాష్ట్రంలోని గిరిజనుల ప్రాధాన్యతలు, అవసరాలను దృష్టిలో వుంచుకుని, పథకాలను రూపొందించడం జరుగుతున్నది. విద్య అభివృద్ధికి దోహదపడుతుంది. కాబట్టి, విద్యాభివృద్ధికి అత్యంత ప్రాధాన్యతను ఇవ్వడం జరిగింది. ఈ దిశగా, 2,80,738 మంది విద్యార్థుల విద్యావసరాలను తీర్చడానికి 599 ఆశ్రమ పాఠశాలలు, 442 హాస్టళ్లు, 260 నైవాసిక పాఠశాలలను నిర్వహించడం జరుగుతున్నది. అర్హులైన ఎస్‌టి విద్యార్థు లందరికి పోస్ట్ మెట్రిక్ స్కాలర్‌షిప్పులను మంజూరు చేయడ మవుతుంది. హైదరాబాదు పబ్లిక్ స్కూల్‌తో సహా బెస్టు అవేలబుల్ స్కూల్స్‌లో చదువు తున్న ఎస్‌టి విద్యార్థులకు ప్రీ మెట్రిక్ స్కాలర్‌షిప్పులను మంజూరు చేయడమవు తుంది. ఈ పథకాలను పటిష్టవంతమైన యంత్రాంగం, విధానాల ద్వారా అమలు పర చడం జరుగుతున్నది. ఈ విధానంలో నిర్దిష్ట ప్రభుత్వ ఉత్తర్వులు, మార్గదర్శకాలతో పాటు నియతకాలిక తనిఖీలు, నెలవారి సమీక్షలు చేరి వున్నాయి.

4. గిరిజనుల అభివృద్ధి కోసం ఆర్థిక, సహాయ కార్యక్రమాలను అమలు చేయడం జరుగుతు న్నది. ఈ కార్యక్రమాన్ని 10 ఐటిడిఎలు, 41 మాడా ప్యాకెట్లు, 17 క్లస్టర్లు, డిటిజి కార్య క్రమాల ద్వారా అమలు చేయడం జరుగుతున్నది. లబ్ధిదారుల ఎంపిక, పథకాల అమలు పారదర్శక విధానం ద్వారా జరిగేలా చూడటానికి చర్యలు తీసుకోవడమవుతున్నది. గిరి జనుల ఆర్థిక, పర్యావరణానికి అనువుగా వుండే కాఫీ ప్లాంటేషన్సు, సేంద్రియ సేద్యం వంటి అంశాలకు ప్రాధాన్యత నివ్వడం జరుగుతున్నది.

5. గిరిజన ప్రాంతాలలో లభ్యం కావని గుర్తించిన విద్యాపరమైన మౌలిక సదుపాయాలు, గిరిజన వాసాలను కలిపే రోడ్లు, రక్షిత మంచి నీటి సరఫరా వంటి మౌలిక సదుపాయాల అభివృద్ధి పథకాలను గిరిజన ప్రాంతాలలో చేపట్టడమవుతున్నది. ఇదే విధంగా, మినీ హైడల్ ప్రాజెక్టు నిర్మాణం వంటి గిరిజన ప్రాం తాలలో లభ్యమయ్యే సహజ వనరులను వినియోగించుకోవడానికి చర్యలు తీసుకోవడం జరుగుతున్నది.

6. గిరిజన సహకార సంస్థ, గిరిజనుల నుండి చిన్నతరహా అటవీ ఉత్పత్తులను గిట్టుబాటు ధరలకు సేకరిస్తుంది. మారుమూల గిరిజన ప్రాంతాలలో పిడిఎస్ వంటి సేవలను కూడా అందిస్తున్నది.

7. షెడ్యూల్డు ప్రాంతాలలో నివసిస్తున్న గిరిజనులకు ఎల్‌టిఆర్ అమలు వంటి ప్రత్యేక సంరక్షణ చర్యలను కల్పించడమవుతున్నది. కొన్ని పదవుల కేటగిరీలలో స్థానిక గిరిజనులకు వంద శాతం రిజర్వేషనును కల్పించడమవుతున్నది.

8. గిరిజనుల సంస్కృతి, వారసత్వం గురించి అధ్యయనం చేయడం, గ్రంథాలను రూపొందించడం, పరిరక్షించి, ప్రచారం చేయడం కోసం చర్యలు తీసుకోవడ మవుతున్నది. ఆ విధంగా రాష్ట్రంలో గిరిజనుల కోసం సముచిత పథకాలను రూపొందించడం కోసం ఒక మంచి సిద్ధాంత పరమైన నేపథ్యాన్ని కల్పించడమవుతున్నది.

9. టిఎస్‌పి క్రింద అన్ని శాఖలు కేటాయించిన మొత్తాలను నిరంతరం సమీక్షించి, పర్యవేక్షించడ మవుతున్నది.

10. లెక్కలను సక్రమంగా సంకలనం చేసి నిరంతరం ఆడిట్ చేయడమవుతున్నది. ఆడిట్ పేరాలను సరిదిద్దుతూ తీసుకునే చర్యలను ప్రతి నెల సమీక్షించడం జరుగుతున్నది.

11. ఇంతే కాకుండా, గిరిజన సంక్షేమ శాఖ, ఆయా సమయాలలో పేరున్న స్వతంత్ర ఏజెన్సీల ద్వారా వివిధ పథకాల అమలు మదింపును కూడా చేపట్టింది.

శ్రీ పిల్లి సుభాస్ చంద్ర బోసు: ఛైర్మన్ సార్, 2001 జనాభా లెక్కల ప్రకారం మన రాష్ట్రంలో షెడ్యూల్డు కులాల జనాభా 123. 29 లక్షలు. అంటే రాష్ట్రం మొత్తం జనాభాలో 16.19 శాతం అధ్యక్షా.

షెడ్యూల్డు కులాల విద్యాభివృద్ధి , వారి ఆర్థికాభివృద్ధి , అలాగే వారి హక్కుల పరిరక్షణ ప్రధాన లక్ష్యాలుగా సంక్షేమ శాఖ పనిచేస్తున్నది. అంతేగాకుండా అనాథ బాలల సదనాలు , జోగినుల వెట్టి చాకిరీ, పారిశుధ్య పనివారల పునరావాసం, బలహీన వర్గాల వారికి ఇళ్ల స్థలాలు ఇవన్నీ కూడా సామాజిక కార్య క్రమాలుగా సంక్షేమ శాఖ చేపట్టడం జరిగింది.

మ. 12.30

విద్యాభివృద్ధి క్రింద హాస్టల్లో స్కాలర్‌షిప్‌ల ద్వారా విద్యావ్యాప్తికి కృషి చేయడం. Protection of Civil rights acts, అదేవిధంగా prevention of atrocity act ఇవన్నీ కూడా పటిష్టంగా పకడ్బందీగా అమలు చేయడం. అదేవిధంగా సబ్ కాంపోనెంట్ ప్లాన్ క్రింద వివిధ డిపార్ట్‌మెంట్‌లలో 16.2 శాతం కచ్చితంగా నిధులు విడుదల చేస్తుందా? లేదా ఆ నిధులు వారి అభివృద్ధికి ఖర్చు పెడుతుందా? లేదా? అన్నది పర్యవేక్షించడం. అమలు చేయడానికి పటిష్టమైన చర్యలు తీసుకోవడం జరిగింది.

అంతేకాకుండా, షెడ్యూల్డు కులాల ఆర్థికాభివృద్ధికి ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర, షెడ్యూల్డు కులాల ఫైనాన్స్ కార్పోరేషన్ ద్వారా వివిధ ఆర్థికాభివృద్ధి కార్యక్రమాలు కూడా అమలు చేయడం జరుగుతుంది. షెడ్యూల్డు కులాల బాలబాలికలకు కూడా మెరుగైన విద్య కోసం రెసిడెన్షియల్ ఎడ్యుకేషన్ సొసైటీ ద్వారా 300 పాఠశాలలను నిర్వహిస్తూవుండడం మరి ఏ.పి స్టడీ సర్కిల్ ద్వారా కేంద్ర, రాష్ట్ర సర్వీసులలో కూడా, పోటీ పరీక్షలకి వారందరికీ కూడా కోచింగ్ ఇచ్చే కార్యక్రమం నిర్వహిస్తున్నాం.

మన రాష్ట్రంలో 2,356 హాస్టల్స్ అందు 1,691 boys hostels, 665 Girls Hostels ఉన్నాయి. మొత్తం విద్యార్థుల సంఖ్య 2,48,024 మంది విద్యార్థులు ఉన్నారు. అలకేషన్స్‌ను ఒక్కసారి పరిశీలించినట్లయితే 2006-07 సంవత్సరంలో రూ. 15,53.83 కోట్లు, 2007-08 రూ.17,19.10 కోట్లు, వచ్చే సంవత్సరం 2008-09కి రూ.2,251.03 కోట్లు ప్రతిపాదన ఇవ్వడం జరిగింది.

అంతేకాకుండా ఈ డైట్ చార్జస్ విషయంలో కూడా, ఎప్పుడో గౌరవ ముఖ్యమంత్రిగారు అధికారంలోకి రాగానే 25 శాతం పెంచడం జరిగింది. అది ఏమాత్రం కూడా సరిపోవడంలేదు, ఇంకా ఎక్కువ పెంచాలనే ఉద్దేశంతోనే పెరుగుతున్న రేట్లను ఇవన్నీ దృష్టిలో పెట్టుకొని. 3వ తరగతినుండి 7వ తర గతి వరకు ఉన్న విద్యార్థులందరికీ కూడా 40 శాతం అంటే, ఇప్పుడున్న రూ.338 నుండి రూ.475 లకు పెంచడం జరిగింది. 8వ తరగతి నుండి 10 వ తరగతి వరకు ఉన్న విద్యార్థులకు 30 శాతం అంటే ఇప్పుడున్న రూ.412 నుండి రూ.535 వరకు డైట్ చార్జస్ పెంచడం జరిగిందని తమ దృష్టికి తీసుకువస్తున్నాను.

అంతేకాకుండా, ఈ కాస్మోటిక్ చార్జస్ కూడా ఇప్పటివరకు బాలురకు రూ.20 మాత్రమే ఇస్తూవుండేవారు, దానిని వచ్చే సంవత్సరం నుండి రూ.40 గా పెంచడం జరిగింది. అదేవిధంగా బాలికలకు అయితే ఇప్పుడిచ్చే రూ.20 నుండి రూ.50, కొంచెం పెద్ద పిల్లలకు రూ.40 నుండి రూ.75 వరకు కూడా పెంచాలని గౌరవ ముఖ్యమంత్రిగారు నిర్ణయం తీసుకున్నారు.

అదేవిధంగా, డ్రస్సెస్ విషయంలో చూసుకున్నట్లయితే, ఇప్పటివరకు కూడా రెండు జతల బట్టలు మాత్రమే విద్యార్థులందరికీ కూడా ఇవ్వడం జరిగుతుంది. మరి వచ్చే బడ్జెట్ సంవత్సరం నుంచి నాలుగు జతల బట్టలు ఇవ్వాలని, రెండు సంవత్సరాలకు ఒక్కసారి ఇచ్చే బెడ్డింగ్ మెటీరియల్

కూడా ప్రతి సంవత్సరం ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించిందనే విషయం తమ ద్వారా గౌరవ సభ్యులకందరికీ మనవిచేస్తున్నాను.

ఈవిధంగా విద్యార్థులందరికీ ఒక ప్రత్యేకమైన దృష్టితో విద్యావికాసానికి, విద్యాఅభివృద్ధికి పెద్దఎత్తున నిధులు పెచ్చించడమే కాకుండా, రేపు మార్చి ఒకటి రెండు తారీకులలో సంక్షేమ బాట అనే ఒక ప్రత్యేకమైన కార్యక్రమం తీసుకున్నాం. ఈ సంక్షేమ బాటలో గౌరవ ప్రజాప్రతినిధులందరినీ కూడా, ఆయా నియోజక వర్గాలలో మార్చి ఒకటి, రెండు తారీకులలో హాస్టల్స్‌ని సందర్శించడం, వారందరూ కూడా అక్కడ ఉన్న ఎమినిటీస్‌ను చక్కగా అధునికీకరించడానికి అవసరమైన చర్యలు తీసుకోవలసినదిగా అధికారులకు, జిల్లా కలెక్టర్‌లందరికీ కూడా ఆదేశాలు ఇవ్వడం జరిగింది.

దాంట్లో భాగంగా ఎక్కడైనా ఫ్లోరింగ్‌గాని, రూఫ్ లీకేజస్ గాని, డ్రింకింగ్ వాటర్ సప్లైగాని, అదేవిధంగా 1:10 నిష్పత్తిలో, అంటే 10 మంది విద్యార్థులకి ఒక టాయిలెట్ ఉండాలని, నిరంతరం కూడా మంచినీటి సరఫరా, నిరంతరం విద్యుత్ సరఫరా ఉండేవిధంగా అవసరమైన చర్యలు తీసుకోమని. ఇవన్నీ రేపు next academic year ప్రారంభం కల్లా, అంటే జూన్ 12వ తేదీకల్లా, ఇవన్నీ కూడా అన్నీ హాస్టల్స్‌లో ఫుల్‌ఫిల్ చేయవలసినదిగా ఆదేశాలు ఇవ్వడం జరిగిందని, ఈ సందర్భంగా గౌరవ సభ్యులందరికీ కూడా నేను మనవిచేస్తున్నాను.

అంతేకాకుండా, విద్యార్థులకి మరి విద్యనుపటిష్టపరచడానికి అవసరమైన విద్యావాలంటీర్స్‌ని నియమించమని అంటే all hostels are treated as central schools. దానికి 2,356 మంది విద్యావాలంటీర్స్‌ని కూడా వివిధ హాస్టల్స్‌లో నియమించడం జరిగిందని ఈ సందర్భంగా తమ దృష్టికి నేను తీసుకువస్తున్నాను. ఏవిధంగానూ కూడా ఎక్కడా ఏవిధమైన లోటు లేకుండా, హాస్టల్ రెన్నోవేషన్ కార్యక్రమాలుగాని, ఇతర ఎమినిటీస్ అన్నీ కూడా పూర్తిగా కల్పిస్తూ కచ్చితంగా అత్యంత ప్రధానంగా ఇవ్వవలసిన విద్యాఅభివృద్ధిని అభివృద్ధిచేయడానికి కావలసిన అన్నీ చర్యలు కూడా ఈ ప్రభుత్వం తీసుకుంటుంది.

అలకేషన్స్ మరొకసారి పరిశీలించినట్లయితే, గత సంవత్సం కంటే ఈ సంవత్సరం దాదాపు రూ.555 కోట్లు, దాదాపుగా 55 శాతం అధికంగా అలకేషన్ చేసి, దళిత విద్యార్థుల మీద, వారిలో విద్యా తృష్ణను పెంచడానికి ప్రత్యేకమైన కృషి ఈ ప్రభుత్వం చేస్తుందనే విషయం తమ ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తూ సెలవుతీసుకుంటున్నాను.

శ్రీ జూపూడి ప్రభాకరరావు: అధ్యక్షా, ఇద్దరు మంత్రివర్యులు చెప్పినట్లుగా ట్రైబల్ వెల్ఫేర్ మినిస్టర్‌గారు అయినటువంటి శ్రీ రెడ్యానాయక్ గారు ఇచ్చిన సమాధానంలో, నోట్ ఇస్తూ లేటుగా ఇచ్చినప్పటికీ, ఈ నాలుగు పేజీలలో ఎవరైతే ఈ ప్రశ్న అడిగారో, ఆ ప్రశ్న అడిగిన వారి పేర్లు దీనిలో పెట్టడం జరిగింది. సాంఘిక సంక్షేమ శాఖ ఇచ్చినటువంటి దానిలో, కనీసం ఈ ప్రశ్న ఎవరు అడిగారో వారి పేర్లు కూడా పెట్టలేదు, ఇది సభకే వదిలేస్తున్నాను. ఎలా కరెక్టో నాకు తెలియదు.

శ్రీ బి.మోహన్ రెడ్డిః ప్రశ్న అడిగిన వారి పేర్లు ఉండాలా? ఉండొద్దా? కరెక్షన్ చేపిస్తే సరిపోతుంది.

శ్రీ జూపూడి ప్రభాకరరావుః అధ్యక్షా, ఈ రాష్ట్రంలో 55 శాతం బడ్జెట్‌ని ద ళితులకు కేటాయించిన డాక్టర్ వై.ఎస్.రాజశేఖర్ రెడ్డిగారికి. అదేవిధంగా ఈ విషయాన్ని ప్రత్యేకంగా ప్రస్తావించిన మంత్రివర్యులు సుభాష్ చంద్రబోస్ గారికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

అనేక అంశాలను మంత్రులు ఇద్దరు కూడా స్పష్టంచేయడం జరిగింది. సబ్ ప్లాన్స్, యస్.సి కార్పోరేషన్, ఎడ్యుకేషన్, ఏ.పి.స్టడీ సర్కిల్స్. అదేవిధంగా హాస్టల్స్, హాస్టల్స్‌లో ఉన్న డైటింగ్ చార్జెస్, క్రొత్తగా సంక్షేమ బాట, ఇవన్నీ కూడా ప్రభుత్వం చేస్తున్నందుకు చాలా సంతోషంగానే ఉన్నది.

ప్రధానంగా గత ప్రభుత్వాలు దళితుల సంక్షేమ కోసం, కేటాయించిన బడ్జెట్ సరిగా అమలు అయిందా? లేదా? ఈ సబ్ ప్లాన్స్ ఏదైతే ఉన్నాయే, all the Sub Plans as per the allocation of the population or not. బయట సమాజానికి, ఇక్కడ ఉన్న వ్యక్తులకు కూడా చాలా డౌట్స్ ఉన్నాయి, చాలామంది మాట్లాడలేకపోవచ్చు.

స్పష్టంగా ఒక విషయాన్ని స్పష్టంగా అడుగుతున్నాము. గత తెలుగు దేశం ప్రభుత్వంలో అంతకుముందున్న కాంగ్రెస్ ప్రభుత్వంలో, గత 20 సంవత్సరాల నుంచి షెడ్యూల్డు కాస్ట్, షెడ్యూల్డు ట్రైబ్స్‌కి కేటాయించిన నిధులు ఎంత? వాళ్ల అభివృద్ధి చెందిన శాతం ఎంత? ఆ అభివృద్ధిని నిజంగా ప్రభుత్వాలు గొప్పగా చెప్పుకునే విధంగా ఉన్నాయా లేదా? వీటిమీద ఒక స్వేత పత్రం గత 20 సంవత్సరాలుగా ఏమైనా విడుదల చేయగలరా? తమ ద్వారా మంత్రివర్యులిద్దరినీ అడుగుతున్నాను

ఇంకొకటి, ప్రధానంగా రూ.100 కోట్ల స్కాలర్‌షిప్స్ స్కామ్ ఒకటి గత తెలుగు దేశం ప్రభుత్వంలో జరిగితే. దాని మీద ఇంతవరకు ఈ సమాజానికి ఎవరు కూడా సమాధానం చెప్పలేదు. అనేకమైన అవకతవకలు ఈ సాంఘిక సంక్షేమ, గిరిజన సంక్షేమ బడ్జెట్‌ల మీద ఎందుకు జరుగుతూ వున్నాయి. వీటన్నింటిమీద కూడా సభకు సరైన వివరణ ఇవ్వాలని కూడా నేను కోరుతున్నాను. ఇచ్చే క్రమంలో ప్రధానంగా ఇక్కడ వస్తున్నటువంటి.

మ. 12.40

సబ్ ప్లాన్సు విషయంలో ఖచ్చితంగా ఆయా డిపార్టుమెంట్లని ఆదేశించాలి. ఇది ల్యాప్సు అయ్యేటటువంటి ఫండు కాదు, 31 మార్చి వచ్చిన తర్వాత ఈ ఫండు అంతా ల్యాప్సు అయ్యేవి కావు. కాబట్టి ల్యాప్సు కానటువంటి ఆ ఫండుని మళ్లా రీ అలొకేట్ చేసే విధానం కూడా ఇక్కడ పెట్టాలని అడుగుతున్నాను, ప్రధానమైన డిమాండు నాది ఒక శ్వేత పత్రాన్ని గత ఇరవై సంవత్సరాలుగా సభ ముందు పెట్టాలని కోరుతున్నాను .

శ్రీ పి. సుభాష్ చంద్రబోస్:- ఛైర్మన్ సార్, ఈ యస్.సీ కాంపోనెంటు సబ్ ప్లాన్‌ను కొంత పటిష్టంగా అమలు చేయాలనే ఉద్దేశ్యంతోనే మన గౌరవ ముఖ్యమంత్రిగారు ఒక నోడల్ ఏజెన్సీని కూడా

కాన్స్టిట్యూట్ చేయడం జరిగిందని వారందరికీ తెలియనది కాదు . దీన్ని గత నెలలో ఒకసారి మేం అంటే రెండు నెలల క్రితం వివిధ డిపార్టుమెంటు ఉన్నతాధికారులతో ఒక సమావేశం నిర్వహించడం, ఫిషరీస్ డిపార్టుమెంటు అలాగే రూరల్ వాటర్ సప్లై ఇటువంటి రెండు మూడు డిపార్టుమెంట్సు మీద రీ అప్రాప్రియేట్ చేయడం కూడా జరిగింది. మరలా రేపు మూడవ తారీఖున ఈ యస్.సీ, యస్.టీ సబ్ప్లాను క్రింద ఒక సమావేశం ఏర్పాటు చేస్తున్నాం . ఏ డిపార్టుమెంటుకీ 16.2 శాతం కానీ షెడ్యూల్డు ట్రైబ్స్‌కి ఇవ్వవలసినటువంటి 6.6 శాతం కానీ నిధులు ఖర్చు పెట్టకపోతే టోటల్ ప్లాన్ బడ్జెట్‌లో మళ్లీ ఒకసారి సమీక్షించి అవసరమైనటువంటి డిపార్టుమెంట్సుకి ఆ డిపార్టుమెంట్సునుంచి ఆ ఫండ్సు అంతా తీసుకుని రీ అప్రాప్రియేట్ చేయడానికే మేం తయారుగా ఉన్నాం అనే విషయాన్ని ఈ సందర్భంగా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను . చాలా పటిష్టంగా తీసుకోవలసిన అవసరం ఉంది, దాన్ని ప్రభుత్వం గుర్తించింది. ముఖ్యమంత్రిగారు ఒక మాట చెప్పారు కేవలం 16.2 శాతమే కాదు ఇంకా ఎక్కువ, చేయవలసిన కనీస ధర్మం మనమీద ఉంది . అందుచేత 20 చేసినా 25 చేసినా సంతోషమే తప్ప ఏ ఒక్క రూపాయి తగ్గినా కూడా క్షమించేది లేదని ముఖ్యమంత్రిగారు చాలా ఖచ్చితమైన ఆదేశాలు ఇచ్చారు. తప్పకుండా ఏ విధమైన ఆందోళన చెందవలసిన అవసరం లేదు. ఇప్పటికీ రేపు మూడవ తారీఖు సమావేశమైన తర్వాత కానీ నికర లెక్కలు తెలియవు. ఎంతవరకు ఫండ్సు అలొకేట్ చేయడంతో పాటు ఖర్చు చేయడం జరిగిందనేది మూడవ తేదీన జరిగే సమావేశంలో తుది నివేదిక వస్తుంది. అంతే కాకుండా వారు అడిగినట్లుగా ఒక కాపీ సర్క్యులేట్ చేస్తాం. ఇప్పటి వరకు ఏ సంవత్సరం ఎంతెంత ఈ యస్.సీ, యస్.టీల క్రింద ప్రభుత్వాలు ఖర్చు చేశాయి అనేది గౌరవ సభ్యులు శ్రీ జూపూడి ప్రభాకర్‌రావు గారికి నేను అందజేస్తానని ఈ సందర్భంగా వారికి తెలియజేస్తున్నాను. చాలా ఖచ్చితమైన నిర్ణయంతో ఉన్నాం, ఈ యస్.సీ, యస్.టీ ప్లాను క్రింద కానీ, యస్.టీ.టీపి ప్లాను క్రింద కానీ మరి పూర్తి స్థాయిలో అనుకున్నంత కంటే ఎక్కువగా కూడా ఈ సంవత్సరం ఎక్కడినుంచి ఖర్చు పెట్టాలి అనీ పూర్తి స్థాయి ఆలోచన చేస్తున్నాం, ఆలోచనే కాదు ఖచ్చితంగా అమలు చేస్తాం అనే విషయాన్ని గౌరవ సభ్యులకు నేను మనవి చేస్తున్నాను .

శ్రీ డి.యస్. రెడ్యా నాయక్:- అధ్యక్షా, మన రాజ్యాంగం ప్రకారం యస్.సీ, యస్.టీలకు ప్లాన్ బడ్జెట్‌లో వారియొక్క జనాభా నిష్పత్తి మేరకు ఇంకా వీలుంటే అంతకు ఎక్కువ నిధులు వివిధ శాఖల్లో ఖర్చు పెట్టాలని ఉంది. 1974 నుంచి ఈ కార్యక్రమం ఉంది . కానీ దీని మీద గతంలో సరిగా ఖర్చు కాలేదు, దామాషా మీద కాలేదు, దాని గురించి ఎవరూ పట్టించుకోలేదు అనే ఆందోళన గౌరవ సభ్యులలో ఉంది . గత సంవత్సరం అసెంబ్లీలో కానీ, అంతకు ముందు కానీ ఎంతో మంది గౌరవ సభ్యులు ఈ ట్రైబల్ సబ్ ప్లాన్ కానీ, యస్.సీ సబ్ ప్లాన్ కానీ తప్పకుండా ఖర్చు కావాలంటే నోడల్ ఏజన్సీ ఒకటి కావాలి అనే డిమాండు ఉండింది . ఇవన్నీ కూడా పరిశీలన చేసిన తర్వాత గౌరవ ముఖ్యమంత్రిగారు ట్రైబల్ వెల్ఫేర్ మినిస్టర్ అధ్యక్షతన ఒక నోడల్ ఏజన్సీ, ట్రైబల్ సబ్ ప్లాన్‌ను సమీక్షించి వివిధ శాఖల అధికారులను పిలిచి సమీక్షించి ఆయొక్క పాపులేషన్ నిష్పత్తి మేరకు నిధులు ఖర్చు అయ్యే విధంగా ఒకవేళ ఎక్కడైనా ఏ డిపార్టుమెంటులోనైనా ఖర్చు కాకపోతే దాన్ని, ఎక్కడ అవసరం ఉంటే అక్కడికి రీ అప్రాప్రియేషన్ చేసుకునే విధంగా నోడల్ ఏజన్సీ ఏర్పాటు చేయడం జరిగింది, ఇది చాలా విప్లవాత్మకమైనటువంటి మార్పు . తద్వారా ఏ శాఖలో ఎక్కడ ట్రైబల్ సబ్ ప్లాన్ కానీ, యస్.సీ సబ్‌ప్లాన్ కానీ ఖర్చు కాకుండా పోయే పరిస్థితి లేదు, సంబంధిత మినిస్టర్సు ఈ యొక్క నోడల్ ఏజన్సీ సమావేశాలు జరిపిలేరు. అందులో ఫైనాన్స్ సెక్రటరీ ఉంటారు, పంచాయతీరాజ్

సెక్రటరీ ఉంటారు, ప్లానింగ్ సెక్రటరీ ఉంటారు, వివిధ శాఖల నుంచి అందరు సెక్రటరీలు వస్తారు, హెచ్ఓడీస్ వస్తారు ఆ విధంగా అవకాశం కల్పించారు కాబట్టి గౌరవ సభ్యులు ఎవరికి కూడా దీని మీద అనుమానం ఉండవలసిన అవసరం లేదు . ఇంకా చెప్పాలంటే మా గిరిజన సంక్షేమంలో మా ట్రైబల్ సబ్ ప్లాన్‌లో 6.6 శాతం ఖర్చు పెట్టాలి కానీ అంతకంటే ఎక్కువే మేం ఖర్చు పెడుతున్నాం . 2004-2005లో మన యొక్క టోటల్ ప్లాన్ అవుట్‌లే 13 వేల 298 కోట్లు నిజంగా ఖర్చు పెట్టవలసింది 777 కోట్లు కానీ ఆ సంవత్సరం మేం ఖర్చు పెట్టింది ట్రైబల్ సబ్ ప్లాన్‌లో 8 వందల 56 కోట్ల 94 లక్షలు, ఇంకా 110 కోట్లు ఎక్కువనే ఖర్చు పెట్టారు . అదే విధంగా 2005-2006లో ప్లాన్ అవుట్‌లే 15 వేల 650 కోట్ల 77 లక్షలు. 915 కోట్లు ఖర్చు పెట్టాలి, మేం 7 వందల 76 కోట్ల 98 లక్షలు ఖర్చు పెట్టినాం, కొద్దిగా తక్కువ ఖర్చు అయింది . అదే విధంగా 2006-2007 లో 20 వేల కోట్లు ప్లాన్ అవుట్‌లే ఆక్చువల్‌గా ఆ సంవంత్సరం ఖర్చు అయింది 18 వేల పైన కోట్లు, ఈ ట్రైబల్ సబ్ ప్లాన్ క్రింద 11 వందల 84 కోట్లు ఖర్చు కావాలి కానీ అంతకంటే ఎక్కువగా 14 వందల 11 కోట్లు ఖర్చు పెట్టడం జరిగింది . అదే విధంగా ఈ సంవత్సరం అంటే 2007-2008 మన యొక్క ప్లాన్ అవుట్‌లే 30 వేల 500 కోట్లు ఇప్పుడ కరెంట్ ఇయర్. వాస్తవంగా దీనికింద ఖర్చు పెట్టవలసింది 2 వేల 454 కోట్ల 82 లక్షలు. మేం సమీక్ష చేసిన నాటికి అంటే జనవరి నెలకి వివిధ శాఖల్లో ఖర్చు పెట్టింది 800 కోటు, మిగతా డబ్బు ఈ యొక్క మార్చిలోగా ఖర్చు కావాలి. ఒకవేళ ఏదైనా శాఖలో ఖర్చు కాని యెడల తప్పక రీ అప్రాప్రియేషన్ చేసి వేరే శాఖ ఎక్కడ అవసం ఉంటే అక్కడ అంటే విద్యకు అవసరం ఉంటే విద్యకు, మైనర్ ఇరిగేషన్ అయితే మైనర్ ఇరిగేషన్, డ్రింకింగ్ వాటర్ అయితే డ్రింకింగ్ వాటర్ అట్లా కొన్ని చోట్ల మార్చుకోవడానికి అవకాశం వుంది కాబట్టి ఆ విధంగా ఖర్చు పెట్టించడానికి మేం ఉన్నది మంత్రులం, వాళ్ల యొక్క సంక్షేమం కొరకే కాబట్టి తప్పక ఈ యొక్క కార్యక్రమం చేస్తాం. గతంలో రీ అప్రాప్రియేషన్ చేసే వీలు కానీ దాన్ని మార్చుకునే వీలు కానీ లేకుండె. అందుకోసం కొంత డబ్బు ఖర్చు కాని మాట వాస్తవం. గత ప్రభుత్వంలోకి పోతే విమర్శ అవుతుంది కానీ ఒక 50 శాతం కూడా ఖర్చు కానటువంటి సంవత్సరాలు కూడా ఉన్నాయి. కాబట్టి విధిగా తప్పక ఖర్చు పెడతామని మీ ద్వారా తెలియజేస్తున్నాను. అసలు జూపూడి ప్రభాకర్‌రావు గారు అడిగిన ప్రశ్న ఏమిటంటే శాస్త్రీయ పద్ధతిలో డబ్బు ఖర్చు పెడుతున్నారా అని అడిగారు. అందుకోసం ఈ మధ్యన గౌరవ ముఖ్యమంత్రిగారు రవీంద్రభారతిలో ఈ యొక్క ఉత్సాహవంతులైనటువంటి యస్.సీ, యస్.టీల పారిశ్రామిక వేత్తల అవగాహన సదస్సులో ఒక బ్రహ్మాండమైన నిర్ణయం తీసుకోవడం జరిగింది. దేశంలో నేననుకుంటున్నాను మహారాష్ట్రలో ఉందంటున్నారు కానీ ఎక్కడా లేదు, ఆ విధంగా నిర్ణయం తీసుకోవడం జరిగింది.

మ.12.50

ప్రతి సంవత్సరం వేల కోట్ల రూపాయల పరిశ్రమలు మన రాష్ట్రానికి వస్తున్నాయి. ఎంతోమంది పారిశ్రామికవేత్తలు పెద్ద పరిశ్రమలు స్థాపించి టాటా, బిర్లా లాంటి వాళ్లలాగా కూడా అవుతున్నారు. కాని యస్.సి., యస్.టి.లల్లో ఎక్కడ మచ్చుకైనా కనపడరు. ఏదన్న వున్నా ఐదు లక్షలు, పది లక్షల రూపాయల విలువ గల పరిశ్రమలే తప్ప అంతకు మించి స్థాపించలేకపోయారు. కారణమేంటంటే ఏదన్న బ్యాంకులు కానివ్వండి. యస్.ఎఫ్.సి.కానివ్వండి ఇంకా ఏవైనా ఫైనాన్స్ ఇన్స్టిట్యూషన్సు కానివ్వండి, ఎవరన్నా ఎదన్న పరిశ్రమ పెట్టుకోవాలంటే దానికి సరిపడ, గ్యారంటీ ఇవ్వాలి. దానికి సరిపడ ఆస్తి చూపెట్టాలి. కొలాటరల్ సెక్యూరిటీ పెట్టాలనే ఈ పద్ధతి వుండడం వలన ఒక యస్.సి.

కానీ, యస్.టి. కానీ, ఒక కోటి రూపాయల పరిశ్రమను కూడా ఎవరూ పెట్టుకోలేకపోయారు. ఒక యాభై లక్షల రూపాయల పెట్టుబడితో కూడా పరిశ్రమను స్థాపించలేక పోయారు. అటువంటిది గౌరవ ముఖ్య మంత్రి గారి దృష్టికి తీసుకెళ్లి అడగడం జరిగింది. ఆరోజున జూపూడి ప్రభాకరరావు గారు కూడా వున్నారు. మేమంత కలిసి ముఖ్య మంత్రిగారిని అడిగాం. యస్.సి., యస్.టి.లు పారిశ్రామికవేత్తలు కావాలి. వాళ్లు కూడా పారిశ్రామిక రంగంలో స్థిరపడాలి. వారికి ఈ సెక్యూరీటీలను ప్రభుత్వమే ఇవ్వాలి. లేకుంటే ఎంతకాలమైనా వారు అభివృద్ధి చెందరని చెబితే, వెంటనే గౌరవ ముఖ్యమంత్రి గారు దీని మీద స్పందించి యస్.సి., యస్.టి.లు ఐదు కోట్ల రూపాయల వరకు ఏ పరిశ్రమ పెట్టుకున్న, ఒక ప్రాజెక్టుతో వస్తే, దానికి ప్రభుత్వమే దానికి కావలసిన సెక్యూరిటిని ఇస్తామని చెప్పి ప్రకటించడం జరిగింది. (చప్పట్లు). ఆ సమయములో అక్కడే ఇద్దరూ పరిశ్రమలకు సంబంధించిన మంత్రులు వుంటే వారికి చెప్పడం జరిగింది. మనం సెక్యూరిటీ ఇవ్వడమే కాదు, ఈ సంవత్సరం మీ టార్గెట్ కు ఎంతా అని ఆ సభ లో అడగడం జరిగింది. ఐదు వందల మందిని పారిశ్రామిక వేత్తలను చేయాలి. వాళ్లకు పరిశ్రమలు పెట్టుకునే అవకాశం ఇవ్వాలని ఆ ఇద్దరు మంత్రలకు చెప్పడం జరిగింది. శ్రీమతి గీతా రెడ్డిగారు, శ్రీ జి. సూర్యారావు గారు ఉన్నారు. ఐదు వందలు కాదు, 2008-09వ సంవత్సరంలో ఐదు వేల మంది యస్.సి.,యస్.టి.లకు మరి ఈ అవకాశం ఇవ్వాలి. (చప్పట్లు). ఐదు కోట్ల రూపాయల వరకు మేము వారికి కొలాటరల్ సెక్యూరిటి ఇస్తాం . ప్రభుత్వమే ఇస్తుంది. బ్యాంకులైనా సరే, ఎస్.ఎఫ్.సి. అయినా సరే, ఇంకా ఎవరైనా సరే అని చెప్పేసి చెప్పడం జరిగింది. ఐదు వేల మందిని వారు పరిశ్రమలు పెట్టుకోవడానికి ప్రతి జిల్లాకు టార్గెట్ పెట్టి సమీక్షించండి. ప్రతి నెల నాదగ్గరకు మీరు సమీక్షకు రావాలి. ఎంతమందిని మనం తీసుకుని వారికి అవకాశం కల్పించాం అనేది సమీక్షించి వచ్చే సంవత్సరం మార్చి నెల వరకు, ఫైనాన్సియల్ ఇయర్ లోపల ఇన్ని వేల మందికి ఇవ్వాలని ఖచ్చితంగా స్టేజిపైనుంచే ఆదేశాలివ్వడం జరిగిందని నేను మీద్వారా ఈ రాష్ట్ర ప్రజలకు తెలియజేస్తున్నాను. ఇది ఒక మహత్తరమైనటువంటి నిర్ణయం. దీని ద్వారా ప్రతి సంవత్సరం ఐదు వేల మంది యస్.సి., యస్.టి.లు పారిశ్రామిక వేత్తలు అయ్యేటటువంటి అవకాశం తద్వారా వారు కూడా ఈ పారిశ్రామిక రంగంలో ముందుకు వచ్చేటటువంటి అవకాశం వారికి కలిగింది అని చెప్పేసి నేను మీకు తెలియజేస్తున్నాను. ఇందులో ఏమీ మహత్యం లేదు. దీన్ని మనందరం కూడా హర్షించాలి. ఇంకా వీలుంటే అందరం ముఖ్యమంత్రి గారి దగ్గరకు వెళ్లి ధన్యవాదాలు చెప్పి ఇంకా దీన్ని పటిష్టం చేయవలసిందిగా కోరినట్లయితే బాగుంటుంది. ఆ విధంగా ఈ కార్యక్రమం ముందుకు తీసుకెళ్లవలసిన అవసరం వుందని మీ అందరికి తెలియజేస్తున్నాను. ఇంకొక విషయము మీరు అనుమతిస్తే, నేను మా గిరిజన సంక్షేమ శాఖకు సంబంధించి చెప్పాలని భావిస్తున్నాను. ఎంతో కాలం నుంచి, ఎన్నో పార్టీలు గాని, గౌరవ సభ్యులు గాని అడుగుతున్నారు. డిమాండు వుంది. అటవీ ప్రాంతంలో నివసిస్తున్నటువంటి గిరిజనులకు, వారు తరతరాలుగా అక్కడ నివసిస్తున్నారు, వారు అటవీ భూములను సాగు చేసుకుంటూ దానిమీదనే బ్రతుకుతూ, జీవనం కొనసాగిస్తున్నారు. మరి వాళ్లకు భూమిపై ఎప్పుడు హక్కులు కల్పించి పాసు బుక్కులు ఇస్తారు, వారికి ఆ పట్టా పుస్తకం ఇచ్చినట్లయితే వారికి బ్యాంకుల నుంచి రుణాలు పొంది, వ్యవసాయాన్ని అభివృద్ధి చేసుకునే వీలుంటుంది అనేది ఉంది. దానికనుగుణంగా కేంద్ర ప్రభుత్వం కూడా 2006లో చట్టం చేయడం జరిగింది. దానికి కావలిసిన రూల్సు మరియు రెగ్యులేషన్స్ కూడా వచ్చినాయి. గౌరవ ముఖ్య మంత్రి గారి నాయకత్వంలో ప్రభుత్వం దానికి ఒక రూటు మ్యాప్ కూడా ఇవ్వడం జరిగింది. గ్రామ కమిటిలు వేసి, గ్రామ సభలను కూడా ఏర్పాటుచేయడం, అదేవిధంగా సబ్‌డివిజన్ కమిటీలు,

డిస్ట్రిక్ట్ లెవెల్ కమిటీలు, స్టేట్ లెవెల్ కమిటీలను ఇప్పటికే ఏర్పాటు చేయడం జరిగింది. వచ్చే జూలై లోపల ఈ రాష్ట్రంలో వున్నటువంటి పది లక్షల ఎకరాల అటవీ భూములను, అక్కడ నివసించేటటువంటి గిరిజనులకు పట్టా హక్కులు కల్పించాలని, ప్రభుత్వం ఖచ్చితమైన నిర్ణయం తీసుకుని, తగిన రోడ్డు మ్యాపు కూడా ఇవ్వడం జరిగిందని మీ ద్వారా సభకు తెలియజేయుచున్నాను. ఎందుకంటే దీనిలో ఏమి లిమిట్ లేదు. మీద్వారా గౌరవసభ్యులు అడిగింది చాలా పెద్ద ప్రశ్న. ఈ సభ ద్వారా రాష్ట్ర ప్రజలకు కూడా తెలియాలని చెబుతున్నాను. వచ్చే సంవత్సరం జూలై లోపల పది లక్షల ఎకరాల అటవీ భూములను ఎవ్వరైతే కష్టపడి గిరిజనులు దున్నుకుంటూ, అక్కడ జీవనం కొనసాగిస్తున్నవారికి ఖచ్చితంగా పట్టాదారు పాసు పుస్తకం, టైటిల్ డీడ్స్ అన్నీ కూడా ఇవ్వడం జరుగుతుందని నేను తెలియజేయుచున్నాను. (చప్పట్లు).

శ్రీ పిల్లి సుభాష్ చంద్ర బోస్: సార్ ఛైర్మన్ గారు, ఈ స్కాలర్ షిప్పు ల స్కామ్ విషయము అడిగారు కొంత సమాచారం ఇప్పుడు ఇవ్వగలను. కాని దీంట్లో 1994-95 నుంచి 2000-01 వరకు అంటే ఈ స్కామ్ అంతా కూడా 2001వ సంవత్సరంలో బయటపడింది. దాదాపుగా 40 కోట్ల రూపాయల స్కామ్ జరిగిందని, దాని మీద క్రిమినల్ కేసుకు కూడా ఫైల్ చేస్తే, సోషల్ వెల్ఫేర్ డిపార్టుమెంటు క్రింద వున్న ముగ్గురు అధికారులకు, ఫైనాన్స్ డిపార్టుమెంటుకు సంబంధించినటువంటి ఏడుగురు అధికారులకు ప్రైవేటు పర్సన్స్ నలుగురు, బ్యాంకర్స్ ముగ్గురు, వీరందరికి కూడా కన్విక్షన్ వచ్చింది. తర్వాత వీరు అప్పీలుకు వెళ్లారు, కోర్టులో పెండింగ్‌లో వున్నది. వారియొక్క ప్రాపరిటీస్, బ్యాంకు అకౌంట్స్ కూడా సీజ్ చేయడం ఇవన్నీకూడా జరిగినాయి. తరువాత ప్రొసీజరు అంతా స్ట్రీమ్ లైన్ చేసి, ఇటువంటివి ఇకముందు జరుగకుండా ప్రివెంట్ చేయడానికి అవసరమైనటువంటి రూల్స్ అన్ని కూడా మార్చి జి.ఓ.యం .యస్.నెంబరు. 90 ద్వారా పకడ్బందిగా అమలుచేస్తు, ఆనాడు ఏ,ఏ కాలేజిలు స్కామ్‌లో వున్నాయో వాటిని బ్లాక్ లిస్టులో పెట్టడం జరిగింది. ఈవిషయాన్ని గౌరవ సభ్యులందరికి కూడా తమరి ద్వారా తెలియజేస్తున్నాను.

శ్రీ బి.మోహన్ రెడ్డి: అధ్యక్షా, మంత్రి గారు జనరల్ సమాచారం చెబుతున్నారు. ప్రభుత్వానికి ఎంత రికవరీ అయినది చెప్పడం లేదు.

శ్రీ పిల్లి సుభాష్ చంద్రబోస్: చెప్పాను కదా సార్, on hand ప్రస్తుతం పూర్తి సమాచారం నా దగ్గర లేదు. పూర్తి సమాచారం వచ్చాక, కాలేజీల వివరాలు, రికవరి మొత్తం అన్నింటిని సభముందుంచడానికి నాకు ఎటువంటి అభ్యంతరం లేదు.

మిస్టర్ ఛైర్మన్: దీని మీద ఒక హౌస్ కమిటీ కూడా వున్నది. కాబట్టి డీప్‌గా పోనవసరంలేదు.

డాక్టర్ కె.నాగేశ్వర్: నేను ఇవ్వడానికి రెడిగా వున్నాను అధ్యక్షా.

### (ii) బెంగళూరులోని ఐఐఎం, నివేదికను అమలుపరచడం గురించి.

శ్రీ కన్నా లక్ష్మినారాయణ : సార్, గౌరవ సభ్యులు నాగేశ్వర్ గారు అడిగినటువంటి ఈ ఐఐయం రిపోర్టు గురించి.

మ. 1.10

మీ ద్వారా సభ్యులకు తెలియజేసేదేమంటే, రాజశేఖరరెడ్డి గారి ఆధ్వర్యంలో మా ప్రభుత్వం వచ్చిన తరువాత, ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానాలకు అనుగుణంగా ఆర్.టి.సి. స్ట్రెంథెన్ చేస్తామని చెప్పి, దానికి అనుగుణంగా చర్యలు తీసుకొన్నాము. దాంట్లో భాగంగా క్యాబినెట్ సబ్ కమిటి వేయడం జరిగింది. వారి సిఫార్సులకు అనుగుణంగానే, భారతదేశంలోనే ప్రిస్టేజీయస్ ఇన్స్టిట్యూట్ అయినటువంటి, బెంగుళూరులోని ఐ.ఐ.ఎమ్. వారు స్ట్రెంథెన్ చేయడానికి కావాల్సిన చర్యలు తీసుకోవడానికి గాను ఒక స్టడీ రిపోర్టు ఇవ్వాలని కోరడం జరిగింది. వారు మంత్రి వర్గ ఉప సంఘంతో, ఆర్.టి.సి. ఎంప్లాయిస్‌తో మరియు యూనియన్స్‌తో, మేనేజ్‌మెంట్‌తో అనేక సార్లు చర్చలు జరిపి, వారికి ఉన్న అనుభవంతో, ఎందుకంటే వారు కర్నాటక ట్రాన్స్‌పోర్ట్ శాఖను స్టడీ చేసి రిపోర్టు ఇచ్చారు. వారు చాలా సిఫార్సులుచేయడం జరిగింది. దాదాపు 90 శాతం వరకు ప్రతి రిపోర్టుని ప్రతి స్టేజ్‌లో యింప్లిమెంట్ చేయడానికి ప్రభుత్వం, మినిస్టర్స్, క్యాబినెట్ సబ్ కమిటి ప్రతి నెలా డిస్కస్ చేసి అన్ని రిపోర్టులను ఆల్‌మోస్ట్ యింప్లిమెంట్ చేయడం జరిగింది. మూడు, నాలుగు విషయాల్లో ఆల్‌టర్‌నేటీవ్ ప్రపోజల్స్ కుడా చూపించే ఏర్పాటు చేయడం జరిగిందని మీ ద్వారా సభకి తెలియజేస్తున్నాను. ఇంత కాన్‌సెన్‌ట్రేట్ చేయడం వల్ల, ఈ ప్రభుత్వ సపోర్టు వల్ల, కృతనిశ్చయం వల్ల ఆర్.టి.సి. చరిత్రలో ఎన్నడూ లేని విధంగా చర్యలు తీసుకొంటున్నాము. గత ప్రభుత్వ హయాంలో ఈ సంస్థ ఆల్‌మోస్ట్ సిక్ యూనిట్ అయిన పరిస్థితి ఉండేది. 1995-96 వరకు సంవత్సరానికి రూ.40 కోట్లు ప్రాఫిట్స్‌లో ఉన్న వ్యవస్థ, 2004-05వ సంవత్సరానికి రూ.225 కోట్ల నష్టంతో అక్యుమిలేటెడ్ లాసెస్ రూ.1350 కోట్లుగా ఉంటే, ప్రభుత్వం తీసుకొన్న పటిష్టమైన చర్యల వల్ల సపోర్ట్ వల్ల అచిరకాలంలోనే ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత ఇప్పటికి నాలుగు సార్లు డీజిల్ ధరలు పెరిగినా ప్రజలపై భారం మోపకుండా ఆర్గనైజ్డ్‌గా ప్రభుత్వం సమీక్షిస్తూ, అచిరకాలంలోనే లాభాల బాటలో తీసుకురావడానికి ప్రయత్నం చేశామని తెలియజేస్తున్నాను.

డా. కె. నాగేశ్వర్ : మంత్రి గారు సిఫార్సులు చాలా అమలు చేసినట్లు చెప్పారు. కానీ నాలుగైదు మాత్రమే అమలు చేయలేదు. ఆ నాలుగే గుండే, కాలేయము, ఊపిరితిత్తులు వంటివి. ఇవి తప్ప అన్ని యింప్లిమెంట్ చేశారు. నివేదికలోని పేజీ నెం. 14లో స్పష్టంగా చెప్పారు. ఆర్.టి.సి.కి ఉన్న రుణభారం, ఆర్.టి.సి. అభివృద్ధికి ఆటంకంగా మారింది. రూ. 1200 కోట్లకు పైగా outstanding loans ని ప్రభుత్వం ఈక్విటీగా మార్చాలని ఐఐఎమ్. వారి నివేదికలో చెప్పారు. దీన్ని అమలు చేసినట్లు లేదు. నివేదికలోని పేజీ 15 లో ఆర్.టి.సి. లాభదాయకతకు ఆర్.టి.సి. కార్యకలాపాలు విస్తరించడం ఒక్కటే మార్గం. బస్సుల సంఖ్య పెంచాలి. పెంచడానికి ఆర్.టి.సి. ఋణ భారంతోబాటు ఆధారపడితే లాభం లేదు. ఆర్‌టిసి బస్సులను పెంచడానికి ప్రభుత్వం పెట్టుబడి సమకూర్చాలి. కానీ వారు చేసిన ఈ సిఫార్సులు అమలు కాలేదు. ఆర్‌టిసి వద్ద మూడు వేల బస్సులను కొనాలనే ప్రతిపాదనలో లు ఉన్నాయని అన్నారు. అందు 1500 మాత్రమే తెచ్చామని అన్నారు. కానీ ఎకనామిక్ సర్వేలో చెప్పింది 2006-07 సంవత్సరం చివరి నాటికి 19,407 బస్సులు ఉంటే, 2007-08 సంవత్సరం చివరి నాటికి 220 బస్సులు మాత్రమే పెరిగాయి. ఐఐఎమ్ నివేదిక 15 లో చెప్పిన సిఫార్సులు, ఎకనామిక్ సర్వే 2007 లో ఇంత వరకు అమలు కాలేదని తెలియజేస్తున్నాను. ఐ.ఐ.ఎమ్ నివేదిక లోని పేజీ నెం.30లో ఆర్‌టిసి సుదూర ప్రాంతాలకు బస్సులను నడిపిస్తున్నది. దీనివల్ల నష్టం వాటిల్లుతోంది. ప్రభుత్వం సామాజిక బాధ్యతగా రవాణా సౌకర్యాలు కల్పించాలని ఈ గ్రామీణ సర్వీసులకు ప్రభుత్వం సహాయం చేయాలని ఐ.ఐ.ఎమ్. నివేదికలో చెప్పారు. ఈ విషయం పరిశీలనలో ఉందని చెప్పారు.

ముఖ్యమైన విషయాలు పరిశీలనలో ఉన్నాయని చెపుతున్నారు. అద్దె బస్సులు 20% పెంచాలన్నది వెంటనే అమలైంది. 'టిమ్స్'ని పెట్టడం ద్వారా ఉద్యోగస్థుల కోత వెంటనే అమలైంది. డీజిల్‌పై అమ్మకం పన్ను పూర్తిగా రద్దు చేయాలని ఐ.ఐ.ఎమ్. నివేదికలో పేజీ 34లో చెప్పారు. ప్రభుత్వం అది పరిశీలనలో ఉందని చెప్పారు. మోటారు వాహనాల పన్ను పూర్తిగా రద్దు చేయాలని పేజీ 34లో ఉంది. అది కూడా పరిశీలనలో ఉందని చెప్పారు. ఆర్.టి.సి.ని స్ట్రెంథెన్ చేసి, ఆర్‌టిసి లాభదాయకతను పెంచి, ఆర్‌టిసిని విస్తరించే ప్రతిపాదనలు అమలు కాలేదు, లేదా పరిశీలనలో ఉన్నాయి. ఆర్‌టిసి అద్దె బస్సుల భారం పెంచి, ఆర్‌టిసిని మరింత నష్టాల్లోకి తెచ్చే సిఫార్సులను ప్రభుత్వం వెంటనే అమలు చేసింది. 1958, జనవరి 11 న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ ఏర్పాటు అయింది. 2008 జనవరి 11 నాటికి 50 సంవత్సరాలు నిండాయి. ఆర్.టి.సి. యాజమాన్యం ఏ కార్యక్రమం నడపలేదు.

మ.1.20

అంటే ఆర్‌టిసి పట్ల యాజమాన్యానికి వున్న కమిట్‌మెంట్‌కు ఇది ఒక నిదర్శనం అధ్యక్షా. నేను ఆర్‌టిసి కి సంబంధించి బస్‌స్టాండుకు పోయి మీటింగు పెట్టి అది వర్ధిల్లాలని చెప్పాను. యాజమాన్యం ఒక మీటింగు పెట్టాలి. కాబట్టి బహుశా ఐఐఎమ్ నివేదిక, కీలక సిఫార్సులు అమలు కాలేదు. మంత్రి గారు ఈ కీలక సిఫార్సులు ఎప్పుడు అమలు అవుతాయో చెప్పాలి.

మిస్టర్ ఛైర్మన్: ఈ ఐఐఎమ్ నివేదిక రిపోర్టు మాకు కూడా రాలేదు.

శ్రీ కన్నా లక్ష్మీ నారాయణ : అవి ఇంకా క్యాబినెట్‌లో అప్రూవ్ కాలేదు.

మిస్టర్ ఛైర్మన్ : నాగేశ్వర్ గారూ, మంత్రి గారు 10 పేజీల స్టేట్‌మెంట్ ఇచ్చిన తర్వాత You have come with a subject which is not before the House

శ్రీ కన్నా లక్ష్మీ నారాయణ : అధ్యక్షా, ఇక్కడ గౌరవ సభ్యులకు తెలియజేయవలసింది , ఇది ప్రభుత్వం ఏదో మొక్కుబడిగా ఒక రిపోర్టు అడిగి, దానిని తీసుకోవడం కోసమే చేసింది కాదు. తతిమ్మా రిపోర్టులలాగా అని అనుకుని వుంటే, ఇంతకు ముందు ఎప్పుడో దీనిని ఇక్కడ ప్లేస్ చేసి వుండేవారం. అలా కాకుండా దీనిని ఎవ్విరి స్టేజ్‌లో ఇంప్లిమెంట్ చేయించాలన్న వుద్దేశ్యంతో, సాధ్యాసాధ్యాలను బట్టి, ప్రభుత్వంలో వున్న వనరులకు అనుగుణంగా చేయాలనే దీనికి ఇంత టైం తీసుకోవడం జరిగింది. ఇంతవరకూ దీనిని క్యాబినెట్‌లో పెట్టడం జరగలేదు. రాబోయే క్యాబినెట్‌కు దీనిని పెట్టడం జరుగుతుంది. అలా పెడితే గాని, ఇది హౌస్‌కు వెళ్లే పరిస్థితి లేదు. ఇంప్లిమెంట్ చేస్తున్నామని చెబుతున్నాను. సార్, ఆర్గనైజేషనును స్ట్రెంగ్తెన్ చేయడానికి కావలసిన చర్యలు అన్నింటినీ తీసుకున్న తర్వాతనే దీనిని చేయడం జరుగుతుందని చెబుతున్నాం. The commitment of the Government. అంతే తప్ప మరోటి కాదు. దాని కోసం ఆగి వుంటే ఇంకో 3 సంవత్సరాలు పట్టేది. ఈ విధంగా ఈ రూ. 168 కోట్ల లాభంలోకి వచ్చే పరిస్థితి వుండేది కాదు. ట్యాక్సెస్ తగ్గించే విషయంలో ప్రభుత్వం తగు చర్యలు తీసుకోలేదని , దాటవేసిందని నాగేశ్వర్ గారన్నారు. అలాంటిది ఏమీ లేదు. గత ప్రభుత్వంలో 2001 లో 20 రోజులు పైగా సమ్మె జరిగితే, 16 నుండి 15 శాతానికి ట్యాక్సు తగ్గించడం జరిగింది. 21 రోజుల ఆర్‌టిసి ఉద్యోగుల సమ్మె కారణంగా ఒక్క శాతం ట్యాక్సు తగ్గించడం జరిగింది. ఈ ప్రభుత్వం వచ్చిన తర్వాత, ఏ విధమైన సమ్మెలు లేకుండా చేసేందుకు ప్రయత్నం చేస్తున్నాము. సమ్మె జరిగినప్పుడు రాజశేఖర రెడ్డి గారు వెళ్లి మా ప్రభుత్వం వస్తే మీకు

ఖచ్చితంగా టాక్సు తగ్గించి ఆదుకుంటామని చెప్పడం జరిగింది. ఆ విధంగా చెప్పిన మాట మేరకు మేము రూరల్‌కి 7 శాతాన్ని తగ్గించడం జరిగింది. అలగే అర్బన్‌కు 5 శాతం తగ్గించడం జరిగింది. దీని వల్ల ఆర్‌టిసికి సంవత్సరానికి రూ. 205 కోట్ల రూపాయలు ట్యాక్సెస్‌లో లాభం వచ్చింది. ఎందుకంటే ఈ రోజు వరకూ నేను చాలా రాష్ట్రాలు పర్యటించాను, మీరు ఏ రాష్ట్రం తీసుకున్నా కూడా ఏ రాష్ట్రంలోనూ 100 శాతం రీఇంబర్స్‌మెంట్ ఇచ్చినట్లు లేదు. దాని ద్వారా దగ్గర దగ్గరగా ప్రభుత్వం నుంచి ఆర్‌టిసికి వచ్చే సపోర్టు రూ. 445 కోట్లు. అందులో టాక్సు రిలాక్సేషన్ రూ. 205 కోట్లు. దాదాపు ఈ ప్రభుత్వం ఆర్‌టిసికి దగ్గర దగ్గరగా రూ. 665 కోట్లు సపోర్టు చేసింది. ఇందులో ఎటువంటి తేడా లేదు. అలాగే, నాగేశ్వర రావు గారు ఈక్విటీ షేర్ పెంచాలన్నారు. ఐఐఎ ఇచ్చిన రిపోర్టు ఏమిటి అధ్యక్షా? 3 సంవత్సరాలు వరుసగా రూ. 205 కోట్ల చొప్పున మీరు లోన్ అన్నా ఇప్పించండి, లేదా ప్రభుత్వం నుంచి ఈక్విటీ షేర్ అయినా పెట్టమని చెప్పారు. కాని 2005 సంవత్సరం నాటికి ఆర్‌టిసి ప్రభుత్వానికి టాక్సు బకాయిలు దాదాపు రూ. 800 కోట్లు వుంది. వారు చెప్పింది రూ. 700 కోట్లే. ఈ రూ. 800 కోట్లనూ ప్రభుత్వం ఈ క్విటీ షేర్ కింద తీసుకోవాలి. ఇది ఋణ భారం కాకూడదు. ఈ భారాన్ని మనం మళ్లీ ఆర్గనైజేషన్ మీద వేయకూడదు అనేది క్యాబినెట్ సబ్ కమిటీ యొక్క రెకమెండేషన్. దానిని దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం 2005-06 సంవత్సరం నాటికి వున్న బకాయిలను కూడా ప్రక్కనపెట్టి 2006-07 సంవత్సరానికి ప్రభుత్వ ఇవ్వవలసిన నూటికి నూరు శాతం రీయింబర్స్ మెంట్ ట్యాక్సు డిడక్షన్ లేకుండా ప్రభుత్వం ఇచ్చినటువంటి పరిస్థితి.

నాగేశ్వర్ గారూ ఏదీ ఏ విధమైనదీ కూడా ప్రక్కన పెట్టడం అన్నది గాని, ఆర్గనైజేషన్నును స్ట్రెంగ్త్‌న్ చేయడం విషయంలో ప్రభుత్వం తీసుకునే చర్యల విషయంలో ఎక్కడా నెగ్లెక్ట్ చేయడం జరగలేదు. నాగేశ్వర రావు గారూ మీరు డీజిల్ ఋణభారం తగ్గించుకునేందుకు అని చెప్పారు. మీరు అలా అనుకుంటే ప్రైవేటు ఆపరేటర్సు తిప్పుతున్నారు. చదువుకున్నటువంటి వారు మీరు కూడా ఈ విషయం ఆలోచించాలి. సామర్థ్యాన్ని పెంచాలి. ప్రైవేటు ఆపరేటర్సు15 శాతం, 16 శాతం టాక్సు కడుతూ, ప్రాఫిట్సు సంపాదిస్తున్నారు. మనం, 7 శాతం 5 శాతం ట్యాక్సు ఇచ్చి, 100 శాతం టాక్సు రీయింబర్సుమెంటు ఇచ్చి, మొత్తం ప్రభుత్వం మీద ఆధారపడిన సంస్థను, వ్యవస్థ యొక్క సామర్థ్యాన్ని పెంచేందుకు మనం స్ట్రెస్ చేయాలి. దాని మీద నానాపరేషనల్ ఇన్‌కం మీద కూడా ఇంతకు ముందుకంటే మనం ఇప్పుడు టార్గెటు పెంచడం జరిగింది. ఇంతకు ముందు రూ. 3 కోట్లు లేక 4 కోట్లు వుండేది. దానిని ఇప్పుడు రూ. 100 కోట్లకు టార్గెట్ పెట్టడం జరిగింది. ఖచ్చితంగా టార్గెట్ రీచ్ అవడం జరుగుతుంది. దానిని రాబోయే సంవత్సరానికి దగ్గర దగ్గర రూ. 500 కోట్ల నుంచి రూ. 1000 కోట్లు నానాపరేషనల్ ఇన్‌కం ఆర్‌టిసికి పెంచాలని ప్రయత్నిస్తున్నాం . ఆర్‌టిసి సామర్థ్యాన్ని పెంచే విధంగా కూడా వారిని తయారు చేయడం జరిగింది అధ్యక్షా. ప్రతి సారీ ప్రభుత్వం నుంచి గైడెన్సు ఇవ్వడం , సపోర్టు చేయడం ద్వారా ఆర్గనైజేషన్ ను స్ట్రెంగ్త్‌న్ చేయడం జరిగింది. ఏ విషయంలోనూ ఆర్‌టిసిని వదలి పెట్టడం జరగలేదు.

డా. కె. నాగేశ్వర్ : అధ్యక్షా, విమానాలపై ఇంధనాన్ని 33 శాతం నుంచి 4 శాతానికి తగ్గించాలి. ఆర్‌టిసి పైన 23 శాతం పన్ను వుంది. ఇది ఏ రకంగా న్యాయం అవుతుంది. మీరే చెప్పండి. కోటి 20 లక్షల మంది ప్రయాణీకులను రోజూ ఆర్‌టిసి తీసుకు వెడుతుంది. భారత రైల్వేలు ఒక రోజు తీసుకు వెళ్లినంత జనాన్ని ఆర్‌టిసి ఒక రోజు తీసుకు వెడుతుంది. మంత్రి గారు

ప్రైవేటు బస్సుల సామర్థ్యాన్ని, ఆర్‌టిసి బస్సుల సామర్థ్యంతో పోల్చారు. ప్రైవేటు బస్సులు, హైదరాబాద్‌టు విజయవాడ, బెంగుళూరు, గుంటూరు నడుస్తున్నాయి. హైదరాబాద్‌టు, అచ్చంపేట, ఉంటూరు నడిపి, ఆర్.టి.సి.సామర్థ్యంతోపోటీపడమనండి.

శ్రీ కన్నా లక్ష్మీ నారాయణ : అధ్యక్షా, మనం నేషనలైజ్ చేశాం కాబట్టి, వాటికి అవకాశం లేదు కాబట్టి ఆ రూట్సులో తిరగడం లేదు అని కాదు. జనరల్‌గా ఏవియేషన్‌కు వచ్చే సరికి వాల్యూమ్సు తీసుకున్నారు. ఆ విధంగా వాల్యూమ్సు తీసుకుని మార్చి నుంచి ఇక్కడ పెట్టేటువంటి ఇంటర్నేషనల్ ఏర్‌పోర్టులో , తతిమ్మా రాష్ట్రాలతో పోటీపడాలి అంటే, మనం కనుక టాక్సు తగ్గించకపోతే , అక్కడే ఇంధనం నింపుకుని వచ్చే పరిస్థితి వుంది, ఈ 32 పర్సెంట్ టాక్సు వుంటే, దానిని తగ్గించక పోతే, ప్రక్క రాష్ట్రాల వారు అక్కడే ఇంధనం నింపుకుని వస్తారు. దానిని మనం తగ్గించడం వల్ల రాష్ట్ర ఆదాయంలో తక్కువేమీ రాదు, వాల్యూమ్సు పెరుగుతాయి. వాల్యూమ్సు పెరగడంతో టాక్సేషన్‌లో ఏమీ డిఫరెన్సు రాదనే సలహా పైనే దానిని తీసుకోవడం జరిగింది. అంతే తప్ప మరోటి కాదు. మీరు ఆలోచించాల్సింది మరోటి వుంది. ఆర్‌టిసిలో కంటిన్యూస్‌గా డీజిల్ మీద హైక్ వుంది. మరి దాదాపు నాలుగు సంవత్సరాలుగా సంవత్సరానికి రూ. 50 కోట్ల చొప్పున రూ. 200 కోట్లు డీజిల్‌పై హైక్ వచ్చింది. మరి ఈ విధంగా ఎంత కాలం జరపగలుగుతాం . దానిని కూడా పెద్దలు ఆలోచించాలని కోరుతున్నాను.

డా. కె. నాగేశ్వర్ : అధ్యక్షా, రాష్ట్ర ప్రభుత్వానికి అమ్మకం ద్వారా ఆదాయం పెరుగుతుంది. చాలా విచిత్రమైన అంశం ఏమిటంటే, ఆర్‌టిసిపై ఇంధన భారం పెరిగిన కొద్దీ ప్రభుత్వానికి ఆదాయం పెరుగుతుంది. మేం అడుగుతున్నది ఆర్‌టిసి నష్టాలు వచ్చేటువంటి రూట్‌లో బస్సులు నడుపుతోంది. లాభాలు వచ్చేటువంటి రూట్‌లో ప్రైవేటు బస్సులు నడుస్తున్నాయి. This is nothing but privatisation of the buses. నేను పేజ్‌లతో సహా చెబుతాను. ఇది చాలా కీలకమైన విషయం అధ్యక్షా. మీరు చాలా మేధావులు. న్యాయవాదులు. మీకున్న విజ్ఞతతో అయినా పరిశీలించి చెప్పండి. నేను చెప్పిన దానిలో తప్పు వుందా? మీరు గత ప్రభుత్వంతో పోల్చవలసిన అవసరం లేదు. ఎందుకంటే వారు 9 ఏళ్లు అధికారంలో లేదు. అందువల్ల వారిని అనలేరు. అందువల్ల నేను అనేది ఏమిటంటే ఆ ప్రభుత్వం ఏమి చేసిందని కాదు.

డా. వై.ఎస్. రాజశేఖర రెడ్డి గారు టైమ్స్ ఆఫ్ ఇండియా పత్రికలో ప్రతిపక్ష నాయకునిగా అద్భుతమైన వ్యాసం రాశారు. ఆ వ్యాసాన్ని ఇంప్లిమెంట్ చేయమని అడుగుతున్నాం అధ్యక్షా. మీరు గత ప్రభుత్వంతో పోల్చకండి. మీకు ప్రజలు క్లీన్ చిట్ ఇచ్చారు. మీకు బాగా పాలించండని మాన్‌డేట్ ఇచ్చారు. మీరు ఆర్‌టిసి విషయం వారితో మీరు ఎందుకు పోల్చుకుంటారు?

శ్రీ కన్నా లక్ష్మీ నారాయణ: నాగేశ్వర రావు గారూ, నేను పోల్చడం లేదు. మీతో మాట్లాడుతున్నప్పుడు నేను ఎందుకు పోలుస్తాను? తెలుగు దేశం సభ్యులు మాట్లాడిన దానికి పోల్చడం జరిగింది. మీరన్నారు. రాజశేఖర రెడ్డి గారు వ్యాసం రాశారని. రాసి కూర్చోలేదు. ఆయన రాశారు కాబట్టే, కమిట్‌మెంట్, కన్సర్న్ వుంది కాబట్టి , సంవత్సరానికి దాదాపు రూ. 600 కోట్ల చిల్లర ప్రభుత్వ పరంగా సంస్థకు ఇస్తున్నటువంటి పరిస్థితి ఇప్పుడు వుంది. ఒక పబ్లిక్ సెక్టారుకు, ఒక

వ్యవస్థకు ఇంత సపోర్టు ఈ రాష్ట్రంలోనేకాదు, భారత దేశంలోనే ఏ రాష్ట్రమూ ఇంత సపోర్టు ఇచ్చినటువంటి పరిస్థితి లేదు.

మ. 1.30

ఉన్నటువంటి రిసోర్స్‌మేర, ఉన్నటువంటి పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని, ఆర్.టి.సికి ప్రభుత్వ పరంగా మ్యాగ్జిమం సపోర్ట్ చేస్తోంది. దాని కోసం ట్యాక్స్ కూడా ఓవరాల్‌గా తగ్గించుకోవడం గాని, ఓవరాల్‌గా హన్రెడ్ పర్సెంట్ రియంబర్స్‌మెంట్ ఇవ్వడం గాని, ఇవన్నీ కవరౌతాయనే ఉద్దేశంతోనే, చేశాము. భారత దేశంలో ఎక్కడా కూడా రోడ్ ట్రాన్స్‌పోర్ట్ కార్పోరేషన్‌కి, డీజిల్‌కు తగ్గించిన పరిస్థితి ఎక్కడా లేదు. మన రాష్ట్రంలోనే కాదు, ఎక్కడ లేదు. అది కూడా చెపుతున్నాను, మనకున్నటువింటి నేషనలైజేషన్‌లో, 95 పర్సెంట్ నేషనలైజేషన్ రూట్స్‌లో నడుస్తున్నాయి. అది కూడా భారత దేశంలో ఏ రాష్ట్రంలోను లేదని చెపుతున్నాను. ఈ రోడ్ ట్రాన్స్‌పోర్ట్ కార్పోరేషన్ 95 పర్సెంట్ నేషనలైజడ్ సెక్టార్‌లో నడిపేటువంటి సిస్టం కూడా, భారత దేశంలో ఎక్కడ కూడా లేదు. ఆయన వ్యాసం వ్రాసారు కాబట్టి, దాని మీద ఒక కమిట్‌మెంట్ ఉంది కాబట్టే, ప్రభుత్వం వచ్చిన తరువాత ఈ రకమైన చర్యలు తీసుకున్నారని నేను గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

## అనధికార తీర్మానములు

SRI R. PADMA RAJU:- Sir I beg to move :-

" That this House recommends to the government to urge the Union Government to take necessary measures to constitute a Bench of the Supreme Court in the City of Hyderabad to cater to the needs of people of Southern States and also to form High Court Benches one in Coastal Andhra and another in Rayala seema for the benefit of the people of those regions."

SRI PUVVADA NAGESWARA RAO : Sir, Let all other resolutions be moved.

MR. CHAIRMAN : Yes. Please move other resolutions also.

శ్రీ జల్లి విల్సన్ః అధ్యక్షా, 1) సమగ్రమైన భుమి సర్వేని నిర్వహించి తద్వారా వచ్చిన ప్రభుత్వ భూమిని స్వాధీనం చేసుకొనుటకు, గ్రామీణ పేదలకు వ్యవసాయ భూమిని, పట్టణ గ్రామీణ పేదలకు ఇళ్ల స్థలాలు, నిర్దిష్ట కాలపరిమితిలోపల ఇచ్చుటకు తక్షణ చర్యలు తీసుకోనవలసినదిగా ప్రభుత్వానికి సిఫార్సు చేస్తూ ఈ సభ తీర్మానిస్తున్నది.

2) 36 లక్షల ఎకరాలకు సాగు నీటిని అందించడం కోసం, ప్రాణహిత నీటిని వినియోగించుకొనుటకు, దానిని ఎల్లంపల్లి వద్ద గోదావరినదిలో అనుసంధానం చేసి, గోదావరి నదిపై యుద్ధప్రాతిపధికన, ఒక సమగ్ర నీటిపారుదల పథకాన్ని చేపట్టి, దానిని 3 సంవత్సరాల లోపల పూర్తి చేయాలని ఈ సభ తీర్మానిస్తున్నది.

3) మూడవది, 65 సంవత్సరాల వయస్సు దాటిన వృద్ధ ఖైదీలను, సత్ప్రవర్తనతో 5 సంవత్సరాల కారాగార వాసాన్ని పూర్తి చేసుకున్న వారిని, చాలా కాలంగా జైళ్లలో మ్రగ్గుతున్న వారిని, దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న వారిని, జైళ్ల నుంచి విడుదల చేయమని ప్రభుత్వానికి ఈ సభ సిఫార్స్ చేస్తున్నది.

శ్రీ జి.తిప్పే స్వామిః అధ్యక్షా, చాలా గ్రామీణ ప్రాంతాలలో ప్రజల కోసం వైద్య సంబంధించి తీర్మానం ఇది అందుకు ధన్యవాదాలు. ప్రభుత్వం వైద్య కళాశాలలలో అడ్మిషన్ కోడ్, ప్రతి విద్యార్ధి ఎంచి వైద్య విద్యా కోర్సు పూర్తి అయిన తరువాత గ్రామీణ ప్రాంతాలలోని ప్రభుత్వ ఆసుపత్రులలో, ఒక వేళ పని చేయలేకపోయినట్లయితే రు.20 లక్షలు చెల్లిస్తాననే మేరకు ఒక వాగ్దాన పత్రం తీసుకొనుటకు అవసరమైన చర్యలు తీసుకోవలసినదిగా ప్రభుత్వాన్ని కోరుతూ ఈ సభ తీర్మానిస్తున్నది.

MR.CHAIRMAN : Resolutions are moved. To-day being the non-official resolutions day, discussion on the resolutions will be taken up after General Discussion on the budget is over.

## 2008-09 సంIIఆదాయ వ్యయ పట్టిక (బడ్జెట్) పై (కొనసాగింపు)

శ్రీ బి.మోహన్ రెడ్డిః అధ్యక్షా, ఈ అవకాశం ఇచ్చినందుకు హృదయపూర్వకమైన కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. రాజశేఖర్ రెడ్డిగారి ప్రభుత్వం ప్రయత్నం వల్ల, సుమారు 23 సంవత్సరాల తరువాత కౌన్సిల్ పునరుద్ధరింపబడింది. కాంగ్రెస్ ప్రభుత్వానికి మా ఉపాధ్యాయుల పక్షాన, హృదయపూర్వకమైన కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను.

వాస్తవంగా శాసన మండలి యొక్క ఆవశ్యకత కాంగ్రెస్ ప్రభుత్వం గుర్తించడం వల్ల, మేము సభ్యులం అయ్యాము, మీరు ఛైర్మన్ అయ్యారు. ఈ రోజు ట్యాక్స్ లేకుండా రు.1,04,36 వేల బడ్జెట్ కేటాయించడం అనేది, నిజంగా చరిత్రాత్మకం అని చెప్పకతప్పదు. అదే విధంగా, పన్నులు లేకుండా, బడ్జెట్ ప్రవేశపెట్టడం రోశయ్యగారికే చెల్లిందని చెప్పకతప్పదు. నేను ఈ సందర్భంగా రోశయ్యగారిని అభినందిస్తున్నాను. రైతులకు వెయ్యికోట్ల యూనిట్ల విద్యుత్‌ను ఫ్రీగా సరఫరా అనేటువంటిది చేతుల్లో చూపెట్టడం అనేది సామాన్యమైన విషయం కాదు. భారత దేశంలో ఒకే ఒక రాష్ట్రం ఆంధ్ర రాష్ట్రం ఫ్రీగా రైతులకు విద్యుత్ సరఫరా చేస్తుందంటే, బంగారు అక్షరాలతో చరిత్రలో లిఖించవలసిన అవసరం ఉందని తమ ద్వారా తెలియజేస్తున్నాను.

చాలా రాష్ట్రాలు, పంజాబ్ వంటి రాష్ట్రాలు కూడా ముందుకి వచ్చి మేము ఫ్రీగా విద్యుత్ అందించలేమని చెప్పి వెనుకకు వెళ్లింది. అదేవిధంగా, మహారాష్ట్ర, ఇతర రాష్ట్రాలు కూడా ప్రకటన చేసి, మాతో కాదని చెప్పి, ఫ్రీ విద్యుత్ సరఫరాను చేయలేకపోయాయి. ఒక రాజశేఖరరెడ్డి గారి ప్రభుత్వానికే సాధ్యమైయ్యిందనే విషయాన్ని కూడా మీ దృష్టి తీసువస్తున్నాను.

అంతేకాదు, సబ్సిడీ బియ్యం పథకం, సబ్సిడీతో కూడిన వడ్డీ పథకాలు, రాజీవ్ ఆరోగ్య శ్రీ, ఆరోగ్య సంరక్షణ, సాగునీరు, గృహనిర్మాణం, ఎన్నోరకాలైనటువంటి పెన్షన్ పథకాలు, బి.సి, యస్.సి,

యస్.టిలకు స్కాలర్ షిప్‌లు. నీటి రూపంలో ఎన్నో రకాలైన పథకాలు రచించి బీద ప్రజలకు సహాయం చేయడం, ఆదుకోవడం అనేది బడ్జెట్‌లో ముఖ్యాంశంగా గుర్తించడం జరిగింది.

ఈ ప్రాజెక్టుల వల్ల ఏదైతే సింహభాగం వ్యవసాయ ప్రాజెక్ట్‌లకు, నీటి ప్రాజెక్టులకు కేటాయించారో. ఆ ప్రాజెక్టులు పూర్తి అయితే, ఆల్‌రెడీ 12 ప్రాజెక్టులు పూర్తి అయినాయి. మరో 27 ప్రాజెక్టులు రానున్న సంవత్సరంలో ఎన్నికల సమయం వరకు కంప్లీట్ అవుతాయి. మొత్తం 39 ప్రాజెక్టులు పూర్తి చేస్తామని బడ్జెట్ ప్రసంగంలో ముఖ్యమంత్రిగారు పదేపదే చెప్పడం జరిగింది. ప్రాజెక్టులకు ఎక్కువ డబ్బు కేటాయించడం అనేది తెలిసిందే. మరి 39 ప్రాజెక్టులు గనుక పూర్తి అయితే, ఈ రాష్ట్రం శాశ్వతంగా అన్నపూర్ణ రాష్ట్రంగా ఏర్పడుతుంది. ఈ రాష్ట్రంలోని రైతులకు, ప్రజలకు తిండి కొరత ఉండకుండా, సస్యశ్యామలంగా ఈ రాష్ట్రం తయారు కావడానికి అవకాశం ఉంది.

మ. 1.40

ప్రజలకు తిండి కొరత ఉండకుండా సస్య శ్యామలంగా ఉండే అవకాశం ఉండి రాజశేఖర్‌రెడ్డిగారి పేరు చరిత్రలో నిలిచిపోతుందన్న విషయాన్ని కూడా మీ దృష్టికి తీసుకువస్తున్నాను . అదే విధంగా ఇందిరమ్మ గృహ నిర్మాణం పేరు మీద పేదలకు ఇండ్లు నిర్మిస్తున్నారు . బీద ప్రజలకు ప్లాట్లు ఇచ్చే సిస్టం ఉండేది . ఆ రకంగా ప్లాట్లు ఇస్తే కొందరు ఇండ్లు కట్టుకునేవారు మరి కొందరు అమ్ముకునే వారు. ఇండ్లు లేకుండా మిగిలిపోయిన సందర్భాలు కోకొల్లలు . కానీ రాజశేఖర్‌రెడ్డిగారి ప్రభుత్వం ప్లాట్లు కాకుండా ఇండ్లు నిర్మించి ఇవ్వడం చాలా గొప్ప విషయంగా భావిస్తున్నాను . ఎడ్యుకేషన్ డిపార్టుమెంట్‌కు వస్తే 8 వేల 655 కోట్ల రూపాయలు కేటాయించడం హర్షనీయం అయినప్పటికీ 10 వేల కోట్లు కేటాయిస్తారని నేను భావించాను . ఎందుకంటే ప్లాన్‌లో ఎక్కువ డబ్బు పెడితే రకరకాలైనటువంటి స్కీంలు ప్రవేశపెట్టడానికి అవకాశం ఉంటుంది . ప్రతి పాఠశాలలో సైన్సు ల్యాబొరేటరీ ఏర్పాటు చేసుకోవడానికి, ప్రైవేట్ పాఠశాలలో ఎదుర్కోవడానికి మరియు విద్యా ప్రమాణాలు పెంచుకోవడానికి, స్కూల్‌ను డెవలప్‌మెంట్ చేసుకోవడానికి ప్లాన్‌లో ఎక్కువ డబ్బు ఉంటే ఆ పద్ధతిలో మనం అభివృద్ధి పరుచుకోవడానికి అవకాశం ఉంటుందని నేను భావిస్తున్నాను . ఇప్పటికైనా సరే పది వేల కోట్ల రూపాయలకు దాన్ని అడ్జస్ట్ చేస్తే బాగుంటుందనేది మా ఆలోచన.

చాలా స్కూళ్లలో ట్యూషన్ ఫీజ్ ఇవ్వడం లేదు. ఆరు, ఏడు తరగతుల వరకు తొమ్మిది రూపాయలు నామమాత్రం ట్యూషన్ పీజ్ మాత్రమే ఉంది . ఎప్పుడో 25 ఏళ్లనాడు ఉన్న ఆ ఫీజ్ కూడా SC, ST, BC విద్యార్థులకు రీయంబర్స్‌మెంట్ కావడం లేదు . ఖచ్చితంగా దాన్ని రీయంబర్స్‌మెంటు అయ్యేటట్లు చూస్తే కాస్త పాఠశాలలో ఆటల పోటీలు కానివ్వండి 15th ఆగస్టు, 26 జనవరి వంటి జాతీయ ఫంక్షన్‌లు సమర్థవంతంగా నిర్వహించడానికి అవకాశం ఉంటుందన్న విషయాన్ని మీ దృష్టికి తీసుకు వస్తున్నాను . ఇకపోతే ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్నటువంటి సందర్భంలో ఉపాధ్యాయుల విషయంలో రాజశేఖర్‌రెడ్డిగారు అప్రెంటిస్‌షిప్ టీచర్లకు ఎనిమిది సంవత్సరాలకు ఒక ఇంక్రిమెంటు, పదహారు సంవత్సరాలకు ఒక ఇంక్రిమెంటు రూ. 32 కోట్ల 72 లక్షలు ఇవ్వాలని చెప్పి మేము అడిగిన వెంటనే మంజూరు చేశారు . ఉపాధ్యాయ సంఘాలు అందరు కూడా దీన్ని ఒప్పుకున్న సందర్భంలో ముఖ్యమంత్రిగారు ఇవ్వడం జరిగింది . మేం

అప్రెంటిస్‌షిప్ విధానం రద్దు చేయాలని చెప్పి ముఖ్యమంత్రిగారికి స్వయంగా చెప్పడం జరిగింది . అప్రెంటిస్‌షిప్ విధానం అనేటటువంటిది కంట్లో నలుసు పడితే ఏ విధంగా మనిషి ఆరోగ్యకరంగా ఉండి శాశ్వతంగా ఒక కన్ను గుడ్డిగా ఎట్లా ఉంటుందో ఎడ్యుకేషన్ డిపార్ట్‌మెంటులో అప్రెంటిస్‌షిప్ విధానం అనేటటువంటిది ఈ రాష్ట్ర ప్రభుత్వానికి ఒక నారాజుగా ఉంటుంది. దాన్ని ఎట్లా భావిస్తున్నానంటే ఏ ఉద్యోగికి అప్రెంటిస్‌షిప్ విధానం ఉండరాదు. అందరూ డైరెక్టుగా సెలక్ట్ కాగానే జీతం ఇవ్వడం మరియు రెగ్యులర్ స్కేలు ఇవ్వడం జరగాలి. ఎడ్యుకేషన్ డిపార్ట్‌మెంటులో అప్రెంటిస్‌షిప్ టీచరు B.L., B.Ed., M.A.,M.Ed., చదివి రాగానే రెండు లక్షల మందిలో 20 వేల మంది సెలక్ట్ అవుతున్నారు. అంటే దాదాపు అతి తెలివైనటువంటి మేధావులే సెలక్ట్ అవుతున్నారు . వారికి రాగానే రూ.2200/-లేకపోతే 2400/- ఇస్తున్నాను. ఈ విధంగా అప్రెంటిస్‌షిప్ విధానం ప్రవేశపెట్టడం వల్ల చాలా ఇబ్బంది పడుతున్నారు. చాలీ చాలని జీతాలతో ఉపాధ్యాయ వృత్తి చేయలేక, విడిచిపెట్టలేక, కొనసాగలేక అనేక ఇబ్బందులు పడుతున్నారు కాబట్టి ఏదైతే అప్రెంటిస్‌షిప్ విధానం రద్దు చేయాలి. రాష్ట్రంలో రెండు లక్షల మంది ఉపాధ్యాయులు 1994 నుండి ఈ రోజు వరకు అప్రెంటిస్‌షిప్ టీచర్లు ఉన్నారు. వాళ్లకు రెండు నోషనల్ ఇంక్రిమెంట్లు ఇవ్వవలసిన బాధ్యత ఈ ప్రభుత్వం పైన ఉంది. అప్రెంటిస్‌షిప్ విధానం రద్దు చేస్తే రాజశేఖర్‌రెడ్డిగారిని తరతరాలుగా ముఖ్యమంత్రిగా చూస్తారన్న విషయాన్ని కూడా మీ ద్వారా రాజశేఖర్‌రెడ్డిగారి ప్రభుత్వానికి తెలియజేస్తున్నాను . కాబట్టి ఇది ఏ ఉద్యోగికి లేనటువంటి అప్రెంటిస్‌షిప్ విధానం ఉపాధ్యాయులకు ఉండకూడదన్న విషయాన్ని మీ దృష్టికి తీసుకు వస్తున్నాను . అదే విధంగా ఎక్కువ జీతాలు ప్రైవేట్‌లో ఉన్నప్పటికీ తక్కువ జీతాలకు గవర్నమెంటు ఉద్యోగాలకు వస్తున్నప్పటికీ కేవలం పెన్షన్ ఉంటుందనే ఉద్దేశ్యంతోనే ఉపాధ్యాయులు మరియు ఇతర ఉద్యోగస్థులు గవర్నమెంటు ఉద్యోగానికి ఎక్కువ ప్రిఫరెన్సు ఇస్తారు .

ఇక్కడికి రాగానే కంట్రిబ్యూషన్ పెన్షన్ విధానం ప్రవేశపెట్టడం వల్ల 2002-2003లో అపాయింట్ అయినటువంటి ఉపాధ్యాయులకు, స్పెషల్ విద్యా వాలంటీర్లకు చాలా ఇబ్బంది అవుతుంది. కాబట్టి వాళ్లకు కూడా ఈ కంట్రిబ్యూటరీ పెన్షన్ విధానం రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్నే కొనసాగించాలని చెప్పి మీద్వారా రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకు వస్తున్నాను . అంతే కాదు అధ్యక్షా, ముఖ్యమైంది ప్రైవేట్ ఎయిడెడ్ టీచర్లకు ముఖ్యంగా మొదటి తేదీన జీతాలు రావడం లేదు, వాళ్లకు మెడికల్ రీయింబర్స్‌మెంటు అందడం లేదు . మొత్తం ఎయిడ్ వంద శాతం ప్రభుత్వం ఇస్తున్నప్పటికీ ప్రభుత్వ ఉపాధ్యాయులకు ఎలాంటి సౌకర్యాలు కల్పిస్తున్నారో అదే పద్ధతిలో వారికి కూడా వర్తింపచేయాల్సిన అవసరం ఉందని చెప్పి మీద్వారా రాష్ట్ర ప్రభుత్వానికి తెలియజేస్తున్నాను . అంతే కాదు ముఖ్యంగా భాషా పండితులకు 330 G.O ఇచ్చిన ప్రభుత్వం వాళ్లకు గ్రేడ్-II చేస్తూ ఖచ్చితంగా గ్రేడ్-I అప్‌గ్రేడేషన్ లేదని చెప్పి G.O ఇచ్చి, ఎరియర్స్ ఇచ్చి 330 G.O ద్వారా అన్ని రకాలు చేసిన తర్వాత సడన్‌గా చట్టం చేసి అది కూడా కాంగ్రెస్ ప్రభుత్వంలో జరిగింది. చట్టం చేసి మొత్తం వాళ్ల దగ్గర నుంచి మొత్తం ఎరియర్స్‌తో సహా వసూలు చేయాలని చెప్పి G.O ఇవ్వడమనేది చాలా బాధాకరమైన విషయం . 330 G.O ను ఉపసంహరించుకొని, 330 G.O ను రక్షించి వారికి న్యాయం చేయాల్సిన అవసరం ఉందన్న విషయాన్ని మీ దృష్టికి తీసుకు వస్తున్నాను . అంతేకాదు ముఖ్యంగా జిల్లా పరిషత్‌లో, మండల్ పరిషత్‌లో చాలా వేకెంట్ పోస్టులు ఉన్నాయి. నాన్ టీచింగ్ స్టాఫ్ లేకపోవడం వల్ల మండల్ ఎడ్యుకేషన్ ఆఫీసర్, టీచర్‌ను తన మండల్ ఆఫీసుకు పిలిచి డెప్యుటేషన్ తీసుకొని చేతితోని రాపిం ఉత్తర్వులివ్వడం వంటి పద్ధతులు నడుస్తున్నాయి. ఖచ్చితంగా ఏ విధంగా

ఎంప్లాయస్‌ను కంట్రాక్ట్ పద్దతిలో పెడతారో స్పష్టం చెయ్యాలి. మండల్ ఆఫీసులలో, జిల్లా పరిషత్ ఆఫీసులలో నాన్ టీచింగ్ స్టాఫ్‌ను ఖచ్చితంగా ఏర్పాటు చేయవలసిన అవసరం ఉంది. అధ్యక్షా, ముఖ్యమైన విషయం స్కూళ్లలో బెల్ కొట్టేవారు లేరు, అటెండర్లు చాలా మంది రిటైర్ అవుతున్నారు. ఏది ఏమైనా బెల్ కొట్టడానికి అటెండర్లు, ఊడవడానికి స్వీపర్లను కూడా ఏర్పాటు చేయవలసిన అవసరం ఉందన్న విషయాన్ని మీ దృష్టికి తీసుకువస్తున్నాను. ఎయిర్‌పోర్టులు కూడా జిల్లాలలో ఏర్పాటు చేస్తే బాగుంటుంది. రెండు రూపాయలకు కిలో బియ్యం ప్రవేశపెట్టినందుకు నేను నిజంగా అభినందిస్తున్నాను. ఈ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యంగా రాజశేఖర్‌రెడ్డిగారు బీద ప్రజలకు ఎన్నో రకాలుగా సేవ చేస్తున్నారు, అనేక పథకాలు ప్రవేశపెట్టింది మనకు తెలియనిది కాదు. అదే విధంగా టీచర్లకు, ఎన్.జీఓలకు రిటైరయ్యే రోజుకు ఒక స్వంత ఇల్లు ఉండే విధంగా ప్రణాళికను సిద్ధం చేయాలని అవసరం అయితే బడ్జెట్ కేటాయించాలని మీ ద్వారా రాష్ట్ర ప్రభుత్వానికి తెలియజేస్తున్నాను. నేను ఎన్నోసార్లు మీ దృష్టికి తీసుకు వచ్చాను ఉపాధ్యాయులకు రవాణాగా ఒక కారు అడ్వాన్సు వడ్డీ లేకుండా ఇస్తే బాగుంటుంది, మరి ఆ పద్దతిలో కారు కొనుక్కోవడానికి బడ్జెట్‌లో పెట్టాలని మీ ద్వారా తెలియజేస్తున్నాను . చివరగా పది లక్షల మంది ఉద్యోగ ఉపాధ్యాయ కార్మికులు ప్రతి అయిదు సంవత్సరాలకొకసారి తమ జీతాలు పెంచుకునే అవకాశం ఉంది. పెద్ద మనసుతో ముఖ్యమంత్రితోని ఒప్పందాలు ఉన్నాయి . *మరి ఏ ప్రభుత్వం కూడా ఖచ్చితంగా* అయిదు సంవత్సరాలు కాగానే పీ.ఆర్.సి రావడం లేదు . పది లక్షల మంది ఉద్యోగ, ఉపాధ్యాయ కార్మికులు గొడవలు చేసి రోడ్లు ఎక్కి ర్యాలీలు తీసి ఎంతో ముఖ్యమంత్రిపైన ఒత్తిడి తీసుకు వస్తే తప్ప పీ.ఆర్.సి పెరగడం లేదు . రాజశేఖర్‌రెడ్డిగారు గతంలో చాలా హుందాగా అడిగినట్లుగా పీ.ఆర్.సి వేశారు . మరలా ఎన్నికలు కానున్నాయి, 2009 లోపల మళ్లీ పీ.ఆర్.సి వేసి పది లక్షల మంది ఉద్యోగ, ఉపాధ్యాయ కార్మికులకు తాత్కాలిక భృతి ఇస్తారా, పీ.ఆర్.సి వేసి అమలు చేస్తారా ఖచ్చితంగా ఈ బడ్జెట్‌లోచూపెట్టవలసిన అవసరం ఉన్నది. అప్పుడే ఈ రాష్ట్ర ప్రభుత్వాన్ని పది లక్షల మంది ఉద్యోగ ఉపాధ్యాయ కార్మికులు వెయ్యినోర్లా చెప్పుకుంటారు . ముఖ్యమంత్రిగారు అప్పుడప్పుడు అంటుంటారు కొన్ని పేపర్లు మరియు మీడియా మనకు అనుకూలంగా లేదంటుంటారు .

మ. 1.50

అధ్యక్షా, నాకు తెలుసు ఆ పేర్లు, నేను conclusion చేస్తాను. మీ ద్వారా నా రిక్వేస్టు ఏమంటే ఈ బడ్జెటులో పది లక్షల మంది ఉద్యోగ, ఉపాధ్యాయులకు, కార్మికులకు PRC ఇచ్చేదానికి ఏర్పాట్లు చేసినట్లయితే వారి ప్రతి నోరు ఒక మైకు అయి, మీడియా అయి బ్రహ్మాండమైన పేరు తీసుకువస్తుంది. ఆ పద్దును ఈ బడ్జెటులో చూపెట్టడం కానివ్వండి, లేకపోతే PRCకి ఒక ప్రత్యేకమైన పద్దు తయారు చేసి రెడి చేసుకోవడం జరిగితే రాష్ట్ర ప్రభుత్వానికి మంచి జరుగుతుందని తెలియజేస్తూ ఈ బడ్జెటును నేను హృదయపూర్వకంగా ఆమోదిస్తున్నానని తెలియజేస్తూ ముగిస్తున్నాను.

శ్రీ జల్లి విల్సన్ ః అధ్యక్షా, బడ్జెటు పైనా మా పార్టీ వైపు నుంచి చర్చలో మాట్లాడే అవకాశం నాకు కల్పించినందులకు తమకు కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నాను. మన రాష్ట్ర ఆర్థిక మంత్రి తన బడ్జెటు ప్రసంగంలో విదేశాలకు చెందినటువంటి మహనీయుల యొక్క సూక్తులు అలానే మన ప్రతిపక్ష నాయకులు, విదేశీ పాలకుల కథనాలకు సంబంధించి వివరించడమనేటటువంటిది మాకు చాలా బాధ కల్గించింది. ఎందుకంటే మనదేశంలో మేధో సంపత్తి కల్గినటువంటి సామాజిక, ఆర్థిక

శాస్త్రవేత్తలున్నారు. నోబుల్ బహుమతి గ్రహీతలు కూడా వున్నారు. వారి యొక్క సూక్తులు తీసుకుని మన యొక్క బడ్జెటు ప్రసంగాన్ని ప్రారంభించి వుంటే బాగుండేది. సరే ఈ బడ్జెటు అనేది మా వైపుగా పరిశీలిస్తే, చాలా పెద్ద బడ్జెటు. మన దేశంలో జనాభా ప్రాతిపదికగా గాని, అలాగే భౌగోళికంగా చూసినా గూడా అన్ని రాష్ట్రాలకంటే కుడా అత్యధిక బడ్జెటుగా మాకు కనిపించింది. కానీ ఇంత పెద్ద బడ్జెటును అమలుజరపడంలో అంటే ప్రణాళిక, ప్రణాళికేతర వ్యయాల్లో ఒక లక్షా నాలుగు వందల ముప్పై ఆరు కోట్ల రూపాయలతో అతి పెద్ద బడ్జెటును ఆర్థిక శాఖామంత్రి గారు మన ముందు ప్రవేశపెట్టినారు. చాలా ఆశలు ప్రజలకు కల్పిస్తున్నాయి. కానీ ఈ బడ్జెటులో లక్ష్యాలు మాత్రం గణనీయంగా వున్నాయి. కాని కొన్ని రంగాలకు మాత్రం కేటాయింపులు అరకొరగానే వున్నాయనేది ఈ సందర్భముగా తమకు తెలియజేస్తున్నాం. ఈ కేటాయింపులను సక్రమంగా ఖర్చు చేయడానికి తగిన యంత్రాంగం, మన దగ్గర వున్నదా లేదా అన్నది మనం ఆలోచించాల్సినటువంటి అవసరం వున్నది. ఈ కేటాయింపులన్ని సక్రమంగా మనం ఖర్చుచేస్తే దానియొక్క ఫలితాలు మన రాష్ట్ర ప్రజలకు సక్రమంగా జరుగుతాయి. ఎందుకంటే గతంలో కేటాయించినటువంటి లక్ష్యాలు చూస్తే, కేటాయింపులు పూర్తిగా ఖర్చు కాలేదని మనకు అర్థమైంది. ఏది ఏమైన ఇంత పెద్ద బడ్జెటు, ఒక లక్షా, నాలుగువందల ముప్పై ఆరు కోట్ల రూపాయలతో పెట్టిన బడ్జెటు మన రాష్ట్ర ప్రజలను ఊహాల్లో వుంచిందనేది మేము చెబుతున్నాము. అలాసే ఒక మాట మన రాష్ట్ర తలసరి ఆదాయం 33,990 రూపాయలుగా పేర్కొన్నారు. దీనికి సంబంధించినటువంటి వివరాలు మనకు ఇందులో లేవు. అయితే ఇంత పెద్ద మొత్తం.

MR. DEPUTY CHAIRMAN: Willson గారు మీరు ఇంత బాగా మాట్లాడుతారు. అ opposition పార్టీ వాళ్లు ఎలా వున్నారో చూడండి.

శ్రీ జల్లి విల్సన్ : అది మీరు control చేయాలి. నేను చేసేది ఏముంది? మీరు నాకు అవకాశం ఇచ్చారు. ఈ అవకాశాన్ని నేను ఉపయోగించుకుందామని అనుకున్నాను. మా నాగేశ్వర రావు గారు వచ్చారు.కానివ్వండి sir, మన రాష్ట్ర తలసరి ఆధాయం 2007-08లో 33,990 రూపాయలుగా పేర్కొన్నారు. తీరా చూస్తే ఇది ఇంత పెద్ద అంకె, అసలు పెరిగిందా లేదా అనేది వాస్తవంగా చూడాలని నేను కోరుతున్నాను. అలాంటప్పుడు మన దారిద్ర్య రేఖకు దిగువన వున్నటువంటి సంఖ్య అమాంతంగా తగ్గిందనేది మనం భావించాలి. వాస్తవంగా పట్టణ ప్రాంతంల్లోనూ, గ్రామీణ ప్రాంతాలలో వున్నటువంటి పేద ప్రజల జీవనశైలి పైన, ప్రమాణాలపైన నిజమైనటువంటి పరిశోధన చేయాల్సినటువంటి అవసరం వుంది. ఏ వర్గం ఆదాయాలు పెరుగుతున్నాయి. ఏ వర్గం ఆదాయాలు పడిపోతున్నాయి. అందరికి అభివృద్ధి ఫలాలు దొరుకుతున్నాయా లేదా అని మనమందరం ఆలోచించాల్సినటువంటి అవసరం వుంది. సరే ఈ బడ్జెటులో వివిధ అంశాలకు వస్తే నీటి పారుదల రంగానికి పెద్ద పీట వేశారు. 16,500 కోట్ల రూపాయలు ఆ రంగానికి కేటాయించారు. ఇది చాలా హర్షించదగిన పరిణామమే. అయితే ఈ కేటాయింపులనేవి సక్రమంగా ఉపయోగపడుతున్నాయా లేదా అనేది ప్రభుత్వం గాని, మనం గాని పరిశీలన చేయాలి. నిర్మాణంలో నాణ్యతా ప్రమాణాలు ఏమిటి, అసలు ఈ భారీ యంత్రాల కొనుగోలు ఏమిటి, ఆదరాబాదరగా ఈ estimates తయారుచేయడమేమిటి, అలాసే టెండర్లు పిలవడం, అలాగే సహకరించినటువంటి నిర్వాసితులకు మానవతా దృక్పథంతో వారికి ప్రభుత్వం సహకరించకపోవడం, ఈ ప్రాజెక్టుల నిర్మాణంలో ప్రాధాన్యతా క్రమం అనేది వీటి అన్నింటిని కూడా చూడకపోవడమనేది జరుగుతూ

వున్నది. ఇటీవలి కాలంలో మా పార్టీ వైపు నుంచి నీటి పారుదల ప్రాజెక్టులను ఒక నాలుగైదు జిల్లాల్లో పరిశీలించడమనేది జరిగింది. వాటిలో కొన్ని లోపాలు వచ్చినాయి. ఈ లోపాలన్నింటిని అధిగమించేదానికి ఈ జలయజ్ఞం అని ఒక మంచి గొప్ప పవిత్రమైనటువంటి పేరు పెట్టుకున్నారు కాబట్టి, దీన్ని పట్టుదలతో కొనసాగించాలని మాపార్టీ వైపు నుంచి మేము కోరుతున్నాము. ఈ ప్రాజెక్టుల నిర్మాణాల అవినీతికి ఎటువంటి ఆస్కారం లేకుండా సకాలంలో పూర్తి చేయాలని ఈ సందర్భంగా నేను కోరడమనేది జరుగుతుంది. అలాగే కృష్ణా, గోదావరి ఆధునీకీకరణ, కాలువల మరమ్మత్తులు వీటన్నింటికి ఎట్టి కాలయాపన లేకుండా చేసి, నీటిని సద్వినియోగం చేయాలనేది ఈ సందర్భంగా మరీ, మరీ కోరడమనేది జరుగుతుంది. అలాగే వ్యవసాయరంగానికి అత్యధిక ప్రాధాన్యతను ఇస్తున్నట్టు చెబుతున్నా, 1666 కోట్ల రూపాయలు మాత్రమే కేటాయించడం చాలా ఆశ్చర్యం కలిగించింది. విచారం కూడా కలిగించింది. అయితే దీని అనుబంధ రంగాలకు మాత్రము 1057 కోట్ల రూపాయలు పెచ్చించారు, అది మంచిదే. ఏది ఏమైన, ఈ వ్యవసాయ రంగాన్ని కాపాడుకోవలసినటువంటి బాధ్యత మన మీద వుంది. రైతుల పైన ఋణ భారం లేకుండా చేయాలి. ఇవాళ వాళ్లను ఋణవిముక్తులను చేయాలి. వారు పండించినటువంటి పంటలకు గిట్టుబాటు ధర అనేది, ఒక గ్యారంటీ అనేది ఈ ప్రభుత్వమే ఈ బడ్జెటులో కల్పించాల్సినటువంటి అవసరం అనేది వుంది. దాన్ని చేయాల్సిందిగా ప్రభుత్వాన్ని మేము గట్టిగా మరీ, మరీ కోరుతున్నాము. అలాగే ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం వుంది. ఇది చాలా ఉపయోగకరమైనది. హర్షించదగినది. కానీ ఈ యొక్క ఇళ్ల నిర్మా ణంలోని లక్ష్యాలను సాధించడం కోసం చాలా అవకతవకలు జరుగుతున్నాయి. 2006-07వ సంవత్సరంలో రూ. 5141 .26 కోట్లు కేటాయించారు. అందులో 19,74,749 గృహ లు మొదటి దశలో మంజూరు చేయగా, ఈ జనవరి నాటికి 11,86,031 ఇండ్లు మాత్రం పూర్తి అయ్యాయి. అలాగే మిగిలిన 7,88,718 ఇండ్లు వచ్చే August నాటికి మాత్రం పూర్తి అవుతాయని ప్రభుత్వ నమ్మకం . రెండవ దశ క్రింద 25,71,000 ఇండ్లు మంజూరు చేయగా, మూడవ దశ క్రింద మరో ముప్పై లక్షల గృహాల నిర్మాణం లక్ష్యంగా పెట్టుకోవడం జరిగింది. అంటే మొత్తం 63,59,718 ఇండ్లు ఈ సంవత్సరం బడ్జెటులో పూర్తిచేయడానికి 5,850 కోట్ల రూపాయలు మాత్రమే కేటాయించడం జరిగింది. ఇవి ఎటూ సరిపోవు అనేది ఒకసారి మీరు లెక్కించండి. ఇండ్ల స్థలాలు, పక్కా ఇండ్లు ఎలా కట్టిస్తారు? ఇండ్ల స్థలాలకు నిధులు అనేది ఎక్కడనుండి తెస్తామనేది ఇందులో లేదు. అలాగే పక్కా ఇండ్ల నిర్మాణానికి ఇప్పుడు వాళ్లు ఇస్తున్నటువంటి 25,000/- రూపాయల యూనిట ధరను పెంచవలసినటువంటి అవసరం వుంది. అలాగే ప్రత్యేకంగా యస్.సి.లకు సంబంధించినటువంటి దానిని దీన్ని ఒక లక్ష రూపాయలకు కేటాయిస్తే గాని మనం అనుకున్నటువంటి లక్ష్యాన్ని అధిగమించలేము. అప్పుడే వారు ఇల్లు కట్టుకునే అవకాశం వుంటుంది. అలాగే రాష్ట్రంలో భూపంపిణీ అన్నారు. రాష్ట్రంలో నాలుగువిడతలుగా 6,04,000 ఎకరాల భూమిని మాత్రమే హక్కు పేదలకు మాత్రమే కల్పించారు. ఇందులో ఒక్క ఎకరా భూస్వామిదగ్గర నుంచి ప్రభుత్వం సేకరించి పేదలకు ఇవ్వలేదు. ఒకప్రక్క జలయజ్ఞమని మంచి పేరు పెట్టారు. ఇంకొక ప్రక్కనే భూ యజ్ఞమనేది కూడా మంచి పవిత్రమైన పేరునే పెట్టారు.

మ.2.00

కాని జలయజ్ఞానికి ఇస్తున్న ప్రాధాన్యత భూ యజ్ఞం విషయంలో లేదని తెలియజేయడం జరుగుతోంది. కోనేరు రంగారావు గారు పేరు మీద ఒక భూకమిటీ వేశారు. వారు కొన్ని సిఫారసులు

చేశారు. ప్రభుత్వం ఆమోదించింది. 104 లో 90 ఆమోదించారు. ఈ 90 ని అమలు చేయడానికి ఒక స్పెషల్ కమిషనరును వేశారు. ఆ కమిషనరుకు సరైన అధికారాలు లేవు. అతడు ఏం చేయాలో కూడా తెలియని పరిస్థితి. ఈవేళ నేను కోరేది, ఇంత పెద్ద ఎత్తున భూములు అమ్మేది ఉంది. ఇంతకు ముందే దీనిపై అనధికార తీర్మానాలు మేము ప్రవేశపెట్టడం జరిగింది. నేను కోరేది, భూము లను సర్వే చేయించండి. తద్వారా వచ్చే భూములను పేదలకు పంచండి. దీని వల్ల ప్రభుత్వానికి ఒక్క రూపాయి ఖర్చు కాదు. దీనికి సంబంధించి కమిషనరును కాదు, భూ కమిషనరును వేయండి. దీని వల్ల సత్ఫలితాలు వస్తాయి. నేను మరీ మరీ కోరుతున్నాను. ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా భూభారతిని ప్రారంభించింది. రోశయ్య గారి ప్రసంగంలో ఈ భూభారతి గురించి అసలు ప్రస్తావనే లేకుండా పోయింది. 1975 లోప్రారంభించిన భూసంస్కరణల చట్టం పి.వి. నరసింహారావు గారు ప్రారంభించి నది, అది అమలుకు నోచుకోవడం లేదు. ఈ వాళ దానిని అమలు చేయాల్సిన బాధ్యత ప్రభుత్వానికి ఉంది. అందుకోసమే ప్రభుత్వ భూములు అన్యాక్రాంతం అవుతున్నాయి. వేలం పాటలు, కొనుగోళ్లు జరుగుతున్నాయి. భూములు అమ్ముకుని ఆ నిధులతో ప్రభుత్వ బొక్కసం నింపుకోవాలని బడ్జెటులో ఉంది. కాని ఆ విధానం సరైనది కాదు. ఆస్తులు అమ్ముకుని అభివృద్ధి చేయడం అనేది మంచి పద్ధతి కాదు. ఆ విధానాన్ని ఇప్పటికైనా విడనాడి ఎక్కడైతే పేద ప్రజలు పోరాటాలు చేసి, సాగు భూములు గాని, ఇళ్ల స్థలాలు గాని సాధించుకున్నారో ఆ భూములపై వారికి హక్కు కల్పించాలని తెలియజేయడం జరుగుతోంది.

అలాగే మరొక ముఖ్యమైన విషయం. పోరాటాలు చేసి, జాతీయ ఉపాధి హామీ పథకం చట్టాన్ని మనం సాధించుకున్నాం. పైన యుపిఎ ప్రభుత్వంలో భాగస్వామిగా ఉండటం వల్ల, ఇక్కడ మనం ఉండటం వల్ల ఒక మంచి పథకాన్ని సాధించుకున్నాం. బడ్జెటుతో సంబంధం లేకుండా కేంద్రం నుంచి నిధులు వస్తున్నాయి. ఈ నిధులను వినియోగించాలనే చిత్తశుద్ధి రాష్ట్ర స్థాయిలో ఉన్నా క్రింది స్థాయి అధికారులలో లేదు. అవినీతి జరుగుతోందని జిల్లా కలెక్టర్లే మొర పెట్టుకుంటున్నారు. కాబట్టి దీనిని చేయాల్సిన అవసరం ఉంది.

బడ్జెటులో ఈ సంవత్సరం 80 లక్షల కుటుంబాలకు 100 రోజుల పని కల్పించాలనే లక్ష్యం పెట్టుకున్నాం. రూ.3 వేల కోట్లు మాత్రమే దీనికి కేటాయించడం అనేది ఎంతవరకూ సమంజసం? 80 లక్షల కుటుంబాలకు 100 రోజుల పని కల్పిస్తే పని చేసే ఒక్కొక్క కుటుంబానికి రూ.8 వేలు ఇవ్వాలి. దీనిని పూర్తి చేయాలంటే దాదాపు రూ.6,400 కోట్లు ఈ పద్దు కింద అవసరం. కాని మీరు ఇంత తక్కువగా ఈ పద్దు కింద పెట్టడం వల్ల కేంద్రం నుంచి రావలసిన కోటా 90 శాతం మనకు రాకుండా పోతుంది. రూ.3 వేల కోట్లు రాబట్టి రూ.300 కోట్లు రాష్ట్ర వాటా వేస్తామంటే కాదు. రూ.6,400 కోట్లు రాబట్టి, దానిని చేయాల్సిన అవసరం ఉంది.

అలాగే ఎస్సి, ఎస్టిలకు సంబంధించి జనాభా ప్రాతిపదికన నిధుల కొరకు నోడల్ ఏజెన్సీ వచ్చింది. కాని రాష్ట్రంలో పూర్వపు అధికారంలో ఉన్న పార్టీ గాని, ఐఎఎస్ అధికారులు గాని, ఇప్పు డున్న ఐఎఎస్ అధికారులు గాని, దళిత సంఘాలు గాని రాజకీయ పార్టీలు గాని, జనాభా ప్రాతిపదికన కేటాయించిన నిధులు సక్రమంగా వినియోగించడం లేదని అందరం అంగీకరిస్తున్నాం. నిధులు సక్ర మంగా వినియోగించడానికి నోడల్ ఏజెన్సీ పెట్టామంటున్నారు. పెట్టింది ఎవరితో? సాంఘిక సంక్షేమ

మంత్రి, గిరిజన సంక్షేమ మంత్రి, అధికారులతో పెట్టారు. కాని నిధులు పారదర్శకంగా వినియోగించబడాలంటే దళిత సంఘాలు, అలాగే ఈ రంగం మీద నిష్ణాతులైన వారు, చిత్తశుద్ధి కలిగిన ఐఎఎస్ ఆఫీసర్సును ఈ కమిటీలో ఉంచాల్సిన అవసరం ఉంది. అలాగే ముఖ్యమంత్రి గారి అధ్యక్షతన ఒక ఎపెక్స్ బాడీ, కమిటీని వేశారు. దానిని అధికార పార్టీ ఎమ్మెల్యేలు, ముఖ్యమంత్రితో వేశారు, కాని ఈ శాసన మండలిలో ఉన్న ఏ ఒక్క సభ్యుడినీ ప్రజాస్వామ్య పద్ధతిలో తీసుకున్న దాఖలాలు లేవు.

అలాగే ఆరోగ్యశ్రీ. ఇది మంచి పథకం. బాగానే జరుగుతోంది. కాని ఈ నిధులు కార్పొరేట్ హాస్పిటల్సుకు ధారాదత్తం అవుతున్నాయి. కాని మన ప్రభుత్వం హాస్పటల్స్‌లో వాటినన్నింటినీ పటిష్ట పరచవలసిన అవసరం ఉంది. ఖాళీగా డాక్టర్ల పోస్టులు, నర్సుల పోస్టులు ఉన్నాయి. సిబ్బంది పోస్టులు ఖాళీగా ఉన్నాయి. మందులు కూడా అరకొరగా ఉన్నాయి. వీటిని పటిష్ట పరచి, ఆ పద్ధతిలో పని చేస్తే బాగుంటుంది. ఈవేళ గ్రామస్థాయిలో ఆరోగ్య కార్యకర్తలు పని చేస్తున్నారు. చాలా మంది ఉన్నారు. ఈ పథకాన్ని ముందుకు ఎలా తీసుకువెళ్లాలనే దానిలో ఎన్నో అవమానాలు, దరిద్రం అన్నింటినీ ఎదుర్కొని ముందుకు సాగే ఆరోగ్య కార్యకర్తలు ఉన్నారు. వారికి ఉద్యోగ భద్రత కల్పించవలసిన అవసరం ఉంది.

నేనొక్క మనవి చేయదలచుకున్నాను. విజయవాడలో ఒక సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ గతంలో మంజూరు అయింది. కారణాంతరాల వల్ల అది స్లిప్ అయిపోయింది. ఇప్పటికైనా బడ్జెటులో దానిని చేర్చి, ఈ విజయవాడ సూపర్ స్పెషాలిటి హాస్పిటల్‌ను మంజూరు చేయాలని కోరుతున్నాను. అలాగే వృద్ధులకు, వితంతువులకు పింఛన్లు రూ.75 ఇస్తున్నారు. రూ.200 ఇస్తున్నారు. అది చాలదు. కేంద్ర ప్రభుత్వం ఇంకో రూ.200 కలిపి ఇవ్వడానికి ముందుకు వస్తోంది. బి.పి.ఎల్. కుటుంబాలు అంటూ వారు లెక్కలు చెబుతున్నారు. ఈ పెరుగుతున్న ధరలు గాని, అవసరాలు గాని దృష్టిలో ఉంచుకుని ప్రతి పెన్షనును రూ.500 చేయాలి. అలాగే వికలాంగులు ఉన్నారు. వారి ఉద్యమం సాగుతోంది. దాదాపు అన్ని జిల్లాలలో ఉద్యమం సాగుతోంది. రాష్ట్ర స్థాయికి వచ్చి కూర్చుంది. వికలాంగుల పెన్షన్‌ను మానవతా దృక్పథంతో రూ.1000 చేయాల్సిన అవసరం ఉంది. అలాగే ప్రస్తుతం ఇస్తున్న 47 లక్షల 89 వేల మందికి కాక, ఇందిరమ్మ మూడవ దశలో మరో 24 లక్షల మందికి ఇస్తున్నామని అంటున్నారు. కాని మొత్తం కలిపితే మీరు కేటాయించింది, రూ.1390 కోట్లు మాత్రమే. ఇది ఎందుకూ సరిపోని పరిస్థితి. ఈ పద్దును మరింత పెంచవలసిన అవసరం ఉంది. ఎందుకంటే మనది సంక్షేమ ప్రభుత్వమని, రైతు ప్రభుత్వమని రకరకాలుగా చెబుతున్నారు. వీరందరికి భద్రత కల్పించే పద్ధతిలో జీవన ప్రమాణాలు పెంచే విధంగా బడ్జెటును రూపొందించాలని, అన్ని ప్రాంతాల సమగ్రాభివృద్ధిని దృష్టిలో పెట్టుకుని, అన్ని వర్గాల ప్రజల ప్రయోజనాలను కాపాడే విధంగా బడ్జెటును రూపొందించాలని, అవసరమైన పద్దులను సవరించాలని, నేను చెప్పిన అంశాలలోనే కాకుండా మా పార్టీ తరపున కొన్ని అంశాలపై సూచనలు చెబుతారు, వాటిని కూడా చేర్చాలని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ చుక్కా రామయ్య : అధ్యక్షా, పిడిఎఫ్ పక్షాన బడ్జెటులో మా అభిప్రాయాలను వ్యక్తం చేయాలనే ఉద్దేశ్యంతో ఆలస్యం అయినప్పటికీ చెప్పాలన్న ఉద్దేశ్యంతో కూర్చున్నాను. ఆర్థిక శాఖా మంత్రి గారు సహృదయులు. కాబట్టే బాగా వర్షాలు కురిశాయి. బాగా వర్షాలు కురిశాయి కాబట్టే ఊహించలేనటువంటి బడ్జెటును వారు ప్రవేశపెట్టారు. ఒక లక్ష కోట్ల రూపాయల బడ్జెటును ప్రవేశపె

ట్టడం ఇదే మొదటిసారి. కాని ఈ బడ్జెటులో ఒక ప్రత్యేకత ఏమిటంటే, పన్నులు లేని బడ్జెట్ అని అంటున్నారు.

మ. 2.10

నేను ఒక విద్యార్థిగా ఎన్నో బడ్జెట్స్ చదువుతూ వచ్చాను. పన్నులు లేని బడ్జెట్ని చూస్తుంటే, దీనికి నేను వారిని ప్రశంసించాలా? లేక నా అభిప్రాయం మార్చుకోవాలా అనే అభిప్రాయం కలుగు తోందని మనవి చేస్తున్నాను. ప్రభుత్వం తన ఖర్చులు భరించడానికి పన్నులు వేస్తుంది. ఈ పన్నులు వేసేప్పుడు, ఎందుకు పన్నులు వేస్తున్నాము, ట్యాక్స్ స్ట్రక్చర్ ఎట్లా ఉండాలి అనే అవకాశం మాకు ఇవ్వ కుండా, ట్యాక్స్ లేని బడ్జెట్ను ప్రవేశపెట్టారు. వాస్తవంగా, ట్యాక్సేషన్ పద్ధతి చూస్తే ప్రభుత్వం యొక్క పని విధానం నిర్ణయించే అవకాశం ఉంటుంది.ట్యాక్స్ లేని స్ట్రక్చర్ చూస్తే మాకు చర్చించడానికి అవ కాశం ఇవ్వవద్దనే ఉద్ధేశ్యంతోనే, ట్యాక్స్ లేని బడ్జెట్ను ప్రవేశ పెట్టారనే అనుమానం నాకు కల్గుతోంది. గత 15 సంవత్సరాలుగా కేంద్ర బడ్జెట్ని చూస్తున్నాను. చదువుతున్నాను. చదువుతున్నప్పుడు కొన్ని ట్యాక్స్లు ఏవో తక్కువ అవుతూ ఉంటాయి. ట్యాక్స్ తక్కువ వస్తే ప్రొడక్షన్ పెరుగుతుంది. అద్దైనా కావచ్చు. లేక ట్యాక్సేషన్ యొక్క రేషనలైజేషన్ అయినా కావచ్చు. ప్రభుత్వం యొక్క పని విధానంతో చర్చించే అవకాశం అనుకోవచ్చు. ఏవీకూడా లేకుండా , రోశయ్య గారు చాలా చమత్కారంగా ట్యాక్స్ లేనటువంటి బడ్జెట్ ప్రవేశపెట్టారు. అప్రాప్రియేషన్ బిల్ మీరు ప్రవేశ పెట్టి, ప్రభుత్వ పని విధానం చెప్పమని అనడం అది సరైన పద్ధతి కాదు. ఫైనాన్స్ బిల్ కూడా దాని వెంట ఉండాలి. ఫైనాన్స్ బిల్ ఉన్నట్లైతే, ప్రభుత్వం ఏ విధంగా ఖర్చు చేసింది. ఏ ఖర్చు కోసం ఏ అలాట్మెంట్ ఉంటుందో చూసి, దాన్ని దృష్టిలో పెట్టుకొని మేము మాట్లాడే అవకాశం ఉంటుంది. కనీసం అప్రాప్రియేషన్ బిల్ని అప్రూవ్ చేసే ముందు, ఫైనాన్స్ బిల్ ఇస్తే బాగుంటుందని వారిని కోరుతున్నాను. రాబడి కోసం .... రాబడి పెరగాలేదంటే గత మూడు సంవత్సరాలను పరిశీలిస్తే, ప్రభుత్వం యొక్క ఆదాయం పెరుగు తోంది. మీ ఆదాయం ఎక్కడ నుండి పెరుగుతోందని అడుగుతున్నాను. మీరు ట్యాక్స్ వేయకపోతే ఎక్కడ నుండి ఆదాయం పెరుగుతోందన్న విషయం ఆలోచించండి. మీ ఆదాయం అంతా ఇన్డైరెక్టు ట్యాక్స్తో వస్తున్నది. ఇన్డైరెక్ట్ ట్యాక్ వేయడం వల్ల ఏమి నష్టం జరుగుతోందో ఆలోచించాలి. ఇన్డై రెక్టు ట్యాక్స్ ఎప్పుడైనా గానీ, వస్తువు యొక్క విలువపై కడతారు. విలువ కట్టి దాని శాతంపై ట్యాక్స్ వే స్తారు. ల్యాండ్ రిజిస్ట్రేషన్ ఛార్జీలు వేసేప్పుడు ల్యాండ్ విలువ కట్టి దానిపైన మీరు ట్యాక్స్ వేస్తారు. రిజిస్ట్రేషన్ ఖర్చులు వేస్తారు. అంటే శ్రీమంతుడు, దరిద్రుడు ఇద్దరూ సమానముగానే పన్నులు చెల్లిస్తు న్నారని అర్థం. అంటే, ట్యాక్సేషన్లోపల మీ యొక్క progressive view చూపించుకొనే అవకాశం లేకుండా చేస్తున్నారు. శ్రీమంతుడు, దరిద్రుడు అదే ట్యాక్స్ కడుతున్నారు. అసలు ట్యాక్సేషన్ విధా నాన్ని మనం మర్చేపోతున్నాము. ఇన్డైరెక్ట్ ట్యాక్స్ వల్ల సామాన్య మానవునిపై భారం వేస్తున్నారని అను కొంటున్నాను. అది ఒకటే కాదు. డీజిల్, పెట్రోలు ధరలు పెరిగాయి. దాని వల్ల గవర్నమెంట్కి కూడా లాభమే. స్కేల్స్ ట్యాక్స్ పెరుగుతుంది. సేల్స్ ట్యాక్స్ ఎందుకు పెరిగిందంటే, వస్తువు ధర పెరగడం వల్ల, మీకు సేల్స్పై ట్యాక్స్ వస్తుంది. వ్యాట్ కాలమ్లోపల వస్తువుల ధరలు పెరగడం సహజమని మనవి చేస్తున్నాను. ఫైనాన్స్ మంత్రి ఏమి చేస్తారంటే, వస్తువుల ధరలు పెరగాలి, పెరిగితే దాన్ని ఆధా రంగా చేసుకొని, తనయొక్క ఆదాయం కూడా పెంచడానికి ప్రయత్నం చేస్తాడు. ఇన్డైరెక్ట్ ట్యాక్స్ వల్ల కామన్ మ్యాన్పై ఎక్కువ భారం పడే అవకాశం ఉంటుందని మనవి చేస్తున్నాను. పెట్రోల్ ధరలవలన ఈనాడు దేశంలోని వస్తువుల ధరలు ఎలా పెరుగుతాయో ఆలోచించండి. ఇన్డైరెక్ట్ ట్యాక్సల వల్ల

సామాన్య మానవునిపై భారం పడే అవకాశం ఉంటుంది. ధరలు పెరగడం వల్ల ట్యాక్సేషన్ పెరుగుతుంది. కాబట్టి, ట్యాక్స్ స్ట్రక్చర్‌ని రేషనలైజ్ చేయడానికి ఇప్పుడైనా ప్రయత్నం చేయండి. ట్యాక్స్ స్ట్రక్చర్‌ని రేషనలైజ్ చేయాలని కోరుతున్నాను.

(శ్రీ వాసిరెడ్డి వరద రామారావు అధ్యక్ష స్థానంలో ఉన్నారు.)

ప్యానల్ ఛైర్మన్ : సమయం తక్కువ ఉంది కాబట్టి, మీరు త్వరగా పూర్తి చేయండి.

శ్రీ చుక్కా రామయ్య :ఒకసారి పర్ క్యాపిటా ఇన్‌కం చూసుకోండని మీరు చెప్పారు. సదరన్ కంట్రీస్‌లో ఉన్న పర్ క్యాపిటా ఇన్‌కం కన్నా మన పర్‌క్యాపిటా ఇన్‌కం తక్కువగా ఉంది. మన పర్ క్యాపిటా ఇన్‌కం పెరిగిందని అనుకొంటున్నారు. కాని కర్నాటక పర్‌క్యాపిటా ఇన్‌కం, తమిళనాడు కేరళ, పర్‌క్యాపిటా ఇన్‌కం చూడండి. ఈఅన్ని రాష్ట్రాల కన్నా మన పర్‌క్యాపిటా ఇన్‌కం తక్కువని మనవి చేస్తున్నాను. నేషనల్ పర్‌క్యాపిటా చూస్తే ఎక్కువగా ఉన్నది. అంటే మనం నాగాల్యాండ్, ఇంకా వెనుక బడిన ప్రాంతంతో పోల్చి సంతోషించవచ్చు. కానీ, మన కంటే సదరన్ స్టేట్‌లో పర్‌క్యాపిటా ఇన్‌కం తక్కువగా ఉంది. కాబట్టి మన పర్‌క్యాపిటా ఇన్‌కం పెంచడానికి మీరు ఏమి చేస్తారో ఒకసారి నిర్ణయించాలని ఆర్థిక మంత్రి గార్ని అడుగుతున్నాను. మీరు ఇచ్చిన పుస్తకం చదువుకోడానికి ఇచ్చారా లేక, రెండు నిమిషాలు ఏదో మొక్కుబడిగా మాట్లాడడానికి సమయం ఇచ్చారా అని అడుగుతున్నాను. నేను ఒక స్టూడెంట్‌ని. ఏదైనా పుస్తకం ఇస్తే దాన్ని చదవాలనే ప్రయత్నం చేస్తాను.

ఇరిగేషన్ విషయానికి వస్తే, మీరు చివరి పేజీలో ఇచ్చిన విషయాలు చెపుతాను. అగ్రికల్చర్ ఇరిగేషన్ కోసం అలాట్ చేసింది రూ. 25,663 కోట్లు. ఖర్చు చేసింది రూ.22,473 కోట్లు. పుస్తకం లోనుండే చెపుతాను. అలాట్‌మెంట్ కంటే ఎక్కువ డబ్బు ఖర్చు చేశారు. దీన్ని బట్టి చూస్తే మన ఇరిగేషన్, కెనాల్స్ క్రింద వచ్చే సాగు భూమి ఎక్కువగా కావాలి. సాగు భూమి పెరగలేదు కానీ ఎక్స్‌పెండీచర్ మాత్రం పెరిగిందని మనవి చేస్తున్నాను. మన ఎక్స్‌పెండీచర్ నిష్పత్తిలో సాగు భూమి పెరగడం లేదు. అది పెరగనట్లైతే మన గురించి ఏమనుకొంటారో ఆలోచించాలి. డబ్బు ఖర్చుతో నే మీరు నిర్ణయం చేస్తున్నారా లేక ఫలితాలతో నిర్ణయం చేస్తున్నారా? బడ్జెట్ స్వరూపం తెలుసుకోడానికి దాని అవుట్‌కమ్ ప్రధానం. కానీ ఎంత డబ్బు ఖర్చు చేశామో అది ప్రధానం కాదని తెలియజేస్తున్నాను. డబ్బు వృధా కాకుండా మనం చూసుకోవాలి. కాబట్టి, ఎంత భూమి సాగు అయింది, అదే నిష్పత్తిలో భూమి పెరిగిందా, లేదా అది చూసుకొంటూ మనం మన డబ్బు సద్వినియోగం అవుతోందా, లేదా చూసుకొనే అవకాశం లభిస్తుందని తెలియజేస్తున్నాను.

ప్యానల్ ఛైర్మన్ : ముగించండి.

శ్రీ చుక్కా రామయ్య : విద్యార్థుల గురించి చెపుతాను. విద్యార్థుల జనాభా 41% ఉంది. విద్యార్థుల కోసం ఖర్చు చేస్తున్నది రూ.13.58 కోట్లు. Student is a treasure of the house అని చెపుతారు. అటువంటి వీరిపై ఎంత ఖర్చు చేస్తున్నామో ఆలోచించండి. ఇది పొలిటికల్ ఫోర్స్ కాకపోవచ్చు. వీరు ఓటర్స్ కాకపోవచ్చు. కానీ వీరు దేశానికి పెట్టుబడి. స్టూడెంట్స్‌పై పెట్టిన ఖర్చు

ఇన్వెస్ట్‌మెంట్‌గా గుర్తించండి. విద్యార్థులపై ఖర్చు చేస్తే మన దేశ భవిష్యత్తు ఎంతో బాగుంటుందని తెలియజేస్తున్నాను.

మ.2.20

అధ్యక్షా, 2 రూపాయల కేజీ బియ్యం గురించి చాలా మంది కంగ్రాట్యులేట్ చేశారు. నేను సబ్సిడీ ఇవ్వడం చెడ్డది అనడం లేదు. సబ్సిడీ ఇవ్వండి. కాని, సబ్సిడీ అన్నది ఉపశమనమే అవుతుంది. దాని వల్ల దేశం యొక్క సమస్యను పరిష్కరించడం సాధ్యం కాదు. మనం సబ్సిడీ లేకుండా పరిష్కారం తీసుకురావాలి. నాణ్యత పెరిగింది అంటున్నారు. కాని, సబ్సిడీ మీద తీసుకువచ్చి పెడుతున్నాము. దీనికి పవర్‌ఫుల్ బేస్ మీరు ఇవ్వాలంటే, ఎడ్యుకేషను పైన, హెల్తు పైన మీరు ఎంత ఖర్చు పెడతారో దానితో ఒక సరైనటువంటి ఫౌండేషనుతో రిస్క్ లేని, సమ సమాజం తయారు అవుతుంది. కాబట్టి అవుట్‌లే దేని మీద ఎక్కువ ఉండాలన్నది గుర్తించాలి. మనం సబ్సిడీలతో దేశాన్ని నిర్మించలేము. ఎప్పుడైనా పవర్‌ఫుల్ ఎకానమీతో నడిపించాలంటే ఎడ్యుకేషను మీద, హెల్తు మీద ఖర్చు పెట్టాల్సి వుంటుందని తెలియజేస్తున్నాను.

నేను ఎడ్యుకేషను అంశం మీద కావాలనే ప్రస్తావన చేస్తున్నాను. ఎందుకంటే ఎడ్యుకేషను ప్రస్తావన బడ్జెటు తర్వాత అన్నారు. కాబట్టి నేను ఈ రోజు ఎడ్యుకేషను సమస్యల మీద ప్రస్తావిస్తున్నాను. ప్రధానంగా ఇది లోటు లేని బడ్జెటు అని మీరు అంటున్నారు. ఇది చాలా పాజిటివ్ పాయింట్ అంటున్నారు. కాని ఇది పాజిటివ్ పాయింటు కాదు. లెజిస్లేటర్‌కు ఉన్న అధికారాలను మీరు తీసివేస్తున్నారు. లెజిస్లేటర్ ముందు ఏ ట్యాక్సేషను వచ్చింది? ఏ టాక్సేషను రాబోతోంది, మీ ప్రోగ్రెసివ్ స్ట్రక్చరు ట్యాక్సెస్ విషయంలో ఏమిటి? అది తెలిస్తే మీ గవర్నమెంటు విధానం బాగా కనబడే అవకాశం ఉంటుందని మనవి చేస్తున్నాను. దీనిని గురించి ఆలోచించండని మనవి చేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ తిరుమల శ్రీనివాసులు : అధ్యక్షా, బడ్జెటు గురించి మాట్లాడటం కోసం ఈ రోజు నాకు అవకాశం ఇచ్చినందుకు నేను మీ అందరికీ కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. బడ్జెటు అంటే బడ్జెటు గురించి మాట్లాడతారనుకున్నాను. కాని వేరే మాట్లాడతారనుకోలేదు. నిన్న అంతా బడ్జెటు గురించి మాట్లాడలేదు. ఆ మాట్లాడేది కూడా more about mudslinging లాగా ఉంది. నేను బడ్జెటును బడ్జెటు లాగానే మాట్లాడతాను. బడ్జెటు ఒకసారి వేశారంటే, మనకు ఖర్చు ఎంత అవుతుంది, ఆదాయం ఎంత అవుతుంది, అది ఎలా వస్తుంది అన్నది ముఖ్యమైన విషయం. Budget is a massive budget, bold budget and it is a dream budget. ట్యాక్సు కలెక్షన్, నాన్ ప్లాన్ గ్రాంట్ రూ.1,155 కోట్లు, ప్లాను గ్రాంటు రూ.5,155 కోట్లు. అలాగే సెంట్రల్ ఎడ్యుకేషన్ ట్యాక్సు రిలీఫ్, డెట్స్ రిలీఫ్ ఇవన్నీ వచ్చాయి. అధ్యక్షా, ఇక్కడ మనం గమనించవలసిన, ప్రశంసించవలసింది ఏమిటంటే, మన fiscal responsibility on budget management act కింద we are able to get debt relief and interest Rs.1000 crores పైన. Almost రూ.3,600 కోట్లు వస్తుంది. తర్వాత, యాక్సిలరేటరీ ఇరిగేషన్ బెనిఫిట్ రూ. 2,000 కోట్లు వస్తుంది. అర్బన్ రెన్యువల్ మిషన్ మీద రూ. 2,250 కోట్లు వస్తున్నది. రాష్ట్రీయ వికాస క్రాంతి యోజనకు దానిలో రూ. 4,391 కోట్లు వస్తున్నది. కాబట్టి, we need have not worry about the money from where it

comes, apart from that we have got the plan allocations of 43,203.00 cores వ్యాట్‌ను గురించి చెప్పారు చుక్కా రామయ్య గారు. నాకు వారంటే ఎంతో గౌరవం. This Vast system is a national consensus . It has already been debated worked out. All the Chief Ministers have given its concern. మనం లెజిస్లేచర్ పవర్సు తీసుకుని ఒక ఆర్థిక విధానం పెంపొందించడంలో మన ట్యాక్సు స్ట్రక్చరు వ్యాట్‌తో ప్రారంభించడం జరిగింది. దానిని తిరగతోడటం మంచి విషయం కాదు. ఎందుకంటే, it has been national consensus. Vast system has been adopted. When it has adopted, lot of States have reservations. They have been compensated, then unanimity has been acquired. Now we say that indirect taxation is hidden. May be we have to take a new police after some more struggles and things like that బడ్జెటులో పేరామీటర్సు ఏమిటంటే, రెవిన్యూ కలెక్షన్సు మరియు ఎక్స్‌పెండిచర్ it is commensurate actually in fact if you see the budget it is the last. If financial statement comes అప్పుడు we will be left to 120 cores extra, it means it starts deficit with surplus budget and taxes వేయలేదు అందువల్ల నాకు అర్థం కావడం లేదు. మామూలుగా టాక్సెస్ లేకపోతే చాలా ఆనందపడతాము. Comman man gets ఈ వ్యాట్ నుంచి టాక్సెస్ రావడం లేదు అనడం that may not be correct policy as of now, may be individual opinion. తర్వాత నెక్స్ట్ పేరా మీటర్సు to village and urban divide దీనిని తక్కువ చేయాలి. This budget contains primacy to agriculture and industrial sector, poverty alleviation, Employment generation, Regional imbalance all these parameters have to be kept well in mind. ఇన్ని పేరామీటర్సు ఉన్నపుడు అంత మంచి బడ్జెటు అని చెప్పకుండా ఎలా చెబుతాం చెప్పండి. So this budget fulfills all the parameters of a clean budget మీరు అగ్రికల్చర్, తర్వాత I am skipping జలయజ్ఞం, ఇండస్ట్రియల్ సెక్టార్, తర్వాత ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ వీటన్నింటినీ మీరొకసారి గమనిస్తే, this Government has given primacy for agriculture, irrigation, Industrial Sector and Employment generation. నాలుగింటిలో we are able to take GSDP(Gross State Development Product) ఇక్కడ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ వచ్చేది. దాని కోసం We are able to get 35% of the GSDP our borrowing capacity. We can get debts legitimately. We are able to fulfill ఎలా ఇస్తున్నారు, ఏం చేస్తున్నారని నిన్న మాట్లాడేరు. To my knowledge ఈ ప్రభుత్వంలో మనం ప్రపంచబ్యాంకు ముందుకు పోయి, వాళ్ల చేతులు పట్టుకుని చేశామన్న పరిస్థితి లేదు. నాకు తెలిసినంత వరకూ we have on our own strength got this world bank on our own terms. We have secured debt relief of రూ. 1889 కోట్లు ఇంట్రస్టు రిలీఫ్ రూ. 1,574 కోట్లు for achieving targets set out in fiscal responsibility and budget management act. It is a tribute to the Government, especially to the Finance Minister and Chief Minister. Under this Act we have been able to get all these reliefs. 35% we have kept it. Yesterday I wanted to give few points. There is a concept of pavala vaddi. పావలా వడ్డీ అనే కాన్సెప్ట్ మనకు మనం చెప్పుకుంటే మంచిది కాదు. అన్ని రాష్ట్రాల వారు పావలా వడ్డీ కాన్సెప్ట్ ఎలా వచ్చిందని అని అంటున్నారు.

మ. 2.30

It has become an economic term . In Rural economic Pavula vaddi has become a prime subject.

ఇంకా దీనికి తోడు, Micro Financial Budget and Regulation Bill 2007 to bridge the gap in Banking Services Sales, Credit , Transfers to poor House hold. So It is the tribute to the Chief Minister to coin this world.

నిన్న ఇంకొకటి చెప్పారండి. Agriculture and Production may increase by 180 lakh metric tonns in the food production. 27 lakh tonns in the oil seeds production. This production has been possible because of the increase in irrigation. 14 lakhs acres has been increased this time and we are hopeful of irrigating another 27 lakhs by the end of this month. So infrastructure is excellent and our employment generation ఇప్పుడు ఎంప్లాయిమెంట్ జనరేషన్ వస్తేనండి మీరు వీధులల్లో ఎక్కడికి పోయినా గాని, ఉద్యోగాలు లేవనడం లేదు. There are walk-in-interviews, because of the Irrigation and Housing activities and we have got NREGP 300 crores to train youth leaders Rajiv Udyoga Society. 10 lakh Employment, Jawahar Knowledge centre applied to 79 Degree Colleges. Like that there is lot of scope for employment and even in Computer IT industry, we have got more than 25000 crores export. We have excelled Neighbouring Karnataka. So we definitely take the credit for increasing the employment potential, apart from this social welfare measures, we have got food security. We are giving by Rs. 2 per K.G. rice by our Government. With pride I should say that by April 1st week it will be implemented which has been shelved by the previous Government.

తరువాత ఎడ్యుకేషన్ సైడ్, యస్.సి, యస్.టి, బి.సి వీళ్లందరికీ అన్నీ ఇంక్రీజ్ చేశారు. స్కాలర్‌షిప్ Uniforms అన్నీ ఇంక్రీజ్ చేశారు. తరువాత, there is a necessity to further increase these things because we can't catch up with the prices, the only point which I have to make is this at the end of my very very roughly going about papers, there is an urgent need to tell the people that market intervention is formidable . We have been allotted only 20 crores of market grants. రైతులకు పంటలొస్తున్నాయి, ధనమొస్తుంది, అన్నీ వస్తున్నాయి. కాని బజారుకెళితే అన్నీ నిత్యావసర వస్తువుల ధరలు చాలా costlyగా ఉంటున్నాయి.

For the agriculture marketing , agriculture processing has made a separate department or combined Department is very nice. But a message would have gone to the people,if more allotment has been saved hundred crores. Market intervention is there. This message would have gone. That's why the only suggestion I have to make is the substantial thing. I don't want to take the time of the House. At the end of this, I would like to say a mention about the Urban Development and Rural Development, where the Government has tried the State has tried that Sri Y.S.Rajasekhar Reddy and Sri K.Rosaiah have tried their best to see that Rural Development takes primacy of the Urban Development.

At the end of the speech, I would like once to say that it is a balanced budget , it is poor man's budget. It is a budget with out pain and it is a dream budget and I would like to thank the Finance Minister and all the staff that has worked with the Finance Minister in preparing this nice document and worth document which does'nt pain anybody, which has all the things for every body.

శ్రీ చేరుపల్లి సీతారాములు : అధ్యక్షా, బడ్జెట్ మీద ప్రసంగమునకు మాకు అదనంగా సమయం ఇవ్వాలని నా విజ్ఞప్తి. ఈ బడ్జెట్‌కు సంబంధించి 1,00,436 కోట్ల బడ్జెట్ అని ప్రభుత్వం చూపెడుతూ ఉన్నది. దానికి సంబంధించిన వివరాలు కూడా అందించారు సంతోషం. అయితే ఈ

బడ్జెట్‌కు సంబంధించి, ఎక్కువ భాగం భూముల అమ్మడం ద్వారా సుమారు రు.10 వేల కోట్లు ప్రభుత్వానికి ఆదాయం వస్తున్నట్లుగా చెప్పారు. అదేవిధంగా, మద్యం విక్రయాల ద్వారా రు.5 వేల కోట్లు ఆదాయం వస్తున్నట్లుగా చెప్పారు. పన్నుల ద్వారా రు.37,866 కోట్లు వస్తున్నట్లు చెప్పారు.

అదేవిధంగా అప్పులు, ఇతర కేంద్ర ప్రభుత్వం ద్వారా వస్తున్నవి. ఈ విధంగా మొత్తం లెక్కలిచ్చారు. పన్నులే లేవు, అదనపు పన్నులు అసలే లేవు అంటున్నారు. కాని పన్నుల రాబడి మాత్రం సంవత్సరం, సంవత్సరానికి విపరీతంగా పెరుగుతున్నది. ప్రజల మీద భారం కాకుండా మరి ఏమిటి? ప్రజల మీద భారాలు వేస్తునే, అదేవిధంగా పేదలకు సంబంధించిన భూముల్ని... (మైక్ కట్ అయినది)

శ్రీ కన్నా లక్ష్మీనారాయణః సీతారాములు గారు, 2003-04కి ముందు, మేము వచ్చిన తరువాత పరిస్థితి గురించి కొన్ని ఎగ్జాంపుల్స్ చెప్పగలరా?

శ్రీ చేరుపల్లి సీతారాములుః అవును సార్, మున్సిపాలిటీ పన్నులు పెంచారు కదా సార్.

శ్రీ కన్నా లక్ష్మీనారాయణః కొన్ని కొన్ని ఎగ్జాంపుల్స్ చెప్పండి సార్.

శ్రీ చేరుపల్లి సీతారాములుః ఎట్లా వచ్చినయో చెప్పండి.

శ్రీ కన్నా లక్ష్మీ నారాయణః అధ్యక్షా, ఎట్లా వచ్చాయంటే, ఇంతకు ముందు అవి పరిపాలకులు, నాయకుల జేబుల్లోకి వెళ్లేవి, ఇవాళ్ల ఆ సొమ్మును ప్రభుత్వ ఖజానాలోకి తీసుకువచ్చాము, అదే తేడా.

ఒక పథకం ప్రకారం మే 14వ తారీకునుంచి అవినీతి, అవినీతి అని 4 సంవత్సరాల నుండి ఎస్టాబ్లిష్ చేయడానికి ప్రయత్నం చేస్తున్నారో, ఈ రోజున ప్రభుత్వం సమర్ధవంతంగా పనిచేసి, ఆదాయాన్ని పెంచుకోగలిగి, ఖజానాకు రావలసిన డబ్బుపోకుండా, ఖజానాకు తీసుకొని వచ్చి సమర్ధవంతంగా తీసుకొని వచ్చినదాన్ని అప్రిషియేట్ చేయాల్సింది పోనిచ్చి, మీ లాంటి సీనియర్ కమ్యూనిస్ట్ నాయకులు విమర్శించడం భావ్యం కాదు. సామాన్య ప్రజలకు ఇన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేస్తూ కూడా సామాన్య ప్రజల మీద ఒక్క రూపాయి పన్నుల భారం వేయకుండా, ఇన్ని కార్యక్రమాలు చేస్తూ, సమర్థవంతంగా రెవెన్యూను ఇంక్రీజ్ చేసుకోగలిగాం.

దానికి మేము చెప్పేదేంటంటే, ఇంతకుముందు ఈ ట్యాక్స్‌లో ఉన్న లూప్ హోల్స్ లీకేజ్ అన్నింటినీ, అరికట్టి, దానిని, ఖజానాకు తీసుకువచ్చే పరిస్థితికి తీసుకొచ్చాము. అది తప్పంటే మీరు చెప్పండి. ఇప్పుడు ఎంత భూముల ధరలు పెరిగినా, భూముల ధరలు పెరుగుతూనే ఉన్నాయి, ఎంత పెరిగింది? 2003-04లో భూమి గజం ధర ఎంత ఉంది, ఇప్పుడు 2007-08లో గజం ఎంత ఉంది? అప్పుడు గజం రు.10 వేలు ఉంటే, ఇప్పుడు లక్ష రూపాయలైయింది.

మ. 2.40

శ్రీ చేరుపల్లి సీతారాములు:- అధ్యక్షా, సరే మంత్రిగారు ఏమీ పన్నులు వేయలేదు అంటున్నారు మరి అయిదు వేల రూపాయలు మద్యం మీద రావడం అంటే అది పేదవాళ్ల సొమ్మా కాదా? 85 వేల మద్యం షాపులుంటే ఇప్పుడు ఒక లక్ష యాభై వేల మధ్యం షాపులయ్యాయి . 5 వేల కోట్ల రూపాయలు దీనిమీద ఆదాయం వస్తోంది. అంటే ఇది పేద ప్రజల మీద వసూలు చేస్తున్నట్లా కాదా అనే విషయాన్ని గౌరవ మంత్రిగారిని అడుగుతున్నాను . ఇదంతా ఎక్కడి నుంచి వచ్చింది అని తర్వాత నేను ఇంకా కొన్ని విషయాలు చెబుతాను . అధ్యక్షా, నా పాయింట్ ఏమిటంటే సుమారు 1 లక్ష 436 కోట్ల రూపాయల బడ్జెట్‌లో పేదవాళ్లకు కేటాయించింది ఎంత? పెద్ద వాళ్లకు కేటాయించింది ఎంత అనే వివరాలు తీయవలసిన అవసరం ఉంది . ఇప్పుడు ప్రభుత్వం చెబుతున్నటువంటిది ఏమిటంటే యస్.సీ ల సంక్షేమం కోసం రూ.2,194 కోట్లు, యస్.టీలకు రూ. 896, కోట్లు, బీ.సీలకు రూ. 892, మైనారిటీల రూ. 181 కోట్లు, మహిళలు మరియు పిల్లలు రూ.702 కోట్లు, ఇతర సోషల్ సెక్యూరిటీ మరియు సంక్షేమ పథకాలన్నీ కలిపి రూ. 1846 కోట్లు మొత్తం 6,712 కోట్లు అంటే మన రాష్ట్రంలో ఉన్నటువంటి అత్యధికమైన జనాభాకు సంబంధించినటువంటి సంక్షేమానికి 6,712 కోట్ల రూపాయలు ఖర్చు పెట్టడం జరుగుతుంది. దీనికి ప్రభుత్వం విస్తృతమైన ప్రచారం చేస్తున్నది. పేదలకు కేటాయించేది తక్కువ, ప్రచారం ఎక్కువ. ప్రచారం చేసుకోండి మాకు అభ్యంతరం లేదు. కానీ అదే సందర్భంలో నేను అడుగుతున్నాను నిజంగా ప్రభుత్వం పారదర్శకంగా ఉండాలంటే పేదలకు ఇచ్చేటటువంటివి ఇన్ని లెక్కలు చెప్పి వాళ్లకు ఇస్తున్న డ్రస్సులతో సహ అన్ని లెక్కలు వేసి లెక్కలు చెబుతున్నారు అధ్యక్షా, కానీ పై వర్గాలకు ఇస్తున్నటువంటి రాయితీలన్నీ 57 + 17 = 72 సెజ్‌లు పెద్ద వాళ్లకు ఇవ్వడానికి ప్రభుత్వం నిర్ణయించింది. ఇప్పుడు 57 plus ఇంకో 17 ఇస్తామన్నారు. దీని మీద అసలు ఎన్ని వేల ఎకరాల భూములు వాళ్లకు ఇచ్చారు? మాకున్నటువంటి అంచనా ప్రకారంగా 54 మొత్తం సెజ్‌లకు మేము లెక్క వేస్తే 32,232.67 ఎకరాల భూమిని ఈ సెజ్‌ల పేరు మీద పారిశ్రామికులకు అందించడం జరిగింది. దాని విలువ లెక్క వేస్తే 13 వేల 315 కోట్ల రూపాయలు అవుతుంది . మరి పెద్ద వాళ్లకు ఇస్తున్న సెజ్‌లు, వాళ్లకు ఇస్తున్న రాయితీలు వాళ్లకు సంబంధించిన రక రకాల ఫెసిలిటీస్‌ను కూడా ఎందుకు లెక్కవేసి చెప్పడం లేదు? పేదవాళ్లవే లెక్కలు చెబుతారా? పెద్దవాళ్లకు ఇచ్చినవి ఎందుకు లెక్కలు చెప్పడం లేదు? కారణం ఏమిటి? నందిగ్రాం అంశం వేరు, ఈ అంశం వేరు, దానికీ, దీనికీ సంబంధం ఏమిటి? అక్కడ బెంగాల్‌లో మీవాళ్లను మాట్లాడమనండి నాకు అభ్యంతరం లేదు.

(అంతరాయం)

సార్ , ఈ కమ్యూనిజం గురించి మాట్లాడిన వాళ్లు, ఎక్కిరించిన వాళ్లు చెత్తబుట్టలో పడ్డారు. ప్రపంచంలో కమ్యూనిస్టుల మాటలను విలువగా, గౌరవంగా తీసుకున్నారు. ఇవ్వాళ కేంద్ర ప్రభుత్వం వామ పక్షాల మద్దతు మీద ఆధారపడి ఉంది . ఇది అసలు పద్ధతి. కాదు సార్ వామ పక్షాల యొక్క మద్దతు మీద ఇవ్వాళ కేంద్ర ప్రభుత్వం మీద ఆధారపడి ఉన్నది. మీరు అది మర్చిపోయి మాట్లాడితే ఎట్లా? ఈ రాష్ట్ర ప్రభుత్వం పోయిన ఎన్నికలలో ఉభయ కమ్యూనిస్టుల సహకారంతోనే అధికారంలోకి వచ్చింది. అది మర్చిపోతే ఎట్లా? ఇదేం పద్ధతి. మీరు పేదవాళ్లకు ఇచ్చినటువంటి పైసా, పై సా లెక్క కడుతున్నారు . పెద్ద వాళ్లకు ఇచ్చే డబ్బును ఎందుకు లెక్క కట్టడం లేదు. అది ఎందుకు ప్రజలకు చెప్పరు అని అడుగుతున్నాను. నిజంగా పారదర్శకత ఈ ప్రభుత్వం పాటిస్తే పెద్ద వాళ్లకు ఇస్తున్న రాయితీల గురించి చెప్పండి. పేదవాళ్లకు ఇస్తున్న రాయితీలను భూతద్దంలో పెట్టి విస్తృతమైన ఖర్చులు పెట్టి ప్రచారం చేసుకోండి మాకేం అభ్యంతరం లేదు. కానీ పెద్దవాళ్లకు ఇస్తున్నటువంటి

రాయితీల సంగతి ఏంటి అనేది నేను అడుగుతున్నాను. ఉదాహరణకు నేను చెబుతున్నాను భూముల గురించి ముఖ్యమంత్రిగారు చెబుతున్నారు ఈ భూములు ఇతరులు స్వాధీనం చేసుకుంటున్నారు అన్యాక్రాంతమవుతున్నాయి, దీన్ని రక్షించలేని పరిస్థితులలో విధిలేని పరిస్థితులలో ఈ భూములు అమ్ముతున్నాం అంటున్నారు . మేం అంటున్నాం అధ్యక్షా ఓబులాపురం గనుల సంగతేంటి. నిజంగా ఓబులాపురం గనులను ఆదాయం ప్రభుత్వానికి తీసుకురావడానికి ప్రయత్నం చేస్తే 50 వేల కోట్ల రూపాయలు ఒక్క ఓబులాపురం గనుల మీద వస్తుంది. అంతే కాదు ఇంకా సిగ్గు పడాల్సిన అంశం ఉన్నది. గత ప్రభుత్వం టన్నుకు రూ.50/- సెస్ ఇస్తే ఈ ప్రభుత్వం వచ్చిన తర్వాత రూ.100/-చేసింది. వంద రూపాయలు చేస్తే కట్టకుండా యజమానులు సుప్రీం కోర్టుకు వెళ్లి స్టే తెచ్చారు. ఇవ్వాల్టి వరకు స్టే వెకేట్ కాలేదు. అంటే గనుల యజమానులకు ఒక రకమైనటువంటి మినహాయింపులు కనీసం వాళ్ల దగ్గర సెస్ వసూలు చేయడానికి సుప్రీం కోర్టుకు పోతే దాని నుంచి వెకేట్ చేయించడానికి డబ్బులు వసూలు చేయడానికి ర ప్రభుత్వం చొరవ చేయడం లేదు. పేదల భూములు మాత్రం ఊడగొట్టి అమ్మేయడం ఏ విధంగా న్యాయం? అందుకనే మేం అడుగుతున్నాం పారిశ్రామిక అధిపతులకు, కాంట్రాక్టర్లకు అదే విధంగా ఈ ఓబులాపురం గ్రామ యజమానులలాంటి వారికి వీళ్లకి ఇస్తున్నటువంటి ప్రతి పైసా ప్రతి రాయితీ మీరు లెక్క కట్టండి ఈ ప్రభుత్వం పేదల పక్షంగా ఉందా, బలిసినవాళ్ల పక్షంగా ఉందాలని అర్థం కావడానికి అవకాశం ఉంది. ఈ లెక్కలు చెబితే ప్రజలు అర్థం చేసుకుంటారు. ఆ విధమైన లెక్కలు చెప్పాలని నేను ఈ సందర్భంగా విజ్ఞప్తి చేస్తున్నాను. అదే విధంగా బ్యాంకులు ఉన్నాయి అధ్యక్షా, పెద్దవాళ్లు బ్యాంకులను ఎన్ని రకాలుగా ఉపయోగించుకుంటున్నారు? అసలు మొత్తం జాతీయ బ్యాంకులు, ప్రైవేట్ బ్యాంకులు ఎన్ని, ఈ బ్యాంకులు ఇతరులకు ఎన్ని అప్పులు ఇస్తారు, పేదవాళ్లకు ఎన్ని అప్పులు ఇస్తున్నారు. అసలు ఆ వడ్డీ రాయితీ ఎంత మంది పెద్దవాళ్లు పొందుతున్నారు. ఈ లెక్కలు కూడా చేయాలి. అప్పుడే నిజమైన పారదర్శకత ప్రజలకు అర్థమవుతుంది. ఇది పెద్దల ప్రభుత్వమా, పేద ప్రభుత్వమా అర్థం చేసుకోవడానికి అవకాశం ఉంటుంది. పాపం పావలా వడ్డీ కోసం పెద్ద ప్రచారం జరుగుతుంది కానీ మాకేం అభ్యంతరం లేదు. కానీ పైవాళ్లు అనుభవిస్తున్నటువంటి అనుభవాలను లెక్కల్లోకి తీసుకోకుండా వాళ్లకు ఇస్తున్నటువంటి రాయితీలు తీసుకోకుండా పేద వాళ్ల విషయంలో మాత్రం చెప్పే పరిస్థితి వస్తున్నది. అందువల్ల ఆ విషయాలను కూడా బయటికి తీయాలని ప్రజలకు తెలియజేయాలని నేను ఈ సందర్భంగా తమరి ద్వారా విజ్ఞప్తి చేస్తున్నాను. అదే విధంగా ఈ బడ్జెట్‌కు సంబంధించినటువంటి విషయాలు కనుక పరిశీలిస్తే అసలు ఈ పేదలకు ఇచ్చేది చాలా తక్కువ. అందులో ఖర్చు పెట్టేది ఇంకా చాలా తక్కువ. ఉదాహరణకు 2006-2007లో SC, STలకు ఇచ్చిన నిధుల నుంచి 31.71 శాతం ఖర్చు పెట్టలేదు. మరి ఇచ్చేది తక్కువ, ఖర్చు పెట్టేది తక్కువ. అందుకే నోడల్ ఏజెన్సీ అడిగాం . ఈ నిధులన్నీ నొడల్ ఏజెన్సీకి జమచేసి నోడల్ ఏజెన్సీ ద్వారా ఖర్చు పెట్టాలని మేం డిమాండ్ చేయడం జరిగింది, కాని ప్రభుత్వం దానికి అంగీకరించలేదు . అదే విధంగా దళితులకు సంబంధించినటువంటి విషయంలో 1600 కోట్ల రూపాయలు ఖర్చు పెట్టాలి లెక్క ప్రకారం 16.2 శాతం . అదే విధంగా గిరిజనులకు 6.6 శాతం అన్నారు. పోయిన సంవత్సరం 70 కోట్ల రూపాయలు విడుదల చేయలేదు . ఇచ్చింది తక్కువ, 70 కోట్ల రూపాయలు విడుదల కానటువంటి పరిస్థితి ఉన్నది . అదే విధంగా మైనారిటీలకు 175 కోట్లు ఇచ్చారు. మేం అడుగుతున్నాం వక్ఫ్ భూములను కొన్ని వందల ఎకరాల భూములను అమ్ముకున్నారు . ఒక్కొక్క ఎకరం 30 కోట్లు, 40 కోట్ల రూపాయలకు అమ్ముతున్నారు . వీళ్లకి ఇచ్చింది ఎంత అధ్యక్షా, రూ:175 కోట్లు 5 ఎకరాల

భూమి అమ్ముకున్న పైసలు కావు . మరి ఇది న్యాయమా? మైనారిటీస్‌కు సంబంధించినటువంటి జనం సుమారు 8 శాతం ఉన్నారు . 8 శాతం జనాభా నిష్పత్తి ప్రకారంగా వాళ్లకు నిధులు కేటాయించాలంటే రూ. 175 కోట్లు ఇవ్వడం సమంజసమా? దాన్ని ఎందుకు పెంచకూడదు అని అడుగుతున్నాం . దీన్ని పెంచడం ద్వారా మైనారిటీలకు తగిన న్యాయం కల్పించాలని నేను ఈ సందర్భంగా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను. అదే విధంగా వెల్ఫేర్ అందించవలసిన అవసరం ఉన్నవారు సుమారు 4 కోట్ల మంది ప్రజలు సార్ 94 కులాలు 64 రకాల వృత్తులు చేసుకొని బ్రతుకుతున్నారు . ఇందులో ఒక్కొక్కరిని గనుక మనం లెక్కలు తీస్తే ఫెడరేషన్‌లకు 2007-2008లో సుమారు 30 లక్షల మంది రజకులకు రూ. 75 లక్షలు కేటాయించారు, 40 లక్షలు ఖర్చు పెట్టారు . 2008-2009లో 1 కోటి 18 లక్షలు ఇచ్చారు .

మ. 2.50

శ్రీ చేరుపల్లి సీతారాములు: 2007-08వ సంవత్సరం లెక్కల ప్రకారం రజకులు సుమారు 30 లక్షల మంది వుంటారు. బడ్జెటులో 75 లక్షల రూపాయలు కేటాయించారు. 40 లక్షల రూపాయలు ఖర్చు పెట్టారు. 2008-09వ సంవత్సరంలో రూ.1.18 కోట్లు ఇచ్చారు. ఎంత ఖర్చు పెడతారో, ఏమి సంగతో చూడాల్సినటువంటి అవసరం వుంది. 30 లక్షల మంది రజకులకు ఈ విధమైనటువంటి కేటాయింపులు జరపడమనేది న్యాయమైనటువంటి విషయమేనా? నాయి బ్రాహ్మణులు సుమారు 20 లక్షల మంది వుంటారు. 2007-08వ సంవత్సరంలో 38 లక్షల రూపాయలు కేటాయించారు. 18 లక్షల రూపాయలు ఖర్చు పెట్టారు. 2008-09వ సంవత్సరంలో 70 లక్షల రూపాయలు కేటాయించారు. మరి ఇది ఏమి న్యాయం? తిరుపతిలో క్షవరం చేస్తే, ఆ వెంట్రుకలు అమ్ముకుంటే వంద కోట్ల రూపాయలు వస్తయని నిన్న తిరుమల తిరుపతి దేవస్థానం వారి బడ్జెటులో చెప్పారు. అందులో సగం పైసలైనా, వెంట్రుకలు కత్తిరిస్తే వచ్చిన పైసలల్లో సగం పైసలన్న ఆ నాయి బ్రాహ్మణులకు ఇవ్వాలనా, వద్దా. ఈ ప్రభుత్వం ఆలోచించాలనా, వద్దా. ఈ విషయములో ప్రభుత్వం తెలియజేయాల్సినటువంటి అవసరం వుంది. అదే విధంగా గొర్రెలు, మేకల ఫెడరేషన్ వుంది. 15 కోట్ల రూపాయలు కేటాయించారు పోయినసారి. పైసా ఖర్చు పెట్టలేదు. అకౌంటు కూడా ఓపెన్ చేయలేదు. యాదవ కమ్యూనిటి, ఆంధ్ర రాష్ట్రములో బలమైన కమ్యూనిటి. సంఖ్యా రీత్యా, సుమారు పది లక్షల కుటుంబాలున్నాయి. వాళ్లకు డబ్బులు ఇస్తారు. అకౌంటు ఓపెన్ చేయరు. దాని మీద నిర్లక్షమా? కాదా? మరి ఈ విధమైనటువంటి పరిస్థితి వుంది. ఈ 2008-09వ సంవత్సరంలో ఆ ఫెడరేషన్‌కు అసలు డబ్బులే కేటాయించలేదు. ఇది చాలా దారుణమైనటువంటి విషయము. అదే విధంగా ఈ మత్స్య శాఖకు సంబంధించి సుమారు 20 లక్షల కుటుంబాలున్నాయి. పోయినసారి 68 కోట్ల రూపాయలు కేటాయించారు. ఐదు కోట్ల రూపాయలు ఖర్చు పెట్టారు. ఇప్పుడు రూ. 97.88 కోట్లు కేటాయించడం జరిగింది. ఇప్పుడు ఎంత ఖర్చు పెడతారో తెలియనటువంటి పరిస్థితి. మత్స్య కార్మికులు లక్షలాది మంది వున్నారు. వాళ్ల పరిస్థితి దయనీయంగా వుంది. కానీ ఈ విధమైనటువంటి, బడ్జెటు, ఖర్చులు చూస్తే బాధకరమైనటువంటి పరిస్థితి వున్నది. అదే విధంగా చేనేత రంగానికి సంబంధించి నిన్న మంత్రి గారు చెప్పారు, రక, రకాల పథకాలని. అన్ని కేంద్ర ప్రభుత్వ పథకాలే. రాష్ట్ర ప్రభుత్వ పథకాలు అరకొర వున్నాయి తప్ప, అన్ని కేంద్ర ప్రభుత్వానికి సంబంధించినటువంటి పథకాలే

ఎక్కువగా వున్నటువంటి పరిస్థితి. మౌళికమైనటువంటి సమస్యలు పరిష్కారం చేయకుండా పై, పై మెరుగులు దిద్దేటటువంటి కార్యక్రమం తీసుకుంటున్నారు. అందుకనే, ఆ విషయాన్ని కూడా నేను తమరి దృష్టికి తీసుకు వస్తున్నాను. కల్లు, గీతకు సంబంధించి సుమారు పద లక్షల కుటుంబాలున్నాయి. గత నాలుగు సంవత్సరాల నుంచి కేటాయింపులే లేవు. ఉన్న కల్లు దుకాణాలు పోయినాయి. దాని మీద ఆధారపడ్డ సుమారు ఏడు, ఎనిమిది లక్షల మంది ఉపాధి పోయినటువంటి పరిస్థితి వున్నది. ఈ రాష్ట్రంలో ఒక పెద్ద కమ్యూనిటి. అనేక లక్షల మంది ఆ వృత్తి మీద ఆధారపడి బ్రతుకుతున్నారు. వాళ్ల పరిస్థితి చాలా దారుణంగా వుంది. ఇది వరకు ప్రభుత్వం, చెట్ల మీది నుంచి పడి చనిపోయిన వాళ్లకు ఎక్స్‌గ్రేషియా ఇచ్చేది. ఇప్పుడు అది ఎత్తివేసి, ప్రవేటు భీమా సంస్థలకు అప్పగించింది. దాని వల్ల అనేక రకాల ఇబ్బందులు ప్రవేటు భీమా సంస్థలకు ఇవ్వడం ద్వారా పడే పరిస్థితి వారిది. రకరకాల చిక్కులు పెడుతున్నారు వారు. వారికి న్యాయం జరుగుట లేదు. అందుకనే ఈ విషయాన్ని కూడా ప్రభుత్వం దృష్టిలో వుంచుకోవాలని ఈ సందర్భంగా తమరి దృష్టికి తీసుకువస్తున్నారు. అదే విధంగా కమ్మరి, వడ్రంగి, స్వర్ణకారులు, దర్జీలు, ఇంకా విశ్వ బ్రాహ్మణులకు సంబంధించి ఒక ఫెడరేషన్ పెట్టాలని చాలా కాలం నుంచి అడుగుతున్నారు. దానికి సంబంధించి ఇప్పటి దాకా ఏమి చర్య లేదు. ఆ విధమైనటువంటి చర్యలు చేపట్టాలని, ఈ సందర్భంగా నేను కోరుతున్నాను. ఇక ముఖ్యమైనటువంటి విషయం, ప్రభుత్వం జల యజ్ఞానికి సంబంధించినటువంటి విషయం చెబుతున్నాను. ఈ జలయజ్ఞానికి సంబందించిన విషయాల్లో ప్రభుత్వం 14 లక్షల ఎకరాలకు నీళ్లు ఇచ్చామని చెప్పారు. ఇప్పుడే రామయ్య గారు లెక్కలు చెప్పారు. అంతకు ముందు మంత్రి గారు మాట్లాడుతున్నప్పుడు నేను కూడా లెక్కలడిగాను. మళ్లీ ఆ వివరాలల్లోకి పోవాల్సిన అవసరం లేదు. ఏది వున్నా బీడు భూములు పెరిగిపోతున్నాయి. సేద్యం పెరగలేదు. గ్యాప్ ఆయకట్టు పెరిగిపోతున్నది. ఈ విషయాలన్ని నేను ఇది వరకే మంత్రి గారికి చెప్పాను. దానికి వారు సమాధానం కూడా చెప్పడం జరిగింది. అంటే ప్రభుత్వం పెడుతున్నటువంటి డబ్బులకు, చేస్తున్నటువంటి ప్రచారానికి అనుగుణంగా ఆహారోత్పత్తి గాని, అదే వ్యవసాయ సేద్యమయ్యే భూములు పెరగడం గాని లేదు. ఇట్లాంటి విషయాలల్లో మాత్రం ప్రభుత్వం చెప్పినటువంటి అంకెల్లోనే ఆ వ్యత్యాసం ఉంది. ఇంత ఖర్చు పెట్టి, ఇన్ని ప్రాజెక్టులన్నప్పుడు ఎందుకు పెరగడం లేదు. ఇది ఆలోచించాల్సినటువంటి అవసరం వుంది.అదే విధంగా ముఖ్యమంత్రి గారు చెబుతూ వున్నారు. సమగ్రాభివృద్ధి కోసం ఒక కమిటి వేద్దామని. మా పార్టీ మొదటి నుంచి చెప్పింది. సమగ్రాభివృద్ధి కోసం సమగ్రమైనటువంటి దృక్పథాన్ని ప్రదర్శించండి. ఆర్డర్ ఆఫ్ ప్రయారిటీగా ప్రాజెక్టులు నిర్మించండి. ఆ విధంగా ఏ ప్రాంతంలో అభివృద్ధి వెనుకబడివున్నా, అన్ని ప్రాంతాల్లో అభివృద్ధి చేయడానికి అవకాశం వుంది అని చెప్పాం . కానీ ముఖ్యమంత్రి గారు చివరి దశలో ఇప్పుడు చెబుతున్నారు. దాన్ని ఎవరూ నమ్మే పరిస్థితిలో లేరు. నిజంగా ఈ చిత్తశుద్ధి వుంటే, ఈ గవర్నమెంటు వచ్చిన క్రొత్తలోనే ఒక సమగ్రమైనటువంటి దృక్పథంతో, సమగ్రమైనటువంటి జల విధానాన్ని ఆధారం చేసుకుని ప్రాజెక్టులు కట్టి వుంటే ఇవాళ తెలంగాణా ప్రాంతంలో, గోదావరి మీద కట్టేటటువంటి ప్రాజెక్టులు పూర్తి అయ్యేవి. వెనుకబడినటువంటి ప్రాంతాల్లో అభివృద్ధికావడానికి అవకాశం వుండేది. ఆవిధమైనటువంటి చర్యలు తీసుకోకపోవడము వలన చాలా నష్టం జరిగింది. ఇప్పుడు చెప్పడం వలన ప్రయోజనం లేదు.

(అంతరాయం)

శ్రీ చేరుపలి సీతారాములు: సార్, ఉదాహరణకు మా నల్లగొండ జిల్లాలో శ్రీశైలం సొరంగాన్ని మొదలు పెట్టారు. ఐదు సంవత్సరాలల్లో పూర్తి చేస్తామని, రూ. 280 కోట్లు దానికి కేటాయించి నాలుగు సంవత్సరములు అయినది. ఆ మొత్తంలో 200 కోట్ల రూపాయులు ఖర్చు మాత్రమే పెట్టడం జరిగింది.

(అంతరాయం)

అదే విధంగా ఈ మహిళాభ్యుదయానికి సంబంధించినటువంటి విషయం . 2006 వ సంవత్సరంలో గృహ హింస రక్షణ చట్టం వచ్చింది. కానీ ప్రభుత్వం ప్రత్యేకమైనటువంటి బడ్జెటు గాని, యంత్రాంగం గాని, ఏర్పాటు చేయలేదు. ఆ విషయములో బడ్జెటుగాని, యంత్రాంగాన్ని గాని ఏర్పాటు చేయాలని కోరుతున్నాం . తరువాత అసంఘటి త రంగ కార్మికులు సుమారు కోటి మందికి పైగా వున్నారు. వీరికి ఏ విధమైన రక్షణ లేదు. ఆ రక్షణ పరమైన, చట్టపరమైనటువంటి చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా తమరిని కోరుతున్నాను. అదే విధంగా అంగన్‌వాడి వాళ్లు ఒక లక్ష నలభై ఏడు వేల మంది. అదే గ్రామసేవకులు నలభై తొమ్మిది వేల మంది, విద్యా వాలంటీర్స్ డెభై ఐదు వేల మంది. నిరంతర విద్యా ప్రేరకులు ముప్పై ఒక్క వేల మంది. కమ్యూనిటి హెల్త్ వర్కర్స్ ఇరవై ఐదు వేల మంది ఉన్నారు. ఈ విధంగా పారితోషికం పేరు మీద సుమారు 85 లక్షల మందికి, సర్కార్ మంచి, మంచి పేర్లు పెట్టడం జరిగింది. పారితోషికం అని, గౌరవ వేతనమని పెట్టారు. చాలా తక్కువ జీతాలతో బ్రతుకుతున్నారు. వాళ్ల జీతాల్లో మార్పు రావాలి. చట్టాల్లో మార్పు రావాలి. తగిన చట్టాలు చేసి, వారి బ్రతుకుల్లో మార్పులు తీసుకురావడానికి ప్రభుత్వం ప్రయత్నం చేయాల్సినటువంటి అవసరం ఉంది. చివరిలో ఒక అంశం కోనేరు రంగారావు గారు పెద్దలు ఇక్కడే వున్నారు. వారి రిపోర్టును ఇంతవరకు అమలు చెయటం లేదు. ఆ రిపోర్టును అమలు చేయాలి. అసైన్డ్ భూములు ఎన్ని స్వాధీనం చేసుకున్నారు? ఎన్ని పంపిణి చేశారు. విషయమై ఇప్పటివరకూ చెప్పలేదు. ఈ విషయములో కూడా పెద్దలు రంగారావు గారు ఇక్కడే వున్నారు కాబట్టి.

(అంతరాయం)

మిస్టర్ డిప్యూటీ ఛైర్మన్: నెక్స్టు వెంకట రమణా రెడ్డి, ఇంకా ఇరవై మంది మాట్లాడాల్సిన వారు వున్నారు ఏమి చేయాలి. సీతారాములు గారు, మీ మాటలకు మంత్రి రంగారావు గారు రియాక్టు అవుతున్నారు.

శ్రీ కోనేరు రంగారావు: సీతారాములు గారు, మీరు కోరినటువంటి ప్రతిది కూడా అమలు జరుగుతుంది. మీరు కమీషన్‌ను వేయమన్నారు. కమీషన్‌ను వేశారు. ఒక మంచి ఆఫీసర్‌ను వేశారు. ఒక జాయింట్ కలెక్టరును వేశారు, ప్రతి జిల్లాకు. ఇవన్ని కూడా ప్రాసెస్‌లోని మతలబులు కాదు గదా గబాలున జరగడానికి. మా రిపోర్టు నూటికి నూరు పాళ్లు అమలు జరపాలనేటటువంటి ఖచ్చితమైన ఉద్దేశంతో ముఖ్య మంత్రి గారు వున్నారు. ఆయనే కమిటిని వేసింది. ఆయనే ఆ కమిటి సిఫారసులను ఆమోదించారు. ఆయనే, మీరు కమీషన్‌ను వేయమంటే వేశారు. అది ఇప్పుడు ప్రాసెస్‌లో వుంది. తప్పకుండా కమిటి రిపోర్టును అమలు జరిపి దాని సత్ఫలితాలు ప్రజలకు తేవాలనే ఉద్దేశంతో, చిత్త శుద్ధితో, అంకిత భావంతో ముఖ్య మంత్రి గారు వున్నారు.

శ్రీ సి.హెచ్.సీతారాములు : అధ్యక్షా, ముఖ్యమంత్రి గారు మూడు మాసాల్లో అసైన్డ్ భూములు బయటికి తీస్తాం, పంపిణి చేస్తామని చెప్పారు. భూములను స్వాధీనం చేయకపోతే కేసులు పెడతామని అన్నారు. ఇవాళటి వరకూ ఎన్ని భూములు బయటికి వచ్చినాయి. ఎంత పంపిణి చేశారు. అసైన్డ్‌భూములకు సంబంధించిన వివరాలు ఇవ్వలేదు. వాటిని పూర్తి చేయాలని కోరుతున్నాం . చివరిలో కాగ్ నివేదిక అనేక అంశాల్లో అవినీతికి సంబంధించిన అంశాల గురించి చెప్పినది. అదే విధంగా పోలీసులకు సంబంధించి ఒక అంశం . పోలీసు బలగాల ఆధునీకీకరణ కోసం సుమారు 99 కోట్ల రూపాయలు కేటాయిస్తే, 80 కోట్ల రూపాయలు ఇప్పటికి ఖర్చు కాకుండా నిరూపయోగంగా వున్నాయని కాగ్ నివేదికలో చెప్పడం జరిగింది. అందుకనే కాగ్ నివేదికను కూడా ప్రభుత్వం దృష్టిలో పెట్టుకుని లోపాలను సవరించుకుని ప్రజానుకూలమైనటువంటి నిర్ణయాలు తీసుకోవాలని తమరి ద్వారా విజ్ఞప్తి చేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

మ.3-00

అధ్యక్షా, పోలీసుల గురించి ఒక్క అంశం. పోలీసు బలగాల ఆధునికీకరణ కోసం రూ.99 కోట్లు కేటాయిస్తే, సుమారు రూ.80 కోట్లు ఇప్పుటికీ ఖర్చు కాకుండా ఉన్నాయని, కాగ్ నివేదికలో చెప్పారు. కాగ్ నివేదికను దృష్టిలో ఉంచుకుని, ఆ లోపాలను సవరించుకుని ప్రజానుకూలమైన నిర్ణయాలు చేయాలని కోరుతూ విరమిస్తున్నాను.

శ్రీ జి. వెంకట రామ రెడ్డి : అధ్యక్షా, 2008-09 సంవత్సరం బడ్జెటు అన్ని విధాలా పూర్తిగా ప్రజలను దృష్టిలో ఉంచుకుని, ఈ రాష్ట్రంలో ఉండే పేద ప్రజల సంక్షేమాన్ని ప్రత్యేకంగా దృష్టిలో ఉంచుకుని రూపొందించిన బడ్జెటుగా గౌరవ ఆర్థిక శాఖామంత్రి గారు రూపొందించారని చెప్పడంలో ఏ మాత్రం అనుమానం లేదు. ముఖ్యంగా ఈనాడు గ్రామాలలో 70 శాతం మంది ఏ వృత్తి పైన ఆధారపడి జీవనం సాగిస్తున్నారో, వారిని పైకి తీసుకురావాలనే ఉద్దేశ్యంతో వ్యవసాయ రంగాన్ని ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 4 సంవత్సరాలనుంచి నిర్విరామ కృషి చేయడం వల్ల ఆహారోత్పత్తి గణనీయంగా పెరిగిందనడానికి ఈ రాష్ట్ర ప్రభుత్వ బడ్జెట్‌లో పొందుపరచిన అంశాలను చెప్పకతప్పదు. 2004-05 లో 6 వ స్థానంలో ఉన్న మన రాష్ట్రం 2005-06 నాటికి 3 వ స్థానానికి రావడం రాష్ట్ర ప్రభుత్వ చర్యల వల్లనే అయ్యాయి. ముఖ్యంగా ఆహారోత్పత్తి సామర్థ్యం కూడా 1 లక్షా 80 వేల మెట్రిక్ టన్నులకు పెరిగింది. అ విషయాన్ని గుర్తు చేస్తూ, ముఖ్యంగా వ్యవసాయరంగంలో పెట్టుబడులు పెట్టడం ద్వారా మంచి ఫలితాలు ఇవ్వడానికి 3 శాతం వడ్డీకి రూ.310 కోట్లు బడ్జెటులో కేటాయించడం; కేంద్ర ప్రభుత్వంతో కృషి వికాస యోజన పథకం ద్వారా రూ. 400 కోట్లు చేయడం; అలాగే గ్రామీణ మహిళలను దృష్టిలో ఉంచుకుని, కేవలం వ్యవసాయానికే కాకుండా, వ్యవసాయ ఆధారంగా ఉండే పాడి పరిశ్రమను అభివృద్ధి చేయడం ద్వారా మహిళలను స్వయం సమృద్ధి చేసి, అభివృద్ధి చేయాలనే ఉద్దేశ్యంతో ఈ రోజు రూ. 200 కోట్లు 50 శాతం సబ్సిడీ పై పశు సంవర్ధక శాఖకు, పాడి పరిశ్రమకు పెట్టడం జరిగిందని గుర్తు చేస్తూ ; ముఖ్యంగా గత ప్రభుత్వం ఏ రంగాన్నైతే విస్మరించిందో ఆ వ్యవసాయ రంగం, ఆ నీటి పారుదల రంగాలలో ఉన్న రైతులకు మనోధైర్యం కోల్పోయి, దిక్కులేని పరిస్థితులలో, గోదావరి, కృష్ణా జీవనదులు ప్రవహిస్తూ వున్నప్పటికీ ఆ నీటిని ఉపయోగించుకోలేక, రైతులు ఆత్మహత్యలు చేసుకోవడమే కాకుండా, ఈ వృత్తిని చేయడం వల్ల భవిష్యత్తు లేదని, ఎంతోమంది రైతులు ఆ వృత్తిని వదలుకునే పరిస్థితులలో మన ప్రియతమ ముఖ్యమంత్రి గారు వచ్చి, జల యజ్ఞం కార్యక్రమాన్ని నిర్వి

రామంగా ముందుకు తీసుకువెడితూ, రాష్ట్రంలో ఉండే పెండింగ్ ప్రాజెక్టులను పూర్తి చేయడానికి గట్టిగా కృషి చేస్తున్న సందర్భంలో ఇప్పటికే లక్షల ఎకరాల భూమి సేద్యానికి వచ్చింది. రాబోయే రోజు లలో రాష్ట్రం హరితాంధ్రప్రదేశ్ అవుతుందనడంలో అనుమానం లేదు. ఉదాహరణకు, గత ప్రభుత్వం దేవాదుల ఎత్తిపోతల ప్రాజెక్టును ప్రచారంతో ప్రారంభించి, వారి పరిపాలనలో కేవలం ప్రచారానికే కాలాన్ని వెచ్చించారు తప్ప, దేవాదులపై కన్నెత్తి చూడకపోతే, ఈ ప్రభుత్వం 4 సంవత్సరాలు కాక ముందే ట్రయల్‌రన్ పూర్తి చేసింది. వరంగల్లులో ప్రజానీకానికి మొత్తం దేవాదుల ద్వారా నిత్యం కరు వుతో వుండే జనగామ, చేర్యాల, ఘనపూర్ ప్రాంతాలకి సాగు నీరు వస్తుందన్న విశ్వాసం ప్రజలలో కలు గుతోంది. రాజశేఖర రెడ్డి గారి నేతృత్వంలో ఈ ప్రాంతంలో బీడు భూములన్నింటినీ సాగులోనికి తీసు కువచ్చే ప్రయత్నం చేస్తూ ఉంటే, అవకాశం వచ్చినపుడు ఈ ప్రాజెక్టుల గురించి ఏమీ పట్టించుకోని వారు, అవినీతి పేరు మీద ప్రభుత్వాన్ని అప్రదిష్ట పాలు చేయాలని ప్రయత్నం చేస్తున్నారు. ఏది ఏమ యినప్పటికీ ఈ రాష్ట్రంలో తప్పకుండా రాజశేఖర రెడ్డి గారి నేతృత్వంలో ప్రవేశపెట్టిన ఈ బడ్జెటులో కేవలం వ్యవసాయమే కాకుండా, వ్యవసాయ ఆధారిత రంగాలకు పేదవారికి మంచి భవిష్యత్తు ఉండా లనే ఉద్దేశ్యంతో ఈ రోజు ప్రవేశపెట్టిన పెన్షను కార్యక్రమాల వల్ల ఎంతోమంది వృద్ధులు, వితంతువులు, వికలాంగుల హృదయాలలో నమ్మకం కలిగింది. తాము కూడా గౌరవంగా బ్రతకగలమనే నమ్మకం రాజ శేఖర రెడ్డి గారు వారిలో తీసుకువచ్చి రూ.200 ఇవ్వడం వల్ల చాలా మందికి ఒక పూట మంచిగా అన్నం తినే పరిస్థితి ఈ ప్రభుత్వంలో ఏర్పడింది. పేదవారి స్టేటస్ బాగుపడటమే కాకుండా, వారు తలదాచు కోడానికి ఈ రాష్ట్ర ప్రభుత్వం గత 3 సంవత్సరాల నుంచి పెద్ద ఎత్తున గృహ నిర్మాణాలకు నిధులు కేటా యించి ఇళ్లు కట్టిస్తున్న విషయం వేరే చెప్పనక్కరలేదు.

రాబోయే కాలంలో ఒక మంచి వాతావరణం కల్పించడం కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రయత్నం చేస్తోంది. ముఖ్యంగా ఈ రోజు ఏరోప్లేన్ అనేది ఏ ఉన్నత వర్గాల వారికో, డబ్బున్న వారికో అని కాకుండా, ప్రపంచం అంతా ఒకటి అయిన ఈ పరిస్థితులలో, అన్ని జిల్లాలలో విమానయాన సౌకర్యాలు కల్పించడానికి ఒక కార్పొరేషన్ ఏర్పాటు చేసినందుకు ఈ సభ ద్వారా వారిని అభినందిస్తూ ; మంచి వైద్యం అందించడం కోసం ఈ రాష్ట్రంలో సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్సును గుంటూరు, వరంగల్, కర్నూలు పట్టణాలలో ఏర్పాటు చేసే కార్యక్రమంతో ముందుకు పోతున్నాము. అంతేకాకుండా ఈ రోజు అన్ని వర్గాలతోబాటు గిరిజనులు, గిరిజనుల అవసరాలకు రాష్ట్ర ప్రభుత్వం బడ్జెటులొ అనేకమైన కార్యక్రమాలు పొందుపరిచి, రాష్ట్రంలో అన్ని వర్గాల అభివృద్ధిని చేస్తోంది.

అలాగే ఓడల అభివృద్ధి కొరకు రూ. 62 కోట్ల 24 లక్షలను కేటాయించడం వల్ల రాష్ట్రంలో ట్రాన్సుపోర్టు వ్యవస్థను మెరుగుపరచడంతో బాటు, అతి తక్కువ ధరతో విదేశాలకు, ఇతర దేశాలలో వుండే ప్రాంతాలకు ఎగుమతి చేయడానికి వీలుగా ఈ మొత్తాన్ని పొందుపరచడం జరిగింది.

అలాగే విద్యుత్ రంగం చూస్తే, ఉచిత విద్యుత్‌ను రైతులకు ఇవ్వడంతో బాటు, పారిశ్రామిక అవసరాలకు విద్యుత్ ఛార్జీలను గతంలో ఉన్నదానికి కంటే తగ్గించడం వల్ల పారిశ్రామిక రంగానికి పెద్ద పీట వేసిందన్న విషయాన్ని గుర్తు చేస్తూ, ముఖ్యంగా గ్రామాలలో ఉండే గర్భిణీ స్త్రీలను, చిన్న పిల్లల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని, ఈ రోజు అంగన్‌వాడీ సెంటర్లను అన్ని గ్రామాలలో పెట్టడంతో బాటు ఈ రాష్ట్రంలో కొత్తగా 6,470 పెట్టడం ద్వారా మహిళలకు, పిల్లలకు మంచి అవకాశాలు కల్పిస్తూ,

రూ.4,471 కోట్లను ఈ కార్యక్రమం కొరకు పొందుపరచినందుకు ఈ రాష్ట్ర ప్రభుత్వాన్ని అభి నందించక తప్పదు.

మ.3.10

రాష్ట్ర ప్రభుత్వంలో ఎన్నో మంచి కార్యక్రమాలతోబాటు, రాష్ట్రాభివృద్ధి ముందుకుపోతున్నది. విద్య పట్ల రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకమైన దృష్టితో ముందుకు వెళుతోంది. ప్రతి జిల్లాలొ యూనివర్శిటి కావాలి. అన్ని జిల్లాల్లో యూనివర్శిటీలు పెట్టడానికి పూనుకొన్నా ప్రస్తుతం నాలుగు జిల్లాల్లో యూనివర్శిటిలు ఎర్పాటు చేయడానికి ఈ సంవత్సరం బడ్జెట్ లో రూ.15 కోట్లు పొందుపరిచి నందుకు ప్రభుత్వాన్ని అభినందిస్తున్నాను. గిరిజన ప్రాంతాల్లో ఐదు డిగ్రీ కళాశాలలను ఎర్పాటు చేయ డంతోబాటు, గ్రామీణ ప్రాంతాలలో వైద్య రంగానికి పెద్ద పీట వేసి ముందుకు వెళుతున్నాము. గ్రామీ ణాభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం పెద్ద ఎత్తున నిధులు కేటాయించి ముందుకు తీసుకు వెళుతోంది. రాబోయే తరాల వారిని అభివృద్ధి పథంలోకి తీసుకువెళ్లే బడ్జెట్ ఇదని చెప్పక తప్పదు. పేద ప్రజానీకం ఏదైతే కలలు కంటారో, ఆ కలలను నిజం చేసే విధంగా ఈ బడ్జెటు ఉందని చెపుతున్నాను. నాకు ఈ అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

శ్రీమతి పుల్లపద్మావతి : అధ్యక్షా, 2008-09 వ సంవత్సరానికి ప్రవేశ పెట్టిన బడ్జెటు ఇది. ఇది పేదల, బడుగు, బలహీన వర్గాల బడ్జెట్. డా. వై.ఎస్. రాజశేఖరరెడ్డి గారి నాయకత్వంలో మేము కౌన్సి ల్ కి వచ్చి ప్రజా ప్రతినిధిగా మాట్లాడడం నాకు గర్వకారణంగా ఉంది. మాకు ఈ అవకాశం కల్పించిన ముఖ్యమంత్రి గార్కి నా కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. దాదాపు 70% జనాభా వ్యవసాయంపైన ఆధారపడి ఉంది. మన ముఖ్యమంత్రి గారు రైతుల సంక్షేమమే ధ్యేయంగా పెట్టుకొని పనిచేస్తున్నారు. 1995 నుండి 2004 వరకు వ్యవసాయ రంగానికి, సాగునీటి రంగానికి బడ్జెటు తగ్గించారన్న విషయం స్టాటిస్టిక్స్ని పరిశీలిస్తే అర్ధమౌతోంది. రాజశేఖరరెడ్డి గారు రైతులు పడుతున్న బాధలను చూసి, అధ్య యనం చేసి వ్యవసాయ సాగునీటి రంగాలను బలోపేతం చేయాలని నిర్ణయించి, అనేక కార్యక్రమాలను చేపట్టడం జరిగింది. రాష్ట్రంలో ఉన్న ప్రతి నేలా తడవాలని, రైతుల కళ్లలో ఆనందం చూడాలన్న ఉద్దే శ్యంతో ఇంత పెద్ద బడ్జెట్ను రూపొందించారు. ప్రాజెక్టుల నిర్మాణం చేపడుతుంటే, ఎంతో మంది అడ్డు పడుతున్నా, దుశ్చర్యలకు పాల్పడుతున్నా వెనకడుగు వేయక ముందుకు వెళుతున్నారు. సాగునీటి రంగానికి రూ. 16500 కోట్లు ఇచ్చారు. వ్యవసాయానికి రూ. 16600 కోట్లు ఇచ్చారు. ఇది రైతుల ప్రభుత్వం అని దీన్నిబట్టే అర్ధమౌతోంది. ఇది వాస్తవం. వేలాది కోట్ల రూపాయలతో చిన్న మధ్యతరహా ప్రాజెక్టులు ఎన్నో చేపట్టారు. అవి పూర్తి అయితే మన రాష్ట్రం 'ధనాంధ్ర ప్రదేశ్'గా మార్చడాన్ని ఏ శక్తి ఆపలేదు. ప్రస్తుతానికి 14.25 లక్షల ఎకరాల ఆయకట్టుని మనం వృద్ధిలో తీసుకొన్నాము. విత్తనం నాటితేనే కదా ఫలాలు వచ్చేది. ఆ విత్తులను వారి హయాంలో ఎందుకు నాటలేదని అడుగుతున్నాను.

మహిళల విషయానికి వస్తే, మహిళలు పుట్టినప్పుడు తండ్రి దగ్గర, అన్నదమ్ముల దగ్గర ఆధా రపడుతుంది. గాజులు కొనుక్కోవాలన్నా, పసుపు కుంకుమలు కొనుక్కొందామన్నా తల్లిదండ్రులపై ఆధారపడే పరిస్థితి ఉంటుంది. అలాగే పెళ్లైన తరువాత భర్తపై ఆధారపడే పరిస్థితి ఉంది. రాజశేఖరరె డ్డి గారి దయవల్ల పావల వడ్డీ పథకం ద్వారా ఈనాడు మహిళలు తమ భర్తలకు అప్పు ఇప్పించే విధంగా ముందుకు నడుస్తున్నారు. పేద మహిళలు లక్షాధికారులు అయ్యే అవకాశం మున్ము

ముందు ఉంది. పేద ఎస్.సి. మహిళ పసుపుతాడు మెడలో వేసుకొని ఉంటూ, తన మెడలో బంగారు తాడు ఎప్పుడు పడుతుందా అనే ఆశతో ఎదురు చూస్తుంది ఈ పథకం ద్వారా ప్రతి పేద మహిళ మెడలో బంగారు తాడు వచ్చే అవకాశం ఉందని తెలియజేస్తున్నాను.

శ్రీ ఏ రేవంత్‌రెడ్డి : ప్రతిపక్ష పార్టీలకు కూడా మాట్లాడడానికి అవకాశం ఇవ్వండి.

మిస్టర్ డెప్యూటీ ఛైర్మన్ : మీరు నా స్థానంలో వచ్చి కూర్చోండి. డైరెక్షన్స్ ఇవ్వవద్దు.

శ్రీమతి పుల్లపద్మావతి : ఎస్.సి. ఎస్.టి. లకు మైనారిటీలకు సొంత ఇల్లు అనేది ఒక కల. తన తాత తండ్రులు నిరుపేదలు పూరి గుడిసెల్లో ఎండలకు ఎండి, వానకు తడిస్తున్న సందర్భంలో రాజశేఖ రరెడ్డి గారు ఈ రాష్ట్రంలోని పేద వారందరికి పక్కా గృహాలు ఉండాలని ఇందిరమ్మ గ్రామాలు కార్య క్రమాన్ని తీసుకొన్నారు. మనం ఏదైనా గ్రామానికి వెళితే వంద, రెండు వందల ఇళ్ల పచ్చగా కనిపి స్తుంటే ఆనందంగా ఉంటుంది.

ఆరోగ్య శ్రీ విషయానికి వస్తే, బీద వారికి పెద్ద ఎద్ద రోగాలు వచ్చినా వారు పెద్ద పెద్ద ఆసుపత్రు లకు వెళ్లలేక ఆర్ఎమ్‌పి డాక్టర్స్ దగ్గరకు వెళ్లే పరిస్థితి ఉండేది. ఈ పథకం ద్వారా కార్పోరేట్ ఆసుప త్రుల్లో వైద్యం చేయించే విధంగా, పేద వారిని ఆదుకొనే దిశగా డా. రాజశేఖరరెడ్డి గారు ఆరోగ్యశ్రీ కార్యక్రమాన్ని చేశారు.

(మైక్ కట్ చేయబడింది)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ : ఎంత సేపు మాట్లాడతారు. కూర్చోండి.

శ్రీ జి. తిప్పేస్వామి : అధ్యక్షా, 2008-09వ ఆర్థిక సంవత్సరానికి గాను రోశయ్య గారి తరపున కౌన్సిల్‌లో ధర్మాన ప్రసాదరావు గారు ప్రవేశ పెట్టిన బడ్జెట్‌కి సంపూర్ణమైన మద్దతు తెలియజేస్తున్నాను. ఈ బడ్జెట్ జనరంజక బడ్జెట్. బడుగు, బలహీన వర్గాల మహిళల కోసం ఉద్దేశించిన బడ్జెట్. ఒక లక్షా 436 కోట్ల రూపాయలతో భారత దేశంలోనే ఏ రాష్ట్రంలో లేని విధంగా మొట్టమొదిటి సారిగా మన రాష్ట్రంలో మన ప్రియతను నాయకుడు, డా. వై.ఎస్.రాజశేఖరరెడ్డి గారి నాయకత్వంలో బడ్జెట్ ప్రవేశపె ట్టడం జరిగింది. ఈ బడ్జెట్‌లో వ్యవసాయ రంగానికి, గ్రామీణాభివృద్ధికి, ఎస్.సి. ఎస్.టి. సంక్షేమానికి వారి అభివృద్ధికి వ్యవసాయ కూలీలకు అత్యంత ప్రాధాన్యతనిచ్చారు. గతంలో ఎన్నడూ లేని విధంగా జలయజ్ఞంలో దాదాపు రూ. 16,500 కోట్లు కేటాయించారు. ఈ రోజు పెద్దఎత్తున సాగునీటి ప్రాజె క్టులను చేపట్టిన విషయం మీకందరకు తెలుసు. విద్యా రంగానికి దాదాపు రూ. 1775 కోట్లు కేటా యించిన విషయం మీకందరుకు తెలుసు. వైద్యానికి రూ. 1315 కోట్లు కేటాయించడం జరిగింది. వ్యవసాయం, సాగునీటి రంగాలకు, గతంలో ఎన్నడూ లేని విధంగా దాని అనుబంధ పరిశ్రమల కోసం రూ. 2723 కొట్లు కేటాయించారు. గత సంవత్సర బడ్జెట్ కంటే 257 శాతం అధికంగా, ఈనాడు దాదాపు రూ. 2723 కోట్లు ఈరోజు వ్యవసాయం తత్‌సంబంధిత పరిశ్రమలకు బడ్జెట్‌లో కేటా యించడం జరిగింది.

మ. 3.20

అధ్యక్షా, ఈ రోజు మన ముఖ్యమంత్రి రాజశేఖర రెడ్డి గారిని అభినందించాలని అంటున్నాను. అదే విధంగా మౌలిక సదుపాయాలకు రూ.2,270 కోట్లు ప్రభుత్వం కేటాయించింది. మరి సోషల్ వెల్ఫేర్‌లో 2008-09 సంవత్సరంలో రూ.12093 కోట్లు; ఎస్‌టి లకు రూ.440 కోట్లు, బిసిలకు, రూ.3503 కోట్లు, మైనారిటీలకు రూ. 173 కోట్లు కేటాయించడం జరిగింది. అదే విధంగా పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖకు గతంలో ఎన్నడూ లేని విధంగా రూ.3,832 కోట్లు కేటాయించడం జరిగింది. అలాగే మునిసిపాలిటీలకు రూ.3,136 కోట్లు కేటాయించడం జరిగింది. ఆహార ధాన్యాల ఉత్పత్తిలో ఇంత పెద్ద ఎత్తున బడ్జెట్ చేపట్టి, వ్యవసాయానికి ప్రాధాన్యం ఇస్తున్న తరుణంలో ఆహారధాన్యాల ఉత్పత్తి కూడా పెద్ద ఎత్తున పెరిగిన విషయం మీకు కూడా తెలుసు. గణనీయమైన ఉత్పత్తి దాదాపు 180 లక్షల మెట్రిక్ టన్నుల ఆహార ధాన్యాలు ఉత్పత్తి మన రాష్ట్రంలో జరిగింది. అందువల్ల ఈ రోజు ఇంకా పెద్ద ఎత్తున రైతులను ప్రోత్సహించాలన్న ఉద్దేశ్యంతో ఏప్రిల్ 1వ తేదీ నుంచి రైతులందరికీ పావలా వడ్డీ రుణాలు ఇచ్చే కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి రాజశేఖర రెడ్డి గారు తీసుకోవడాన్ని అతనికి నేను హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. అదే విధంగా మహిళల కోసం ఇందిరా క్రాంతి పథకం ద్వారా గత సంవత్సరం దాదాపు రూ.6,547 కోట్లు ఇస్తే ఈ సంవత్సరం అంటే 2008-09 అంటే ఏప్రిల్ 1 నుంచి దాదాపు రూ.10 వేల కోట్లు పావలా వడ్డీతో రుణాలు ఇచ్చే కార్యక్రమాన్ని చేయాలని బడ్జెటులో సంకల్పించడం జరిగింది. అదే విధంగా ఈ రోజు ముఖ్యమంత్రి గారి ప్యాకేజి కింద దాదాపు 50% సబ్సిడీతో గేదెలు, ఆవులు, గొర్రెలు ఇచ్చే కార్య క్రమానికి 2008-09 సంవత్సరంలో రూ.200 కోట్ల వరకూ కేటాయించడం జరిగింది. అదే విధంగా ప్రత్యేకమైన ప్రాజెక్టులు కూడా మన ముఖ్యమంత్రి రాజశేఖర రెడ్డి గారు రాష్ట్రానికి తీసుకురావడం జరిగింది.

కమ్యూనిటీ బేస్డ్ వాటర్ ట్యాంకు మేనేజ్‌మెంటు వీటికి 21 జిల్లాలలో చిన్న నీటి పారుదల మైనర్ ఇరిగేషన్ డిపార్టుమెంటు కింద ఉన్న చెరువుల అభివృద్ధి చేసి, దాదాపు ఆ చెరువుల కింద ఉన్న ఆయకట్టు అంతటికీ 6 లక్షల 50 వేల ఎకరాలకు సాగునీటి సౌకర్యం కల్పించే ఉద్దేశ్యంతో ప్రపంచ బ్యాంకు నుంచి దాదాపు రూ. 1,044 కోట్లు నిధులు కూడా మంజూరు చేయడం జరిగింది. అదే విధంగా ఈ రోజు గ్రామీణ ప్రాంతాలలో విద్యుదీకరణ కోసం రాజీవ్ గాంధీ గ్రామీణ విద్యుదీకరణ యోజన కింద దాదాపు 3,204 జనావాసాలకు విద్యుత్ సౌకర్యం కల్పించడం జరిగింది. గతంలో ఎన్నడూ లేని విధంగా ఎన్ఆర్ఇజిపి ద్వారా రాష్ట్రంలోని అన్ని జిల్లాలకు జాతీయ గ్రామీణ ఉపాధి పథకాన్ని విస్తరించడం జరిగింది.

నేను ఒక విషయం స్పష్టం చేయదలచుకున్నాను. అనంతపురం జిల్లా పరిషత్తు ఛైర్మన్‌గా నేను ఉన్నపుడు ఈ దేశంలోనే మొట్టమొదటగా నారపల్లి మండలం బండపల్లిలో నా యొక్క అధ్యక్షతన ఆ రోజు జాతీయ గ్రామీణ ఉపాధి పథకాన్ని ప్రవేశపెట్టడం జరిగింది. ఆనాటి సమావేశానికి మన సోనియా గాంధీ గారు, ప్రధానమంత్రి మన్మోహన్ సింగు గారు, ముఖ్యమంత్రి రాజశేఖర రెడ్డి గారు రావడం జరిగింది. ఈ రోజు మన రాష్ట్రంలో అటువంటి పథకాన్ని అన్ని జిల్లాలకు విస్తరించారు. దాదాపు రూ.3000 కోట్లు ఈ రాష్ట్రంలో జాతీయ గ్రామీణ ఉపాధి పథకం కింద ఖర్చు పెట్టాలని తద్వారా కూలీలకు చిన్నకారు, సన్నకారు రైతులకు అవకాశం కల్పించాలన్న ఉద్దేశ్యంతో దాదాపు ఈ రూ.3000 కోట్లు కేటాయించారు. ఇందులో 10 వ శాతం మన రాష్ట్ర బడ్జెటులో రూ. 300 కోట్లు

మన ముఖ్యమంత్రి రాజశేఖర రెడ్డి గారు ఇవ్వడం జరిగింది. ఈ ఉపాధి హామీ పథకం అనంతపురం జిల్లాలోనే మొట్టమొదటగా ప్రారంభించడం జరిగిందని తెలియజేయడానికి నేనెంతో సంతోషిస్తున్నాను. అదే విధంగా 2008-09 సంవత్సరంలో కిలో 2 రూపాయల బియ్యాన్ని ఇవ్వడం కోసం రాష్ట్రం దాదాపు రూ.1,980 కోట్లు కూడా కేటాయించడం జరిగింది. ఇందిరమ్మ పథకం ద్వారా గత సంవత్సరం 1 లక్ష ఇళ్లు కట్టలేని పరిస్థితిలో ఈ రోజు ముఖ్యమంత్రి రాజశేఖర రెడ్డి గారు ఈ ఇందిరమ్మ పథకాన్ని ప్రవేశ పెట్టిన తర్వాత మొదటి సంవత్సరంలోనే దాదాపు 19 లక్షల ఇళ్లు శాంక్షను చేయడం జరిగింది. దాదాపు 10 లేక 12 లక్షల ఇళ్లు కట్టడం జరిగింది. రెండవ దశలో దాదాపు 25 లక్షల 71 వేల ఇళ్లు మంజూరు చేయడం జరిగింది. 2008-09 సంవత్సరంలో 30 లక్షల ఇళ్లు మంజూరు చేస్తామని ఈ రాష్ట్ర ప్రభుత్వం చెబుతున్నది. అదే విధంగా రూ.200 పెన్షన్ను ఈ రోజు దాదాపు 48 లక్షల మందికి ఇవ్వడం అనే కార్యక్రమం చేయడం గురించి మీకు తెలుసు. ఈ ఇందిరమ్మ పథకంలో 2008-09 లో గృహనిర్మాణ కార్యక్రమానికి కేవలం రూ.5,850 కోట్లు కేటాయించారు. అదే విధంగా ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలోను ఒక్కొక్క బిసి విమెన్ హాస్టలును కేటాయించడం జరిగింది. దానికి గాను రూ.20 కోట్లు బడ్జెటు కేటాయించడం జరిగింది. అదే విధంగా అనంతపురం జిల్లాకు వచ్చినపుడు అత్యంత వెనకబడిన ఈ జిల్లాలో హంద్రీ నీవా పథకాన్ని అన్ని నియోజకవర్గాలకు అనుకూలంగా ఉండే విధంగా చేయడం జరిగింది. గతంలో ఉన్న ప్రభుత్వాలు కేవలం రాళ్లు వేశారు తప్ప, ఏ విధమైన పనీ చేయలేని పరిస్థితిలో మన ముఖ్యమంత్రి రాజశేఖరరెడ్డి గారు వచ్చిన తర్వాత మొదటి ఫేజులో రూ.1,305 కోట్లు కేటాయించి, హంద్రీ నీవా మొదటి దశ పనిని ప్రారంభించారు. రెండవ దశలో దాదాపు రూ.4 వేల కోట్లు కేటాయించారు. మన అనంతపురం జిల్లాకు సాధ్యమైనంత ఎక్కువ నియోజకవర్గాలకు సాగునీటి సౌకర్యాలు కల్పించే ఉద్దేశ్యంతో ఈ హంద్రీ నీవా ప్రారంభించారు. ఒక్క అనంతపురం జిల్లాలో 3 లక్షల ఎకరాలకు పైగా సాగునీటి సౌకర్యం కల్పించాలని పెద్ద ఎత్తున కార్యక్రమం చేస్తున్నారు. అదే విధంగా ఈ రోజు అనంతపురం జిల్లాలో త్రాగునీటి కోసం అన్ని నియోజక వర్గాలకు కలిపి, తుంగభద్ర డ్యాం నుంచి నీరు తీసుకురావడం, గండికోట నుంచి నీళ్లు తీసుకురావడం కోసం శాశ్వత త్రాగునీటి వసతి కల్పించే ఉద్దేశ్యంతో దాదాపు రూ.1200 కోట్లతో 1200 నుంచి 1500 గ్రామాలకు నీటి వసతి కల్పించారు. రైతులకు, రైతు కూలీలకు, వ్యవసాయదారులకు, ఇతర అన్ని వర్గాల వారికి, మహిళలకు ఈ రోజు ఈ బడ్జెటు ఎంతో ప్రయోజనకరంగా ఉంది. ఈ బడ్జెటును సంపూర్ణంగా బలపరుస్తూ, ముఖ్యమంత్రి రాజశేఖర రెడ్డి గారికి ఆర్థిక శాఖా మంత్రి ఈ బడ్జెటు ప్రవేశ పెట్టినందుకు ప్రత్యేకమైన ధన్యవాదాలు, అభినందనలు తెలియజేస్తూ, నాకీ అవకాశం ఇచ్చినందుకు మీకు ధన్యవాదాలు తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీమతి మసాల పద్మజ : అధ్యక్షా, మొట్టమొదటి సారిగా బడ్జెటు మీద ప్రసంగించడానికి నాకు అవకాశం ఇచ్చినందుకు మీకు నా ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నాను. అలాగే ఇప్పటి వరకూ శాసన సభలో 13 సార్లు బడ్జెటు ప్రవేశపెట్టి రికార్డు సాధించిన ఆర్థిక మంత్రి పెద్దలు శ్రీ రోశయ్య గారికి కూడా అభినందనలు.

అధ్యక్షా, 23 సంవత్సరాల అనంతరం శాసన మండలిలో 2008-09 సంవత్సరపు ఆర్థిక సంవత్సరంలో ఏకంగా ఒక లక్షా 436 వేల కోట్ల రూపాయల భారీ బడ్జెటును ప్రవేశ పెట్టి , అసలు ఇది అమలు చేయగలమా లేదా అన్న దానిని ప్రక్కన పెట్టి కేటాయింపులు మాత్రం బాగా భారీగా

పెంచింది ఈ ప్రభుత్వం . ఇది తాత్కాలిక ప్రయోజనం చేకూర్చేవిగా ఉన్నాయి గాని, రాష్ట్ర దీర్ఘ కాలిక అభివృద్ధిని దృష్టిలో పెట్టుకుని చేసినట్లుగా లేదు. ఇంతటి బడ్జెటులోనూ వ్యవస్థీకృత హితం కంటే వ్యక్తిగత ప్రయోజనం కల్పించే పథకాలకే ఎక్కువ ప్రాధాన్యత నిచ్చి, ఇది ఓట్ల బడ్జెట్ అని తేల్చి చెప్పింది ఈ ప్రభుత్వం . అవసరం ఉండి వ్యయం చేయవలసిన రంగాలకు నిధులను తగ్గించి , ఖర్చు చేయాల్సిన వాటికి నిధులను తగ్గించి, అవసరం లేని వాటికి నిదులను భారీగా కేటాయించింది ఈ ప్రభుత్వం . అసలు ఈ బడ్జెటు సుస్థిర అభివృద్ధికి దోహదం చేసేదేనా? లేక రాజకీయాధికారాన్ని సుస్థిరం చేసేదా అనే సంశయం కలుగక మానదు ఈ బడ్జెటును చూసిన వారికి ఎవరికైనా.

అధ్యక్షా, ఇంతకు ముందరే చెప్పాను, పన్నులను పెంచబోమని, కొత్త పన్నులను వేయబోమని చెబుతూనే వాటికి దీటైన ఆదాయం కోసం పన్ను లక్ష్యాలను ఎక్కువ చేసింది ఈ ప్రభుత్వం . 9 సంవత్సరాల క్రితం గత ప్రభుత్వ హయాములో శ్రీ నారా చంద్రబాబు గారి ఆధ్వర్యంలో చేపట్టిన విజన్ 2020 అనే పథకంతో ముందుకు వెళుతూ ఎన్నో సంస్కరణలను అమలు చేసినందుకే ఈ రోజు ఆర్థికాభివృద్ధి ఫలాలను అనుభవిస్తూ, అలాగే కొండలనూ, భూములనూ కూడా అమ్మివేస్తూ, ఈ రోజు పంచభూతాలనూ కైంకర్యం చేసుకునే దిశగా ఈ ప్రభుత్వం పయినిస్తోంది . అధికారంలోకి వచ్చిన మొదటి సంవత్సరమే జలయజ్ఞం పేరుతో నీటిని, రెండో సంవత్సరం మేఘ మథనం పేరుతో ఆకాశాన్ని, అలాగే 3 సంవత్సరం భూ కైంకర్యం పేరుతో భూమిని ఈ విధంగా పంచ భూతాలన్నింటినీ తన అధీనంలోకి తెచ్చుకునే దిశలో పయనిస్తోంది. ఈ విధంగా చేస్తూ అది రేపు పొద్దున పీల్చే గాలిని కూడా ఊరికే పీల్చే హక్కు లేకుండా వారు కొనుక్కోవలసిన విధంగా చేస్తుంది. పీల్చే గాలికి కూడా ట్యాక్సు కట్టాలన్నా ఆశ్చర్యపోనక్కరలేదు.

ఈ ప్రభుత్వం బడ్జెటులో పెద్దలు రోశయ్య గారు చాలా మంది పెద్దల కొటేషన్సు చెప్పారు. ఆల్కర్స్ గురించి వాడేరు. దీనిని బట్టి చూస్తే ఈ ప్రభుత్వం ఆర్థికాభివృద్ధిని సామాజికాభివృద్ధికి సంబంధించి, ఆలోచిస్తున్నట్లుగా ఉంది. కాని అవన్నీ ఏమైనా కొటేషను ఇంకొకటి ఉంది. అది వర్తమాన పరిస్థితులకు చాలా చక్కగా సరిపోతుంది. ఐక్యరాజ్య సమితి సామాజికాభివృద్ధి సంస్థ డైరెక్టరు అయిన దాండేకా ముకాందలిదే అనే ఆయన భారత దేశం గురించి మాట్లాడుతూ ''ఈ విధమైన ఆర్థికాభివృద్ధి వలన ప్రయోజనం లేదని ప్రకటించారు. గణనీయమైన ఆర్థికాభివృద్ధిని సాధించాలంటే ప్రజాస్వామ్య వ్యవస్థను వదులుకోనక్కర లేదని భారతదేశం నిరూపించింది. కాని ఈ ఆర్థికాభివృద్ధిని సామాజికాభివృద్ధితో ముడి పెట్టే పని ఇప్పుడు జరగాల్సి ఉంది. దీనిని ప్రయత్నపూర్వకంగా పంపిణీ చేయాల్సిన పని ఉంది. తక్కువ అభివృద్ధి తక్కువ అసమానతల దశ నుంచి దేశం ఈ రోజు గణనీయమైన అభివృద్ధి దశలోకి అడుగుపెట్టింది. కాని అసమానతలు కూడా పెరుగుతున్నాయి. పేదల సంఖ్య తగ్గుతున్నట్లు ఈ ప్రభుత్వం చెబుతోంది కానీ, సంబంధించి వారు పేర్కొంటున్న లెక్కలు మాత్రం ఎప్పుడూ వాటికి వ్యతిరేకంగానే, వివాదాస్పదంగా ఉంటున్నాయని ఆయన పేర్కొన్నారు. దీనిలో ఎంతమాత్రం అతిశయోక్తి లేదు.

మ. 3.30

మనం ఆర్థికాభివృద్ధిలో ఎదిగినా, మానవాభివృద్ధితో ఇంకా వెనకబడే వున్నాం. పోయిన ఏడాది ఇది 127 ఉంటే, ఈ సంవత్సరం 128కి దిగజారింది. ఉదయం పెద్దలు చెప్పినట్లు, మన దక్షిణాదిలోని 3 రాష్ట్రాలు ఎప్పుడో ఈ ఘనతను సాధించాయి. వాటి తలసరి రాబడి కూడా మనకంటే ఎక్కువే ఉంది. మానవాభివృద్ధి సూచికలు కూడా మనకంటే చాలా మెరుగుగానే ఉన్నాయి. కేరళ మినహా మిగతా దక్షణాది రాష్ట్రాలలో ఏదీ ఓవర్ డ్రాఫ్ట్‌కి వెళ్లడం లేదు. 20 రాష్ట్రాలు ఈరోజు రెవెన్యూతో, మిగులుతో ఉన్నాయి.

మరి రోశయ్యగారు ప్రస్తావిస్తున్న 3 శాతం ద్రవ్య లోటు సైతం, రాష్ట్రాల సగటు 2.3 శాతం కంటే ఎక్కువే. కాబట్టి, బడ్జెట్ సైజ్ పెద్దగా ఉంది, విశేషాలు ఏమి లేవు. పైగా, దీంట్లో సామాన్యుడికి చేరేది ఎంత అనేది చాలా ముఖ్యం. ఒకసారి చూస్తే, పెరుగుతున్న అభివద్ధి రేటుకు అనుగుణంగా, ప్రజల జీవన ప్రమాణాలు పెరగడం లేదు. బడ్జెట్ కేటాయింపులు కేవలం 27 శాతం కూడా ప్రజలకు చేరడంలేదు. ఇకా క్రొత్త బడ్జెట్‌లో నిత్యావసర వస్తువుల ధరలు ప్రస్తావనే లేదు. అప్పుడు ప్రతిపక్షనేత ఇప్పుడు ముఖ్యమంత్రిగారు మేము అధికారంలోకి రాగానే గ్యాస్ ధర తగ్గిస్తామని చెప్పారు. కాని దానికి అనుగుణంగా బడ్జెట్‌లో నిధులు కేటాయించలేదు.

ఇంకా రైతుల విషయానికి వస్తే, 65 శాతం మంది దాదాపు వ్యవసాయ రంగంమీద ఆధారపడుతున్నారు. వ్యవసాయ రంగం. ఇంత పెద్ద బడ్జెట్‌లో ఈ శాఖకు కేటాయించింది కేవలం 3 శాతం నిధులే. రాష్ట్రంలో ఈ 4 సంవత్సరాలలో దాదాపు 5 వేల వరకు రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారు. వారిని ఆదుకునే చర్యలే ఈ బడ్జెట్‌లో ప్రస్తావించలేదు. రైతుల పొలాలను, భూమిని సెజ్‌ల కోసం తీసుకొని, రైతులను కూలీలుగా మార్చిన ఘనత ఈ కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కిందని మనవిచేస్తున్నాను.

ఉదయం కూడా మంత్రిగారు మాట్లాడుతూ మా ప్రభుత్వ హయంలో ఏ ఒక్క రైతును అరెస్ట్ చేయలేదని చెప్పారు. కాని మహబూబ్‌నగర్‌లో మాత్రం రెతులను బట్టలు విప్పి కొట్టి, పోలీసు స్టేషన్‌లో పెట్టిన సంఘటనలు ఉన్నాయి. రైతులు కరెంట్ కోసం అడిగితే, వాళ్లను మంచాలకి సంకెళ్లువేసి కట్టిన విషయం ఉంది, ఇది వాస్తవం కాదా? విత్తనాల కోసం క్యూలో నిలబడితే వాళ్లను కాల్చిన విషయం వాస్తవం కాదా? కాంగ్రెస్ పాలన ముఖ్యమంత్రిగారు స్వర్ణయుగం అంటున్నారు. కాని గ్రామీణ ప్రాంతాలలోకి వెళ్లితే, చాలా మంది ప్రజలు అసలు కూడూ, గుడ్డకు నోచుకోని కుటుంబాలు ఎన్నో లక్షల మంది ఉన్నారు. ఇదంతా చూసి స్వర్ణయుగమని ఎలా అంటారు? ఒకసారి ఆలోచించుకోవాలి.

కాబట్టి, సంస్కరణల వల్ల కొద్దిమందికే ప్రయోజనం జరిగింది కాని, చాలా మందిలో ఆర్థిక అసమానతలు అనేవి చాలా పెరిగాయి. రాష్ట్రంలో వృద్ధి రేటు, 10.37% ఉన్నా కూడా పేద ప్రజల బ్రతుకులో మాత్రం ఎలాంటి పురోగతి లేదు. అదీగాక, అత్యంత ప్రధానమైన సాంఘిక సంక్షేమం, విద్యా, వైద్య రంగాలకు గత సంవత్సరం కంటే పెంచాం అంటున్నారు. కాని, వీటి ప్రాధాన్యతకు తగ్గట్లుగా అసలు కేటాయింపులు లేవు.

ఈ సారి బడ్జెట్‌లో మాత్రం సంక్షేమం గురించి లక్షలలో ఉందంటున్నారుగాని. ఆ విధంగా, జనాభా ప్రాతిపదికన దామాషా పద్దతిలో కేటాయింపులు జరగలేదు. యస్.సి, యస్.టి, బి.సి, మైనారిటీ విద్యార్థులకు వారి తల్లిదండ్రుల ఆదాయ పరిమితికి లక్ష రూపాయలు పెంచుతూ, వచ్చే విద్యా సంవత్సం నుంచి అమలు చేయడానికి, ప్రభుత్వం నిర్ణయించింది. కాని, ఆ స్కాలర్‌షిప్‌లు అసలు ఆవిధంగా తయారుచేసినట్లు బడ్జెట్‌లో లేదు. యస్.సిలకు ఎప్పుడూ వారికి కేటాయించిన నిధులు ...(మైక్ కట్ అయినది)

అధ్యక్షా, సాక్షాత్తు, డాక్టరే ముఖ్యమంత్రిగా ఉన్న ఈ రాష్ట్రంలో ముఖ్యమంత్రి సాక్షిగా వైద్య ఆరోగ్య శాఖను మూడు ముక్కలు చేసిన ఘనత ఈ ప్రభుత్వానికే దక్కింది. ఇంతటి, బడ్జెట్‌లో వైద్య ఆరోగ్య శాఖకు కేటాయించింది కేవలం 3 శాతం నిధులే. అదే కేరళ రాష్ట్రంలో 14 శాతం, తమిళనాడులో 11 శాతం, కర్నాటకలో 9 శాతం. ఆరోగ్య శ్రీ విషయం అధ్యక్షా.....( మైక్ కట్ అయ్యింది)

శ్రీ బి.చంగల్ రాయుడుః అధ్యక్షా, చట్టసభలో మీ అధ్యక్షతన బడ్జెట్ మీద మాట్లాడే అవకాశం నాకు కల్పించినందుకు మీకు నా ప్రతేకమైన ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. డాక్టర్ వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి గారి ప్రభుత్వంలో, వారి నేతృత్వంలోని ప్రభుత్వంలో పెద్దలు రోశయ్యగారు ప్రవేశపెట్టిన ఈ బడ్జెట్ మీద మాట్లాడే అవకాశం మీరు కల్పించినారు.

ఈ బడ్జెట్ ప్రిపరేషన్‌లో నేను చదువుకునే రోజుల్లో మిగులు బడ్జెట్ అని, తగులు బడ్జెట్ అని, సమతూల్య బడ్జెట్ అని 3 రకాల బడ్జెట్‌లు చూశాను. అవతలివాళ్లు, ఇవతలున్నప్పుడు జీరో బడ్జెట్ అని ఒకటి ప్రవేశ పెట్టి, వాళ్లు జీరోలైపోయి, మనలను హీరోలను చేసిన విషయాన్ని వాళ్లకు గుర్తుచేస్తున్నాను. ఈ జీరో బడ్జెట్ ఎంతవరకు దారి తీసిందంటే. రాష్ట్రాన్ని దారిద్ర్య రేఖకు దిగువకు తీసుకువెళ్లేదానికి ప్రయత్నం చేసి, అడుక్కుతినే పరిస్థితి తీసుకువచ్చిన విషయాన్ని తమద్వారా వారి దృష్టికి తీసుకువస్తున్నాను.

తరువాత, ఇక్కడ ఈ రాష్ట్రంలో కోత, మేత, గీత ఇంకొకసారి మీకు గుర్తుచేస్తున్నాను. గీత, నేత, మేత ఈ మూడు రంగాలకు. కోతకోసి వారి గొంతులు కోసినటువంటి ఘనత వాళ్లకే దక్కుతుందని తమ ద్వారా తలియజేస్తున్నాను. చేనేత కార్మకులకు గాని, గీత కార్మికులకుగాని, మనకు బువ్వ పెట్టే ఆహార వ్యవసాయ శాఖకుకాని, కడుపు కోసిన ఘనత వారిదే

డాక్టర్ రాజశేఖర్ రెడ్డి గారు ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన మరుక్షణమే, రైతుల పాలిట ఒక దేవుడిగా దిగివచ్చి, విద్యుత్ చార్జీలు లేకుండా రద్దుచేసి, పాతబకాయిలన్నీ తీసివేసి, వారిపై విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ద్వారా పెట్టిన కేసులను, అప్పులను రద్దు చేసి, ఏమిలేకుండాచేసిన విషయాన్ని మా ఆడబిడ్డ సభ్యులు మసాల పద్మజాగారు గమనించాలి. అది ఆమె నవ్వులోనే అర్థమైపోయింది.

ఈ ప్రభుత్వం చేసిన ఘనతంతా ఈ రాష్ట్ర చరిత్రలో ఎన్నడూలేనివిధంగా, రు.1,00,436 కోట్ల బడ్జెట్‌ను పెద్దలు రోశయ్యగారు ప్రవేశపెడుతూ, అన్నివిధాల అందరికీ ఆదుకొనేవిధంగా ఇస్తే, ఇది ప్రొడక్టవిటీ లేకుండా, వీళ్లందరినీ అడుక్కుతినే విధంగా తయారుచేసే బడ్జెట్ అనే విధంగా, మా సోదరీమణి తెల్పడం చాలా దురదృష్టకరమని తెలియజేస్తున్నాను.

పెద్దలు దాడి వీరభద్రరావుగారు తొలి రోజే చెప్పారు. ఆయన స్టార్ట్ చేయడంలోనే, very good beginning. అక్కడ బ్రిటీష్ కామన్‌వెల్త్‌లోజరుగుతున్నది కోడ్ చేశారు. పి.వి.నర్సింహారావుగారితో ఉన్న సంబంధాన్ని చెప్పినప్పుడు. ఇంకా నేను తెలుసుకోవల్సింది చాలా వుంది, వీళ్ల పెద్దలు చెపుతారని చూస్తే, ఒక్కటేసారి ఒక్క దమ్ముకు విరుచుపడి, మైకును ప్రక్కన పెట్టి మమ్ములందరినీ రెచ్చగొట్టే విధంగా చేసినదానివల్ల మేము కూడా ఏమి వినలేని పరిస్థితి వచ్చింది.

అధ్యక్షా, నేను ఈ కౌన్సిల్‌లోగాని, అసెంబ్లీలో గాని పెద్దలు మాటలు చూశాను. ప్రతిపక్షహోదాలో ఉన్న వాళ్లందరికీ ముఖ్యమంత్రులు నమస్కారం పెట్టిన రోజులున్నాయి. వాళ్ల ఇచ్చేటువంటి సూచనలను తలవంచుకొని తీసుకొని పరిపాలించిన రోజులు ఇక్కడనే తెలుస్తుది. పుచ్చలపల్లి సుందరయ్య గారు అయితేనేమి, తెన్నేటి విశ్వనాధంగారు అయితేనేమి, గౌతు లచ్చన్న గారు అయితేనేమి, డి.సూర్య ప్రకాశ్ రెడ్డి గారు అయితేనేమి, ప్రతిపక్షంలో ఉండే వాళ్ల ఇచ్చినటువంటి సూచనలకు ముఖ్యమంత్రిగారు నమస్కారం పెట్టి వారి సలహాలను తీసుకొని ముందుకు పోయేవారు.

తక్కువ కాలం అయినా 5 సంవత్సరాలు ప్రతిపక్షంలో ఉన్న వెంకయ్యనాయడుగారు అయితేనేమి, జైపాల్‌రెడ్డిగారు అయితేనేమి, రాష్ట్రానికంతా ఒక స్ఫూర్తిని అందించిన విషయాన్ని కూడా మీ దృష్టికి నేను తీసుకువస్తున్నాను. వారు కూడా కాంగ్రెస్‌కు వ్యతిరేకంగా పనిచేసిన వాళ్లే. నేను కోరుకుంటుంది, పువ్వాడ నాగేశ్వరరావు గారిని అప్పుడప్పుడు అడుగుతూ ఉంటాను. రోశయ్య గారిని కూడా అడిగాను, సార్ ఇలాంటి లోటుపాట్లు ఎట్లా సరిదద్దుకుంటారని? ఇవన్నీ ఎందుకు చెప్పాల్ని వస్తుందంటే, ఇక్కడ ఉన్నటువంటి కాన్సెప్టు.

మ. 3.40

చంద్రబాబు నాయుడు గారి మాట తల్చందే మీరు నిద్ర పోలేరా అని మా నాయకుడు అన్నారు . అధ్యక్షా, ఆయన ఆపాత్రలో ఉంటూ ముఖ్యమంత్రిగా తొమ్మిది సంవత్సరాలు పని చేశారు . పువ్వాడ నాగేశ్వరరావు గారు ముఖ్యమంత్రిగా చేసి ఉంటేనో, విల్సన్‌గారు ముఖ్యమంత్రిగా చేసి ఉంటేనో ఆయన్ని కూడా ప్రస్తావించే వాళ్లం . మీ పార్టీ గత తొమ్మిది సంవత్సరాలు చంద్రబాబునాయుడు గారి నాయకత్వంలో ఉంది, యన్.టి.రామారావుగారి నాయకత్వంలో ఉంది గత 20 సంవత్సరాలు మీరు అధికారంలో ఉన్నారు ఉన్నప్పటికీ కూడా చేయనటువంటి పనులన్నీ మీరు నేర్పించినవి ఏవీ ఇక్కడ పెట్టకుండా రాజశేఖర్‌రెడ్డిగారు తీసుకుంటున్నటువంటి నిర్ణయాలు ఒక్కొక్కటి మీ ముందు పెట్టడానికి ప్రయత్నం చేస్తున్నాం. 16 వేల 500 కోట్ల రూపాయలు పెద్దలందరూ చెప్పారు జలయజ్ఞం అది కన్‌స్ట్రక్టివా, నాన్ కన్‌స్ట్రక్టివా అని నేను అడుగుతున్నాను. ఇక్కడ జరుగుతున్నది ఒక కాటన్ తెల్లదొర మన దేశానికి వచ్చి ఒక మాట చెప్పారు what there is nothing but gold in liquid form. ఎవరైనా బోరు వేసుకుంటే పల్లెలో బావి తవ్వుకుంటే నీళ్లు పడితే నీకేంరా గంగ పడింది, గంగ

అంటే ఈ గంగ కాదు అధ్యక్షా, మీ ఇంట్లో లక్ష్మీదేవి పడినట్లు అంటారు . బోర్‌లో కనుక నీళ్లు పడితే నీకు గంగ పడిందిరా, నీకు గంగ కలిసొచ్చింది అంటారు. ప్రతి చేతికీ పని కల్పించాలంటే ప్రతి చేనుకూ నీరు ఇవ్వాలి . ప్రతి చేనుకూ నీరు ఇవ్వాలంటే ప్రతి చేతికీ పని కల్పించాలి. ఇది ఇంటర్ లింక్. ప్రతి చేనుకు నీరు ఇచ్చినప్పుడే ప్రతి చేతికి పని దొరుకుతుంది. ప్రతి చేతికీ పని కల్పించాలంటే ప్రతి చేనుకు నీరు ఇవ్వాలి. ప్రతి చేనుకు నీరు ఇవ్వాలంటే రాజశేఖర్‌రెడ్డిగారు తలపెట్టినటువంటి జలయజ్ఞం ఒక్కటే చేయగలదని మీ దృష్టికి తీసుకువస్తున్నాను.

అధ్యక్షా, ఇకపోతే హౌజింగ్ గురించి చెప్పారు లోటుపాట్లు అక్కడ కూడా ఉంటాయి . సాచురేషన్ అనేటటువంటి పదానికి మేం పదవ తరగతి చదువుకునేటప్పుడు ఒక పదం గురించి వ్రాయమంటారు. Hanuman went to Lanka in search of Sita అని వ్రాసేవాళ్లం. ఇప్పుడు సాచిరేషన్ by name is Rajasekhar Reddy అని నేను అంటాను . రాజశేఖర్‌రెడ్డి by name is saturation. అధ్యక్షా, పల్లెల్లోకి తీసుకు వెళ్లారు ఎక్కడా ముసలి వాళ్లు అయ్యా పెన్షన్ కావాలంటే లేవు, జన్మభూమిలో ATR అని వాళ్లు ఒకటి పెట్టారు. Action Taken Report, లిస్టు తయారు చేసుకుంటారు, ఏదైనా కమిట్‌మెంట్ ఉందా అని అడుగుతారు. ఏ గ్రామంలోకి వెళ్లినా మేము ధైర్యంగా పలకరించగల్గుతాం, ఏం అ వ్వా నీకు రూ.200/- వస్తున్నాయా అని అడిగితే వస్తుందని వాళ్లు చెబుతున్నారు. ఇది ఆ పార్టీ వాళ్లు అని, ఈ పార్టీ వాళ్లని, పై పార్టీ వాళ్లని, క్రింది పార్టీ వాళ్లని లేదు అధ్యక్షా, అందరికీ సాచురేషన్ అనే పదానికి అర్థం తెలిసిన ప్రతి ఒక్కరికీ ఇది రాజశేఖర్‌రెడ్డిగారు ఇచ్చిన వరం అని నేను చెబుతున్నాను. అధ్యక్షా, ఎలక్షన్ మానిఫెస్టోలో పావలా వడ్డీ పథకాన్ని ప్రవేశపెట్టాం . కానీ మహిళలకు చెప్పాం రైతులకు కూడా పావలా వడ్డీ, ద్వారా వాళ్లకు ఋణాలు ఇప్పించి రైతుకు కావలసినటువంటి సామాగ్రిని కొనిపెట్టుకునేదానికి ప్రయత్నం చేస్తున్నటువంటి ప్రభుత్వంలో పావలా వడ్డీ మీ పేరు రాజశేఖర్‌రెడ్డి అని పేరు పెట్టుకోవలసిన పరిస్థితులలో మళ్లీ ఏం చేశారు రైతులకు అని అడిగితే ఇంత అధర్మంగా వాళ్లు మాట్లాడితే మమ్మల్ని రెచ్చగొట్టిన వాళ్లవుతారని మీ ద్వారా వారికి తెలియజేస్తున్నాను. ఇకపోతే సోషల్ వెల్ఫేర్ నేను ఈ మధ్య దాక్షారామం వెళ్లాను. అక్కడ బీద బ్రాహ్మణ పండితుడు పరిగెత్తుకుంటూ వచ్చాడు నేను పూజ చేస్తానండి రెండు రూపాయలు ఇవ్వండి అని. అలాంటి వాళ్లకు రూ.2,500/-1,500/- వారి వృత్తికి, రూ.1000/- ధూప దీప నైవేద్యములకు చెల్లించి 30 వేల కుటుంబాలకు సౌకర్యం కల్పించినటువంటి ఘనత ఈ ప్రభుత్వానికే దక్కింది. భారతీయ రైతు అప్పునందు పుట్టి అప్పునందు పెరిగి అప్పుల్లోనే చస్తున్నారు. ఆ విధంగా భారతీయ రైతు ఎందుకు అప్పు అవుతున్నాడు? పెట్టిన పైరు నష్టపోయే దానికి కారణం ఒకటి, తన బిడ్డలను చదివించుకునేది ఒకటి, తన బిడ్డలకు పెండ్లి చేసేది ఒకటి. పెండ్లి చేసేది చాలా కష్టమైన తరుణంలో టి.టి.డి వారు ప్రవేశపెట్టిన కళ్యాణమస్తు రీతిలో అటు క్రిస్టియన్లకు ఇటు మైనారిటీలకు వారి బిడ్డలకు కూడా ఈ పథకం వర్తింప చేయాలి.

డా కె. నాగేశ్వర్:- అధ్యక్షా, ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత స్థూల ఆర్థిక పరిస్థితి బాగా మెరుగైనట్లు బడ్జెట్‌లో చెప్పారు, చాలా సంతోషం. రాష్ట్ర ఉత్పత్తి 10.37 శాతం, తలసరి ఆదాయం 14 శాతం పెరిగింది అన్నారు, చాలా సంతోషం. అధ్యక్షా, ఈ నివేదికలో మీరు చూస్తే మంత్రిగారిని, ప్రభుత్వాన్ని కూడా నేను కోరేది ఏమిటంటే ఈ ఇచ్చినటువంటి గణాంకాలలో చాలా డిస్క్రిపెన్సీస్ ఉన్నాయి, అది మేము అర్థం చేసుకోలేకపోతున్నారా? మీరు ఆర్థిక సర్వే 186, 185,

184 పేజీలు చూడండి గవర్నర్ ప్రసంగంలో 4వ పేజీ చూడండి, బడ్జెట్‌లో 3వ పేజీ, 14వ పేజీ చూడండి అధ్యక్షా కాన్‌ఫ్లిక్టింగ్ డాటా ఉంటుంది. ఉదాహరణకు గవర్నర్ ప్రసంగంలో పదకొండవ పంచవర్ష ప్రణాళిక కాలంలో 9 శాతం రాష్ట్రం వృద్ధి చెందుతుంది ఇది మా అంచనా, అంతే కాకుండా వ్యవసాయ రంగం 4.5 శాతం వృద్ధి చెందుతుందని చెప్పారు. ఎకనామిక్ సర్వేకి వచ్చేసరికి వ్యవసాయ రంగం వృద్ధి రేటు 5 శాతం అయింది . మొత్తం వృద్ధి రేటు 9.5 శాతం అయింది. ఎకనామిక్ సర్వేకు గవర్నర్ ప్రసంగానికి మధ్య వారం రోజులు ఉంది అధ్యక్షా. వారం రోజుల్లో వృద్ధి లక్ష్యం పాయింట్ 5 శాతం మారితే ఇక సంవత్సరంలో 56 X 05 అంటే 25 శాతం పెరగాలి. అందువల్ల అది ముఖ్యమంత్రిగారు ప్రసంగించారు మా బ్యూరోక్రసీ అద్భుతమైన బ్యూరోక్రసీ అని. అంటే బ్యూరోక్రసీని తప్పు పట్టవలసిన అవసరం లేదు. రోశయ్య గారి సామర్థ్యం, తెలివి తేటలను సాక్షాత్తూ ప్రతిపక్ష నాయకుడే ప్రసంగించారు. అందువల్ల రోశయ్య గారిని తప్పు పట్టవలసిన అవసరం లేదు. మరి ఎవరిని తప్పు పట్టాలో మాకు అర్థం కావడం లేదు. అలాగే మీరు గమనించండి 2007-2008లో 10.37 శాతం వృద్ధిరేటు సాధించాం ఇప్పటి వరకు ఓ.కే. సర్వీసు రంగంలో 11.57 శాతం సాధించాం అన్నారు అది కూడా ఓ.కే. కానీ మీరు గమనించండి ఆర్థిక సర్వేలో వ్యవసాయ రంగం 9.76 శాతం, పారిశ్రామిక రంగం 8.26 శాతం అని చెప్పారు. మళ్లీ బడ్జెట్ ప్రసంగానికి వచ్చేవరకు వ్యవసాయ రంగం 8.38 శాతం , పారిశ్రామిక రంగం 9.88 శాతానికి మారింది . ఆర్థిక సర్వే 186, 185, 184 గవర్నర్ ప్రసంగంలో పేజీ 4 , బడ్జెట్ ప్రసంగంలో పేజీ 3, 13, 14 పేజీలు చూడండి ఈ డేటాలో చాలా తే డాలు ఉన్నాయి. నాకు ఆశ్చర్యం కల్గించేది ఏమిటంటే వృద్ధి రేట్లకు సంబంధించిన డేటాలోనే తేడాలు ఉంటే ఇక బడ్జెట్‌లో చెప్పినటువంటి వివరాలపైన ఏ రకమైన విశ్వసనీయత ఉంటుంది? నా లెక్కలు తప్పు అయితే నేను అర్థం చేసుకున్నది తప్పు అయితే ప్రభుత్వం దాంట్లో ఇంకా ఏదైనా మర్మం ఉంటే వివరించమని చెప్పండి మేం ఖచ్చితంగా నేర్చుకుంటాం అధ్యక్షా.

రెండవది ఇవ్వాళ రెండు రూపాయలకు కిలో బియ్యం ప్రవేశ పెడుతున్నారు, చాలా సంతోషం. నిజంగా ప్రభుత్వాన్ని నేను అభిన ందిస్తున్నాను. కానీ రెండు రూపాయలకు కిలో బియ్యం నాకు అర్థమైనంతవరకు పేదవారి కొరకే. మధ్య తరగతి వారి కొరకు, శాసన మండలి సభ్యుల కొరకు రెండు రూపాయలకు కిలో బియ్యం ఇవ్వరు. కానీ రాష్ట్ర జనాభాలో 80 శాతం మందికి తెల్ల రేషన్ కార్డుల ద్వారా రెండు రూపాయలకు కిలో బియ్యం ఇస్తున్నామని చెప్పారు. కోటి 80 లక్షల కుటుంబాలకు బెనిఫిట్ అన్నారు. మరి ఇక్కడ అర్థం చేసుకోవలసింది దారిద్ర్య రేఖకు దిగువన 80 శాతం మంది ఉన్నారని అర్థం చేసుకోవాలాలేక తెల్ల రేషన్ కార్డులు అనర్హులకు పోతున్నాయని అర్థం చేసుకోవాలా? లేదా ప్రభుత్వం చెప్పమనండి సార్వత్రిక ప్రజా పంపిణీ వ్యవస్థ మా లక్ష్యం అని, మేం అభినందిస్తాం. అధ్యక్షా, అందువల్ల ఈ గణాంకాలలో ఉండే తేడాలు మీరు గమనించండి . ఇందిరమ్మ ఇళ్లు 10 లక్షల ఇండ్లు ఈ సంవత్సరంలో పెంచుతారు అని చెప్పారు. కానీ పెరిగిన కేటాయింపులు నాలుగు అయిదు కోట్లు పెరిగాయి. నాలుగు అయిదు వందల కోట్లు పెరిగినప్పుడు ఏ రకంగా పది లక్షల మందికి కొత్తగా ఇండ్లు కల్పిస్తారో నాకు అర్థం కావడం లేదు. 2015 నాటికి రాష్ట్రంలో నూటికి నూరు శాతం అక్షరాస్యత సాధిస్తామని చెప్పారు, చాలా సంతోషం. నూటికి నూరు శాతం అక్షరాస్యత సాధిస్తే అంతకన్నా మేం హర్షిస్తాం . కానీ మీరు గమనించండి 1991లో ఆంధ్రప్రదేశ్ అక్షరాస్యత 44 శాతం. 2001లో ఆంధ్రప్రదేశ్ అక్షరాస్యత 61 శాతం సుమారు. అంటే పది సంవత్సరాల కాలంలో రాష్ట్ర అక్షరాస్యత 17 శాతం పెరిగింది. మరి ఇప్పుడ ఏడు సంవత్సరాల కాలంలో 40 శాతం అక్షరాస్యత

పెంచుతామంటున్నారు. ఇది ఏ రకంగా సాధ్యమో మాకైతే అర్థం కావడం లేదు. ఏ రకంగా సాధ్యమో, బడ్జెట్‌లో దీనికి ఏ రకంగా కేటాయించారో చెప్పమని నేను అడుగుతున్నాను. రాష్ట్రంలో 164 మండలాలు. అంటే రాష్ట్రం మొత్తం మీద 15 శాతం ఇవ్వాళ 46 శాతం అక్షరాస్యత కంటే తక్కువగా ఉంది.

మ. 3.50

రాష్ట్ర అక్షరాస్యత 17 శాతం పెరిగింది. మరి ఇప్పుడు ఏడు సంవత్సరాల కాలంలో 40 శాతం అక్షరాస్యత పెంచుతామంటున్నారు. ఇది ఏ రకంగా సాధ్యమో, మాకైతే అర్థం కావడం లేదు. ఏ రకంగా సాధ్యమో, బడ్జెటులో ఏ రకంగా దీనికి కేటాయించారో చెప్పమని అడుగుతున్నాను. రాష్ట్రంలో 164 మండలాలు. అంటే రాష్ట్రం మొత్తం మీద పదహేను శాతం. ఇవాళ 44 శాతం అక్షరాస్యత కన్న తక్కువగా వుంది. నా నియోజకవర్గమైన Mahabubnagar జిల్లాలో కేవలం 44 శాతం అక్షరాస్యత వుంది. మరి ఈ జిల్లాలో అక్షరాస్యత పెంచేందుకు ప్రత్యేకంగా ప్రభుత్వం ఏదైనా చేస్తుందా. అలాగే ప్రాంతీయ అసమానతలు. రాష్ట్ర ముఖ్యమంత్రి గారు రాజ్యాంగ ప్రతిపత్తి గల్గిన వ్యవస్థలు అధ్యయనం కోసం పెడతామన్నారు. తెలంగాణాలో ప్రజలు ఆవేదన చెందుతున్నది జ్ఞానం లేక కాదు. సమాచారం లేక, ప్రాంతీయ అసమానతలు ఏ రూపంలో వున్నాయో తెలియక బాధపడుతున్నారు. ఈరోజు చర్యలు అడుగుతున్నారు. అధ్యయనం కాదు. కేవలం తెలంగాణా ప్రాంతీయ అభివృద్ధికి కేవలం నలభై కోట్ల రూపాయలు ఖర్చు పెట్టామని అంటున్నారు. అలాంటప్పుడు ప్రాంతీయ అభివృద్ధి బోర్డులెందుకు? ఇవాళ కేంద్ర మంత్రి Sri Arjun Singh గారు రాష్ట్ర ప్రభుత్వానికి ఒక లేఖ వ్రాసారు. మీ రాష్ట్రంలో పదకొండు జిల్లాల్లో ఉన్నత విద్య వెనుకబడి వుంది అని లేఖ వ్రాసారు. మరి పదకొండు జిల్లాల్లో వెనుకబడి వున్నప్పుడు, ఉన్నత విద్యకు ప్రభుత్వం ఏ రకంగా కేటాయించారు? మూడు క్రొత్త విశ్వ విద్యాలయాలను ప్రతిపాదించారు. Mahabubnagar లో విశ్వ విద్యాలయం పెడుతున్నందుకు రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. కానీ పదహేను కోట్ల రూపాయలే కేటాయించారు. మరి మూడు విశ్వవిద్యాలయాలకు పదహేను కోట్ల రూపాయలు ఎట్లా కేటాయిస్తారు? ధరల పెరుగుదలకు రూ. 30 కోట్లు కేటాయించారు. మార్కెటు జోక్యానికి, రూ. 30 కోట్లతో మార్కెటు జోక్యంతో ధరలెలా తగ్గిస్తాం? రాష్ట్ర రోడ్డు రవాణా సంస గురించి నేను ఇంతకు ముందు చెప్పాను. కోటి ఇరవై లక్షల మంది ప్రయాణికులను తీసుకెళ్లే రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ గురించి బడ్జెటులో బలోపేతం చేయడానికి ఏమి చేస్తామనేది చెప్పలేదు. నేను ఇవాళ ప్రభుత్వాన్ని అడుగుతున్నది, ప్రజల జీవితాలను మార్చే మౌలిక అవకాశం మీకు లభించింది. ప్రభుత్వ ఆదాయం పెరిగింది. ఈ పెరిగినటువంటి ఆదాయానికి అనుగుణంగా మీరు మౌలికమైనటువంటి చర్యలు తీసుకోవడం ద్వారా రాష్ట్ర ప్రజల జీవితాలను మార్చేటటువంటి కృషి చేసే అవకాశాన్ని మీరు కోల్పోకండి అనే మేము చెప్పేది. ఇవాళ ప్రాంతీయ అసమానతలు, ధరల పెరుగుదల, విద్యారంగం, వైద్యరంగం, ఇలాంటి వాటికి, చివరగా ఒక మాట ఆరోగ్య శ్రీకి నిధులు పెంచారు. అందరూ చాలా ప్రశంసిస్తున్నారు. కానీ గ్రామీణ వైద్య సేవలకు నిధులు తగ్గించారు. అంటే అర్థమేంటి? ప్రభుత్వ ఆసుపత్రులను, ప్రాథమిక వైద్య కేంద్రాలను నాశనం చేసి, కార్పొరేటు వైద్యాన్ని ఇస్తున్నారు. సంతోషం. కార్పొరేటు వైద్యాన్ని ఇవ్వడానికి మాకేమి అభ్యంతరం లేదు. కానీ ప్రభుత్వ ఆసుపత్రులను ఎందుకు నాశనం చేస్తున్నారు? ప్రభుత్వ పాఠశాలలు దీనావస్థలో వుంటే, రూరల్ రెసిడెన్షియల్ స్కూళ్లు పెడుతున్నారు. ఆర్.టి.సి. బస్టాండ్లు

మూసివేస్తున్నారు. విమానాశ్రయాలు కడుతున్నారు. అందువల్ల, ఈ రకమైనటువంటి పొరడాక్సును తొలగించమని కోరుతున్నాను. కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను.

శ్రీ వై.శివరామిరెడ్డి: అధ్యక్షా, 2008-09వ సంవత్సరానికి గౌరవ ఆర్థికా మాత్యులు శ్రీ కొణిజేటి రోశయ్య గారు ప్రవేశ పెట్టిన బడ్జెటుపై మాట్లాడేందుకు అనుమతినిచ్చిన మీకు నా ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలుపుకుంటూ, లోతుగా పరిశీలిస్తే, బడ్జెటు అనే పదం ఆదాయ, వ్యయాల పట్టికకు మాత్రమే పరిమితం కాదు. అది ప్రభుత్వ పనితీరుకు ఒక దిక్సూచిలాగా పనిచేస్తుందని, మరియు ఆర్థిక వ్యవహారాల విషయంలో ప్రభుత్వానికి వున్న అవగాహనకు, నియంత్రణకు అద్దం పడుతుందని విశ్లేషకులు భావిస్తారు. ఈ ప్రక్రియలో భాగంగానే బడ్జెటు వర్తమానంలో జీవిస్తూ, గత అనుభవాలను దృష్టిలో పెట్టుకుని భవిష్యత్తులోకి తొంగిచూడవలసి వుంటుంది. ఈ అద్భుత ప్రక్రియను ఆర్థికామాత్యులు అత్యంత సమర్థవంతంగా నిర్వహించారనటంలో ఎటువంటి సందేహము లేదు. నేను బడ్జెటు విశ్లేషణను ప్రభుత్వం సాధించిన ఆర్థిక నియంత్రణ ప్రగతితో ప్రారంభిస్తాను. మొదట ఆర్థిక ప్రగతి మరియు ఆర్థిక నియంత్రణ, ఈ రెండు విషయాలలో రాష్ట్ర ప్రభుత్వ పనితీరు బేషుగ్గా వుందని చెప్పడానికి ఒక్క ఉదాహరణ చాలు. పరిపాలనా బాధ్యతలు చేపట్టిన తరువాత ఈ ప్రభుత్వం ఒక్క రోజు కూడా వేస్ అండ్ మీన్స్ అడ్వాన్స్ కు వెళ్లలేదు. ఎటువంటి తాత్కాలిక ఆర్థిక సర్దుబాట్లకు పాల్పడకుండా వేల కోట్ల రూపాయల పనులను చేపట్టగలిగింది. అంతే కాకుండా పది శాతానికి పైగా వృద్ధి రేటు సాధించగలిగింది. అదే విధంగా కేంద్రం ప్రతిపాదించిన ఫిస్కల్ రెస్పాన్సిబిలిటి అండ్ బడ్జెట్ మేనేజ్‌మెంట్ యాక్ట్ (FRBM) అంటే బడ్జెటరీ స్పెండింగ్‌లో డిస్‌ప్లిన్‌ను ప్రతిపాధించిన చట్టం, దీనిని సమర్థవంతంగా అనుసరించి ఈ రాష్ట్ర ప్రభుత్వం దేశం మొత్తంలో అగ్రగామిగా నిలిచిందని తెలియజేస్తున్నాను. ఈ చట్టం క్రింద సూచించిన లక్ష్యాలను సాధించటం ద్వారా మన రాష్ట్రం దాదాపు రూ.3,800.00 కోట్లను కేంద్ర ప్రభుత్వం నుండి రుణమాఫీ మరియు వడ్డీ మాఫీ రూపంలో పొందుతుందని వినడం జరిగింది. ఇంత పెద్ద అచీవ్‌మెంట్ ను ఆర్థికామాత్యులు తమ సమాధానంలో వివరిస్తే బాగుంటుందని మనస్ఫూర్తిగా భావిస్తున్నాను. దాని వల్ల ఈ సభ ప్రభుత్వపు ఆర్థిక నియంత్రణ విజయాన్ని గురించి మరింత తెలుసుకోవడానికి ఉపకరిస్తుంది. గౌరవ ముఖ్యమంత్రి, డాక్టర్ వై.యస్.రాజశేఖరరెడ్డి గారి నేతృత్వంలోని ఈ ప్రభుత్వం, గౌరవ ఆర్థికామాత్యులు శ్రీ రోశయ్య గారి మార్గ దర్శకత్వంలో ఈ ఆర్థిక విజయాలను ఎటువంటి సంక్లిష్టమయిన పరిస్థితుల మధ్య సాధించిందనే విషయాన్ని ఈ పెద్దల సభ, దీని ద్వారా ఈ రాష్ట్ర ప్రజానీకం తెలుసుకోవలసిన అవసరం ఎంతైనా వుందని నేను భావిస్తున్నాను. నేపథ్యం ఏమిటంటే, ఈ రాష్ట్ర ప్రభుత్వం గత ప్రభుత్వం నుండి ప్రతిరోజు వేస్ అండ్ మీన్స్ అడ్వాన్స్ పై ఆధారపడే ఆర్థిక వ్యవస్థను వారసత్వంగా పొందింది. ఊహించడానికి కూడా అలివికాని లక్ష్యాలను తనముందు ఉంచుకుంది. సాగునీటి రంగానికి పెద్ద పీట వేయడం, దాదాపు 60,000 కోట్ల రూపాయలతో రాష్ట్ర మంతటా ప్రాజెక్టులు నిర్మించడం, వ్యవసాయానికి విద్యుత్ చార్జీలు మినహాయించడం మొదలయినవి. Sir, these are self made goals very ambitious goals. But what is the position of State Government then. It inherited a Revenue deficit. But, ఈ ప్రభుత్వం మొక్కవోని ఆత్మ విశ్వాసంతో ముందుకు పోయింది. తన లక్ష్యాలను అనుకున్న విధంగా సాధిస్తూ ముందుకు వెళుతుంది. I had with me an extraction from the Hindu, which says, ఇది ఆర్థిక శాఖా మంత్రి గారు స్వయానా ఇచ్చిన స్టేట్‌మెంట్ ఇది. ప్రభుత్వపు ఆర్థిక నియంత్రణా శైలికి అద్దం పడుతుంది. The financial discipline during these three years was such that the State Government did not resort to

''over draft'' or ''ways and means'', even a single day. The Minister said that this record was maintained in spite of heavy commitments for programmes like ''Jalayagnam'' and ''Indiramma'' and massive expenditure incurred on welfare and other sectors. The Minister said, these initiatives were expected to bring down the Revenue deficit of the State Government to zero by March, 2009. This speaks about the achievement of the State Government. ఈ ప్రభుత్వం మరియు గత ప్రభుత్వం కూడా పెద్ద యెత్తున ఋణాలు సేకరించిన మాట వాస్తవమే. But, a degree of difference is there in that. అది ఏమిటంటే ఈ ప్రభుత్వం సేకరించిన ఋణాలు క్రొత్త ఆస్తులను సృష్టించగలిగాయి. కానీ గత ప్రభుత్వపు ఋణాల విషయంలో నేను వ్యాఖ్యానించ దలచుకోలేదు. అవి ఏవిధంగా నిర్వీర్యం కాబడ్డాయో మన అందరికి తెలుసు. కానీ ఈ ప్రభుత్వం సేకరించిన ఋణాలు, ప్రతి ఒక్క రూపాయికి, రూ.1.02 పైసల ఆస్థులు సృష్టించబడ్డాయి. ఈ వాస్తవాన్ని అంగీకరించవలసిన అవసరం గురించి నేను మీద్వారా ఈ గౌరవ సభకు సవినయంగా మనవి చేసుకుంటున్నాను. Let us make a comparison with Central Budget of course, కేంద్ర ప్రభుత్వపు పరిధి విస్తృతమయినది, దాని పరిపాలనా బాధ్యత, మరింత సంక్లిష్టమయినది. కానీ కొంత బేరీజు వేసుకునేందుకు కొన్ని మౌళిక రంగాలను మాత్రమే పరిగణనలోనికి తీసుకుందాం. ముఖ్యంగా ''agricultural growth'' up to third quarter వరకు, నాకు తెలిసినంత వరకు అది 2.7 శాతాన్ని మించి వుండలేదు.

(Mike connection was severed)

సా. 4.00

శ్రీ కందుల లక్ష్మీ దుర్గేష్ ప్రసాద్ : అధ్యక్షా, డా. కొణిజేటి రోశయ్య గారు ప్రవేశ పెట్టిన బడ్జెట్‌పై ప్రసంగించేందుకు అవకాశం కల్పించినందుకు ధన్యవాదాలు తెలియజేస్తూ, ముఖ్యంగా ప్రతిపక్ష నాయకులు గౌరవనీయులు దాడి వీరభద్రరావు గారు ఏ గురజాడ వ్రాసిన కవిత్వం నుంచి ఉటంకించారో అదే కవిత్వం నుంచి రెండు పంక్తులు నేను చెప్పదలచుకున్నాను. దానిలో ముఖ్యంగా దేశాభిమానము నాకు కద్దని, అంటే ఎక్కువని, వట్టి మాటలు కట్టి పెట్టోయ్, గట్టి మేల్ తలపెట్టవోయ్ అన్నాడు. 9 ఏళ్ల పాటు ఈ రాష్ట్రాన్ని పాలించి, ఈ రాష్ట్రాన్ని హైటెక్ రాష్ట్రంగా మారుస్తానని, ముందుకు తీసుకువెడతానని, విజన్ 2020 అని వట్టి మాటలు చెప్పినది ఆ ప్రభుత్వం అయితే, ఈ రాష్ట్రాన్ని 4 సంవత్సరాలుగా సర్వతోముఖాభివృద్ధితో తీసుకువెడుతూ పేద ప్రజల సంక్షేమమే ధ్యేయంగా ముందుకు తీసుకువెడుతూ, గట్టి మాటలు తలపెట్టడమే కాకుండా ఆచరణలో సైతం అమలు చేస్తున్న ఘనత డా.వై.ఎస్. రాజశేఖర రెడ్డి గారి నేతృత్వంలోని ఈ కాంగ్రెసు ప్రభుత్వానిది అని తెలియ జేస్తూ, మరో ముఖ్య విషయం ప్రతిపక్ష నాయకులు నిన్న ఒక మాట అన్నారు.

అదేమిటంటే, రాజశేఖర రెడ్డి గారి నవ్వు గురించి మాట్లాడేరు. రాజశేఖర రెడ్డి గారు నిత్యం నవ్వుతూ వుంటారని. ఒక విషయం చెప్పాలిక్కడ. నేను పడుకోను, ఎదుటివాడు పడుకుంటే ఒప్పుకోను, నేను నవ్వను, పేద ప్రజలు నవ్వితే ఒప్పుకోను అని చెప్పే విధానం ఆనాటిది. నేను ప్రశాంతంగా ఉంటాను, పేద ప్రజలు ప్రశాంతంగా ఉండేలా చూస్తాను, నేను నవ్వుతాను, అదే విధంగా పేద ప్రజల కంట నీరుంటే తుడిచి, నవ్వు వచ్చే విధంగా చూస్తాను అని రాజశేఖర రెడ్డి గారు చెప్పిన మాటని మనవి చేస్తున్నాను. ముఖ్యంగా face is the index of the mind అంటారు. ఖచ్చితంగా మన మన

సులో ఏ ఆలోచనలు ఉన్నాయో అవే ఆలోచనలు మన ముఖంలో ప్రతిబింబిస్తాయని మనకందరకూ తెలుసు. కనుక చక్కగా నవ్వుతూ వుండటమే కాకుండా ఆయన నవ్వు వెనక చక్కని ఆలోచనలు కూడా ఉన్నాయి. ఎప్పుడూ బిగుసుకుపోయిన ముఖంలో, చిట్లించుకుని, ఏ విధమైన ఎక్స్‌ప్రెషన్సూ లేని మొహం కలిగిన వారి మనసులో దుర్మార్గమైన ఆలోచనలు ఉంటాయని, నేను చెప్పింది కాదు, పెద్దలు చెప్పిన మాట.

ఈనాడు ప్రజలందరి కోసం పాటుపడే ప్రభుత్వం మాది అని నేను మనవి చేస్తున్నాను. దీనితో బాటు ఒకటే మాట మనవి చేస్తున్నాను. వెనకటికి ఒక సినిమా చూశాను, అందులో హాస్య నటుడు విలన్‌ని అడుగుతాడు, ఎప్పుడూ మొహం అట్లా చిట్లించుకుని వుంటావేం అని. అంటే, నా మొహం నా ఇష్టం అంటాడతడు. అది ఆ నాడు చూశాము. చక్కని నవ్వుతో ఎటువంటి కల్మషం లేకుండా, ప్రశాంతమైన మొహంతో రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించడానికి శాయశక్తులా కృషి చేస్తూ, యావత్ రాష్ట్ర ప్రజలందరి ఆదరాభిమానాలును విశేషంగా చూరగొంటున్న వ్యక్తి ఎవరైనా ఉన్నా రంటే, అది కేవలం డా.వై.ఎస్.రాజశేఖర రెడ్డి గారే నని మనవి చేస్తున్నాను.

ఒక ప్రధానమైన అంశం, బడ్జెటు మీద మాట్లాడాలంటే, డా. రోశయ్య గారు రికార్డు స్థాయిలో 13వ సారి బడ్జెటును ప్రవేశ పెడుతున్నారు. ఈ సందర్భంగా చెప్పాలి, నేను ఎకనామిక్సులో పోస్టు గ్రాడ్యుయేషను చేశాను. ఎకనామిక్స్ అంటే నిర్వచనం చదువుకున్నాను. economics is a science which deals with human behavior as a relationship between end and scarcity which have alternative uses. అపరిమితమైన అవసరాలు, కోరికలను సాధించుకునే సాధనాలు పరిమితంగా ఉన్నాయి. అపరిమితమైన అవసరాలు, పరిమితమైన సాధనాల మధ్య ఉన్న సమతుల్యతను సాధించడానికి మనిషి చేసే ప్రయత్నమే ఎకనామిక్స్ అని లైనల్ రాబిన్స్ నిర్వచనం చెప్పాడు. ఆడమ్స్ స్మిత్ గాని, కీన్స్ గాని ఆ మహానుభావులు చెప్పిన నిర్వచనాల కంటే లైనల్ రాబిన్స్ చెప్పిన నిర్వచనమే ఎక్కువ ప్రామాణికంగా భావిస్తున్నాం. అటువంటి నిర్వచనాన్ని తు.చ.తప్పకుండా పాటించే ఆర్థిక శాస్త్రవేత గాని, ఆర్థిక శాఖా మంత్రి గాని ఎవరైనా ఉన్నారంటే అది శ్రీ రోశయ్య గారేనని మనవి చేస్తున్నాను.

ఆయన ఏనాడూ ఓవర్ డ్రాఫ్టుకి వెళ్లలేదు. నాలుగు సంవత్సరాలు అద్భుతంగా ప్రభుత్వాన్ని నడుపుతూ ఆర్థిక క్రమశిక్షణతో ఓవర్ డ్రాఫ్టుకి వెళ్లిన దాఖలాలు లేవు. ఎన్నడూ ఓవర్ డ్రాఫ్ట్ తీసుకురా లేదు. ఈ విషయంలో రోశయ్య గారు చెప్పిన చమత్కార పూర్వకమైన మాట చెబుతాను. రోశయ్య గారు, ప్రభుత్వం ఎన్నడూ ఓవర్ డ్రాఫ్టుకి వెళ్లలేదు అంటే, ఆనాటి ఆర్థిక మంత్రి, మా జిల్లా వాసి రాజ మండ్రిలో ఒక మాట చెప్పారు. ఆ సౌకర్యం ఉంది కాబట్టి వాడుకున్నాము అని అన్నారు. తర్వాత వారం రోజులకు రోశయ్య గారు రాజమండ్రి వెడితే, విలేఖరులు ప్రశ్నిస్తే, ఓవర్ డ్రాఫ్ట్ సౌకర్యం ఉంది కాబట్టి వాడుకున్నాం అంటే, ప్రతి ఊరిలో శ్మశానం ఉంటుంది, అది ఉన్నంత మాత్రాన దాన్ని వాడు కుంటూ పోతామా అని అన్నారు. ఇది ఆర్థిక శాఖామంత్రి గారు నడిపే విధానానికి అద్దం పడుతోందని మనవి చేస్తున్నాను. ఏ రాష్ట్ర ఆర్థిక మంత్రి అయినా ఆర్థిక క్రమశిక్షణతో పని చేయకపోతే, గత 9 సంవ త్సరాలలో ఏ విధంగా రాష్ట్రం వెనకకి పోయిందో అదే విధంగా వెనక్కి పోతుందని గుర్తుంచుకోవాలి. అటువంటి విధానానికి వెళ్లకుండా గతంలో ఎన్నడూ లేని విధంగా 18 సంవత్సరాల తర్వాత

మొట్టమొదటిసారిగా రూ.120 కోట్ల మిగులు బడ్జెటును తీసుకువచ్చిన ఏకైక ఆర్థిక మంత్రి రోశయ్య గారని తెలియజేసుకుంటూ, ఆ రకంగా ప్రాధాన్యతలు ఇస్తూ వచ్చారు. ఏ రంగానికి ఎంత కేటాయించారనేది నేను ప్రత్యేకించి చెప్పనక్కర లేదు. అన్నీ పుస్తకాలలో ఉటంకించబడ్డాయి.

నేను ఒకటే మనవి చేయదలచాను. పేద ప్రజలకు ఏదైతే ఉపయోగపడుతుందో, సామాన్య ప్రజలకు, రైతులకు ఏదైతే ఉపయోగపడుతుందో, ఏ కార్యక్రమం ద్వారా రాష్ట్రాన్ని సస్యశ్యామలం చేయవచ్చో, ఏ విధానాల ద్వారా మహిళలను సమున్నత స్థాయికి తీసుకువెళ్లవచ్చో, అటువంటి విధానాల్ని పొందుపరచుకుని డా.వై.ఎస్. రాజశేఖర రెడ్డి గారు, తన ఇతర సహచర మంత్రివర్గ సభ్యులు, అందరి సంయుక్త, సామూహిక నిర్ణయంతో ఒక అద్భుతమైన బడ్జెటును ఈ రాష్ట్రానికి ఇచ్చి, ఈ 4 సంవత్సరాలలో చేసిన ఘనతతో బాటు రాబోయే 4 దశాబ్దాల పాటు అద్భుతమైన ప్రభుత్వాన్ని అందించడానికి కాంగ్రెసు పార్టీ తీసుకున్న దీక్షను ప్రతిబింబించే విధంగా ఈ బడ్జెటు ఉందన్న విషయాన్ని మనవి చేసుకుంటూ ప్రభుత్వం మానిఫెస్టోలో ఏ మాటైతే చెప్పిందో, ఏ విధానాలను అమలు చేస్తామని చెప్పిందో, ఏ పేద ప్రజల సంక్షేమానికి కృషి చేస్తామని చెప్పిందో, దానికి అనుగుణంగా ప్రతి రంగానికీ కూడా అద్భుతమైన కేటాయింపులు జరిపి, సర్వజన ఆమోదంగా, ప్రజాకర్షణగా కాదు అధ్యక్షా, ప్రజా రంజకంగా అద్భుతంగా ఈ బడ్జెటును తయారు చేసిన రోశయ్య గారికి ధన్యవాదాలు తెలియజేసుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ బి. రాధాకృష్ణయ్య : అధ్యక్షా, పెద్దల సభగా పిలవబడే ఈ శాసన మండలిలో జీవితంలో మొట్టమొదటిసారిగా కూర్చోవడమే ఒక అదృష్టంగా భావిస్తున్న ఈ తరుణంలో బడ్జెటు మీద మాట్లాడే అవకాశం కలగడం కూడా చాలా అదృష్టంగా భావిస్తూ, ఇంత అదృష్టాన్ని కలగజేసిన ఈ కాంగ్రెసు పార్టీకి, రాష్ట్ర ముఖ్యమంత్రి డా. వై.ఎస్. రాజశేఖర రెడ్డి గారికి ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాను.

అధ్యక్షా, జనరంజకమైన బడ్జెటు ప్రవేశపెట్టామని అనడంలో ముఖ్యంగా ఆర్థిక మంత్రి రోశయ్య గారు గాని, ఈ రాష్ట్ర అధినేత రాజశేఖర రెడ్డి గారు గానీ, వారిని అభినందించకుండా ఎవరమూ ఉండలేము. ఇంతకాలం, ఇంత సేపు, ఇన్ని రోజులుగా మాట్లాడిన మన ప్రతిపక్ష సోదరులు వారి అంతరాత్మకు తెలుసు, ఇంతకంటే మంచి బడ్జెటు రాదు అని, ఇంతకంటే మంచి పరిపాలన రాదు అని, ప్రతిపక్ష మిత్రులకు తెలుసు, వారి కుటుంబ సభ్యులకు తెలుసు. బయటకు వెడితే వాళ్లు కూడా అభినందిస్తారు. ఏదో ఫార్మాలిటీగా జనరల్‌గా వ్యతిరేకించాలి కాబట్టి వ్యతిరేకిస్తున్నారంతే. తమాషా ఏమిటంటే, ఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినా, కొంతకాలం అయ్యేసరికి ప్రజలలో నెగిటివ్ ఓటు ఉద్భవిస్తూ వుంటుంది.

మ.4.10

నాలుగు సంవత్సరాలు ప్రభుత్వం అధికారంలో ఉంటే నెగెటీవ్ ఓటు వస్తుంటుంది. కానీ రాజశేఖరరెడ్డి గారి నాయకత్వంలో ఈ ప్రభుత్వానికి పాజిటీవ్ ఓటు పెరుగుతూ వస్తోంది. ఎక్కడైనా అసంతృప్తి ఉంటే స్థానికంగా ఉన్న ఎమ్.ఎల్.ఏ. మీదనో లేక, ఎమ్.ఎల్.సి. మీదనో, లేక స్థానిక నాయకుల మీదనో ఉందే తప్ప రాజశేఖరరెడ్డి గారిపై లేదు. పేద ప్రజలు, విద్యావంతులు, విద్యార్థులు,

దళిత హరిజన గిరిజన బడుగు బలహీన వర్గాల వారిలో ఎక్కడా అసంతృప్తి లేదని తెలియజేస్తున్నాను. చైనా వారు తొలుత హరిత విప్లవాన్ని చేపట్టి తదుపరి పారిశ్రామిక విప్లవం వైపు వెళ్లారు. ఈ రోజు రాష్ట్రంలో హరిత విప్లవం, పారిశ్రామిక విప్లవం రెండూ ఒకే కాలంలో నడిపిస్తున్న ఘనత ఈ ప్రభుత్వానిదే అని తెలియజేస్తున్నాను. కిలో బియ్యం రెండు రూపాయల పథకం ఎవ్వరూ ఊహించనటువంటి పథకం. ఈ పథకానికి సంబంధించి కేటాయించే నిధుల కోసం అందరూ ఎదురుచూస్తున్నారు. రేషన్ కార్డులు పేద ప్రజానీకానికి ఇచ్చారు. ఎస్.సి. ఎస్.టి. బి.సి.. మైనారిటీ అసోసియేషన్స్‌లో పనిచేసిన ఒక కార్యకర్తగా చేనేత కార్మికులు, బీడి కార్మికులు, ఆర్గనైజ్డ్, అనార్గనైజ్డ్ సెక్టార్లలో పనిచేసిన కార్యకర్తగా చెపుతున్నాను. ఆ ప్రభుత్వ హయాంలో కోఆపరేటీవ్ స్పిన్నింగ్ మిల్స్ మూసేసి అమ్మకానికి పెట్టినప్పుడు, మేము ఉద్యమం చేస్తే, అరెస్టులు చేసి పోలీసు లాఠీలతో కొట్టించారు. మేము స్వయంగా అనుభవించాము. మా నెల్లూరు కో–ఆపరేటీవ్ స్పిన్నింగ్ మిల్స్ ఉంటే 12 ఎకరాల స్పిన్నింగ్ మిల్‌ని బిల్డింగ్స్‌తో సహా ఆరు కోట్ల రూపాయలకు అమ్మేశారు. ఆనాటి ముఖ్యమంత్రి గారు వచ్చినప్పుడు ఆయన కార్లకు మేము అడ్డం పడుకొని రాస్తా రోకో చేస్తే నిర్ధాక్షిణ్యంగా కొట్టి తరిమివేసి అమ్మారు. హై కోర్టుకి వెళితే సవాలు చేస్తే అదే స్థలాన్ని within three months రూ.12 కోట్లకు వారి సొంత మనుషులకు అమ్మారు. ఈ రూ.12 కోట్లకు కొన్న వ్యక్తులు ఆర్డర్ కాపి తీసుకొని రూ.28 కోట్లకు వెంటనే అమ్మారు. ఇది మచ్చుకు చెపుతున్నాను. గత ప్రభుత్వంలో జరిగిన సంఘటలనలకు ఉదాహరణగా చెపుతున్నాను. షుగర్ ఫ్యాక్టరీలను కూడా అదే విధంగా అమ్మారు. 11 స్పిన్నింగ్ మిల్స్‌ని క్లోజ్ చేశారు. నేడు దేశమంతా స్పిన్నింగ్ మిల్స్‌ని మళ్లీ బూమ్ ఉంది. అదే ఆ రోజు ఆ స్పిన్నింగ్ మిల్స్‌ని అమ్మకపోయి ఉంటే చేనేత కార్మికుల పరిస్థితులు చాల బాగుపడేవి. ఇవే ఆ 11 స్పిన్నింగ్ మిల్స్ మూసి వేయకుండా ఉంటే, నేడు ఎంతో లాభాల్లో నడిచేవని తెలియజేస్తున్నాను. ఇవేకాదు, షుగర్ ఫ్యాక్టరీలను కొద్దిలో తప్పించుకొన్నాము. కొన్ని షుగర్ ఫ్యాక్టరీలు అమ్మే సమయానికే రాజశేఖరరెడ్డి గారి ప్రభుత్వం రావడం జరిగింది. ఈ రోజు కష్టమైనా కానీ వాటిని కొనసాగిస్తున్నారు. రైతుల మేలే ఈ ప్రభుత్వ లక్ష్యం. మిత్రులు చాలా మంది చెప్పినట్లు ఇది జనరంజకమైన బడ్జెటే. చాలా ఆదర్శమైన బడ్జెట్. దీన్ని తప్పనిసరిగా అభినందించకుండా ఉండలేకపోతున్నాను. గతంలో హైటెక్స్, హైటెక్, హై టాప్‌గా నడిచిన ప్రభుత్వాలు నేడు హై స్పిరిట్, హై వాల్యూ, హై కమిట్‌మెంట్‌తో ఈ ప్రభుత్వం నడుస్తోందని తెలియజేస్తున్నాను.

పావలా వడ్డీ, వ్యవసాయ రంగం, గృహ నిర్మాణం, జల యజ్ఞం, ఇతర సామాజిక పద్ధతులు, సంక్షేమం, నక్సల్స్ కార్య క్రమాలు తగ్గ ముఖం పట్టడం కానీయండి, రైతుల్లో ఆత్మ స్థైర్యం కల్పించడం కానీయండి అటువంటి కార్యక్రమాలు ఈ ప్రభుత్వం చేస్తోంది. ఈ రోజు పేద ప్రజల్లో ఒక ఆదరణ కల్పించిన ఘనత ఈ ప్రభుత్వానిదే అని మనవి చేస్తున్నాను. ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చే ముందు చేనేత కార్మికుల ఆత్మహత్యలతో, ఆ రంగం అతలాకుతలమైన పరిస్థితి ఉండేది. 2004-05లో ఆత్మహత్యలు జరిగాయంటే అవి గత ప్రభుత్వ విధానాల వల్లనే జరిగాయి. ఎందుకంటే ఎన్నో రోజులుగా కార్మికులు మధనపడి, బాధపడి, ఆవేదనతో కుంగిపోయి ఆత్మహత్యను చేసుకోవాలనే కఠిన మైన నిర్ణయం తీసుకొంటాడే తప్ప, అప్పటికప్పుడు చేసుకోడు. అందుచేత టోటల్‌గా 2005 -06 వరకు జరిగిన ఈ ఆత్మహత్యల క్రెడిట్ గత ప్రభుత్వానిదే అని మనవి చేస్తున్నాను. చేనేత కార్మికుల దయనీయమైన పరిస్థితి గురించి ఎంత చెప్పినా తక్కువే. చేనేతకు పౌరాణిక కాల చరిత్రకు ముడిపడి ఉంది. చేనేత ఇతర వృత్తులలాగా వచ్చింది కాదు. బ్రహ్మ మగ్గాలను అందించాడని, ఈశ్వరుడు

స్తోత్రాన్ని అందించాడని, విష్ణుమూర్తి ఇతర వస్తువులను అందించాడని చెపుతారు. వీరు ఇవన్నీ అందిస్తే చేనేత మగ్గం వచ్చిందని చెపుతారు. ఆనాడు మార్కండేయ పురాణంలో చేనేత తయారు చేయడం జరిగింది. తదుపరి పరిణామంలో సాలెపురుగు తన గూడుని ఏవిధంగా నిర్మించుకొంటుందో ఆ క్రమంలో మానవుడు తన మేధస్సుతో నేత అనే దానిని అలవాటు చేసుకొన్నారు. బ్రిటీష్ వారు మన దేశానికి వచ్చినప్పుడు కూడా ఈ చేనేత రంగంపై పడి ఈ ఉత్పత్తులపైనే ఎక్కువగా శ్రద్ధ పెట్టి చేనేత ఉత్పత్తులను వారి దేశాల్లో అమ్మడం ద్వారా వ్యాపారం చేసుకొన్నారు. అటువంటి చేనేత ని కాపాడుకోవాల్సిన అవసరం ఉంది. చేనేత రంగాన్ని రక్షించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపైనా ఉంది. బడ్జెట్‌లొ రూ. 170 కోట్లు ఈ రోజు కేటాయించారు. చేనేత కార్మికుల్లో చేనేత వర్గాల్లో ఒక నమ్మకాన్ని కలిగించిన ఈ రాష్ట్ర ప్రభుత్వాన్ని, రాజశేఖరరెడ్డి గార్ని అభినందిస్తున్నాను. ఈ సందర్భంలో ఒక కవి అన్నమాటను చెపుతాను. అడుగడుగున గోతులు, ఇల్లేమో దూరం, గాఢాంధకార చీకటి, ,చేతిలో దీపంలేదు, ధైర్యంగా ఒక కవచం. అన్నట్లు అది అక్షరాల నిజం. ముఖ్యమంత్రి రాజశేఖరరెడ్డిగారు, ఆర్థిక మంత్రి రోశయ్య గారు ఈ బడ్జెటు ద్వారా ఎవరికి పేద బడుగు బలహీన వర్గాలవారికి ఒక నమ్మకాన్ని కల్గిస్తున్నారు. వీరు ప్రవేశపెట్టిన బడ్జెటుని నేను పూర్తిగా సమర్థిస్తున్నాను.

(శ్రీ డి. కమలాకర్ అధ్యక్ష స్థానంలో ఉన్నారు)

శ్రీ ఎన్. రాజలింగం : అధ్యక్షా, 2008-09 వ సంవత్సరాలకు గాను, రైతు బిడ్డ వై.ఎస్.రాజశేఖరరెడ్డి గారి నాయకత్వంలో, నేత్రుత్వంలో ఈ ప్రభుత్వం రోశయ్య గారి ద్వారా శాసన సభలో బడ్జెట్ ప్రవేశపెట్టడం జరిగింది. ఇక్కడ కౌన్సిల్‌లో ధర్మాన ప్రసాదరావు గారు బడ్జెట్‌ని ప్రవేశ పెట్టారు. సుమారు ఒక లక్షా 436 కోట్ల రూపాయల బడ్జెటు ఇది. దేశ బడ్జెటుతో ఇది సమానమైన బడ్జెట్ అని తెలియజేస్తున్నాను.

సా.4.20

ఈ బడ్జెటు వల్ల ఎన్నో సుమారు ఒక దశాబ్దం పాటు మన ఆంధ్ర రాష్ట్రం అతలాకుతలమై నిర్వీర్యమై ప్రజానీకం అన్ని విధాలుగా నష్టపోయిన స్థితి నుంచి జనాన్ని కాపాడడానికి క్రమ క్రమంగా రాష్ట్రాన్ని అభివృద్ధి పథాన నడిపించిన స్థితిలో ఈ 2008-09 బడ్జెటు అకస్మాత్తుగా రూ. 1 లక్ష కోట్లకు మించిపోయిన ఈ బడ్జెటు ఈ రాష్ట్రంలో వుండే హరిజన, గిరిజన ,బడుగు, బలహీన వర్గాలతోబాటు, రైతులు, కార్మికులు, వృత్తి కార్మికులు అన్ని రంగాల జనం సోషలిజం విధానం అనుభవించే స్థితిలో ఈ బడ్జెట్ వుంది. దీనికి ముందు ఆదర్శంగా ముఖ్యమంత్రి గారి ముందు ఆలోచనా విధానం ఉంది. అది ఎటువంటి దంటే మన భారతదేశం స్వాతంత్ర్యానంతరం నెహ్రూ లాంటి మొదటి ప్రధాన మంత్రి సోషలిస్టు మాదిరి ఆలోచనతో, ఇందిరాగాంధీ, రాజీవ్ గాంధీ ఆలోచనలలోగల సోషలిస్టు విధానాన్ని వారిద్దరూ పొందుపరిచే పరిస్థితి ఉంది. ఆ విధంగా వారిద్దరి ఆలోచనలను తొణికిసలాడుతూ దానిని జీర్ణింపచేసుకునే రాజశేఖర రెడ్డి గారు ఈ బడ్జెటునుతయారు చేశారు. వారి ఆలోచనా విధానానికి స్ఫూర్తిని చెప్పడానికి నేను మీ ముందు ఉంచదలచుకున్నాను. ఈ అంకెలతో సర్వ విధాలా నేను చెప్పలేను కనుక థియరిటికల్‌గా తెలియజేయాలనుకున్నాను. రాజశేఖర రెడ్డి గారు ప్రతిపక్ష నాయకులుగా అప్పటి పరిస్థితులను అర్థం చేసుకున్న వ్యక్తి. ఆయన ఒక ఉద్యమం చేపట్టారు. అదే విధంగా భారత దేశం కన్నా మూడింతల పెద్ద

దేశం అయిన చైనాను లిబరేట్ చేసిన వారిలో చౌహోన్ల స్ఫూర్తితో లాంగ్‌లివ్ మార్చ్ ద్వారా వారు చైనాను లిబరేట్ చేసుకున్న స్థితిలో ఆయన ఆదర్శంగా మన ఆంధ్ర రాష్ట్రంలో మహా ప్రస్థానం కార్యక్రమం చేపట్టారు. అందులో భాగంగా మొత్తం ఆంధ్రరాష్ట్ర ప్రజానీకాన్ని చైతన్యపరచి, ఉగ్రూత లూగించడం వల్ల రైతు రాజ్య పరిస్థితుల అవగాహన కలిగింది.

2004వ సంవత్సరంలో అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ఆయన ఆలోచనా విధానంలో ఈ లక్ష్యం ఉండే రైతులను, కార్మికులను, వృత్తికారులను, అన్ని రకాల జనాలను సమతుల్యంతో పరిపాలించే స్థితిలో కూడు, గుడ్డ నివాసానికి లోటు లేని మంచి సమాజాన్ని ఉంచడానికి ఆయన ఆలోచనా విధానం తయారైంది. దీనిలో భాగంగా ఇందిరా గాంధీ తలపెట్టిన ఆర్థిక కార్యక్రమం 20 సూత్రాల కార్యక్రమం nothing but socialism ఆ విధానాన్ని ఇందిరమ్మ రాజ్యం, ఇంటింటా సౌభాగ్యం అనే స్థితిలో గృహ నిర్మాణ కార్యక్రమం, పింఛన్ల కార్యక్రమం, అన్ని వృత్తుల వారికి, అన్ని వర్గాల వారికి బ్రాహ్మణ, వైశ్య, రెడ్డి వివిధ ఉన్నత వర్గాల వారి సంక్షేమ కార్యక్రమాలు ఇది వరలో ఉండేవి కావు. రాజశేఖర రెడ్డి గారి ప్రభుత్వం అన్ని వర్గాల వారికి, పేదరికం కొలమానంగా తీసుకుని ఈ కార్యక్రమాలను విస్తృతపరచింది. కాబట్టి, nothing but రామరాజ్యం అని చెప్పుకునే పరిస్థితికి అది దారి తీసింది. ప్రస్తుతం రాజశేఖర రెడ్డి గారి ప్రభుత్వం ఆ స్థితిలో ఉంది. ప్రభుత్వం ఈ పరిస్థితిలో ఉంటే, ఆశ్రిత పక్షపాతం, అవినీతి, బంధుప్రేమ, మరియు వంచన, దోపిడీ, అభివృద్ధి నిరోధకత, ప్రజావ్యతిరేక కార్మిక వ్యతిరేక, గ్రామీణ వ్యవస్థను నిర్వీర్యం చేసి, కుళ్లి ఉన్న కళేబరం దుర్గంధం వెదజల్లే పరిస్థితి ఉంటే, అక్కడ ఉన్న రాబందులు, కుక్కలు, నక్కలు సంతోషంతో పండగ చేసుకుంటే వారు ఆ స్థితిలో వారి ఆలోచనలో ఈ వ్యవస్థను ఆ పరిస్థితి నుంచి ఇప్పటి మన స్థితికి తేవడం జరిగింది. ఇప్పుడు ఆంధ్ర రాష్ట్రం ఈ స్థితికి వచ్చిందంటే, మీరు అర్థం చేసుకోండి. ఒకరిని నిందించడం కాదు. రైతు బిడ్డ ఎవరైనా కార్మిక బిడ్డ ఎవరైనా ఇప్పటి స్థితిని వారు ఎవరో ఏదో వారి రాజకీయ ఉనికి కొరకు అనవచ్చు గాని, ప్రస్తుతం ఉన్న స్థితిని జీర్ణించుకుని, మంచిని తప్పకుండా ఆహ్వానించాలి. ఈ చక్కని బడ్జెటు సమ సమాజాన్ని నిర్మించే బడ్జెటు అని మనమందరం అనక తప్పదు. ఇటువంటి బడ్జెటు పరిస్థితుల వల్ల మన ఆంధ్ర రాష్ట్రం తప్పకుండా భారతదేశంలోనే కాకుండా ప్రపం చదేశాలలో అగ్రగామిగా పెద్ద దేశాల వారు కూడా విచారించే స్థితిలో ఇక్కడ కార్యక్రమాలన్నీ నడుపబడుతున్నాయి. ఈ కార్యక్రమాలను నడిపే రాజశేఖర రెడ్డి గారి ప్రభుత్వాన్ని వ్యతిరేకించే శక్తులు ఉంటే ఉండవచ్చు కానీ, ఎన్నికలలో మాతో జత కట్టి, ఉన్న మిత్రులు సీతారాములు గారు, విల్సన్ గారు కాంగ్రెసు పార్టీతో జత కట్టి, రాజశేఖర రెడ్డి గారితో కామన్ సెల్లాలు వేసుకుని తిరిగిన బాపతే వారు. ఇటువంటి ఆలోచనలు ఉన్నాయనే, ఇటువంటి కార్యక్రమాలు చేస్తున్నారు. ఆంధ్ర రాష్ట్రంలో రక్తపాతం లేని సమ సమాజాన్ని తీసుకురావడానికి ఈ చర్యలు తీసుకుంటున్నాం కనక కమ్యూనిస్టులుగా ఈ జత నుంచి అటు మార్చే పరిస్థితికి రాకండి. మంచి ఆలోచనా విధానం అమలు చేస్తున్నటువంటి రాజశేఖర రెడ్డి గారు రైతు రాజ్యాన్ని మీరు తప్పకుండా ఆస్వాదించాలి. ఆనందించే గట్స్ ఉండాలని కోరుకుంటూ అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

శ్రీ పి. సుధాకర రెడ్డి : అధ్యక్షా, ప్రప్రథమంగా 2008-09 సంవత్సరపు బడ్జెటు మీద ప్రసంగించడానికి అవకాశం ఇచ్చిన మీకు ధన్యవాదాలు తెలియజేసుకుంటూ, ఆర్థిక శాఖా మంత్రి శ్రీ కె. రోశయ్య గారు బడ్జెటులో రూ.1 లక్షా 436 కోట్లు ప్రవేశ పెట్టడం జరిగింది. ఈ విషయాలన్నీ

అంచనాలు మాత్రమే. ఎంతవరకూ అమలు అవుతాయో వేచి చూడాలి. 2007-08 వ సంవత్సరంలో ఇచ్చిన అంచనాలు ఎంతవరకూ అమలు అయ్యాయన్న లెక్కలు రాలేదు. అమలు అయ్యాయో లేదో ఇంతవరకూ తెలియదు. ఈ లెక్కలు ఎంతవరకూ అమలు అవుతాయో నమ్మకం లేదు. అయినప్పటికి ఈ బడ్జెటు రూ.1 లక్షా 436 కోట్లు ఇంత పెద్ద భారీ బడ్జెటును వినియోగించుకోడానికి నిష్ణాతులైన అధికారులు అవసరం. అటువంటి అధికారులు ఉండాలంటే మాత్రం మంచి వేతనాలతో కూడుకున్న వారు రావాలి. కాని, ఈ బడ్జెటులో మాత్రం ఎక్కడా కూడా గవర్నమెంటు ఎంప్లాయీస్‌కు, అధికారులకు మంచి వేతనాలు ఇస్తున్న ప్రస్తావన మాత్రం లేదు. అందువల్ల చాలామంది అధికారులు, మీరు గమనిస్తున్నారు కావచ్చు, ఇప్పటికే ఐఎఎస్ అధికారులు ఈ ప్రభుత్వ ఉద్యోగాల నుంచి విముక్తిని పొంది, కార్పొరేట్ సంథాకు పోవడానికి ఆలోచన చేస్తున్నారు. ఇంత భారీ బడ్జెటు సరిగా వినియోగించుకోవాలి అంటే, మంచి వేతనాలు ఇవ్వవలసిన బాధ్యత మన రాష్ట్ర ప్రభుత్వంపై ఉంటుంది. అందువల్ల ఆర్థిక శాఖా మంత్రి గారు ఇక్కడ ఉండి ఉంటే బాగుండేది. వారు ఇవన్నీ నోట్ చేసుకుని, తిరిగి సమాధానం చెబుతున్నపుడు ఆ విధంగా చెబుతారని ఆశించాను. కాని పెద్దలు లక్ష్మీ నారాయణ గారున్నారు. వారు దీనిని తప్పకుండా నోట్ చేసుకుంటారని ఆశిస్తున్నాను.

రెండవ అంశం, ప్రతి 5 ఎన్ని సంవత్సరాలకు పిఆర్‌సి ఇవ్వాలి. 2003 వ సంవత్సరంలో పిఆర్‌సి వచ్చింది. మళ్లీ 2008లో పిఆర్‌సి రావాలి. కాని, దీనికి సంబంధించినటువంటి అంశం మన బడ్జెటులో ప్రస్తావించబడలేదు. మా ప్రభుత్వం ఎప్పటికీ చెబుతూ వుంటుంది. రాజశేఖర రెడ్డి గారు ఇది ఉద్యోగుల ప్రభుత్వం అనే మాట చెబుతూ వుంటారు. కాని ఉద్యోగులకు సంబంధించిన అంశం మాత్రం బడ్జెటులో ప్రస్తావించకపోవడం చాలా శోచనీయమైన విషయం అని విజ్ఞప్తి చేస్తున్నాను. ప్రతి 5 సంవత్సరాలకు ఒకసారి పిఆర్‌సి లో విప్లవాత్మకమైన మార్పు వస్తుంది. దానికి సంబంధించిన నిధులు బడ్జెటులో సమకూర్చవలసిన అవసరం ఉంది. కాని ఇక్కడ అది రాలేదు. అంతే కాకుండా కార్పొరేట్ కంపెనీలలో ఈ రోజు మంచి శాలరీతో ఆఫర్స్ ఇస్తున్నారు. అదే విధంగా మన ప్రభుత్వంలో కూడా మంచి శాలరీలు ఇవ్వాలి. ఆ విధంగా నిధులు సమకూర్చ వలసిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది.

మొన్న రోశయ్య గారు ప్రస్తావిస్తూ, ఈ రోజు ఉద్యోగస్థుల వయసు, వారు ఆరోగ్యవంతంగా ఉంటున్న విషయాన్ని ప్రస్తావించారు. ఆరోగ్యవంతమైన ఉద్యోగులు పదవీ విరమణ వయసు 58 నుంచి 60 సంవత్సరాలకు పెంచాల్సిన అవసరం ఉంది. ఆ అం శాన్ని కూడా బడ్జెటులో ప్రస్తావించలేదు. కాని బడ్జెటులో మరొక విషయాన్ని గమనిస్తాము.

మనకు స్వాతంత్ర్యం వచ్చి 60 సంవత్సరాలు పైబడింది. కాని బడ్జెటు ప్రసంగంలో ఇంకా బ్రిటన్ సాంప్రదాయాలు మాత్రమే కొనసాగుతున్నాయి. ఇప్పటికైనా వారు ప్రతి అంశం మీద ప్రస్తావిస్తే ఆంగ్ల సుభాషితాలు కొటేషను చేస్తున్నారు తప్ప మన పెద్ద పెద్ద మహనీయుల కొటేషన్సు మాత్రం ప్రస్తావించడం లేదు. కాని రోశయ్య గారు మాతృభాషా దినోత్సవం సందర్భంగా గాని, అధికార భాషకు సంబంధించి అంశాలలో గాని, తప్పకుండా తెలుగు భాషను అభివృద్ధి పరచడానికి కృషి చేస్తున్నామన్న అంశాన్ని ఆమోదించారు కానీ, బడ్జెటు ప్రసంగంలో మాత్రం ఆంగ్ల భాషకు సంబంధించి, వారు నింపుతున్నారు. ఆంగ్ల భాషా నిష్ణాతుల యొక్క కొటేషన్సు ప్రస్తావించడం పై మేము బాగా ఆక్షేపిస్తున్నామని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను. సమయం తక్కువ ఉంది కాబట్టి, ఇతర

విషయాల జోలికి పోవడం లేదు. ఎందుకంటే రాష్ట్ర ప్రభుత్వం యొక్క ప్రాధాన్యతా అంశాలు జల యజ్ఞానికి, ఇందిరా గృహ నిర్మాణాలకు ఉండవచ్చు. ఇతరత్రా అంశాలపై ఎటువంటి ఆక్షేపణా లేదు. దాని వల్ల ఈ ప్రభుత్వం గణనీయమైన ప్రగతిని సాధిస్తున్నది. కాని మేము మాత్రం విద్యకు సంబంధించిన అంశాల మీద తప్పనిసరిగా నిధులు మాత్రం మీరు సమకూర్చాలని అంటున్నాము. ఈ రాష్ట్రం అభివృద్ధి చెందాలన్నా, దేశం అభివృద్ధి చెందాలన్నా విద్య, వైద్య రంగాలకు ఎక్కువ నిధులు సమకూర్చే బాధ్యత రాష్ట్ర ప్రభుత్వంపై ఉంటుంది. కాని మీరు ప్రవేశపెట్టిన బడ్జెటులో మాత్రం, మేము ఆశించిన రీతిలో నిధుల ప్రస్తావన రాలేదు. మన ప్రధాన మంత్రి కోట్ చేసిన విధంగా ఏ రాష్ట్రం, ఏ దేశం నిధులు విద్య, వైద్య రంగాలకు ఖర్చు పెడుతుందో ఆ దేశం ప్రగతిదాయకంగా ఉంటుందని చెప్పారు. కాని మన రాష్ట్ర బడ్జెటులో మాత్రం కేవలం 8 శాతం వరకూ మాత్రమే బడ్జెటులో ప్రస్తావన రావడం జరిగింది. ఇప్పటికీ వారితో మనవి చేస్తున్నాను, విద్యా శాఖ కు సంబంధించిన కొటేషన్ను ఇస్తూ, విజ్ఞానం కోసం డబ్బు ఖర్చు చేస్తే ఆ విజ్ఞానాన్ని ఎవరూ అతని నుండి తీసుకోలేరు.

సా. 4.30

మనిషి విజ్ఞానం కోసం డబ్బు ఖర్చుచేసినట్లయితే, ఆ విజ్ఞానాన్ని అతని నుండి ఎవరూ తీసుకోలేరు. విజ్ఞానం కోసం పెట్టే పెట్టుబడి, ఎప్పటికీ మంచి ఫలితాన్నిస్తుందని మంచి కొటేషన్ ఇచ్చారు. దాని వల్ల మాకు ఏమి అర్థం అవుతుందంటే. అయ్యా ప్రజలారా, మీరందరూ కూడా విద్య కావాలంటే, ప్రయివేటు పాఠశాలల మీద పెట్టబడి పెట్టండి తద్వారా, మీ పిల్లలందరూ కూడా బాగా ఆర్జిస్తారనే మాట వస్తుంది. అట్లాకాకుండా మా ప్రభుత్వం మంచి విద్యకు సరైన నిధులు సమకూరుస్తుందనే కొటేషన్‌రావాలి.

మన దేశానికి సంబంధించిన భర్తృహరి సుభాషితాలు విద్య వినయానిస్తుంది, వినయం పాత్రత నిస్తుంది, పాత్రతవలన ధనం లభిస్తుంది, దానివలన ధర్మం అవలంభిస్తుంది, ధర్మం ఇహపర సుఖానిస్తుంది. కాబట్టి, ఆ విధమైన కొటేషన్స్‌తోటి విద్యకు సరియైన నిధులను సమకూర్చవలసిన బాధ్యత ఉన్నదని విజ్ఞప్తిచేస్తున్నాను. అయ్యా, నా నియోజక వర్గం పాలమూరు నియోజక వర్గం జిల్లా కాబట్టి, ఆ పాలమూరు జిల్లాకు మీరు ఇచ్చిన బడ్జెట్ మాత్రం, నిరక్షరాస్యులను అక్షరాసులను చెయ్యడానికి నిధులు సమకురుస్తున్నట్లుగా ఎక్కడా లేదు.

కాబట్టి, మహబూబ్‌నగర్ జిల్లాలో అక్షరాస్యత శాతం కేవలం 45.53 శాతం మాత్రమే. కాబట్టి ఆ జిల్లాలో అత్యల్పమైన అక్షరాస్యత కలిగిన మండలం గట్టుమండలం 22.28 శాతం. పెద్దలు రాజలింగం గారు మాట్లాడుతూ చెప్పారు, అయ్యా మా రాష్ట్ర ప్రభుత్వం రామ రాజ్యమని చెబుతూవచ్చారు. రామరాజ్యంలో అక్షరాస్యతా శాతం 64 శాతం. మా దగ్గర ఉన్నటువంటిది లంక రావణారాజ్యం, రావణారాజ్యంలో 90 శాతం అక్షరాస్యత కాబట్టి, ఇదే పోల్చుకున్నట్లయితే, అందుకొరకు మన రాజ్యంలో రామరాజ్యం కావాలంటే, కేరళలో అక్షరాస్యత శాతం 100 శాతం కాబట్టి. తప్పనిసరిగా మన రాష్ట్రం కేరళను మించేటట్లుగా మనం కూడా హన్రెడ్ పర్సెంట్ వచ్చేటట్లుగా నిధులు సమకూర్చవలసిన బాధ్యత మన రాష్ట్ర ప్రభుత్వం మీద ఉన్నది. కాబట్టి, తప్పనిసరిగా ఈ అక్షరాస్యతను పెంపొందించడానికి గాను, తప్పనిసరిగా నిధులు మంజూరు చేపించి,

పాలమూరు జిల్లాకు మాత్రం ప్రత్యేకమైన కార్యక్రమాన్ని రూపొందించి, తప్పకుండా అక్షరాస్యతను పెంపొందించడానికి కార్యక్రమాన్ని తీసుకుంటారు.

మీరు విద్య కొరకు ఇచ్చినటువంటి నిధులు ఏవైతే ఉన్నాయే. ఒకటి మాత్రం మేము ఆక్షేపిస్తున్నాం. రెసిడెన్షియల్ పాఠశాలలలో సి.బి.యస్.ఇ సిస్టం పెట్టాలనే ఆలోచన సరైంది కాదు. అదేమాదిరిగా ఇంగ్లీషు మీడియం మీద పెట్టాలనే ఆలోచన సరైంది కాదు. మనమంతా ఆంధ్రులం, తప్పనిసరిగా తెలుగుభాషలోనే ఇన్‌స్ట్రక్షన్స్ కొనసాగాలి. ఇంగ్లీషు కావాలంటే 1వ తరగతి నుండి ఇంగ్లీషు బోధన జరగాలిగాని. ఇంగ్లీషు మీడియం ఆఫ్ ఇన్‌స్ట్రక్షన్స్ అనేటువంటిది మాత్రం చాలా ఆక్షేపనీయమైన విషయం. మీరు సమయం ఎక్కువ ఇవ్వరని తెలుసు, మేము టీచర్ల ప్రతినిధులం కాబట్టి మీరు బెల్లుకొట్టకముందే ముగిస్తున్నాను, ఈ అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

(మిస్టర్ డెప్యూటీ ఛైర్మన్ అధ్యక్ష స్థానంలో ఉన్నారు.)

శ్రీ ఆర్.పద్మరాజు: అధ్యక్షా, మన ఆర్థిక శాఖామాత్యులు డాక్టర్ కొణిజేటి రోశయ్యగారు ప్రవేశపెట్టిన బడ్జెట్ రు.1,00,436 కోట్ల బడ్జెట్ ప్రవేశపెట్టడం. దానిలో అన్నీ వర్గాల ప్రజానీకానికి ప్రాధాన్యతనిస్తూ. అటు సంక్షేమ రంగానికి, ఇటు అభివృద్ధి రంగానికి కూడా సమతూల్యంగా ఆర్థిక వనరులను ఏర్పరచుకోవడానికి, వారు ప్రతిపాధించిన బడ్జెట్, ఈనాడు మన ప్రియతమ ముఖ్యమంత్రిగారైన డాక్టర్ రాజశేఖర్ రెడ్డి గారి యొక్క ఆలోచనా సరళికి, నిలువుటద్దమని ఈ సందర్భంగా చెపుతున్నాను.

ఏ రాష్ట్రమైన ప్రగతి పథంలో ముందుకు పయనించాలంటే, ఆ రాష్ట్రంలో ఆర్థిక క్రమశిక్షణ ఉన్నప్పుడే, ఆ రాష్ట్రంగాని ఆ దేశంగాని ప్రగతి పథంలో ముందుకు వెళ్లుతుందని మనవిచేస్తున్నాను. మీకు తెలుసు, 2004వ సంవత్సరానికి ముందు పరిపాలన చేసిన ప్రభుత్వం ఆర్థిక రంగాన్ని గాడి తప్పించి, పట్టాలు తప్పిన ఆర్థిక వ్యవస్థను మరలా పట్టాల మీదకు తీసుకురావటానికి, మా ఆర్థిక మంత్రిగారైన శ్రీ కొణిజేటి రోశయ్యగారు పడినటువంటి శ్రమకు ప్రతివ్యక్తి కూడా హర్షించాల్సిన అవసరం వుంది.

మరి మీకు తెలుసు అమోఘమైన, అంచంచలమైన విశ్వాసంతో ఆయనకు వున్న అపారమైన అనుభవంతో 13 సార్లు బడ్జెట్ ప్రవేశపెట్టిన ఘనత మా ఆర్థిక శాఖా మాత్యులకు దక్కింది. అటువంటి వ్యక్తిని ఆర్థిక శాఖామంత్రిగా ఎన్నుకోవడం కూడా, మా ముఖ్యమంత్రిగారి యొక్క వివేకానికి ప్రతిరూపమని మనవి చేస్తున్నాను. మీకు తెలుసు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత ఈ నాలుగు సంవత్సరాలలో, రిజర్వ్ బ్యాంక్ నుంచి ఎప్పుడు కూడా అడ్వాన్స్‌లు తీసుకోకుండా, రాష్ట్ర ఆర్థిక అవసరాలను నిర్వహించగలుగుతున్నామంటే, రాష్ట్ర ఆర్థిక క్రమశిక్షణే దీనికి దృష్టాంతమని మనవి చేస్తున్నాను.

మీకు తెలుసు ఈ 4 సంవత్సరాలలో ముఖ్యంగా తెలుగుదేశం ప్రభుత్వం ఏరంగాలకైతే నిధులు కేటాయించాలో, ఆ ప్రాధాన్యత రంగాలకు కేటాయంచకుండా. అప్రధాన రంగాలకు కేటాయించడం వలనే ఈ దుస్థితి వచ్చిందని మనవిచేస్తున్నాను. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన

తరువాత అటు వ్యవసాయ సాగునీటి రంగానికి కోట్లాది రూపాయలు వెచ్చించి. అదేవిధంగా, సంక్షేమ రంగానికి కూడా సమతుల్యంగా చేయడానికి, అటు గృహనిర్మాణానికి కూడా అత్యధికమైన బడ్జెట్‌ను కేటాయించిన ఘనత ఈ ప్రభుత్వానికి దక్కుతుందని మనవి చేస్తున్నాను.

2004-05 సంవత్సరంలో అంటే 4 సంవత్సరాల క్రితం 4 వేల కోట్లతో ప్రారంభించిన ఈ సాగునీటి రంగానికి సంబంధించిన బడ్జెట్. ఈనాడు రు.16,500 కోట్లకు పెరిగింది. మొదటి సంవత్సరం 4 వేలు అయితే, 2వ సంవత్సరం రు.6,500 తరువాత రు.10,000, 13,500 ఈ విధంగా రు.16,500 స్థాయికి తీసుకురావడంలో మా ఆలోచన ఒక్కటే. ఈ రాష్ట్రంలో పెండింగులో ఉన్న ప్రాజెక్టులన్నింటిని కూడా కట్టడం ద్వారా రాష్ట్రంలో ఉన్న రైతాంగం అంతా, సుభిక్షంగా ఉండటం ద్వారా, ఈ రాష్ట్రంలో ఉన్న బీడు భూములన్నీ కూడా, సస్యశ్యామలం కావాలనే ఆలోచనతోనే దీనికి ప్రాధాన్యత యిచ్చామని మనవి చేస్తున్నాను.

ఈ రోజు రాష్ట్రంలో మేము చేపట్టదలచిన 72 భారీ గాని, మధ్యతరహా నీటి ప్రాజెక్టులను ప్రాధాన్యత క్రమంలో ఈనాడు నిర్వహిస్తున్నామని మనవి చేస్తున్నాను. యిప్పటికే 12 ప్రాజెక్టులు పూర్తి చేసి యిప్పటికే రు.14 లక్షల 25 వేల ఎకరాలకు నీరు అందించేటువంటి ఘనత మాకు దక్కిందని మనవిచేస్తున్నాను. రాబోయేటువంటి 2009 మార్చి నాటికి మరో 27 ప్రాజెక్టులు కూడా పూర్తి చేయటానికి శరవేగంగా ముందుకు వెళ్లటానికి ఈనాడు ప్రణాళికాబద్ధంగా ముందుకు వెళ్తున్నాము. ఈ 27 ప్రాజెక్టులు కూడా పూర్తి చేసినట్లయితే మరో 16 లక్షల ఎకరాలకు నీరు అందించడం ద్వారా 2009 మార్చి నాటికి 30 లక్షల 40 వేల ఎకరాలకు సాగునీరు అందించడం ద్వారా, ఈ రాష్ట్రం యొక్క ఆహార ఉత్పత్తిని పెంచడానికి ఎంతో దోహదపడుతుందని మనవిచేస్తున్నాను.

మనం ఇటు వ్యవసాయరంగాన్ని అభివృద్ధి చేయాలంటే దానికి కావలసిన మౌళిక వసతులను కూడా కల్పించాల్సిన అవసరం ఉందని మనవి చేస్తున్నాను. మేము ఎన్నికల ముందు చెప్పాము, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే రైతాంగానికి ఉచిత విద్యుత్ యిస్తామని చెప్పాము. అదేవిధంగా, విద్యుత్ బకాయిలు కూడా మాఫీ చేస్తామని చెప్పాము. అంది అంతాకూడా మా నాయకుడైన రాజశేఖరెడ్డి గారు 2003 ఏప్రిల్ నాడు పాదయాత్ర ద్వారా 1600 కిలో మీటర్లు ప్రయాణం చేసినప్పుడు. ఈ రాష్ట్రంలో ఉన్నటువంటి గ్రామీణ ప్రాంతాలన్నింటిని కూడా పర్యటించినప్పుడు ఆయన పేదవాడి యొక్క రైతుయొక్క ఆవేదనను చూశాడు ఆక్రందనను చూశాడు.

సా. 4.40

ఆ చూసినటువంటి విషయాలన్నింటిని కూడా మేము అధికారంలోకి వచ్చినట్లయితే వీరందరినీ కూడా బాగు చేస్తామని ప్రమాణం చేశాము. ఆ ప్రమాణానికి అనుకూలంగానే మేము ఎన్నికల ప్రణాళికలో పెట్టాం, అధికారం చేజిక్కించుకున్న అరగంటలోనే దాన్ని సఫలీకృతం చేసిన ఘణత కూడా మా నాయకుడికే దక్కిందని నేను మనవి చేస్తున్నాను. మన నాయకుడికే దక్కిందని నేను మనవి చేస్తున్నాను.

అధ్యక్షా, ఈ విధంగా మేము ఏదైతే ప్రమాణం చేశామో దాన్ని విజయవంతంగా నిర్వహించగలిగే ఘనత కూడా మాకు దక్కిందని నేను మనవి చేస్తున్నాను. మరి మీకు తెలుసు ఈనాడు రాష్ట్రంలో ఉన్నటువంటి విద్యుత్తు యొక్క పరిస్థితిని కూడా ఒకసారి ఆలోచన చేద్దాం. ఈనాడు రాష్ట్రంలో ఉన్న 26 లక్షల రైతాంగానికి ఈనాడు ఉచిత విద్యుత్తు ఇస్తున్నటువంటి ఘనత మా పార్టీకే దక్కిందని నేను మనవి చేస్తున్నాను. అదే విధంగా తెలుగు దేశం ప్రభుత్వ హాయాంలో 18 లక్షల రైతాంగానికి మాత్రమే ఉచిత కనెక్షన్స్ ఇవ్వలేదు కానీ ఉచిత కనెక్షన్స్ ఉండేవి. వాటిని కూడా పెంచడం జరిగింది. ఉచితంగా కూడా ఇవ్వడం జరుగుతుందని నేను మనవి చేస్తున్నాను. అదే విధంగా ఈనాడు ఉచిత విద్యుత్తుకు మేం ఇస్తున్నటువంటి అమౌంట్ చూసినట్లయితే అది 2,355 కోట్ల రూపాయలు ఈనాడు రైతాంగానికి ఉచిత విద్యుత్తు ఇవ్వడం ద్వారా ప్రభుత్వం యొక్క ఖజానా నుంచి ఖర్చు పెడుతున్నాం అని నేను మనవి చేస్తున్నాను. మీకు తెలుసు మరి అదే విధంగా ఈరోజు ప్రతిపక్షం వాళ్లు కూడా అంటున్నారు రైతాంగానికి కావలసినటువంటి ఉచిత కరెంట్ ఇవ్వడం లేదు అని అంటున్నారు. మేం ఏదైతే ప్రణాళిక చేశామో తూచా తప్పకుండా చేస్తున్నాము. దయచేసి మీరు ఒక్కసారి గ్రామాలలోకి వెళ్లి అడగండి. ఎవరు అడిగారో వారందరికీ కూడా చేయాలనే ఆలోచనతో ఉన్నాం, చేస్తున్నాం అని కూడా ఈ సందర్భంగా చెబుతున్నాం. అదే విధంగా ఈనాడు వృద్ధాప్యంలో ఉన్నటువంటి పేదలకు అదే విధంగా భర్తను కోల్పోయినటువంటి వితంతువులకు కానీ, అంగ వైకల్యంగా ఉన్నటువంటి వికలాంగులకు కానీ వారందరికీ కూడా ఇప్పటి వరకు 47 లక్షల 89 వేల పెన్షన్స్ కూడా ఈరోజు రూ.200/- చొప్పున ఇస్తున్నాం . అది కూడా ప్రతి నెలా ఒకటవ తారీఖ్‌కు వారి ఇంటికి వెళ్లి ఇచ్చేటటువంటి పద్ధతిలో మేం చేస్తున్నామని మనవి చేస్తున్నాను . అదే విధంగా మీకు తెలుసు తెలుగు దేశం ప్రభుత్వం హాయాంలో రూ.50/-ని రూ.75/-రూపాయలకు పెంచి ఇచ్చే దానిని రూ.200/-కి పెంచిన ఘనత అది కూడా మా ఎన్నికల ప్రణాళికలో పెట్టిన విధంగానే చేస్తున్నామని నేను మనవి చేస్తున్నాను .

అదే విధంగా గృహ నిర్మాణం చూడండి 2006వ సంవత్సరంలో ఇందిరమ్మ పథకం ద్వారా ఈ రాష్ట్రంలో ఉన్న ప్రజానీకానికి అందరికీ కూడా గూడు లేని ప్రతి వారికి గూడు కల్పించాలనే ఆశయంతోనే మేము ఈ యొక్క ఇందిరమ్మ కార్యక్రమాన్ని చేపడుతున్నామని మనవి చేస్తున్నాను. ఈ సంవత్సరం సుమారుగా ఇప్పటికే 40 లక్షల మందికి శాంక్షన్ చేయడం జరిగింది. రాబోయే సంవత్సరానికి 60 వేల గృహాలు కూడా ఇచ్చేటటువంటి ఏర్పాటు చేస్తున్నామని నేను మనవి చేస్తున్నాను . ఆర్థికమైనటువంటి క్రమ శిక్షణకు ఒక దృష్టాంతం చెబుతున్నాను . మీకు తెలుసు *FRBM (Financial Responsibility and Budget Management) అనే Act ఉంది . 2006-2007 సంవత్సరానికి కానీ ఆ ఆక్ట్ ప్రకారం మనం ఈ ఆర్థిక(రెవెన్యూ) లోటును లేకుండా చూసినట్లయితే దాని వల్ల కొంత లబ్ధి ఉంటుందనేది ఉంది .* మేము అధికారంలోకి వచ్చిన తర్వాత ఈ క్రమ శిక్షణతో అది 2008-2009కి చేయాల్సింది 2006-2007కే మేము దాన్ని పూర్తి చేయడం ద్వారా సుమారుగా 3,463 కోట్ల రూపాయలు ఈ రాష్ట్రానికి లబ్ధి కేంద్రం నుంచి వచ్చిందని చెప్పి నేను మనవి చేస్తున్నాను .

అదే విధంగా సేవా రంగం చూడండి ఈ రాష్ట్రంలో ఎగుమతులలో 52 శాతం సేవా రంగాల నుంచే వస్తుందని నేను మనవి చేస్తున్నాను . ప్రతి సంవత్సరం కూడా దీంట్లో 40 శాతం పెరుగుదల

కన్పిస్తుంది . ఈనాడు ఐ.టి రంగంలో ప్రత్యేక ఆర్థిక మండళ్లు రావడం వల్ల రాబోయే రోజులలో అనేక మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించడానికి కూడా అవకాశం ఉంది . ఈ సెజ్‌లు వచ్చి ఈ ప్రత్యేక ఆర్థిక మండళ్లు వచ్చినట్లయితే సుమారు 8 లక్షల మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించడానికి ఉపయోగపడుతుందని నేను మనవి చేస్తున్నాను . మనం సంతోషంగా ఉన్నామంటే మన ఆరోగ్యం కూడా మంచిగా ఉన్నప్పుడే మనం సంతోషంగా ఉంటాం .

ఈ రోజు రాజీవ్ ఆరోగ్యశ్రీ అనే పథకాన్ని రాజశేఖర్‌రెడ్డిగారు మస్తిష్కానికి వచ్చినటువంటి ఈ పథకం యావత్ దేశంలో ఉన్నటువంటి ప్రజానీకానికి ఆత్మపరిశీలన చేస్తుంది . దీనికి ఈ రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం ద్వారా రాష్ట్ర ప్రభుత్వం 450 కోట్ల రూపాయలు వెచ్చించి ఆ భీమా ప్రీమియం కూడా మొత్తం ఈ రాష్ట్ర ప్రభుత్వమే భరించడం ద్వారా రాబోయే అక్టోబర్ 2వ తేదీ నాటికి రాష్ట్రం మొత్తం మీద ఈ ఆరోగ్యశ్రీ పథకాన్ని ప్రవేశపెట్టడానికి ఈ ప్రభుత్వం కృత నిశ్చయంతో ఉంది . ఏ విధంగా అటు బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం కానీ విద్యా రంగానికి కూడా ఈ రాష్ట్ర ప్రభుత్వం కోట్లాది రూపాయలు వెచ్చించింది . దీని ద్వారా రాబోయేటటువంటి రోజులలో ఎక్కువ శాతం తీసుకువెళ్లడానికి ఉపయోగపడుతుందని చెబుతూ అదే విధంగా EMRI కానీ 108 కానీ 104 కానీ ఈ ఆరోగ్యశ్రీ పథకం ద్వారా ఎంతో సేవలు చేస్తున్నాయి . అదే విధంగా నాకు ఈ అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలుపుతూ నేను సెలవు తీసుకుంటున్నాను .

శ్రీ బి.కమలాకర్‌రావు:- మా కాంగ్రెస్ పార్టీ సామాజిక స్పృహతో రాజశేఖర్‌రెడ్డిగారి రాజకీయ విజ్ఞతతో మా రోశయ్యగారి పక్కా లెక్కలతో సమర్పించిన ఈ బడ్జెట్ చాలా అభినందనీయం. ఇది రోశయ్యగారి జీవిత చరిత్రలో ఒక మహ ఘట్టంగా నిలిచిపోయే సమయం. గత నాలుగు సంవత్సరాలతో పాటు ఈ సంవత్సరం కూడా కొత్తగా ఎలాంటి పన్నులు లేకుండా ప్రతి సంవతరం ప్లాన్ అలొకేషన్‌లో అభివృద్ధి పరంగా రెవెన్యూ పెంచుతూ చాలా అద్భుతమైన బడ్జెట్‌ను మన రోశయ్యగారు ప్రవేశ పెట్టారు, వారు చాలా అభినందనీయులు. ఎన్ని ప్రణాళికలు అధ్యక్షా? జలయజ్ఞం, విద్యాయజ్ఞం, ఆరోగ్యశ్రీ ఎన్ని ప్రణాళికలు? అసలు నాలుగు సంవత్సరాల క్రితంఇలాంటి ప్రణాళికలు వస్తాయని మనం అనుకున్నామా? ఇలా మనం ఇంప్లిమెంటు చేయగలమని ఊహించామా? అది ఒక ధైర్యశాలి అయిన నాయకుడి సృష్టి మా పార్టీ ఆయనకు చేదోడు వాదోడుగా ఉంటూ ఈ బడ్జెట్ రావడానికిస్ఫూర్తి ఇచ్చిన పార్టీ. మహాత్మాగాంధీ అన్నాడు ''దరిద్ర్య నారాయణ'' అని. ఒక బీదవాన్ని భగవంతుడి స్వరూపంలో చూస్తే, బీదవాడికి సేవ చేస్తే, భగవంతుడికి సేవ చేసినట్లుంటుందని మహాత్మాగాంధీ అన్నాడు. ఆ స్ఫూర్తి మా కాంగ్రెస్ పార్టీదే. బీదవాళ్లకు పావలా వడ్డీ, పేదవాళ్లకు పెన్షన్లు, విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు, యస్.సి, యస్.టీలకు ఎన్ని సౌకర్యాలు అధ్యక్షా? అసలు మనం కనీ వినీ ఎరిగామా? నాలుగు సంవత్సరాల క్రితం ఇలా జరుగుతుందని. భూమి లేనివాడికి భూమి, దున్నే వాడిదే భూమి అని పేదవాళ్లకు భూమినివ్వడం, అరణ్యంలో ఉన్న మన ట్రైబల్స్‌కు 4 ఎకరాల భూమి ఇవ్వడం, వాళ్లకు అన్ని సదుపాయాలు చేయడం ఇది మనం ఊహించామా అధ్యక్షా? ఎలా జరుగుతుంది అది ఒక దృఢ సంకల్పంతో ఉన్న నాయకత్వంలో ఒక మంచి పటిష్టమైన టీం ద్వారానే ఇది జరుగుతుంది. ఇలా జరుగుతున్నందుకు ఎంతో మంది సంతోషించవలసిందిగా కోరుతూ, ప్రత్యేకంగా మా ప్రత్యక్ష పార్టీని మమ్మల్ని అభినందించవలసిందిగా కోరుతున్నాను. అసలు వాళ్లు ఎప్పుడైనా ఊహించారా ఇలా జరుగుతుందని? వాళ్ల తొమ్మిది, పది సంవత్సరాల కాలంలో ఎప్పుడూ లోటు బడ్జెటే కదా అధ్యక్షా? ఈ

నాలుగు సంవత్సరాలు ఎలాంటి బడ్జెట్ ఉంది? అసలు మన బడ్జెట్ ఏ రాష్ట్రంతోనైనా చూస్తే మనమే ఎగ్జాంపుల్. కానీ ఎన్ని చేసినా కానీ ఏదో చేయాలనే తపన. భూ భారతి అనే ఒక వినూత్నమైన ప్రక్రియ పేద వాళ్లకు ల్యాండు డిస్ప్యూట్ లేకుండా సైంటిఫిక్‌గా ఏరియల్ సర్వే విదేశాలనుంచి సాంకేతిక నైపుణ్యం సంపాయించి మనం ఒక అయిదు జిల్లాలు పెట్టుకున్నాం. తర్వాత మిగతా జిల్లాలకు వెడదాం. అసలు తర తరాల నుంచి భూమి గురించి ఎన్ని పోరాటాలు అధ్యక్షా?

సా. 4.50

శ్రీ బి. కమలాకర రావు: బీదవాళ్లకు ల్యాండ్ డిస్ప్యూట్ లేకుండా సైంటిఫిక్‌గా ఏరియల్ సర్వే చేయించి, విదేశాలనుంచి సాంకేతిక నైపుణ్యాన్ని సంపాదించి మనం మొదటగా ఒక ఐదు జిల్లాల్లో పెడుతున్నాం . తరువాత రోజుల్లో మిగితా జిల్లాల్లో పెడతాం. అసలు తరతరాల నుండి భూమి గురించి ఎన్ని పోరాటాలు మీకు తె లియంది కాదు. కొన్ని కుటుంబాలు, కొన్ని జాతులు, కొన్ని వర్గాలు నశించిపోయాయి. కృశించిపోయాయి ఈ భూపోరాటంలో. రానున్న కాలంలో అటువంటిది జరుగకుండా ఒక భూ భారతి అనే స్కీమును మన రాజశేఖరరెడ్డి గారి ప్రభుత్వం తీసుకొచ్చింది. మరి వెల్ఫేర్ మెజర్సు విషయానికి వస్తే,మీరు అడిగిందే తడువుగా ఎవరు ఏమి అడిగినా ఇస్తున్నారు. యస్.సి. వాళ్లు ఏమి అడిగారు, యస్.టి. వాళ్లు ఏమి అడిగారు, విద్యార్థులు ఏమి అడిగారు, వికలాంగులు ఏమి అడిగారు, అసలు అడగడమే ఆలస్యం. ప్రతిది ఈ ప్రభుత్వం ఇచ్చింది. అడిగినవన్ని ఇచ్చుకుంటూ రాజశేఖరరెడ్డిగారి ఆధ్వర్యంలో, రోశయ్య గారి ఫైనాన్సియల్, ఫిస్కల్ డెఫిసిట్‌లో ఇలాంటి ప్రణాళికలు జరుపుతూ, విశ్రాంతి లేకుండా చాలా నిష్టతో దినదినాభివృద్ధి చెందుతున్న ఆర్థికవ్యవస్థను రూపొందించి ముందుకు వెడుతున్న మా ప్రభుత్వాన్ని అడ్డుకునేదెవరు? అసలు ఆ శక్తిసామర్థ్యాలు ఎవరికన్నా వునాయా? వుంటే సంతోషము. వాళ్లకు అలా శక్తిసామర్థ్యాలు వున్నట్టు వుంటే మేము ఇంకా కొంచెం గట్టిగా తయారు అవుతాము. అలా లేనందుననే మా పొరపాట్లేమన్నా వుంటే మేమే వివిధ ప్రక్రియలద్వారా, మా పార్టీ తరుపున చూసుకుంటున్నాము. కౌటిల్యుడు ఒక రోజు అన్నాడట. నీకు మంచి శత్రువు లేకుంటే ఒక మంచి మిత్రున్ని నిన్ను ప్రశ్నించే వాడిగా రూపొందించుకోమ్మని. ఇంకొక కాలంలో డిశ్రాయిల్ దాన్నే ఇంగ్లీషులో అనువదించుకుని మళ్లీ, మళ్లీ చెప్పాడు. కానీ పురాతన కాలంలో ఆర్థిక శాస్త్రవేత్త, కౌటిల్యుడు చెప్పిన మాటలే మనకు స్ఫూర్తి. where there is a will, there is a way అన్నారు. అది ఎక్కడి నుండో వచ్చింది కాదు. మన వేదాలనుండి వచ్చిన స్ఫూర్తి. ఆ స్ఫూర్తి ద్వారానే మన మన్‌మోహన్‌సింగ్ గారు దేశ ఆర్థిక మంత్రిగా వున్నప్పుడైనా, మన రోశయ్య గారు రాష్ట్ర ఆర్థిక మంత్రిగా వున్నప్పుడైనా, ఇలాంటి ప్రణాళికలు, ఇంత మంచిగా జరుగుతున్న ప్రణాళికలల్లో సర్వత్రా అందరూ సహకరించి సామాన్యులకు ఈ ప్రభుత్వం ఇంకా సహాయం వచ్చే తీరులో మెలగాలని అనుకుంటే మంచిది. అలా అనుకోకుంటే అది వారి దురదృష్టం. మీరు ఒక విషయాన్ని గమనించండి ముఖ్యమంత్రి గారి దగ్గరకు ఎవ్వరూ వెళ్లినా, ఏ పని కోసం వెళ్లినా, ఏమి కావాలని అడిగినా, ప్రతిపక్షం వాళ్లు ఎవరు, ఎంత మంది వెళ్లినా Y.S. ది YES యే సమాధానము. రిలీఫ్ ఫండ్ విషయములో ఎన్ని లక్షలు మంజూరు చేసింది అందరికి తెలిసిన విషయమే. ఈరోజు ఒక లిస్టు తీసుకొండి. అపోజిషన్ వాళ్లు అడిగిందే తడువుగా ఎన్ని శాంక్షన్‌లు ఇచ్చారో గమనించండి. అదే మా కాంగ్రేసు పార్టీ స్ఫూర్తి. అయినా ఎంత చేసినా, మా పార్టీలో సంతృప్తి పడే వాళ్లం కాదు. అందుకొరకే మీ ద్వారా ఆ ప్రభుత్వానికి ఈ పెన్షన్లు ఇచ్చే ప్రక్రియను రూ. 200/- నుంచి రూ.300/-ల వరకు పెంచవలిసిందిగా, ఇంకా యూనివర్శిటి స్థాపనలో బడ్జెటులో ఇంకా ఎక్కువ కేటాయింపులు

చేయవలసిందిగా, నీటిపారుదల శాఖలో, మా ప్రాణాహిత - చేవేళ్లకు ఇంకా క్రొత్త బడ్జెట్‌లో ఎక్కువ కేటాయించవలసిందిగా కోరుతూ, అసలు గృహకల్ప విషయంలో, గృహాలు ఎక్కడ వస్తున్నాయి. మంచి సెంటర్లో వస్తున్నాయి. దానికి ఇంకా వచ్చే కాలంలో ఎక్కువ కేటాయింపులు చేయవలసిందిగా మీ ద్వారా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తూ, అసలు చరిత్రలో ఈ కాలాన్ని సువర్ణాక్షరాలతో లిఖించవలసింది వుంటుందని అనుకుంటూ, మీద్వారా ప్రభుత్వాన్ని ఇంకా క్రొత్త క్రొత్త ఆలోచనలతో, ఏదన్నా మేము అప్పుడప్పుడు అడిగితే, అడిగిందే తడువుగా అన్ని విషయాలు గ్రహించి, మంచి, మంచి కార్యక్రమాలు జరుపవలిసిందిగా విజ్ఞప్తి చేస్తూ ముగిస్తున్నాను. Thank Q.

మిస్టర్ డిప్యూటీ ఛైర్మన్: మిస్టర్ శివరాం రెడ్డి, రిడింగ్ చేస్తుంటే మధ్యన ఆపామే, శివరాం రెడ్డి గారు సభలో వున్నారా, లేరా. సరే నెక్స్ట్, గంగాభవాని గారు.

శ్రీమతి సి.హెచ్.గంగాభవాని: దాదాపు ఇరవై రెండు సంవత్సరాల తరువాత గౌరవ ముఖ్యమంత్రులు కౌన్సిల్‌ను తీసుకురావడం వల్ల, నా రాజకీయ అనుభవం కూడా అంతే వుంది. కౌన్సిల్ తీసుకురావటం వల్ల చారిత్రాత్మకమైన బడ్జెటు, అపర చాణిక్యులైన ఆర్థిక శాఖా మంత్రి, శ్రీ రోశయ్య గారు ప్రవేశపెట్టినటువంటి బడ్జెటు గురించి మాట్లాడే అరుదైన, అపూర్వమైన అవకాశం ఇచ్చినందుకు మీకు హృదయపూర్వకమైన ధన్యవాదాలు తెలుపుకుంటున్నాను అధ్యక్షా. ముఖ్యంగా ఈ బడ్జెటు గురించి మాట్లాడేటప్పుడు, దాడి వీరభద్రరావు గారు, ప్రతిపక్ష నాయకులు, గురుజాడ గారి మాటాలను కొన్నింటిని ప్రస్తావించారు. కానీ నేను దానికనుగుణంగా, అధికార పార్టీ సభ్యురాలిగా అదే గురుజాడ గారి మాటల్లో కొన్నింటిని చెప్పాలనుకుంటున్నాను. సోదరుడు, దుర్గేష్ గారు, వట్టి మాటలను కట్టిపెట్టె మని అన్నాడు, నేను ఇంకొకటి కూడా చె బుతున్నాను. ''దేశమంటే మట్టికాదోయ్, దేశ మంటే మనుషులోయ్'' అన్నారు. గత ప్రభుత్వం తెలుగు దేశమంటే ఇరిగేషన్ ఏమి లేకున్నా, భూములన్ని బీడు భూముల్ని చేసి మట్టి అనుకుంది దేశమంటే తెలుగు దేశం, దాన్ని దేశమంటే మట్టికాదు, సస్యశ్యామలమైన హరితాంధ్రప్రదేశ్ అని డాక్టర్ వై.యస్. రాజశేఖరరెడ్డి, ముఖ్యమంత్రి గారు అనుకున్నారు. అనుకున్నది తడువే, ఉచిత విద్యుత్ నిచ్చి రైతులందరిని ఆదుకున్నారు. కాబట్టి ఆయన భాషలోనే మాకు పద్యాలు వచ్చు, గేయాలు వచ్చు, అన్ని వచ్చు. అదే విధంగా తిండి తింటేనే కండ గలదోయ్, కండగల్గిన వాడే మనిషి అన్నాడు. దాడి వీరభద్రరావు గారికి కొంచెం కండ తక్కువ వున్నా కూడా, తిండి కల్గుతునే కండ గలగునోయ్, కండ కల్గినవాడినే మనిషి అన్నాడు. అలాంటి తిండి కోసం రెండు రూపాయలకు కిలో బియ్యాన్ని రాష్ట్రానికి ఇచ్చిన చక్కటి ముఖ్యమంత్రి, ప్రజా ముఖ్యమంత్రి మన వై.యస్.రాజశేఖరరెడ్డిగారని సవినయంగా మనవి చేస్తున్నాను. గురుజాడ తిండి కలవాడే, తిండి కల్గితేనే కండ అన్నారు. ఆ తిండి రాష్ట్రంలో 80 శాతం పేద ప్రజలకు కావాలని రెండు రూపాయలకే కిలో బియ్యం ఇస్తున్నారు. (అంతరాయం).

శ్రీమతి సి.హెచ్.గంగాభవాని: ఈ గంగాభవానికి బట్టి పట్టడమేమి అక్కర్లేదు. ఆ, మీ అధికాయకులు, రెండు రూపాయలకు కిలో బియ్యం పెడితే, దాన్ని మీరు ఉట్టెనెక్కించేశారు. మా నాయకుడు దాన్ని తిరిగి తీసుకొచ్చేశాడు. అసాధ్యాన్ని సుసాధ్యాం చేసేదే వై.యస్. అంటే ఏమిటి, యస్. కాబట్టి చరిత్ర గల నాయకుడండి. చరిత్రలో పుటలో కొన్ని అధ్యాయాలు లిఖించుకుంటాడు. ఎందుకంటే ఒక గోదావరి జిల్లా అమ్మాయిగా నాకు తెలుసు. కాటన్ దొర గారు మాకు పెట్టిన బిక్ష,

ఈరోజు మేము సస్యశ్యామలంగా వున్నాము. మాజిల్లాను ఆదర్శంగా పెట్టుకుంటారు. ఆంధ్రప్రదేశ్‌కు అన్నపూర్ణ అంటారు ఎందుకు? కాటన్ దొర మన దేశీయుడు కాదు. కాటన్ పుట్టిన దేశం, ఆయన జయంతి, పుట్టిన రోజు చేస్తారో చేయరో కాని, మా ఉభయ గోదావరి జిల్లాల్లో, కృష్ణా జిల్లాలో కాటన్ బొమ్మని పెట్టుకుని ప్రజలు పూజ చేసుకుంటారు. రేపు వై.యస్.గారికి ప్రతి జిల్లాల్లో విగ్రహాలు కట్టి పాలాభిషేకాలు, పూజలు చేయకపోతే చూసుకోండి. చరిత్రలో మీరే చూస్తారు. తమ్ముడు నీవు ఇంకా బాగా చూసుకుంటావు. కాబట్టి ప్రేమతో వేశారు. నెల్లూరులో వేశారు, నేను చూసాను ఏంటి దండేశారంటే, ప్రేమతోటి వాళ్లు మరచిపోయి, వేసుకోకూడదనే సంగతి తెలిసి కూడా వాళ్లు వేసుకుంటున్నారు. హృదయాల్లో వేసేసుకుంటున్నారు. మనసే కోవెలె చేసుకుంటారు. ప్రేమతోటి మళ్లీ పూజ చేసుకుంటారు వై.యస్.కి. ఇది చరిత్రలో మీరే చూస్తారు. ఇవాళ నేను చెబుతుంటే అతిశయోక్తి అనుకుంటూన్నారు కాని, సువర్ణాక్షరాలలో మీరు రేపు చూస్తారు. నేను చరిత్రలో చదువుకున్నాను, గుప్తుల స్వర్ణయుగమని. ఆ స్వర్ణయుగమని చరిత్రలో ఆరోజు చదువుకున్నాను, ఈరోజు ప్రత్యక్షంగా వై.యస్. పాలనలో నేను చూస్తున్నాను. ఇది స్వర్ణయుగం. ఆంధ్ర ప్రదేశ్‌కే ఈ కాలం స్వర్ణయుగం .

సా. 5.00

ఒకసారి చికాగోలో స్వామి వివేకానంద సర్వమత సమ్మేళనంలో మాట్లాడుతూ, ఆయన సర్వ సంగ పరిత్యాగి, అందరకూ తెలుసు. సన్యాసులు సర్వసంగ పరిత్యాగులు. వారి ధ్యేయం జన్మరాహిత్యం, మోక్షం. ఆ సభలో వివేకానంద ఏమంటాడంటే, నాకు మోక్షం వద్దు, జన్మ రాహిత్యం వద్దు. నా దేశంలో కుక్క కూడా కష్టపడకూడదు, దానికోసం నేను ఎన్ని జన్మలైనా ఎత్తుతాను అంటాడు. ఆ స్ఫూర్తి మా రాజశేఖర రెడ్డి గారి వద్ద ఉంది. ఆంధ్రప్రదేశ్‌లో ఏ ఒక్కరూ పస్తు ఉండకూడదు. మా ఇందిరమ్మ చెప్పినట్లు రోటీ, కపడా ఔర్ మకాన్. ప్రతి ఒక్కరికీ ఇల్లు ఉండాలని ఇందిరమ్మ గృహాలు ఇస్తున్నారు. ప్రతి ఒక్కరికీ భూమి ఉండాలని ఆర్థిక వనరులు సామాన్యులకు కూడా అందేటట్లు ఆ సిద్ధాంతంతో, ఈయనలో ఒక జవహర్‌లాల్ నెహ్రూ, ఒక ఇందిరాగాంధీ, ఒక రాజీవ్ గాంధీ ఉన్నారు. ఎందుకు జవహర్‌లాల్ నెహ్రూ అంటున్నానంటే, వారన్నారు ఆనకట్టలే ఆధునిక దేవాలయాలు అని. దేవుడు గుళ్లల్లో ఉండడు, గుండెల్లో ఉంటాడు. వివేకానందుడు అంటాడు, ఆకలితో ఉన్నవాడికి దేవుడు రొట్టెల రూపంలో కనిపిస్తాడని. Temples of New Age అన్నారు జవహర్‌లాల్ నెహ్రూ. భక్రానంగల్ ప్రాజెక్టు గాని, అట్లాగే ఆంధ్రప్రదేశ్‌కు ఇచ్చిన నాగార్జునసాగరు గాని. ఆ స్ఫూర్తి తీసుకుని వాడవాడలా ఆనకట్టలు కట్టిన ఈ ఆధునిక భగీరధుడు ఈ రోజు ఇక్కడకు వచ్చాడు. ఆ రోజు భగీరధుడు తన పూర్వీకులు చనిపోతే, వారికి సద్గతి కోసం గంగమ్మను పిలిచాడు. ఈ అపర భగీరధుడు బ్రతికున్న రైతుల స్థితిగతులు బాగు చేయడం కోసం గంగమ్మను భూమి మీదకు తెచ్చాడు. ఆ గంగమ్మ దివి నుంచి భువికి దిగినట్లు వర్షాలు వస్తున్నాయి.

గతంలో ఆ మహానుభావులు తొమ్మిదేళ్లున్నారు. ఒక్క చుక్క వర్షం పడిందా? పిల్ల వచ్చిన వేళ, గొడ్డొచ్చిన వేళ అన్నారు. ఇంకేం చెప్పాలయ్యా. గంగమ్మ అంది. ఆ రోజు శివుడు తన జటాఝూటం లో బంధించాడు. భగీరధుడి కోసం ఒక్క పాయ విడిచాడు. ఈ అపర భగీరధుడి కోసం ఫుల్ వదిలేస్తాను. ఇది సత్కార్యం. పార్వతితో సవతిపోరు కూడా నాకు ఏం లాభం? నా ప్రతిభను కూడా చూడు. ఆంధ్ర ప్రదేశ్‌లో పావలాకి రుణాలిచ్చి, మహిళల ప్రతిభను పెంచుతున్న ఈ

వై.ఎస్. రాజశేఖరరెడ్డి నిజమైన మహిళా సాధికారత నిచ్చే వ్యక్తి అని అంటూ గంగ శివుడిని కూడా వది లేసి, భూమి మీదకు వచ్చేసి, నేను కూడా నీ ముందు ఉంటాను, నువ్వే నా ముద్దు బిడ్డవు అంటోంది. అందుకే దైవం అనుకూలించింది. లక్ష్యం మంచిదైతే లక్ష్య సాధన కూడా మంచిదవుతుంది. కాబట్టి ఎక్కడ మహిళలు గౌరవింప బడతారో, ఎక్కడ పూజింపబడతారో, యత్ర నార్యస్తు పూజ్యంతే రమంతే తత్ర రమ్యంతే దేవతా అని, అక్కడ దేవతలు విహరిస్తారు. అక్కడ ఆనందిస్తారు. దానికి తార్కాణం ఆంధ్రప్రదేశే నండి. రాష్ట్రం సస్య శ్యామలంగా ఉంది. మేము సంతోషంగా ఉన్నాం. మహిళలు సంతో షంగా ఉన్నారు. పావలా వడ్డీకి రుణాలిస్తూ, బడ్జెట్ ఇచ్చారు.

త్యాగమయి అయిన మహిళ పసుపుతాడు దారాలతో కట్టి వేసుకుంటుంది. బంగారు తాళిబొట్టు కట్టుకోవాలని వాంఛ. ఇదివరలో మహిళ బొడ్లో పావలా అర్ధ రూపాయి వుండేది. ఈవేళ వేలున్నాయి బొడ్లో. కావాలంటే భర్తకి పది రూపాయలిస్తుంది. ఈవేళ ఏ మహిళా భర్తని పూలు కావా లని, చీర కొనమని అడగటం లేదు. పట్టు చీర కావాలన్నా ఆమెనే ఎంచుకుంటుంది. భర్తకే డబ్బులు ఇవ్వగలుగుతోంది. ఇటువంటి స్థితికి మహిళలను తీసుకువచ్చిన రాజశేఖర రెడ్డి గారికి మహిళల అండ ఎప్పుడూ ఉంటుంది. రాబోయే కొన్ని దశాబ్దాలు కాంగ్రెసు పార్టీ పరిపాలిస్తుంది. ఇలాంటి ముఖ్య మంత్రి చరిత్రలో నభూతో నభవిష్యత్. చరిత్రలో సువర్ణాక్షరాలతో కొన్ని అధ్యాయాలు లిఖించదగిన ఈ ముఖ్యమంత్రి ఆధ్యర్యంలో నేను ఎమ్మెల్సీగా ఉన్నందుకు నాకు చాలా ఆనందంగా ఉంది. ఈ రాష్ట్రం సస్యశ్యామలంగా ఉండాలన్న నా కలని పరిపూర్ణం చేసిన రాజశేఖర రెడ్డి గారి ఆధ్యర్యంలో నేను న్నందుకు నేను చాలా సంతోషిస్తున్నాను.

( ప్రతిపక్ష సభ్యులనుద్దేశించి) తమ్ముడూ, నువ్వు కూడా పైకి అలా అంటావు గానీ, మనసులో చాలా సంతోషిస్తావు. చదువుకున్న వాళ్లు, యోగ్యులూ అందరూ సంతోషించే ముఖ్యమంత్రి రాజశేఖర రెడ్డి గారు.

శ్రీమతి మజ్జి శారద : అధ్యక్షా, 2008-09 బడ్జెటు మీద మాట్లాడే అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు. ఈ బడ్జెటు ప్రభుత్వం తాలూకు ఆలోచనా విధానాలను ప్రతిఫలింపచేస్తుంది. అలాగే దీర్ఘకాలికమైన అభివృద్ధి కార్యక్రమాలను, పేదరికాన్ని రూపుమాపే సంక్షేమ కార్యక్రమాలను కలగలిపి మన ముందుంచారు మన ఆర్థిక శాఖామంత్రి రోశయ్య గారు. కొత్త పన్నులేవీ ప్రతిపాదించకుండా, ఉన్న పాత పన్నులను పెంచకుండా రాష్ట్ర రెవిన్యూను, 2004వ సంవత్సరం వరకూ అతలాకుతలం చేసిన రెవిన్యూ డెఫిసిట్‌ను పూడ్చడమే కాకుండా రెవిన్యూ మిగులును బడ్జెటులో మన ముందుంచారు. ముఖ్యంగా ఈ ప్రభుత్వ విధానమైన వ్యవసాయ రంగాన్ని కిక్‌స్టార్టు చేస్తూ, దాని ద్వారా అభివృద్ధిని సాధించే దిశగా వ్యవసాయ రంగాన్ని ఎక్కువగా అభివృద్ధి చేయాలని ఒక యజ్ఞం లాగా భావించి, జలయజ్ఞానికి అత్యధిక నిధులు రూ.16,500 కోట్లు అగ్రికల్చర్‌కు, ఎలైడ్ సెక్టార్సుకు రూ. 2,723 కోట్లు కేటాయించి, గ్రామీణాభివృద్ధికి పెద్ద పీట వెయ్యడం జరిగింది ఈ బడ్జెటులో. అంతేకాకుండా గత కొన్ని సంవత్సరాలుగా వ్యవసాయ రంగానికి ఊతాన్నిచ్చే మైనర్ ఇరిగేషను సోర్సెస్ పూర్తిగా నెగ్లెక్టు చేయబడ్డాయి. వాటిని కూడా కమ్యూనిటీ బేస్డ్ మేనేజ్‌మెంటు ప్రోగ్రాము కింద 3000 లకు పైగా రెనోవేట్ చేయడానికి ఈ బడ్జెటులో కేటాయింపులు పొందుపరచబడ్డాయి. ముఖ్యంగా పావలా వడ్డీ మహిళలకు ఇవ్వడం ద్వారా ఈ కాన్సెప్ట్ నాడునాడుల్లో, వాడవాడల్లో ప్రాకి, మాకివ్వండి,

మాకివ్వండి అనే అభ్యర్ధనలు చేసే స్థితికి వచ్చింది. మహిళలకు కాకుండా రైతులకు, విద్యార్థులకు, ఉన్నత స్థాయి చదువుల కోసం ఈ పావలా వడ్డీ పథకాన్ని ఎక్స్‌టెండ్ చేయడం జరిగింది. రైతులకు ఈ పావలా వడ్డీ ఇవ్వడం వల్ల ఆత్మహత్యలతో బాధ పడుతున్న రైతులకు కొంత ఊరట నిచ్చింది. ఎందుకంటే ఈ రుణాల భారం వల్లనే రైతులు ఎక్కువ మంది ఆత్మహత్యలు చేసుకుంటున్నారని సర్వే నివేదికలు ఉన్నాయి. ఈ పావలా వడ్డీ రైతులకు ఎక్స్‌టెండ్ చేయడం మంచి కార్యక్రమం, మరీ ముఖ్యంగా రైతులకి కొండంత ఊరట నిస్తుందనడంలో ఎటువంటి సందేహం లేదు. ముఖ్యంగా గ్రామీణాభివృద్ధి కోసం చాలా ఎక్కువ కార్యక్రమాలను చేపట్టడం జరిగింది. పశుక్రాంతి కింద 50 శాతం సబ్సిడీతో రూ. 200 కోట్లు ఎలాట్ చేసి, మార్జినల్ రైతులకి, ఎంప్లాయిమెంటు లేని పేద యువ తకి ఉపాధి క్రియేట్ చేయడానికి పశుక్రాంతి కింద దోహదం చేస్తుంది. అంతేకాకుండా లింకు రోడ్లు డెవలప్‌మెంటు కోసం కూడా నిధులు కేటాయించడం జరిగింది. రూ. 993 కోటు లింకు రోడ్లకు కేటా యించడం జరిగింది. మనందరకూ తెలుసు, link roads are life lines of the Nation. అందు వల్ల ప్రజల తాలూకు మొబిలిటీ, గూడ్సు తాలూకు మొబిలిటీ పెరిగి ఎకానమీ ఇంకా బాగా ఊపు అందుకోడానికి అవకాశం కలుగుతుంది.

సా. 5.10

శ్రీమతి మజ్జి శారద : దానికి కూడా ఈ ఇంటిగ్రేటెడ్ డెవలప్‌మెంట్ సాధ్యమౌతుంది. అంతే కాదు గర్ల్ స్టూడెంట్స్‌కి ప్రతి నియోజకవర్గంలో హాస్టల్స్ సదుపాయం కల్పించాలని ప్రభుత్వం ఒక నిర్ణయం తీసుకొంది. దీని వల్ల మహిళా సాధికారత పెరగడానికి అవకాశం ఉంటుంది . Education is background for empowerment. పావలా వడ్డీ పథకం తెచ్చి మహిళలకు సాధికారత ప్రోత్స హించారు. బ్యాక్‌వర్డ్ జిల్లాల్లో గర్ల్స్ హాస్టల్స్ పెట్టడం వల్ల ఎక్కువ మంది విద్యార్థులు చదువుకోడానికి అవకాశం కలుగుతుంది. అంతే కాకుండా మానవవనరుల అభివృద్ధి పటిష్టంగా ఉండాలంటే ఎడ్యుకేషన్ బాగా అభివృద్ధి చెందాలి. ఉన్నత స్థాయి విద్యారంగం అభివృద్ధి చెందాలి. దానికి కూడా ఈ బడ్జెటులో ప్రత్యేకమైన నిధులు ఇవ్వడం జరిగింది. జిల్లా లెవల్లో యూనివర్శిటీలు ఐ.ఐ.టి.లు స్థాపించడానికి నిర్ణయం చేయడం జరిగింది. ఆర్థికశాఖ మంత్రి గారు ఫిస్కల్ డెఫిసిట్ 2.8 కి రెస్ట్రిక్ట్ చేయడంతొ FBRM Act ప్రకారం కేంద్రం నుండి వనరులు చేకూరడానికి అవకాశం ఉంటుంది. ఇది ఆయన తాలుకాprudent ని వెల్ మేనేజ్‌మెంట్ క్లియర్‌గా, డెలిజెంట్‌గా రూపొందించడం జరిగింది. ఇది ఇన్నో వెటీవ్ బడ్జెట్. రైతులకు అత్యధిక ప్రాధాన్యత ఇచ్చారు. ఇది బ్యాలెన్స్‌డ్ బడ్జెట్. అన్ని ప్రాంతాల వారికి, అన్ని వర్గాల వారికి, అన్ని రంగాల వారికి కావాల్సిన డెవలప్‌మెంట్ యాక్టివిటీలు చూపించడం జరిగింది. ఇందిరమ్మ హౌసింగ్ అన్ని రంగాల వారికి ఇచ్చారు. చేనేత కార్మికులకు గత కాలంలో చాలా కష్టాలు పడ్డారు. ఎంతో మంది మగ్గాలను ప్రక్కన పెట్టి వలసలు వెళ్లిన పరిస్థితులు ఉండేవి. వీరికి ప్రత్యేకమైన పెన్షనరీ బెనిఫిట్స్ మరి కొన్ని బెనిఫిట్స్ మీరు కల్పించారు. NREGP ప్రోగ్రామ్ మన రాష్ట్రంలో చాలా సమర్థవంతంగా అమలు చేస్తూ, మూడు వేల కోట్లు ఖర్చు చేసి చాలావరకు వలసలను అరికట్టడం వల్ల ఈ రోజు గ్రామాలు కళకళలాడుతున్నాయి. నక్సలైట్స్, ఎక్స్‌ట్రిమిస్ట్స్ యాక్టివిటీలు ఉన్న చోట్ల యువత అందరికి ప్రత్యేకమైన ట్రెయినింగ్ ఇచ్చారు. వీరికి ఉపాధి కల్పిస్తున్నారు. ఆల్‌రెడి కల్పించారు. 75వేల మందికి ఉపాధి కల్పించడానికి ప్రభుత్వం నిర్ణయించింది. అలా అన్ని రంగాల వారికి చేయుత ఇస్తు, సరైన అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నారు. ఇది బ్యాలెన్స్‌డ్ వెల్ఫేర్‌ని, అభి వృద్ధిని రెండింటిని సమానంగా తీసుకువెళుతోంది. ఈ కార్యక్రమాలను చేపట్టి మన ప్రియతమ నేత

ఇందిరమ్మ ఆశయాలను ఈ బడ్జెటులో అద్దం పట్టే విధంగా చూపించారు. మా నేత రాజశేఖరరెడ్డి గారి ఆలోచనలు కూడా ఇందులో ప్రతిఫలించాయి. ఇది శ్యాచురేషన్ కాన్సెప్ట్ అని పెట్టి, శ్యాచురేషనే తన లిమిట్‌గా పెట్టుకొని విధానాలు చేస్తున్నారు. ఇంత మంచి బడ్జెటుని మన ముందు ప్రవేశపెట్టిన శ్రీ రోశయ్య గార్ని మరోమారు అభినందిస్తూ, నాకు ఈ అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

శ్రీ పి. యాదగిరి : అధ్యక్షా, బడ్జెట్‌పై ప్రసంగించడానికి నాకు అవకాశం ఇచ్చారు. అందుకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. మా గురువు రోశయ్య గారు. 24సంవత్సరాల క్రితం నేను కౌన్సిల్‌లో మెంబర్‌గా ఉన్నప్పుడు కూడా రోశయ్య గారు నాతోపాటు ఉన్నారు. నాకు ఇప్పుడు 58 సంవత్సరాలు. ఐతే మా గురువుగారు ఈ విధంగా బడ్జెటు ప్రవేశ పెడతారని నేను అనుకోలేదు. చాలా చక్కగా బ్రహ్మాండముగా, పేదవారికి కావాల్సిన విధంగా ప్రవేశ పెడతారేమో అనుకొన్నాను కానీ, ఇది ఆయన స్వతహాగా ఆలోచించింది కాదు. ఏదో కొన్ని వత్తిళ్లకు లొంగి ఈ విధంగా ఈ బడ్జెట్‌ని ప్రవేశపెట్టారని తెలియజేస్తున్నాను. ఈ బడ్జెట్, క్యాపిటలిస్టులకు, కాంట్రాక్టర్లకు, భూస్వాములకు, పెత్తందార్లకు, దళారీలకు, (*) , కొంత మంది కాంగ్రేస్ కార్యకర్తలకు మాత్రమే ఆనందంగా ఉంది.

(అంతరాయం)

కొంత మంది రియల్ ఎస్టేట్ చేసే వారు ఉంటారు. వారందరికి బాగా ఉంది. హరిజన, గిరిజన బడుగు బలహీనవర్గాల వారికి, మహిళలకు పేద వారికి అనుకూలంగా లేదు. ఎందుకంటే, ఒక లక్షా 436 కోట్ల రూపాయల బడ్జెటు ఇది. ఇది ఒకరకమైన బడ్జెటు. ఇంకోరకమైన బడ్జెట్ ఉంది. అది చాలా రహస్యంగా ఉంది. ఒక లక్ష కోట్ల రూపాయల బడ్జెటు ఈ కాంగ్రేస్ ప్రభుత్వం వారు పెట్టుకొన్నారు. అది ఎలా అంటే.. జలయజ్ఞం. ఈ జలయజ్ఞం ప్రాజెక్టుల పేరు మీద 46 ప్రాజెక్టులు

---

(*) Expunged as ordered by Chair.

కడతామన్నారు. అందులో కొన్ని ప్రాజెక్టులు రెండు సంవత్సరాల్లో కడతామన్నారు. కొన్ని ఐదు సంవత్సరాల్లో కడతామన్నారు. ఇంకా కొన్ని ప్రాజెక్టులు కలిపారు. వీటన్నిటికి లక్ష కోట్ల రూపాయల బడ్జెటు పెట్టుకొన్నారు. అది పర్సంటేజీల కోసం, సంపాదించుకోవడం కోసం వాటాలు పంచుకోవడం కోసం, కాంట్రాక్టర్ల కోసం , కొంత మంది కాంగ్రేస్ నాయకుల కోసం, కొంత మంది మంత్రుల కోసం అంతా సపరేట్‌గా పెట్టుకొన్నారు. రాష్ట్రంలో 52% బి.సి.లు ఉన్నారు. ఎస్.సి. ఎస్.టి.లు అందరూ కలసి 84 శాతం ఉన్నారు. వారికి ఎంత పర్సంటేజీ అలాట్‌మెంట్ ఇచ్చారు. ఎంత కేటాయించారు. పేదవారికి కేటాయించలేదు. కేవలం ఎందులో అయితే లాభం ఉందో, కమీషన్స్ దొరుకుతాయో వాటికే కేటాయించారు. ఈ రోజు ప్రాజెక్టుల పేరుతో, జల యజ్ఞం పేరుతో రూ. 16500 కోట్లు కేటాయించారు. అందులో ఎంత పర్సంటేజీ సంపాదించుకొంటున్నారో అర్థమౌతుంది. ఇది మేము అనడం కాదు. హరి రామజోగయ్య గారు 16 పర్సెంట్ అని అన్నారు.

(అంతరాయం)

శ్రీ జి. తిప్పేస్వామి : మీరు నిరూపించి మాట్లాడండి. ఈ విషయాలను రికార్డులనుండి తీసివేయాలి.

(అంతరాయం)

శ్రీ పి. యాదగిరి : నేను అంటున్నది కాదు. హరిరామజోగయ్య గారే చెప్పారు.

శ్రీ బి. మోహన్‌రెడ్డి : అధ్యక్షా, ఇది పెద్దల సభ. సభా సాంప్రదాయాలకు కట్టుబడి ఉండాలి. హాయిగా నడుస్తున్న ఈ సభని ఎందుకు వేడి ఎక్కిస్తున్నారు?

(అంతరాయం)

మిస్టర్ డెప్యుటీ ఛైర్మన్ : (*) అన్నారు. దాని రికార్డుల నుండి తీసేస్తున్నాను. అన్‌పార్ల మెంటరీ వర్డ్స్ ఉంటే తొలగిస్తాను. మీరు కూర్చోండి.

సా. 5.20

శ్రీ పి. యాదగిరి: అధ్యక్షా, నేనెందుకు చెబుతున్నానంటే, చాలా మంచి ఉద్దేశ్యంతో రాష్ట్రాన్ని డెవలప్ చేయాలని హరిజన, గిరిజన, బడుగువర్గాల వారిని అభివృద్ధి చేయాలని సామాన్యుల ఆర్థిక పరిస్థితిని మెరుగుపరచాలని, అందరికీ కావలసిన సంక్షేమ కార్యక్రమాలను అందించాలన్న ఉద్దేశ్యంతో బడ్జెట్ పెట్టడం జరిగింది. అయితే, నా బాధ ఏమిటంటే, బడ్జెట్‌లో ఎంత శాతం ఎలాట్‌మెంటు చేస్తున్నారు? ఎంత ఖర్చు చేస్తున్నారు? చాలావరకు మిగిలిపోతున్నది. మీరు గత చరిత్ర తీయండి. అసలు మిగిలేదే 50% మిగలదు. ఎక్కడికక్కడ పోయిన తర్వాత అందులో కొంత ఎలాట్ చేస్తారు. అది కూడా పూర్తిగా సద్వినియోగపరచరు. కాబట్టి నా బాధ ఏమిటంటే ఈ రకంగా పేద వారికి, కార్మికులకు నేరుగా అర్హులైన వారికి అందవలసిన వారికి ఈ బడ్జెటు, ఈ ప్రభుత్వ సొమ్ము చెందడం లేదని మనవి చేస్తున్నాను. కాబట్టి ఇది చెందాలనే నా ఉద్దేశ్యమని మనవి చేస్తున్నాను. ఎందుకంటే ప్రతి పార్టీకి ఒక స్లోగన్ ఉంది.

---

(*) Expunged as ordered by Chair.

( ట్రెజరీ బెంచీల నుంచి అభ్యంతరాలు )

మిస్టర్ డెప్యూటీ ఛైర్మన్ : యాదగిరీ ఒక మాట. ఇందాక ముఖ్యమంత్రీ అని అన్నావు.

శ్రీ పి. యాదగిరి : నేను అనలేదు. వాళ్లే అన్నారు. నేను అని వుంటే విత్‌డ్రా చేసుకుంటాను. హరిరామ జోగయ్య గారు అన్నారని కోట్ చేశానంతే. ఎందుకు కోట్ చేశానంటే, ఒక్క డిపార్టుమెంటులోనే 16% అంటే మిగతా ఎన్నో డిపార్టుమెంట్లు ఉంటాయి. మరి అన్నీ పోతే ఎంత పర్సంటేజి ప్రజలకు పోతుందన్న బాధతో కోట్ చేశాను. వారి మీద నేను వ్యక్తిగతంగా దూషించలేదు. అధ్యక్షా, ప్రతి పార్టీకి కూడా నియమనిబంధనలు ఉంటాయి. ఎలక్షను మేనిఫెస్టో ఉంటుంది, స్లోగన్సు ఇస్తూ వుంటారు. కాని ఆచరణలో అవి జరగడం లేదు. నా బాధంతా అదే. నేనొక చిన్న ఉదాహరణ చెబుతాను.

మేము అధికారంలోకి వస్తే, ఒక్కరు కూడా ఆత్మహత్య చేసుకోకుండా చూస్తామని ఆ రోజు వారన్నారు. మాకు కూడా చాలా సంతోషం వేసింది. కాని ఈ 4 సంవత్సరాలలో 5 వేల మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారు. చేనేత కార్మికులు, మిగతా వాళ్లు విద్యార్థులు, ఇతర కార్మికులు వేయి మంది. ఈ రకంగా 6 వేల మంది ఆత్మహత్యలు చేసుకున్నారు. ఎంత ఘోరం అధ్యక్షా. నేను అనేది, ఇందిరమ్మ రాజ్యం ఇంటింటా సౌభాగ్యం అంటున్నారు. అది ఇందిరమ్మ రాజ్యం, ఇంటింటా

సౌభాగ్యం అన్నది పేద వాడికి కాదయ్యా. ఇందిరమ్మ రాజ్యం కాంగ్రెసు వారికి సౌభాగ్యం. కాబట్టి ఈ విధంగా నినాదాలు ఒక మాదిరిగా ఉంటాయి. ఆచరణలో మరొక మాదిరి ఉంటుంది. అదే నా బాధ. వీళ్లకలవాటు అధ్యక్షా. ఆనాడు కేంద్రంలో కూడా కేంద్రం నుంచి రాష్ట్రం వరకూ వీళ్లకు ఇంటర్‌లింకు అధ్యక్షా. చాలా మంచి స్లోగన్సు ఇస్తారు. అవి వింటే చాలా సంతోషం వేస్తుంది. గరీబీ హఠావో. రోటీ కపడా అవుర్ మకాన్. గాంధీ గారు కలలు కన్న సమసమాజం స్థాపిస్తామన్నారు. హరిజనోద్ధరణ, గిరిజనోద్ధరణ అన్నారు. అన్నిటికంటే ముఖ్యంగా జై జవాన్ అని, జై కిసాన్ అని అన్నారు. జై జవాన్ అంటే, బోఫోర్సు కేసులో ఇరుక్కుని దేశాన్ని కాపాడే సైనికులకు తుప్పు పట్టిన తుపాకులు, మర ఫిరంగులు ఇప్పించారు అధ్యక్షా.

(ట్రెజరీ బెంచీల నుంచి అంతరాయం)

మిస్టర్ డెప్యూటీ ఛైర్మన్ : నేను చెబుతాను. యాదగిరీ, కుంభకోణం అక్కడిది. పార్లమెంటు వాళ్లు చూసుకుంటారు. ఇక్కడెందుకు చెబుతున్నారు? ఇక్కడి సంగతులు చెప్పు.

శ్రీ కన్నా లక్ష్మీనారాయణ : అధ్యక్షా, ఇది పెద్దల సభ. ఇప్పుడు దానిని గురించి సమాధానం చెప్పాలంటే, 1996లో పి.వి. నరసింహారావు గారు ప్రధాన మంత్రిగా ఉన్నపుడు వీళ్ల నాయకుడు వెళ్లి, ప్రధానమంత్రి గోడ దూకడానికి ప్రయత్నం చేశాడు ఈ రాష్ట్రంలో పెండింగు ప్రాజెక్టులు కావాలని. ఆంధ్రుడు ప్రధానమంత్రిగా ఉండి ఆంధ్ర రాష్ట్రానికి అన్యాయం చేస్తున్నాడని. ప్రాజెక్టులు రానీయకుండా చేస్తున్నారని. ఆ తర్వాత తొమ్మిదిన్నర సంవత్సరాలు ముఖ్యమంత్రిగా ఉన్నారు. కేంద్రంలో కూడా చక్రం తిప్పేడు భూజాన వేసుకుని. కాని ఆ రోజు ఒక్క రోజు కూడా ప్రాజెక్టుల గురించి ఆయనకు గుర్తు రాలేదు. కాని రాజశేఖర రెడ్డి గారు ఆయన ఎన్నికల ముందు వేసిన ప్రతి ఫౌండేషను పునాది రాయి వద్ద ఒక మొక్క నాటేరు. ఆ రోజు కూడా ఈయనకు రాష్ట్రంలో ప్రాజెక్టులు కట్టాలని గుర్తుకు రాలేదు. ముఖ్యమంత్రి అయిన తర్వాత ప్రాజెక్టులు కట్టాలని వచ్చిన ఆలోచన కాదు. కాని ఏ పునాది రాయి వద్ద మొక్క నాటేడో ఆ ప్రాజెక్టు, ఆ మొక్క పెరిగేలా చూడాలి, తనకు అవకాశం వస్తే అని అతను కన్నటువంటి కల. కాని వాళ్ల చేతగాని తనాన్ని ఈ రోజు అవినీతి పేరుతో బజారు మనుష్యులుగా బరి తెగించి మాట్లాడటం అది సరైన పద్ధతి కాదు.

ప్రతి ప్రాజెక్టు దగ్గర కూడా అవినీతిని నిరూపించమని డిస్‌కషను చేయడం జరిగింది.

(అంతరాయం)

మిస్టర్ డెప్యూటీ ఛైర్మన్ : ఇలాగ వీళ్ల కొక అలవాటైపోయింది.

శ్రీ కన్నా లక్ష్మీనారాయణ : ఇలా మాట్లాడటం వీళ్ల చేతగాని తనాన్ని ఈ రకంగా సాధించుకోవాలని సమర్థించుకోవాలని చూస్తే మాత్రం ప్రజలు క్షమించరు అధ్యక్షా. ఏ ప్రాజెక్టు దగ్గరకు వెళ్లినా కూడా ఆ ప్రాజెక్టు వద్ద ఉన్న ప్రజలు ప్రాజెక్టు ద్వారా ఫలితాలు పొందే రైతులు రేపు జరిగే ఎన్నికలలో వారికి బుద్ధి చెప్పడానికి సిద్ధంగా ఉన్నారు. అది గుర్తు పెట్టుకుని మాట్లాడండి అని చెబుతున్నాను.

(అంతరాయం)

మిస్టర్ డెప్యూటీ ఛైర్మన్ : బోఫోర్సు గురించి మాట్లాడటం పద్ధతి కాదు.

శ్రీ బి. మోహనరెడ్డి : ఇది బడ్జెట్ పైన చర్చ. బడ్జెటు గురించి మాట్లాడాలి.

శ్రీ పి. యాదగిరి : అది సరిగా ఇంప్లిమెంటు కావడం లేదు. నా బాధంతా ఏమిటంటే, ఈ ప్రభుత్వం ప్రతి డిపార్టుమెంటులో ..

శ్రీ దాడి వీరభద్రరావు : అధ్యక్షా, నా సబ్మిషన్. ఇప్పుడు మాట్లాడేటపుడు దేశంలో అవినీతి గురించి మాట్లాడటం అనేది అనాదిగా స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి హౌసులో చర్చించాలి. తప్పదు. దానిని మనం ఆపడానికి ప్రయత్నించడం సరైనది కాదు. మాట్లాడితే మీరు భయపడటం ఎందుకు? వినండి.

శ్రీ కన్నా లక్ష్మీనారాయణ : అధ్యక్షా, ఈ రాష్ట్ర ముఖ్యమంత్రి గారు అనేకసార్లు చెప్పారు. మీ దగ్గర కనక సాక్ష్యాధారాలు ఉంటే, గాలి మాటలు మాట్లాడకుండా, అవినీతి గురించి చర్చించడానికి ఈ హౌసులో ఎన్ని రోజులైనా సిద్ధంగా ఉన్నాము. దానిలో ఈ ప్రభుత్వం వెనక్కి పోయే ప్రసక్తే లేదు. డిపార్టుమెంటువైజుగా చర్చ జరపడానికి ఈ ప్రభుత్వం సిద్ధంగా ఉంది. ప్రతి ప్రాజెక్టు వద్ద చర్చ జరిపాము. ఏమైనా నిరూపించగలిగారా? నిరూపించలేక ఈ రకమైన గాలి మాటలు, చేతకాని మాటలు. పొద్దుగూకులూ మాట్లాడితే ఎలా?

శ్రీ దాడి వీరభద్రరావు : ఈ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే, ఏ నివేదికలూ, ఏ ఎంక్వయిరీలు, ఏ సాక్ష్యాధారాలు అక్కర లేదు. మీకు చిత్తశుద్ధి వుంటే లోకాయుక్త రిపోర్టులు మీరు తెప్పించుకోండి. దానిని దాచి వేస్తున్నారు. అంతకంటే నిదర్శనం ఏముందండి?

శ్రీ పి. యాదగిరి : ఈ రాష్ట్రంలో రాష్ట్ర ధనం, అంటే ప్రజల సొత్తు గాని, ప్రజాధనం గాని, ప్రజల భూములు గాని, ఆస్తులు గాని దుర్వినియోగం కాకూడదు. మనం ప్రజల ఆస్తులను రక్షించడానికి ఉన్నాము. ప్రజలకు మేలు చేయడానికి ఉన్నాము. అలా కాకుండా ప్రజల ఆస్తులను భక్షిస్తే మటుకు ప్రజలు ఊరుకోరు. ప్రజాధనాన్ని దుర్వినియోగం చేయవద్దు. ప్రాజెక్టులు కట్టడం మంచి స్కీమే.

సా. 5.30

కాని అది సరియైన పద్ధతిలో ఇంప్లిమెన్‌టేషన్ అవడం లేదు. కొన్ని అవినీతి జరుగుతోందని చెప్పాను. ఎందుకంటే, ఇది స్వయంగా నేను గమనించాను. అదిలాబాద్ జిల్లా, అదిలాబాద్ జిల్లాలో మాదగ్గరనే ఎల్లంపల్లి ప్రాజెక్ట్ ఉంది. ఎల్లంపల్లి ప్రాజెక్ట్‌లో రూ.359 కోట్లు అవినీతి జరిగిందని కాగ్ తప్పు పట్టింది. అది లోకాయుక్తలో కూడా ఉంది. నేను ఒక ప్రజాప్రతినిధిగా ఇలా జరుగుతోందని మీ దృష్టికి తీసురావడం నా బాధ్యత కాదా అధ్యక్షా? నేను ముఖ్యమంత్రిగారి దృష్టికి కూడా తీసుకువెళ్లాను, మీ దృష్టికి కూడా తీసుకువస్తున్నాను. ఇది ఎంక్వైరీ చేయించండి. ఇకముందైనా ప్రభుత్వ ఆస్తులను అమ్మకూడదు సెజ్‌ల పేర్ల మీద ఈ నాడు వీళ్లు ........(మైక్ కట్ అయినది)

(ట్రెజరీ బెంచెస్ నుండి అంతరాయం)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్: కంక్లూడ్ చేయండి.

శ్రీ పోగాకు యాదగిరి: అయితే నా బాధంతా ఏమిటంటే ఇంప్లిమెంటేషన్ ప్రాపర్‌గా జరగాలి. ఒక్క వై.ఎస్.రాజశేఖర్ రెడ్డిగారో, గవర్నర్‌గారో, ముఖ్యమంత్రిగారో, ఇంకెవరో బాగుంటే జరగదు. ఆ యంత్రాంగం అలవాటు పడిపోయింది. కాబట్టి, ఆ యంత్రాంగం కూడా ఇంప్లిమెంటేషన్ కూడా ప్రాపర్‌గా ఉండాలి. మనం అనుకున్నది సాధించాలి. ప్రజలకు మనం మార్గదర్శకంగా ఉండాలి, మన ఆస్తులను మనం కాపాడుకోవాలి. దుర్వినియోగం చేయకూడదని నేను మనవిచేస్తున్నాను. ఇంతవరకు జరిగిన అక్రమాలపై అవినీతిపై మీరు ఎంక్వారీలు, విచారణలు జరిపించండి. మంచి బడ్జెట్ ప్రవేశపెట్టండి. ఈ రోజు వికలాంగులు స్ట్రైక్ చేస్తున్నారు. వాళ్లు 60 లక్షల మంది ఉన్నారు. వాళ్ల గురించి ఆలోచించడం లేదు. వాళ్లకు స్పష్టంగా కేటాయించింది కూడా లేదు. తెలంగాణా వెనుకబాటు ....... (మైక్ కట్ అయినది)

శ్రీ మల్లు భట్టి విక్రమార్క: అధ్యక్షా, రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈ బడ్జెట్ మీద మాట్లాడడానికి అవకాశం ఇచ్చినందుకు మీకు, సభలోని గౌరవ సభ్యులందరికీ కూడా నా ధన్యవాదాలు తెలియజేసుకుంటూన్నాను. ఇప్పటివరకు గౌరవ సభ్యులందరూ, పెద్దలు చెప్పినట్లుగా రాష్ట్ర చరిత్రలోనే ఇది ఒక అపూర్వమైన బడ్జెట్. అతిపెద్ద బడ్జెట్‌గా అందరూ కొనియాడుతున్నారు. ఇంతపెద్దఎత్తున నిధులతో కూడిన బడ్జెట్‌ను ప్రవేశపెట్టడానికి గత మూడున్నర సంవత్సరాల నుంచి రాష్ట్ర ప్రభుత్వం పడినటువంటి పాట్లు, శ్రమ, ప్రణాళికాబద్దంగా రాష్ట్రంలో ఉన్న అన్నీ వర్గాల ప్రజలను సంపద సృష్టించేటువంటి రంగాలలో భాగస్వామ్యం చేయడం వల్లే ఇది సాధ్యమైయ్యిందని చెప్పడానికి నాకు ఎటువంటి సందేహం లేదు.

ప్రధానంగా, ఈ రాష్ట్రంలో ఉన్న ప్రజానీకంలో సంపద సృష్టించే రంగాలన్నింటిలో కూడా, ఈ ప్రజానీకాన్ని పాలుపంచుకునేవిధంగానేకాకుండా, ఈ సంపద ద్వారా వచ్చే ఫలాలను కూడా, ఈ ప్రజానీకంలో ఈ వర్గాలలో ఉన్న వారందరికీ కూడా అందేవిధంగా, ఒక సమగ్రమైన ప్రణాళికను తయారు చేసి, దానిని సంకల్ప బలంతో చిత్తశుద్ధతో అభివృద్ధి చేసుకుంటూ రావడం వల్లనే దీనిని సాధించగలిగాము.

ఉదాహరణకి, ఈ రోజు రాష్ట్ర వార్షిక వృద్ధి 10.37 శాతానికి పెరిగిందంటే. ఇది ఒక్క సంవత్సరంలో చేసినటువంటి కృషి కాదు. గత మూడు, నాలుగు ఏళ్ల నుంచి ఈ రాష్ట్ర ప్రభుత్వం చేసిన కృషివల్ల దీనిని సాధించగలిగాం. దీనిని సాధించడానికి, గతములో ఉన్న ప్రభుత్వం చేసిన తప్పులన్నింటినీ కూడా కప్పిపుచ్చుకోని, వాటన్నింటినీ సవరించి. ఆనాడు రాష్ట్ర ప్రభుతం ప్రణాళికాబద్ధంగా పరిపాలన చేయకపోవడం వల్ల, ఏర్పడినటువంటి రెవెన్యూ డెఫిసిట్‌ని కవర్ చేసుకొని, ముందుకు తీసుకొని వచ్చి, ఈరోజు రాష్ట్రంలో అత్యధిక రాబడిని తీసుకురావడం కోసం చేసిన శ్రమని ముందుగా, ఈ సభ ఈ రాష్ట్ర ప్రభుత్వాన్ని అభినందించాల్సిన అవసరం ఉందని నేను భావిస్తున్నాను.

ఇక్కడ ఉన్న సంపద సృష్టించే రంగాలు, ప్రధానంగా ఈ రాష్ట్రంలో వ్యవసాయ రంగం ఒకటి, అలాగే పరిశ్రమలు, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, ఐ.టి ఇండస్ట్రీ. వ్యవసాయ రంగం మీద ఎక్కువ శాతం దాదాపు

75 శాతం జనాభా ఆధారపడి వుంది. అలాగే శ్రామిక రంగంలో ఉన్నటువంటి 62.3 శాతం శ్రామికులు కూడా ఈ వ్యవసాయ రంగం మీదనే ఆధారపడి ఉన్నారు. ఇంత పెద్దఎత్తున ఆధారపడిన వ్యవసాయ రంగాన్ని, పూర్తి స్థాయిలో ఒక ప్రణాళికాబద్ధంగా పెద్దఎత్తున, ఇక్కడున్న జీవనదులన్నింటి మీద కూడా పెద్దపెద్ద ప్రాజెక్టులన్నీ కట్టి, జలయజ్ఞం పేరుతో, ఈ రాష్ట్రంలో బీడుపడిపోయిన, ఎండిపోయిన భూములన్నింటికీ నీళ్లు అందించే కార్యక్రమం చేపట్టడంతోబాటు, మరికొన్ని కార్యక్రమాలు కూడా ఈ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టింది. సబ్సిడీకి విత్తనాలు ఇవ్వడంగాని, టైమ్‌లీ క్రెడిట్ ఇప్పించడం గాని, లేకపోతే రూరల్ ఏరియాలో రూరల్ బ్యాంకింగ్ ద్వారా ఎక్కువ ఋణ సదుపాయం రైతులకు అందించే కార్యక్రమంగాని. లేకపోతే, వడ్డీలను మాఫీ చేసే కార్యక్రమంగాని. ఇటువంటి అనేక కార్యక్రమాలవల్ల ఈ రోజు దీంట్లో కూడా వృద్ధి రేటు గణనీయంగా మనం సాధించేటువంటి పరిస్థితికి వచ్చాము.

ఇది ఒక మంచి లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం, రాష్ట్ర ముఖ్యమంత్రి డా.వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి గారు చేపట్టిన యజ్ఞం. యజ్ఞం అంటేనే మనందరికీ తెలిసిందే. యజ్ఞం అంటే ఒక మహానుభావుడు ఒక మంచి లక్ష్యంతో, మంచి సంకల్పబలంతో, చిత్తశుద్ధతో ఆ రాష్ట్ర ప్రజానీకం, ఆ రాష్ట్రంలో ఉన్న అన్నీవర్గాలవారు క్షేమంగా ఉండాలని, మంచిగా ఉండాలని, చల్లగా ఉండాలని, బాగా అభివృద్ధిచెందాలనే లక్ష్యంతో చేసేటువంటి ఒక మంచి కార్యక్రమం.

ఇటువంటి యజ్ఞాలు చేసిన పుడు ప్రతిసారి కూడా ధీరోదత్తుడు మొదలుపెట్టినప్పుడు తప్పనిసరిగా రాక్షస జాతికి చెందిన వాళ్లు, విఘ్నాలు కలిగించడం కోసం ప్రయత్నాలు చేస్తూ వుంటారు. ఇది అనాధిగా చరిత్రలో మనందరం చూసిందే. అందులో భాగంగానే చాలామంది అనేకసార్లు పర్మిషన్‌లేవని ఒకవంక, దీనిని ఆపడం కోసం ప్రయత్నం చేశారు. ఇంకొక ప్రక్క కొంతమంది కోర్టులో కేసులు వేపించి కూడా ఈ ప్రాజెక్టులన్నీ పూర్తికాకుండా ప్రయత్నం చేసిన సంఘటనలు కూడా ఈ రాష్ట్రంలో చూశాము. చివరకి వాళ్లందరూ ఒక కంక్లూషన్‌కి వచ్చారు. ఇతను చేసేటువంటి వ్యక్తి మామూలు వ్యక్తి కాదు, ధీరోదాత్తుడు ఎన్ని అటంకాలు కలిగించినా గాని, ఇతను ముందుకు పోతాడు, ఈ యజ్ఞాన్ని పూర్తి చేస్తాడు అనేటువంటి భయానికిలోనై వేరేమార్గంలేక. ఈరోజు అవినీతి అనే ఒక ఆయుధం పట్టుకొని ముందుకు వచ్చి మాట్లాడుతున్నారు.

గత ప్రభుత్వ హయాములో ఇదే వ్యవసాయ రంగం గురించి మాట్లాడిన ఆనాటి ప్రభుత్వం. ఇంకుడు గుంతలు, చెక్ డ్యాములు, జన్మభూమిలాంటి కార్యక్రమాలు తీసుకొని, అవి ఈరోజు ఆ ఇంకుడు గుంతలు, చెక్ డ్యాములు ఎక్కడన్నాయే అడ్రస్ కూడా ఎవరికీ తెలియదు. ఆవిధంగా ఆరోజు ప్రాజెక్ట్స్ మీద అప్పుడున్న ఆ పార్టీ నాయకులు, మిగతా వాళ్లు ఏవిధంగా భోంచేశారో, ఆ తొమ్మిది సంవత్సరాలు ఏవిధంగా అలవాటు పడ్డారో, అదే పరిస్థితి ఈరోజు రాష్ట్రంలో జరుగుతుందేమే అనే ఆలోచనతో తప్పుడు ఆరోపణలుచేసేటువంటి పరిస్థితిలో, ఈరోజు ప్రతిపక్ష పార్టీకి చెందిన నాయకులు ఉన్నారు తప్పు, నిజంగా అటువంటి దురదృష్టకరమైన సంఘటనలు మాత్రం ఈరాష్ట్రంలో ఎక్కడా జరగడం లేదు.

అదేవిధంగా, వ్యవసాయ రంగంతోబాటు, వ్యవసాయ రంగానికి అనుబంధ రంగంగా ఉన్న, మరికొన్నింటిని కూడా రాష్ట్ర ప్రభుత్వం చేపట్టింది. ఉదాహరణకు డైరీని తీసుకున్నట్లయితే, రైతులకు ఇతోధికంగా సహాయపడి, అధిక రాబడి రావడానికి అవకాశం ఉన్న డైరీ రంగం మీద కూడా, దృష్టి పెట్టినట్లయితే. గ్రీన్ రెవల్యూషన్‌తోబాటు, వైట్ రెవల్యూషన్ కూడా రావడానికి అవకాశం ఉంటుందనే లక్ష్యంతో, ఈరాష్ట్ర ప్రభుత్వం, ఈ రాష్ట్ర ప్రభుత్వానికి నాయకత్వం వహించిన డా.వై.ఎస్.రాజశేఖర్ రెడ్డిగారు, దాదాపు లక్ష పాడిగేదెలను ఈరాష్ట్రంలో పంపిణీ చేయడం కోసం నిర్ణయం తీసుకొని పంపిణీ చేశారు.

అంటే గత ప్రభుత్వానికి ఇది తెలియనిదని నేను అనడంలేదు. డైరీ ద్వారా వైట్ రెవల్యూషన్ వస్తుందనే ఆలోచన ఈ ప్రభుత్వానికి, ఈ ప్రభుత్వాన్ని నడిపే ముఖ్యమంత్రికి ఎంతబాగా తెలుసో, ఆనాడు ప్రభుతాన్ని నడిపిన ముఖ్యమంత్రిగారికి కూడా తెలుసు. కాకపోతే ఆ సంపద సృష్టి ప్రజలకు చెందాలనే ఆలోచనతో ఈ రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రజలకు గేదేల పంపిణీ చేసి, వైట్ రెవల్యూషన్ కోసం ప్రయత్నం చేశారు. కాని ఆనాటి ముఖ్యమంత్రి డైరీ ఇండస్ట్రీ ఆయనే పెట్టుకొని, ఆ సంపదను, లాభాలను ఆయనే పొందాలనే ఆలోచన చేశారు తప్పా. ప్రజలకు పంపిణీ చేద్దామనే ఆలోచన చేయలేదు.

సా. 5.40

ప్రజలకు, బీదవారికి వైద్య సౌకర్యాలు అందిద్దామనేటటువంటి ఆలోచనతో ఆరోగ్యశ్రీ పథకాన్ని ప్రవేశపెడితే పేదవాళ్లకోసం కాదు, కార్పొరేట్ ఆసుప్రతులు బాగుపడడం కోసం, వారికి ఉపయోగపడేందుకే ఈ ఆరోగ్యశ్రీ పథకాన్ని ప్రవేశపెట్టినారని అంటున్నారు. రేపు ప్రొద్దున సాంఘీక సంక్షేమ శాఖ హాస్టళ్లలోని విద్యార్థినీ,విద్యార్థులకు ఈ రాష్ట్ర ప్రభుత్వం ఈ సంవత్సరం నుండి ఒక్కొక్క విద్యార్థికి నాలుగు జతల బట్టలు ఇవ్వాలనే ఆలోచన చేసినది. ఈ నాలుగు జతల బట్టలు వాళ్ల కోసం కాదు బట్టలు కొనడం వ్యాపారస్థులకు ఉపయోగ పడడం కోసమని మాట్లాడేటటువంటి పరిస్థితి కూడా వస్తుందని చెప్పడంలో నాకు ఎలాంటి సందేహం లేదు. వీళ్లు తప్పనిసరిగా ఆ విధంగా మాట్లాడుతారు. అదే విధంగా నేను ఇంకొక విషయం కూడ చెప్పదలచుకున్నాను. ప్రజాస్వామ్య వ్యవస్థలో పనిచేసేటటువంటి ముఖ్యమంత్రి, సంక్షేమరాజ్యం, శ్రేయోరాజ్యం ప్రజలకు కావల్సినటువంటి అవసరాలు ఏమిటనేటటువంటి ఆలోచనతో ప్రణాళికాబద్ధంగా పనిచేయాలి. అదృష్టం కొద్ది ఈనాటి ముఖ్యమంత్రి, ఈ రాష్ట్రంలో వున్నటువంటి ప్రజల కోసం, వాళ్లకోసమే ఆలోచనచేసి సంక్షేమ రాజ్యంగా, శ్రేయోరాజ్యంగా పనిచేస్తున్నారు. ఆనాటి ముఖ్యమంత్రి ఒక బహుళ జాతి సంస్థకు అధిపతిగా, కార్యనిర్వాహణాధికారిగా, సి.ఇ.ఓ.గా పనిచేసి, కేవలం లాభాలు వచ్చేటటువంటి వాటినే వుంచుకుని, సంక్షేమం కోసం ఖర్చు పెట్టాలనేటటువంటి పరిస్థితి వున్న టువంటి రంగాల నన్నింటిని పూర్తిగా ప్రక్కన పెట్టారు. కేవలం ఆరోజు మీరందరూ పబ్లిసిటి కోసం పనిచేశారు, మేము ఈరోజు ప్రొడక్షన్ కోసం పనిచేస్తూవున్నాం కాబట్టే మేము వృద్ధి రేటును సాధించగలిగాం. మీరు పబ్లిసిటిలో వృద్ధి రేటు సాధించగలిగారు. విజన్ 2020 అని ఆరోజు మీరు చెప్పారు. ఇదే విజన్ 2020 మీద నేను ఈరోజు చెబుతున్నాను. మినిస్టర్ ఫర్ ఎకానమి, స్విట్జర్లాండ్ ఈ దేశానికి వచ్చారు. ఆ వచ్చినటువంటి సందర్భంలో వారు ఈ రాష్ట్రానికి కూడ రావడం జరిగింది. వారి పేరు ఫ్యాసికల్ కౌచ్‌కిన్, మినిస్టర్ ఫర్ ఎకానమి, స్విట్జర్లాండ్ వారికి విజన్ డాక్యుమెంట్ చూపించినప్పుడు ఆయన ఈ విధంగా చెప్పడం

జరిగింది. ఈ డాక్యుమెంట్ విజన్ 2020ని మా దేశంలో చూపించినట్లయితే నేను కనుక చూపించినట్లయితే, Either I will be put in prison or will be sent to mental asylum అని చెప్ప డం జరిగింది. విజన్ 2020లో విజన్ లేక క్యాటరాక్ట్ ఆపరేషన్ చేయాల్సినటువంటి పరిస్థితికి వారు ఈ రాష్ట్రాన్ని తీసుకువచ్చారు. మీకేమాత్రం నైజం వున్నా కాని, ఆకలి చావులు, ఆత్మహత్యలు, చివరికి గల్లి సెంటర్లు పెట్టుకున్నటువంటి దౌర్భాగ్య పరిస్థితి ఒకనాడు అన్నపూర్ణగా వెలుగొందినటువంటి ఆంధ్ర రాష్ట్రంలో వుండేడిది కాదు. ఈనాటి ముఖ్యమంత్రి గారు విజన్ వుంది కాబట్టే బలహీన వర్గాల వారికి, దళితులకు, గిరిజనలకు సంక్షేమంతో పాటు సంపద సృష్టించబడేటటువంటి సాఫ్ట్‌వేర్ రంగంలో కూడ వాళ్లను భాగస్వామ్యులను చేయడమే కాదు, ఆ ఫలాలు వారికి అందుబాటులో రావాలనేటటువంటి లక్ష్యంతో ఈరోజు వారందరి కోసం కొన్ని ప్రణాళికలను తయారు చేశారు. జవహర్ నాడ్జ్ సెంటర్స్ అని కాని, లేకపోతే ఇక్కడ వున్నటువంటి ఇంజనీరింగ్ కాలేజీల్లో చదివేటటువంటి యస్.సి. విద్యార్థులనందరిని ఒకేదగ్గరికి తీసుకుని వచ్చి రాజీవ్ ఉద్యోగ శ్రీ అని పేరు చెప్పి అందులో సాఫ్ట్ స్కిల్స్ మీద కొంత ట్రైనింగ్ ఇప్పించి, ఇదే మల్టినేషన్ కంపెనీస్ అన్నింటిలో కూడ ఉద్యోగావకాశాలు కల్పించేటటువంటి ఒక సెటప్‌ను ఈరోజు ఈ రాష్ట్రంలో ఏర్పాటు చేశారు. అదే విధంగా గిరిజన ప్రాంతాల విషయానికి వస్తే, గిరిజన ప్రాంతంలో వున్నటువంటి విద్యార్థులందరికి, చదువుకోవడానికి కావల్సినటువంటి టెక్నికల్ ఎడ్యుకేషన్ అంతా తీసుకురావడానికి ప్రయత్నం చేస్తున్నారు. కొంత మంది మిత్రులు మాట్లాడారు. గ్రామీణ ప్రాంతాల్లో వున్నటువంటి పాఠశాలల్లో ప్రభుత్వం ప్రవేశపెట్టేటటువంటి కార్పొరేట్ స్కూల్స్ వద్దు ఇంగ్లీషు మీడియం వద్దు అని చెబుతున్నారు. నేను బలహీన వర్గాల నుంచి వచ్చినటువంటి వ్యక్తిగా నేను సభాముఖంగా మీ దృష్టికి, మీ ద్వారా ప్రభుత్వం దృష్టికి కూడ తీసుకుని వస్తున్నాను. తప్పని సరిగా ఇంగ్లీషు మీడియం స్కూల్స్ మాకు కావాలి. ఇంగ్లీషు మీడియం స్కూల్స్ మాకు రాకపోతే, ఈ ప్రపంచీకరణలో జరిగేటటువంటి ఉద్యోగావకాశాల్లో మేము పెద్ద యెత్తున కోల్పోతాం. తెలుగు మీడియంలో చదువుకుని బయటకువచ్చి ఉద్యోగాలు రానటువంటి పరిస్థితుల్లో ఈరోజు మేము వున్నాం. మాకు ఇంగ్లీషు మీడియం లేకపోతే, ఈ కార్పొరేట్ ఎడ్యుకేషన్ లేకపోతే అవకాశమే లేదు. తప్పనిసరిగా మాకు రావల్సిందే. దానితోపాటు అధ్యక్షుల వారికి,మీ ద్వారా ప్రభుత్వానికి నేను ఒక చిన్న విజ్ఞప్తి చేసి ముగిస్తాను. ఈరోజు రాష్ట్రంలో వున్నటువంటి ఇంజనీరింగ్ కాలేజీలు, మెడికల్ కాలేజీలు, ప్రవేటు కాలేజీల్లో అన్నింటిలో కూడ లక్షలాది రూపాయలకు సీట్లు అమ్ముకుంటున్నటువంటి కాలేజీల్లో అన్నింటిలో కూడా ఈరోజు మెడలు వంచి రిజర్వేషన్లను పకడ్బందిగా అమలుచేయిస్తున్నారు. అదే విధంగా ప్రాథమిక విద్యలో కూడ, అన్ని జిల్లాల్లో,టౌన్సులో, హైదరాబాదులో వున్నటువంటి కార్పొరేట్ స్కూల్స్ అన్నింటిలో కూడ కంపల్‌సరి రిజర్వేషన్ విధానాన్ని ప్రవేశపెట్టించి అదే ఇంగ్లీషు మీడియం విద్యను , కార్పొరేట్ విద్యను ఈ బలహీన వర్గాలకు అందుబాటులో తీసుకురావడానికి మీరు ప్రయత్నం చేసినట్లయితే, అతి తక్కువ ఖర్చుతో ఎక్కువ మొత్తంలో ఈ రాష్ట్రంలో వున్నటువంటి అన్ని బలహీన వర్గాలందిరికి కూడ ప్రాథమిక విద్యలో క్వాలిటేటివ్ ఎడ్యుకేషన్ వచ్చేటటువంటి అవకాశం వుంది కాబట్టి తప్పనిసరిగా మీరు ప్రభుత్వం దృష్టికి తీసుకుని వచ్చి సహాయం చేయవలసిందిగా మీకు విజ్ఞప్తి చేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

మిస్టర్ డిప్యూటి ఛైర్మన్: రేవంత్ రెడ్డి.

శ్రీ ఎ. రేవంత్‌రెడ్డి : అధ్యక్షా, హౌస్‌లో అసలే చిన్న పిల్లవాణ్ణి. (సభలో నవ్వులు) ఆపైన ఆఖరుకు అవకాశం వచ్చినవాణ్ణి. సభ్యులు ఎవ్వరిని కూడ బయటికి వెళ్లనీయకుండా గేట్లకు తాళాలు వేయ్యిస్తారో, మరి ఏమిచేస్తారో, సభ్యులందరిని వారి వారి కుర్చీలల్లో కూర్చొనేటట్లు చూడండి. అధ్యక్షా, పన్నెండవ శాసనసభ.

మిస్టర్ డిప్యూటి ఛైర్మన్ : మీరు ఇచ్చిన లిస్టులో రేవంత్ రెడ్డి పేరు లేదు. అందుకనే కంక్లూజన్ రేవంత్‌రెడ్డి అని అన్నాను. నా దగ్గర వున్న పేర్లలో రేవంత్ రెడ్డి పేరు లేనే లేదు. బాలసుబ్రమణ్యం గారు మాట్లాడండి.

శ్రీ విటపు బాలసుబ్రమణ్యం: అధ్యక్షా, ప్రత్యేకంగా అనుమతించినందుకు ధన్యవాదాలు. బడ్జెటు గురించి, అనేక కోణాల నుంచి విశ్లేషణలు జరుగుతున్నాయి. కానీ ఈమధ్య కొద్ది దేశాల్లో బడ్జెటును గురించి ఒక ప్రత్యేకమైన కోణం నుంచి పరిశీలించేటటువంటి ఒక మంచి పద్ధతి ప్రారంభమైంది. బహుశా ప్రపంచంలోని మూడు దేశాలలో మాత్రమే ఇలాంటి విశ్లేషణ జరిగింది. ఇటీవల కాలంలో హైదరాబాదులోని ఒక సంస్థ ఆంధ్రప్రదేశ్‌లోని బడ్జెటుకు సంబంధించి ఈ కోణంలో ఒక పరిశీలన చేసింది. దానిని మీ ముందు పెట్టేదానికి ప్రయత్నం చేస్తాను. ఇది ఏమిటంటే అభివృద్ధి నిర్వచనం మీద ఆధారపడి ఉంటుంది. పూర్వం అభివృద్ధికి చేసేటటువంటి నిర్వచనాలు, ఈరోజు అభివృద్ధికి చేసేటటువంటి నిర్వచనాలు ఒకటి కావు. ఒక రాజకీయ తాత్విక దృక్పథాన్ని ఆధారం చేసుకుని ఎక్కడైనా అభివృద్ధి అనే మాటకు నిర్వచనం వుంటుంది. మొన్న మన సమావేశంలో గుజరాత్ రాష్ట్ర అభివృద్ధిని గురించి చాలా గొప్పగా చెప్పారు. కానీ, గుజరాత్ రాష్ట్ర అభివృద్ధి లాంటి అభివృద్ధి ఆంధ్ర దేశానికి ఏ పరిస్థితుల్లోనూ పట్టకూడదు. అంత దుర్మార్గమైనటువంటి మారణహోమం జరిగినా, జనమంతా కళ్లప్పగించి అక్కడ చూస్తూవున్నారు. అటువంటి అభివృద్ధిని అభివృద్ధి కాదు అని నిరాకరిస్తూ మరొక కోణంలోనుంచి చేసిన టువంటి అభివృద్ధి ఏమిటంటే మొత్తం బడ్జెటులో పిల్లల కొరకు, పిల్లల అవసరాల కొరకు కేటాయింపులు ఏ రూపంలో జరిగాయి. ఎంత జరిగాయి. దానివల్ల దీర్ఘకాలికంగా ఆ పిల్లల అభివృద్ధి ఎంత జరుగుతుంది అనేటటువంటిది ఈ క్రొత్త కోణం. ఆ వైపు నుంచి ఆలోచించినపుడు ఆంధ్ర దేశంలో 3.01 కోట్ల మంది పిల్లలు వున్నారు. అంటే 41 శాతం మంది పిల్లలు వున్నారు. మన బడ్జెటులో అన్ని రకాలైనటువంటి ఎడ్యుకేషన్, ఐ.సి.డి.యస్., స్కాలర్‌షిప్పులు వీటన్నిటిని కూడ మొత్తం కలగలిపి చూసినట్లయితే పిల్లల కొరకుగా జరిగినటువంటి కేటాయింపుని 13.08 శాతం మాత్రమే. 41 శాతం మంది పిల్లలకు 13.08 శాతం మాత్రమే వుండడంతో పాటు ఆంధ్ర దేశపు పిల్లల స్థితిగతుల మీద కూడ దీన్ని వెబ్‌సైట్‌లో పెట్టారు. దీన్ని గురించి కూడ అది ఒక విశ్లేషణ చేసింది. మొన్న మంత్రి గారు కూడ ఒక మాట అన్నారు. పది శాతం వికలాంగులు ఆంధ్ర దేశంలో వున్నారని. మూడు నుంచి నాలుగు శాతం మందికి మించి వికలాంగులు వున్నట్లయితే ఆ దేశం అభివృద్ధి చెందినట్టు లెక్కలోకి రాదు. ఇది ఒక గీటురాయి. ఐదు సంవత్సరాల లోపల పిల్లల మరణాలు ఆంధ్ర దేశంలో జరిగే అన్ని మరణాలలో 17.5 శాతం. మొత్తం వంద మరణాలు జరిగితే ఐదు లోపల వయస్సులో వుండేటటువంటి పిల్లలు 17.5 శాతం జరుగుతున్నాయని చెప్పి ఒక లెక్క.. అట్లాగే పౌష్టికాహారం లోపించినటువంటి వాళ్లు 48 శాతం మంది పిల్లలు. రక్తహీనత కలిగినటువంటి పిల్లలు 79 శాతం మంది. మ్యారేజి వయస్సు పద్దెనిమిది ఏళ్ల కంటే

లోపున పెళ్లిళ్లు జరుగుతున్నటువంటి ఆడపిల్లలు ఆంధ్ర దేశంలో 54.70 శాతం. ఇది ఇండియాలోనే నెంబర్ వన్ ప్లేసు.

సా. 5.50

శ్రీ వి. బాలసుబ్రమణ్యం : అట్లాగే స్ట్రీట్ చిల్డ్రన్ ఒక్క హైదరాబాదు, సికింద్రాబాదులో వున్న వాళ్లే నలభై అయిదు వేల మంది. వీళ్లుగాక పనిపిల్లలుగా హైదరాబాదు, సికింద్రాబాదులో వుండే వాళ్లు ఇరవై అయిదు వేల మంది. ఇదిగూడా కాకుండా అత్యధికంగా, బలవంతంగా సెక్సె రాకెట్‌లోకి లాగబడుతున్నటువంటి ఆడపిల్లలు గూడా మొత్తం ఈ రకంగా లాగబడేవాళ్లలో, ఆంధ్ర ప్రదేశ్‌కు చెందిన వాళ్లు నలభై శాతం అని చెప్పి ఈ లెక్కలు వెబ్ సైట్‌లో వుంది. దీన్ని దృష్టిలో పెట్టుకున్నప్పుడు, ఇదేదో ఒక రోజుతో, ఒక ప్రభుత్వం తెచ్చింది అని నేను చెప్పడం లేదు. అది కరెక్టు కూడా కాదు. ఒక వరుస క్రమములో ఆంధ్ర ప్రదేశ్ అభివృద్ధికి సంబంధించి నంతవరకు ఒక తాత్విక దృక్పథం మనకు సరిగా పిల్లలకు సంబంధించినంతవరకు లేనందువల్ల, పట్టించుకోనందువల్ల ఈ పరిస్థితి వచ్చి, ఒకవైపుకు మనం ఒరిగిపోవడమనేటటువంటిది జరిగింది. మీరు దీన్ని గనుక గమనించినట్లయితే మొత్తం 13.58 శాతం మాత్రమే ఉంది. ఇప్పుడు, 7.10.2004వ తేదిన సుప్రీమ్ కోర్టు ఒక జడ్జిమెంటు ఇచ్చింది. ఆ జడ్జిమెంటులో పిల్లల న్యూట్రీషియన్ కొరకు ఒక పిల్లవాడికి రెండు రూపాయల వంతున ఇవ్వాలనేటటువంటిది ఆ జడ్జిమెంటు. ఆ జడ్జిమెంటు ప్రకారంగానైతే, ఆంధ్ర దేశంలో వున్నటువంటి 0-6 వయస్సు లోపల వుండే పిల్లల న్యూట్రీషియన్ కొరకు రూ.612 కోట్లు కావాలి. కానీ ఐ.సి.డి.యస్. ప్రాజెక్టులో, మన అంగన్‌వాడిలో దానికి సగం కూడా దానికి మనం కేటాయించుకోలేకపోవడమనేటటువంటిది మన కళ్ల ముందర కనపిస్తుంది. అట్లాగే ఆరోగ్యానికి సంబంధించినంతవరకు యన్.హెచ్.ఆర్.యం . ఒక ప్రతిపాదన చేసింది. ఆ ప్రతిపాదన ప్రకారంగా మొత్తం జి.డి.పి.లో రెండు నుంచి మూడు శాతం ఆరోగ్యానికి కేటాయించాలి. ఆ మేరకు మన జి.యస్.డి.పి.లో రెండు లేదా మూడు శాతానికి కనుక కేటాయించినట్లయితే అది సుమారు ఐదు వేల నుంచి రూ. 6,900 కోట్లకు వుంటుంది. ఆరోగ్యం అంత కీలకమైంది. కానీ ఆంధ్ర దేశంలో మొట్టమొదటి నుంచి ఇప్పటి దాకా కూడా దీంట్లో సగభాగం కూడా కేటాయింపులనేటటువంటిది ఆరోగ్యం విషయంలో ఈ బడ్జెటులో కూడా జరుగలేదు. ఈ సంవత్సరపు బడ్జెటులో కూడా ఆరోగ్యానికి 6000 కోట్ల రూపాయలు కేటాయింపు జరుగవలసి వుండగా, 3125 కోట్ల రూపాయలు మాత్రమే కేటాయించడమనేటటువంటిది జరిగింది. ఈవైపు నుంచి గనుక మనం చూడ కపోయినట్లయితే, మీరు గమనించండి. పబ్లిల్ హెల్త్ కోసం 360 కోట్ల రూపాయలను మనం మొత్తం పబ్లిక్ హెల్త్ కోసం కేటాయించుకున్నాము. ఆంధ్ర దేశములో మొత్తం 47,000 పడకలు ప్రభుత్వ ఆసుపత్రుల్లో వున్నాయి. ఒక్క పడకకు ఆంధ్ర దేశపు బడ్జెటులో జరుగుతున్నటువంటి కేటాయింపు సుమారు 320/- రూపాయలు. పడకకు కనీసం 365/-రూపాయలన్నా వుండాలి. కనీసం సంవత్సరానికి 365 రోజులున్నాయి కాబట్టి. ఒక్క రూపాయన్నా వుంటుందనుకుంటే ఒక్కరూపాయి కూడా లేనటువంటి పరిస్థితి కనిపిస్తుంది. అందువలననే మీరు చూడండి మొత్తం ఆరోగ్య శ్రీ కి 450 కోట్ల రూపాయలయితే, మొత్తం మన ప్రభుత్వ ఆసుపత్రులో వున్నటువంటి పడకలకు అన్నింటికి పెడుతున్నటువంటి ఖర్చు 320, 330 కోట్ల రూపాయలకు మించి లేకపోవడమనేటటువంటిది ఎంత హృదయవిదారకమో? ఈ ధోరణి మన పిల్లలకు సంబంధించి జరుగుతున్నంత కాలం భవిష్యత్తులో మన పిల్లలమీద పెట్టెటటువంటి పెట్టుబడి, ఆరోగ్యం కోసం, చదువు కోసం, కేటాయించి ఏమాత్రం

సరిపోదు. మీరు గమనించండి హిందూ ఇంటర్నెషనల్ స్కూలు ఒకటి హైదరాబాదుకు రాబోతుంది. నెక్స్టు ఇయర్ నుంచి ప్రారంభం కాబోతుంది. లక్షా ఇరవై వేల రూపాయలు దాంట్లో ఎల్.కె.జి.లో చేరడానికి ఫీజు. అదే సందర్భములో మన మారుమూల గ్రామాల్లో దళిత వాడల్లో వుండేటటువంటి పిల్లలు మధ్యాన్న భోజనము కోసం ఎప్పుడైనా వాళ్లు కంచం తీసుకుని ఎదురుగా నిలబడి వాళ్లు తినేటటువంటి పరిస్థితిని కనుక మనం చూసినట్లయితే, దీనికి, దానికి ఎంత తారతమ్యం వుందో గమనించండి. ఆదిలాబాద్ అడవుల్లో మొన్న మలేరియా వచ్చినప్పుడు మంచం మీద వాళ్లను మోసుకుని ఆడవాళ్లు, మగవాళ్లు కొండలు దిగి పరుగెత్తుకొని వచ్చినటువంటి హృదయవిదారక దృశ్యాన్ని ఒకసారి తలచుకొని, మన కార్పోరేటు హాస్పిటల్స్‌ను కూడా ఒకసారి చూసినట్లయితే ఎంత తారతమ్యాలు? ముఖ్యంగా విద్యారంగంలో, ఆరోగ్యరంగంలో, ఇతర రంగాల్లో వచ్చినటువంటి తారతమ్యాలు ఆరోజుకు పోతాయి. ఆరోజు ఆకారానికి సరిపోతాయి. కాని, విద్యారంగం, ఆరోగ్యరంగంలో వచ్చేటటువంటివాటిని మీరు గమనించండి, ఏదన్న ఒక ప్రభుత్వ పాఠశాలకు వెళ్లి ఆ పిల్లల సగటు బరువు ఎంత వుందో మీరు లెక్కించండి. అదే విధంగా ఒక కార్పోరేటు స్కూలుకు వెళ్లి ఆ పిల్లల పరిస్థితి ఎట్లా వుందో కొంచెం లెక్కించండి. ఇంత తారతమ్యాలుకల్గినటువంటి విధంగా మన పిల్లల అభివృద్ధి కనుక వుండినట్లయితే, మన అభివృద్ధి నికరమైనటువంటి అభివృద్ధిగా, శాస్త్రీయమైన అభివృద్ధిగా వుండదు. ఆ వైపు నుంచి కనుక ఈ బడ్జెటును పరిశీలిస్తే బాగుంటుందని చెప్పి మీకు తెలియజేస్తూ, ఈ అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలియజేసుకుంటూ సెలవు తీసుకుంటున్నాను. థ్యాంక్సు.

(అంతరాయం)

శ్రీ జి. శ్రీనివాసులు నాయుడు: అధ్యక్షా, 2008-09వ సంవత్సరానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ బడ్జెటు, 23 సంవత్సరాల తరువాత గౌరవ ముఖ్యమంత్రి గారి చొరవ వలన మండలి ఏర్పాటు కావడం, గత నాలుగు సంవత్సరాలల్లో ఐదవసారి పన్నెండవ శాసన సభలో గౌరవ ఆర్థిక మంత్రి, రోశయ్య గారు, మన శాసన మండలిలో రెవిన్యూ శాఖా మంత్రి, శ్రీ ధర్మాన ప్రసాదరావు గారు బడ్జెటును ప్రవేశపెట్టడం, దానిపై మాట్లాడే అవకాశాన్ని మీరు నాకు కల్పించినందుకు, ఈ అవకాశాన్ని ఇచ్చినందుకు మీకు, ముఖ్యమంత్రిగారికి, వారి క్యాబినెట్ మంత్రులందరికి కూడా పేరు, పేరున వారికి నా హృదయపూర్వకమైన వందనాలు తెలియజేసుకుంటున్నాను.

(శ్రీ బి. కమలాకరరావు అధ్యక్ష స్థానంలో వున్నారు.)

శ్రీ జి. శ్రీనివాసులు నాయుడు: ముఖ్యంగా ఈరోజు నాలుగు గంటలకు క్యాబినేటు మీటింగ్ వున్నప్పటికి మన సభను నాలుగు గంటలకు వాయిదా వేద్దామని ఛైర్మన్ గారు భావించిన తరుణంలో, ముఖ్యమంత్రి గారికి మన అందరి మాటలను వినాలి, మన అందరి సూచనలను పరిగణనలోనికి తీసుకుని, ఇంకా మంచిగా చెద్దామనే ఆలోచనతో మంత్రి గారిని ఇక్కడనే వుంచి మన తాలుకూ మాటలను అన్నింటిని రికార్డుచేసుకునే విధంగా అవకాశం కల్పించినందువల్ల, నాకు కూడా మాట్లాడే అవకాశం కల్పించినందుకు మరోసారి ధన్యవాదాలు తెలియజేసుకుంటూ, ఆర్థికాభివృద్ధి పారిశ్రామిక రంగంలోనూ, సేవా రంగంలోనూ రాష్ట్ర తలసరి ఆదాయాన్ని పెంచడంలోనూ కూడా చక్కగా బడ్జెటులో రూపొందించారు. ఆర్థిక వనరుల నిర్వాహణ కూడా చాలా చక్కగా ఎఫ్.ఆర్.బి.యం . చట్టం సూచించిన లక్ష్యాలను సాధించడం ద్వారా ఋణ మాఫీ, వడ్డీ మాఫీ కూడా చక్కగా చేసి రూ.1,889.00 కోట్లు రూణ మాఫీ ద్వారా, రూ. 1,574.00 కోట్లు వడ్డీ మాఫీ ద్వారా కూడా మనం సాధించటట్టుగా చేసినందుకు ప్రభుత్వానికి హృదయపూర్వక వందనాలు తెలియజేసుకుంటున్నాను.

ప్రణాళికా కేటాయింపులు కూడా, విద్యకు, వైద్య, ఆరోగ్యానికి, వ్యవసాయరంగానికి, అనుబంధసంస్థలకు, పారిశ్రామికరంగానికి, మౌళిక సౌకర్యాల అభివృద్ధికి, సాంఘీక సంక్షేమ శాఖకు, గిరిజన సంక్షేమ శాఖకు, వెనుకబడిన తరగతులకు, అల్పసంఖ్యాక వర్గాలకు, పంచాయితీరాజ్, గ్రామీణాభివృద్ధికి మొత్తం అన్నింటికి కూడా బడ్జెటు కేటాయింపు అనేది కోట్లల్లో చేశారు. కానీ ఇవన్నీ కూడా వినియోగంలోకి వచ్చే విధంగా యంత్రాంగాన్ని ఎప్పటికప్పుడు అలర్ట్ చేస్తూ మనం చర్యలు తీసుకున్నట్లయితే, ఏదైతే ఈరోజు పెద్ద బడ్జెట్టు, రూ. 1,00,436 కోట్ల రూపాయల బడ్జెటును ఇక్కడ మనం చర్చించుకుంటున్నాము. ఆ బడ్జెటుకు పూర్తి స్వావలంభన ఏర్పాటు అయ్యి, మంచి ఫలితాలు రావడానికి అవకాశాలు వుంటుందని హృదయపూర్వకంగా తెలియజేసుకుంటున్నాను. అంతేగాకుండా వ్యవసాయరంగానికి కూడా ప్రభుత్వమేదైతే మంచి ఉద్దేశంతో రైతుల ఆత్మహత్యలను నివారించడం కోసం ప్రభుత్వం ప్రత్యేకమైన శ్రద్ధ చూపిస్తుందో దాని కోసం కేటాయించిన ప్యాకేజీని కూడా గ్రామీణ ప్రాంతంలోని రైతులకు నేరుగా చేరే విధంగా మరి కొంచెం యంత్రాంగాన్ని మెరుగుపరిచే దిశగా ఆలోచన చేయాలని చెప్పి మీద్వారా నేను కోరుకుంటున్నాను. జలయజ్ఞం కార్యక్రమం ద్వారా 2007 నాటికి 14.25 లక్షల ఎకరాలకు నీరు అందించారు. 2009 మార్చి నాటికి 27 ప్రాజెక్టులు పూర్తి చేసి ఇంకొక పదహారు, పద్దెనిమిది లక్షల ఎకరాలకు నీరు అందించే లక్ష్యంగా గౌరవ ముఖ్యమంత్రి డాక్టర్ రాజశేఖరరెడ్డిగారు, వారి మంత్రి వర్గ సభ్యులు అందరూ ఒక యుద్ధప్రాతిపదికన కార్యక్రమాలు చేస్తున్నందుకు ధన్యవాదాలు తెలియజేసుకుంటూ, ఈరోజు విమానాశ్రయాల అభివృద్ధికొసం బడ్జెటులో రూ.60 కోట్లు చూపించారు. అయితే ప్రత్యేకించి హైదరాబాదు అంతర్జా తీయ విమానాశ్రయం మార్చి 16వ తేది, 2008లో ప్రారంభిస్తున్నందుకు ధన్యవాదాలు తెలియజేస్తూ మా విశాఖపట్నం జిల్లాను కూడా మరచిపోకుండా అంతర్జాతీయ స్థాయికి తీసుకురావడం కోసం స్థలాన్ని ఎంపిక చేసి దానికి తగిన గౌరవం కల్పించినందుకు మరోసారి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాం . ఓడరేవు, గంగవరం పోర్టును కూడా పూర్తి చేస్తున్నామని చెప్పి పూర్తి చేశారు. వ్యవసాయ రంగానికి ఉచిత విద్యుత్ ఇచ్చారు. పారిశ్రామిక రంగానికి గత సంవత్సరం రూ.3.70 పైసలుంటే ఈ 2007-08వ సంవత్సరంలో యూనిట్‌కు రూ.3.56 పైసలకు తగ్గించారు. దానికి అభినందిస్తూ, అదే విధంగా ఈరోజు విద్య ద్వారానే మనం అభివృద్ధిని సాధించగలం . అటువంటి విద్యను అందించి విద్యార్థులకు కంప్యూటర్ ఎడ్యుకేషన్ కొరకు కొంత బడ్జెటును కేటాయించడం జరిగింది. కాని ఆ కంప్యూటర్లను ఉపయోగించాలన్నా, పాఠశాలల్లో చక్కని సదుపాయాలను కల్పించాలన్నా ఒక గంట ఎక్స్‌ట్రా క్లాసులు విద్యార్థులకు చెప్పాలన్నా కరెంటు అనేది చాలా ముఖ్యం . కాని కరెం టు బిల్లులు కట్టలేక, ఈ ఇస్తున్నటువంటి నిధులు అన్ని కూడా వినియోగించుకోలేని పరిస్థితిలో మా పాఠశాలలు వున్నాయి. దయచేసి పాఠశాలకు కూడా ఉచిత విద్యుత్ ఇచ్చే సౌకర్యం ఏమన్నా వుంటే ఈ బడ్జెటులో కేటాయించే అవకాశం వుంటే పునరాలోచన చేయాలని చెప్పి హృదయపూర్వకంగా నేను కోరుతున్నాను. ఆరోగ్య శ్రీ పథకం, 108, 104 పథకాల ద్వారా మంచి వైద్యాన్ని పేద ప్రజలకు అందిస్తున్నారు . అయితే అదే విధంగా ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మికులు కూడా రాష్ట్రంలో మధ్యతరగతి కుటుంబాలు చాలా మంది వున్నారు. వారి పట్ల కూడా హెల్త్ కార్డులు ఏమన్నా ఇష్యూ చేసి, కష్టమైనటువంటి జబ్బులు వచ్చినపుడు ఏదైతే మెడికల్ రీ ఎంబర్స్‌మెంటు క్రింద రెండు లక్షల రూపాయల గ్రాంటును మనం ఇస్తున్నామో, దానికి తక్షణమే బిల్లులు పెట్టడం లేకుండా కష్టము వచ్చినపుడే ఉపయోగపడే విధంగా ఏమన్నాసరే మనం arrangements చేసినట్లయితే బడ్జెటుకు భారం కాకుండా మనకు ఉపయోగపడే అవకాశం

వుంటుంది కాబట్టి ఆ దిశగా కూడా రైతులను ఆదుకుంటున్నారు. అదే విధంగా పేద ప్రజలను కూడా ఆదుకుంటూ వున్నారు. తెల్ల కార్డు హోల్డర్స్‌ను ఆదుకుంటూ వున్నారు. మీకు సేవ చేస్తున్నట్టి ఉద్యోగ, ఉపాధ్యా యయ, కార్మికులనుకూడా ఈ వైద్య సేవలోకితీసుకురావాలి. వారు ఆరోగ్యంగా వుంటేనే ఎవరమైనా ఏదైనా చేయగల్గుతాము కాబట్టి దానికి ఆత్యంత ప్రాథాన్యత కల్పించవలిసిందిగా కోరుతున్నాను.

సా. 6.00

రైతులను ఆదుకుంటున్నారు. పేదలను ఆదుకుంటున్నారు. తెల్లకార్డుహోల్డర్సుని ఆదు కుంటున్నారు. మీ కింద పని చేస్తున్న ఉద్యోగ, ఉపాధ్యాయ వర్గాలను వైద్య సేవల కిందకు తీసుకు వచ్చి, ఆర్యోగ్యం ఉంటేనే ఏమైనా చేయగలుగుతారు కాబట్టి, అది అత్యంత ప్రాధాన్యత కలిగినది కాబట్టి, ఆ వసతి కల్పించవలసిందిగా నేను హృదయపూర్వకంగా కోరుకుంటున్నాను.

ఎడ్యుకేషను గురించి రెండు విషయాలు. ప్రతిభా ఆవార్డు కింద 10వ క్లాసు, ఇంటర్మీడియె ట్‌లో ఇస్తున్నారు. అయితే ఈ అవార్డుకు ఆదాయం తక్కువ ఉంటేనే దానిని ప్రకటిస్తున్నారు. కాని ప్రతిభను ఇన్‌కంతో ముడి పెట్టకుండా, మెరిట్‌కు ప్రాధాన్యత నిస్తూ, ఆ పిల్లవాడి తల్లిదండ్రులు ఐఎఎస్ అయినా, ఐపిఎస్ అయినా వారికి అవార్డు అందించాలని హృదయపూర్వకంగా కోరుకుంటున్నాను.

చేవెళ్ల నుంచి ఇచ్ఛాపురం వరకు పాదయాత్ర చేసినపుడు ముఖ్యమంత్రి గారి దృష్టికి ఏ సమ స్యలైతే వచ్చాయో వాటిని మనసులో పెట్టుకుని, దశలవారీగా అమలు చేయడానికి ఇందిరమ్మ గృహాలై తేనేం, పావలా వడ్డీ ఋణాలైతేనేం, రాజీవ్ ఆరోగ్యశ్రీ, ఉద్యోగశ్రీ, కేంద్ర భూ పంపిణీ, గ్రామీణ ఉపాధి కల్పన పథకం, జలయజ్ఞం, ఆశ పథకం ద్వారా అందరి మన్ననలూ పొందుతూ చేస్తున్నారు. అయితే నేనొక సూచన చేయదలచుకున్నాను. ఒక దేశంలో యాజమాన్యం కార్మికుల పట్ల నిరాశతో, వారి అవస రాలు తీర్చలేదని అత్యధిక ప్రొడక్షను చేసి వారి నిరశనను తెలియజేశారు. ఆ విధంగా చేయడం వల్ల యాజమాన్యం దిగివచ్చి వారి అవసరాలు తీర్చడం జరిగింది. అభివృద్ధి పథంలో పోవడం గురించి మన ముఖ్యమంత్రి గారు చెబుతున్నారు. అభివృద్ధి చేయడానికి ఏ అంశాలు ఉండాలో మనం అందరం ఆలోచించి, ఫలానావి మేము చేయలేకపోతున్నామని చూపిస్తే, చక్కగా మరి గౌరవం ఉంటుందని నేను మనవి చేసుకుంటూ నాకీ అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలియజేసు కుంటున్నాను.

శ్రీ ఎ. రేవంత్ రెడ్డి : అధ్యక్షా, లేటుగా నాకు అవకాశం ఇచ్చినా, లేటెస్టుగా నాలుగు విష యాలు మాట్లాడటానికి నాకు అవకాశం ఇవ్వాలి అధ్యక్షా. సభలో లక్ష కోట్లకు పైగా బడ్జెటును ప్రతిపా దించడం జరిగింది. విత్తమంత్రి గారి ఈ లక్ష కోట్ల ప్రతిపాదన చూస్తే మంత్రి గారి ప్రతిపాదన కోట దాటింది అధ్యక్షా. పనులు మాత్రం పిల్ల కాలవలు కూడా దాటలేదు. ఈ ప్రభుత్వం అధికారంలోకి రాక ముందు మేము అధికారంలోకి వస్తే సాగు నీటిని , త్రాగు నీటిని ఇచ్చి రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలోకి తీసుకువెడతామని చెప్పడం జరిగింది. ఆనాడు వారు చెప్పిన మాటలు ప్రజలు నమ్మి, వారి పార్టీకి పట్టం కట్టడం జరిగింది. అయితే ప్రభుత్వం మొదటి రోజున ప్రమాణ స్వీకారం చేసిన రోజున ముఖ్య మంత్రి గారు ఈ రాష్ట్రంలో 26 ప్రాజెక్టులను చేపట్టి, దానిలో 8 ప్రాజెక్టులను 2 సంవత్సరాలలో పూర్తి

చేసి 16.5 లక్షల ఎకరాలకు నీళ్లిస్తామని, మిగతా 18 ప్రాజెక్టులను పూర్తి చేసి 50 లక్షల ఎకరాలకు రూ.46 వేల కోట్లతో నీరిస్తామని అన్నారు. ఈ రోజు ఇప్పటి వరకూ ఈ ప్రభుత్వం 4 సంవత్సరాలైంది అధికారంలోకి వచ్చి. ఈ 4 సంవత్సరాలలో గత బడ్జెటులో రోశయ్య గారు మాట్లాడుతూ ఇప్పటివ రకూ 12 లక్షల ఎకరాలకు నీళ్లిచ్చాము. ఇప్పటి నుంచి ప్రతి సంవత్సరం 12 లక్షల ఎకరాలకు నీళ్లిస్తా మని బడ్జెట్ ప్రసంగంలో చెప్పారు. కాని ఈ సంవత్సరం మళ్లీ చెబుతూ ప్రభుత్వం చెప్పింది. ఇప్పటి వరకూ 14 లక్షల 25 వేల ఎకరాలకు మాత్రమే నీళ్లిచ్చారు. గత బడ్జెటులో రోశయ్య గారు ఆ రోజు చెప్పిన లక్ష్యాలను చేరుకోలేదు. అదే కాకుండా ఈ ప్రభుత్వం 2009 మార్చి లోపల 16 లక్షల చిల్లర ఎకరాలకు నీళ్లిచ్చి, మొత్తం 30 లక్షల ఎకరాలకు 2009 మార్చి లోపల నీళ్లస్తామని చెప్పడం జరిగింది. నేను ఒకటే అడుగుతున్నాను సూటిగా, ఈ ప్రభుత్వాన్ని. రూ.1 లక్షా 30 వేల కోట్లతో కోటి ఎకరాలకు నీళ్లిస్తామని చెప్పిన ఈ ప్రభుత్వం స్పష్టంగా చేతులెత్తేసింది. దీన్ని ప్రజలు గమనిస్తున్నారు. ప్రతి పక్షాలు, పత్రికలూ అందరూ గమనిస్తున్నారు. ఈ ప్రభుత్వం వాళ్లు నిర్ణయించుకున్న దశ, దిశ, నిర్దే శం ఏమీ లేకుండా సాగునీటి ప్రాజెక్టులను నిర్లక్ష్యం చేసి, కోటి ఎకరాలకు నీళ్లిస్తామని చెప్పి, నీళ్లిచ్చే పరి స్థితిలో లేరు అధ్యక్షా. మేము 30 లక్షల ఎకరాలకు మాత్రమే నీళ్లివ్వగలుగుతామని ఈ ప్రభుత్వం స్పష్టంగా బడ్జెటు ప్రసంగంలో ఒప్పుకోవడం జరిగింది. నేను అడుగుతున్నాను, ఈ ప్రభుత్వం దశ, దిశ, నిర్దేశం ఉంటే ఎందుకు వాళ్లు నిర్ణయించుకున్న గమ్యాన్ని చేరుకోలేకపోతున్నారు ఒకసారి ఆలో చించాలి.

ఈ ప్రభుత్వంలో కొందరు సభ్యులు గత మా ప్రభుత్వం గురించి చెప్పారు. ఇంకుడు గుంతలు, నీరు, మీరు అంటూ మాట్లాడేరు. ఎస్. మేము నీరు, మీరు కార్యక్రమం చేపట్టేము. దాన్ని గురించి కార్యక్రమాలు చేశాము. కాని ఈ ప్రభుత్వం ఏం చేసింది? నీరు, బారు చేసింది రాష్ట్రాన్ని. ఎక్సైజు సొమ్ముతో నడిపించాలనుకుంటోంది. అందుకే నీరు, బీరు చేసింది. దశ, దిశ, నిర్దే శించుకోవలసిన అవసరం ఈ ప్రభుత్వం మీద ఉంది.

ఇక లిఫ్ట్ ఇరిగేషన్ స్కీముల గురించి. ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చేక ఈ నాలుగేళ్లలో 74 ఇరిగేషను ప్రాజెక్టులకు పునాది రాళ్లు వేయడం జరిగింది అధ్యక్షా. వీటిలో 23 లిఫ్ట్ ఇరిగేషను ప్రాజె క్టులు. వీటిలో అత్యధికంగా తెలంగాణా ప్రాంతంలోనే ఉన్నాయి. కాని ఈ రోజు ఈ తెలంగాణా ప్రాంతానికి లిఫ్ట్ ఇరిగేషను ద్వారా నీళ్లిచ్చే పరిస్థితిలో లేదు. తెలంగాణా ప్రాంతం వారికి, ప్రజలకు ఎత్తి పోతలు అంటే, తాగుడు వల్ల ఎత్తడం, పొయ్యడం తప్ప ఈ ప్రభుత్వం చేసింది ఏమీ లేదు. తాగితే మందు తాగండి, లేకపోతే విషపురుగుల మందు తాగండి అంటూ రాష్ట్ర ప్రజలను వీరిని ఆత్మహత్యల వైపు ఉసి కొలుపుతున్నారు. ఇక 23 లిఫ్ట్ ఇరిగేషను ప్రాజెక్టులకు 6,407 మెగావాట్ల విద్యుత్తు అవసరం ఉంది. ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చేక విద్యుత్ రంగాన్ని పూర్తి నిర్లక్ష్యం చేసింది అధ్యక్షా. మేము అధికారం నుంచి దిగిపోయే ముందు దాదాపు 11 వేల మెగావాట్లతో విద్యుత్ రంగాన్ని అప్పజె బితే, ఈ రోజు బడ్జెటు ప్రసంగంలో 12,339 మెగావాట్లు మాత్రమే ఉత్పత్తి చేస్తున్నామని ప్రభుత్వం ఒప్పుకోవడం జరిగింది.

( ట్రెజరీ బెంచీల నుంచి అభ్యంతరాలు)

వాస్తవాలు కాస్త కఠోరంగా ఉంటాయి అధ్యక్షా. చేదుగా ఉంటాయి. 12,339 మెగావాట్ల విద్యుత్తును ఉత్పత్తి చేసే పరిస్థితిలో ప్రభుత్వం ఉందని చెబుతోంది. 23 లిఫ్ట్ ఇరిగేషన్సు కోసం 6,407

మెగావాట్ల విద్యుత్ అవసరం ఉందంటే, రాష్ట్రంలో ఉత్పత్తి అయ్యే విద్యుత్తులో 53 శాతం కేవలం ఈ లిఫ్ట్ ఇరిగేషన్లకే అవసరపడుతుంది అధ్యక్షా. అంటే ఈ రాష్ట్ర ప్రజలను, రైతులను అంధకారంలోకి నెట్టి ఈ లిఫ్ట్ ఇరిగేషన్సుకి కరెంటు ఇవ్వాలని ఈ ప్రభుత్వం అనుకుంటోందా? లేకపోతే ఈ లిఫ్ట్ ఇరిగేషన్సుని నిర్వీర్యం చేసి, అవి ప్రజలకు పనికిరాకుండా చేసి, శిలా పథకాలకు నిధులిచ్చి ఈ రాష్ట్ర ప్రభుత్వం ప్రజలను మోసం చేయాలనుకుంటోందా? స్పష్టంగా చెప్పాలని కోరుతున్నాను అధ్యక్షా. ఇప్పటి వరకూ ఈ 23 ప్రాజెక్టులకు ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన మొదటి రోజున నీటికి అవసరమైన విద్యుత్తు కొరకు ప్రత్యేకంగా 4 ప్రాజెక్టులను చేపట్టి, ఈ లిఫ్ట్ ఇరిగేషన్సుకు డెడికేటెడ్ పవర్‌లైన్సును వేసి, విద్యుత్తును ఇచ్చి, సరైన పద్ధతిలో నడిపిస్తామని చెప్పడం జరిగింది. కాని ఇప్పటి వరకూ ప్రాజెక్టులను చేపట్టడం మాట దేవుడెరుగు. కనీసం ఈ ప్రాజెక్టు రిపోర్టులను ఇంతవరకూ చర్చించలేదు అధ్యక్షా. అంటే ఈ ప్రభుత్వానికి ఈ ప్రాంతం మీద, ఇక్కడి వ్యవసాయం మీద ఏ మాత్రం ప్రేమ ఉందో అర్థం చేసుకోవలసిన అవసరం ఉంది అధ్యక్షా.

రా. 6.10(psv/bvr)

(అంతరాయం)

అధ్యక్షా, ఈ ప్రభుత్వ హయాంలో ఇరిగేషన్‌లో జరిగే అవినీతి గురించి, జరుగుతున్న తప్పిదాల గురించి ప్రజలందరకు తెలుసు. ఈ ప్రభుత్వం ఒక కోటి ఎకరాలను ఎప్పటి లోపు కంప్లీట్ చేస్తారు. ఎంత బడ్జెటుతో కంప్లీట్ చేసారు? రూ.46 కోట్లతో మొదలైన ఇరిగేషన్ బడ్జెట్ ఒక లక్షా 35 వేలకోట్లకు పెరిగింది. దాదాపు మూడున్నర టైమ్స్ పెరిగింది. ఇంకా ఎంత పర్సంటేజీ పెరుగుతుందో చెప్పాలి. ముఖ్యమంత్రిగారు సభలో మాట్లాడుతూ చెప్పిన ఏ ఇరిగేషన్ ప్రాజెక్టు within the time complete కాలేదు. రేట్లు పెరుగుతున్నాయి. వారి సమయం పెరిగింది. మమ్మల్ని మీరు తప్పు పడితే ఎట్లా. within the time లో పూర్తి చేస్తానని చెప్పి, వాటిని పూర్తి చేయడానికి గాను ఇ.పి.సి. విధానాన్ని తీసుకు వచ్చామని ముఖ్యమంత్రిగారు చెప్పారు. ఈ రోజు అదే ముఖ్యమంత్రి గారు, గతంలో జరిగిన తప్పిదాలను చూపించి తన తప్పుల నుండి తప్పించుకోవాలని చూస్తున్నారు. గతంలో జరిగిన తప్పిదాలను చూసుకొని, అవే తప్పులు మళ్లీ చేయకుండా సరిచేసుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వం పై ఉంది. మేము ప్రాంతీయ తత్వాలను పోగొట్టడానికే ఒక సంఘాన్ని ఏర్పాటు చేస్తామని ఈ ప్రభుత్వం చెపుతోంది. ఆ సంఘం ద్వారా అందర్ని సమానంగా చూసుకొంటామని చెప్పారు. ముఖ్యమంత్రి గారు తెలంగాణా ప్రాంతంలో 51% నిధులు కేటాయించి తెలంగాతా ప్రాంతాన్ని అభివృద్ధి చేస్తామని చెప్పారు. తెలంగాణా ప్రాంతం కోసం ప్రత్యేకంగా ఎన్ని నిధులను ముఖ్యమంత్రి గారు జిల్లాల వారిగా కేటాయించారో చెప్పాలని కోరుతున్నాను. వారు ఈ విషయం చెపితే నేను సంతోషిస్తాను. ఈ రోజు కడప జిల్లాలో ఉన్న పాపులేషన్ ఎంత. ముఖ్యమంత్రి గారు కడప జిల్లాకి కేటాయించింది ఎంత? అక్కడ జరిగిన అభివృద్ధి ఎంత? మిగతా జిల్లాలో జరిగిన అభివృద్ధి విషయాలను కూడా ముఖ్యమంత్రి గారు సభకు చెప్పి ఉంటే ముఖ్యమంత్రి గారి నిజాయితీని, సమర్థతను తప్పకుండా అభినందించేవాడిని. తెలంగాణా ప్రాంతానికి 51శాతం నిధులు కేటాయించామని చెప్పుకొనే ముఖ్యమంత్రి గారు ఆ నిధుల్లో ఈ ప్రాంతానికి ఎంత ఖర్చు చేశారో చెపితే బాగుండేంది. ఒక ప్రక్క ప్రాంతీయ వర్గ వైషమ్యాలు వద్దని, అన్ని ప్రాంతాలు కలిసే ఉండాలని చెపుతూ, ఆ విధంగానే అభివృద్ధి సాధించాలని చెప్పే ముఖ్యమంత్రి గారు, తెలంగాణా ప్రాంతానికి 51 శాతం నిధులు కేటాయించాల్సిన అవసరం ఎందుకు వచ్చిందని అడుగుతున్నాను.

(అంతరాయం)

శ్రీమతి మజ్జి శారద : ముఖ్యమంత్రి గారు సభలో లేరు.ఆయనపై అలా మాట్లాడవచ్చా.

శ్రీ ఏ. రేవంత్‌రెడ్డి : ఈ సభకు సమాధానం చెప్పాల్సింది ముఖ్యమంత్రి గారు.

(అంతరాయం)

ఈ ప్రభుత్వం ఉపాధి హామీ పథకం గురించి చెపుతోంది. ఇది అమల్లోకి తెచ్చే ముందు నిజంగానే ఉపాధి హామీ పథకం అనుకొన్నాము. కానీ అమల్లోకి వచ్చిన తరువాత హామీలు మాత్రం ప్రజలకు, ఉపాధి మాత్రం కాంగ్రేస్ నాయకులకు అయిపోయింది. ఇది ఎంత వరకు సమంజసమో ముఖ్య మంత్రి గారే ఆలోచించాలి. ఇప్పటికే రెండు వేల కోట్లు ఖర్చు చేశామని చెప్పారు. ఈ సొమ్ముతో చేసిన అభివృద్ధి ఎక్కడైనా ఆనావాళ్లు కనిపిస్తే ఈ ప్రభుత్వం చూపాలని, వారు చూపిస్తే, నేను ఎప్పుడూ ఈ ప్రభుత్వంపై ఆరోపణలు చేయను. ఉపాధి హామీ పథకంలో ఒక కూలీకి కనీసం రూ.80ల కూలీ ఇస్తామని చెపుతున్నారు. కానీ ఆ కూలీలపై ఫీల్డ్ అసిస్టెంట్స్, సూపర్‌వైజ్ చేసే వ్యక్తిని నియమిస్తుంది. అతన్ని ఫీల్డ్ అసిస్టెంట్ అంటారు. ఆ ఫీల్డ్ అసిస్టెంట్‌కి ఇచ్చేది రూ.30లు. అంటే ఈ పథకం అమలు తీరు గానీ ప్రభుత్వ తీరు గానీ, పని చేసే కూలీకి రూ.80లు ఇస్తూ, ఫీల్డ్ అసిస్టెంట్ సైకిల్‌పై ఇంటింటికి వెళ్లి, కూలీలను ఫలానా దగ్గర పని ఉందని చెప్పి, అక్కడ పని చేయించి, చేయించిన పని వివరాలు మండల హెడ్ క్వార్టర్స్ కి వెళ్లి కంప్యూటర్స్‌లో ఎంట్రీ చేయించి ఇవన్నీ చేయించడానికి పదవ తరగతి, ఇంటర్మీడియట్ విద్యార్హత కల్గిన ఫీల్డ్ అసిస్టెంట్‌కి ఇచ్చేది కేవలం రూ. 30లు. అంటే ఒక కూలీకి ఇస్తున్న దాంట్లో 1/3 శాతం కుడా ప్రభుత్వం వీరికి కేటాయించడం లేదంటే ఈ పథకం ఏ విధంగా ఉందో అర్థం చేసుకోవచ్చు.

(మిస్టర్ డెప్యూటీ ఛైర్మన్ అధ్యక్ష స్థానంలో ఉన్నారు)

ఈ రాష్ట్రం 71 ఎస్.ఇ.జడ్.లకు అనుమతి ఇచ్చింది. ఈ స్పెషల్ ఎకనామిక్ జోన్స్ ఎట్లా ఉన్నాయంటే super exploitation zones అయిపోయాయి. ఎక్కడైతే ఈ ఎస్.ఇ.జడ్.లు ప్రకటించారో అక్కడ ఈ నాయకుల బంధువులు, నాయకులు వారికి సంబంధించిన వారు, లేదా అధికారులు, రైతులకు నోటీసులు ఇచ్చి, బెదిరించి వారి ఆస్థులను కొట్టేస్తున్నారు. ఇవి సూపర్ ఎక్స్‌ప్లాయిటేషన్ జోన్స్ అయిపోయాయి. ఈ స్పెషల్ ఎకనామిక్ జోన్స్‌కి మేము వ్యతిరేకం కాదు. రాష్ట్రం పారిశ్రామికంగా అభివృద్ధి చెందాలి. కానీ ఆ నోటీసుల ద్వారా ఎక్స్‌ప్లాయిటేషన్ తగ్గించాలి. జడ్చర్ల దగ్గర వెయ్యి ఎకరాల్లో శ్రీ ఫార్మా అనే ఎస్.ఇ.జడ్ ఉంది. ఇందిరమ్మ తల్లి చచ్చి స్వర్గాన ఉన్నట్లు ఉంది. ఆ తల్లి పేదలకు కేటాయించిన భూమిని ఈనాడు ఈ రాజా వారు ఆ భూములను గుంజుకొని రైతుల కడుపు కొట్టారు. వారు ఆత్మహత్యలు చేసుకొన్నారు. వీరికి ఇచ్చిన కాంపెన్సేషన్ రూ. 18వేలు. దీంట్లో తొమ్మిది వేల రూపాయలు మూడు రంగుల కండువా వేసుకొన్న వారు కమీషన్స్ తీసుకొన్నారు. అంటే ప్రభుత్వం .....

మిస్టర్ డెప్యూటీ ఛైర్మన్ : మూడు రంగుల జండా కండువా వేసుకొంటారు.

శ్రీ ఏ. రేవంత్‌రెడ్డి : అధ్యక్షా, తొమ్మిది వేల రూపాయలు ప్రజల దగ్గర తీసుకొని ప్రజల ఆస్థిని ఈ ప్రభుత్వం రూ.20 లక్షలకు మినిమం ఎకరానికి ప్రైవేటు కంపెనీలకు అలాట్‌మెంట్‌కి ఇస్తున్నది. దయార్ద్ర హృదయం, మానవీయ కోణం ఉన్న ముఖ్యమంత్రి గారు ప్రభుత్వం అమ్ముకొన్న సొమ్ములో

50శాతమైనా ఆ ప్రజలకు ఇవ్వక పోతే ఈ ఎస్.ఇ.జడ్‌లు ఎవరికోసం, ఎవర్ని బాగుచేయడానికని అడుగుతున్నాను. ఈ విషయమై అలోచించాలని కోరుతున్నాను. ఇందిరమ్మ ఇళ్లు కట్టి ప్రజలకు ఇవ్వడం విషయంలో అభినందిస్తున్నాను. కానీ ఆ ఇళ్లకు ఈ ప్రభుత్వం మూడు రంగులు వేసింది. ఆనాడు నిజంగా స్వాతంత్ర్య పోరాటం అయిన తరువాత, నిజంగా ఈ మూడు రంగులను ఎవరూ వినియోగించుకోరాదని చట్టాని తెచ్చి ఉంటే నిజంగా ఈ దేశాన్ని కాపాడిన వారమయ్యేవాళ్లం.

మిస్టర్ డెప్యూటీ ఛైర్మన్ : మూడు రంగులు వేస్తారు. మూడు రంగుల పంచె కట్టే వారు ఉన్నారు. నేనూ ఉన్నాను.

శ్రీ ఏ. రేవంత్ రెడ్డి : అధ్యక్షా, మూడు రంగుల జండా గురించి మాట్లాడడం లేదు, మూడు రంగుల జండా క్రింద రాజకీయంచేసి, ప్రజలను తప్పుదారి పట్టించే వారి గురించి నేను మాట్లాడుతున్నాను. ప్రభుత్వ పథకాలను పెట్టినప్పుడు ప్రభుత్వ పేర్లతో నడపాలి. మీకు అభిమానం ఉంటే పేరు పెట్టుకొన్నారు కాదనడం లేదు. రాజీవ్ విద్యా మిషన్ విషయానికి వస్తే, అయిపోయింది ముగిస్తున్నాను.

సా.6.20

రెండే పాయింట్సు ఉన్నాయి. ప్రభుత్వం ఈ రోజు ఆరోగ్యశ్రీ పథకం గురించి చెబుతున్నది. నేను పథకాన్ని తప్పు పట్టడం లేదు. పథకం బాగుండవచ్చు. కాని పథకం అమలు, దాని ఉద్దేశ్యం, నిర్దేశం గురించి ఆలోచన చేయాలి. ఈనాడు ముఖ్యమంత్రి గారి రిలీఫ్ ఫండు ద్వారా కార్పొరేట్ హాస్పిటల్లో వైద్యం చేయించుకున్నా ఆ కార్పొరేట్ హాస్పిటల్సుకు ముఖ్యమంత్రి నిధుల నుంచి నిధులు కేటాయించవలసి వుంది. ఈ రోజు ఇన్సూరెన్సు కంపెనీల అవసరం ఏం వచ్చింది అధ్యక్షా? కేవలం ఇన్సూరెన్సు కంపెనీలను బ్రతికించడం కోసం ఈ ఆరోగ్యశ్రీ పథకాన్ని తీసుకువచ్చారు. ఇప్పటి వరకూ ప్రభుత్వం ఆరోగ్యశ్రీ పథకం కొరకు ఇన్సూరెన్సు కంపెనీలకు కట్టిన మొత్తం ఎంత? ఇప్పటి వరకూ వైద్యం చేయించుకున్న పేషెంట్సు సంఖ్య ఎంత? వాళ్లకు కేటాయించిన నిధులు ఎన్ని అనేదానిని గురించి ఆలోచించవలసిన అవసరం ఉంది. ఈనాడు ప్రభుత్వానికి నిజంగా పేదల మీద గాని ప్రేమ ఉంటే ప్రైమరీ హెల్తు సెంటర్సుకు నిధులను కేటాయించాలి. దానిని బందు చేసి, ఇన్సూరెన్సు కంపెనీలకు డబ్బు కడుతున్నారు. ఇవన్నీ చూస్తూ వుంటే, పాలిచ్చే పాడి ఆవునిచ్చి, కుళ్లబొడిచే ఆబోతును తెచ్చుకున్నట్టుంది. ఈ రోజు ఈ ప్రైమరీ హెల్తు సెంటర్సును అన్నింటినీ పాడు చేసి, ఇన్సూరెన్సు కంపెనీలకు డబ్బు కడుతున్నట్టుంది.

ఇక ఆఖరుది రాజీవ్ విద్యా మిషన్. మొన్నటి వరకూ దాని పేరు సర్వశిక్షా అభియాన్. దానిలో స్కాం జరిగింది. అది సరస శిక్షా అభియాన్ అయిపోయిందని ప్రజలందరూ అనుకుంటూ వుంటే, ఈ పేరు ప్రజలలో వుంటే ఇంకా అవినీతి ప్రజలకు తెలుస్తుందని దాని పేరు మార్చడం జరిగింది. రాజీవ్ విద్యా మిషన్‌కు కేంద్రం నుంచి 2007-08 కోసం రూ. 1244 కోట్లు విడుదల అయితే, ఇప్పటి వరకూ రాష్ట్ర ప్రభుత్వం తెచ్చుకున్నది కేవలం రూ. 150 కోట్లు మాత్రమే. అంటే పేద విద్యార్థుల ప్రాణాలను, చదువులను పణంగా పెట్టి ఈ రోజు ముఖ్యమంత్రి గారు సర్వ శిక్ష అభియాన్‌లోని అవినీతి పరులను కాపాడే పరిస్థితి వచ్చింది. ఈ పరిస్థితిని చూసి ఈనాడు మనమందరం సిగ్గుతో

తల వంచుకునే పరిస్థితి వచ్చింది. చుట్టూ ఉండే నలుగురిని కాపాడే పద్ధతి కాకుండా వేల మంది విద్యావంతులను, వారి యొక్క భవిష్యత్తును కాపాడ వలసిన రాజీవ్ విద్యా మిషన్ కేంద్రం నుంచి వచ్చిన రూ. 1244 కోట్లు రాబట్టి, ఈ రాష్ట్రాన్ని అభివృద్ధి చేయాల్సిన బాధ్యత ముఖ్యమంత్రి గారి మీద ఉంది.

చివరిది, యూనివర్సిటీల గురించి. ముఖ్యమంత్రి గారు ఒక మాట చెప్పారు. నా హయాములో ప్రతి జిల్లాకు ఒక మెడికల్ కాలేజి, ఒక యూనివర్సిటీ ఇస్తున్నానని చెప్పారు. మేము మీ ద్వారా ముఖ్యమంత్రి గారిని కోరుకునేది ఒకటే అధ్యక్షా. ఆయన దాదాపు 25 సంవత్సరాల రాజకీయ చరిత్రలో పాలమూరు జిల్లా నుంచి రావడం, పోవడం జరిగింది అధ్యక్షా. ఈ మధ్యనే గాలిమోటార్లలో పోతున్నారు. అంతకు ముందు బస్సులోనే వెళ్లేవారు. బస్సులో వెడితే స్వాగతం పలికింది మేమే. కాని మా జిల్లాకు మొట్ట మొదట శాంక్షను అయిన యూనివర్సిటీని నల్గొండ జిల్లాకు పంపించారు. ఈ రోజు మా జిల్లాకు యూనివర్సిటీని రద్దు చేసి, రూ. 5 కోట్ల నిధులను మంజూరు చేశారు. మీరొకసారి ఆలోచన చేయండి. రూ. 5 కోట్లతో, ఎవరి కమిషన్లు వాళ్లకు ఇచ్చిన తర్వాత, యూనివర్సిటీకి కేటాయించిన స్థలంలో కాంపౌండు వాల్ కట్టడానికైనా అవి పనికివస్తాయా? ఒక్క సంవత్సరంలో ఈ ముఖ్యమంత్రి గారు వందల కోట్లు కేటాయించి, కడప జిల్లాను అభివృద్ధి చేసుకుంటున్నారు. మా జిల్లాకు కేటాయించిన యూనివర్సిటీని ఎందుకు నల్గొండ జిల్లాకు తరలించారు?

ఈ రాష్ట్రంలో స్టేట్‌లెవెల్ యూనివర్సిటీలు 11 ఉన్నాయి. తెలంగాణాకు 42 శాతం వైస్ ఛాన్సలర్సును ఇవ్వాలి. కాని ఈ ప్రభుత్వం ముఖ్యమంత్రి గారి నిర్లక్ష్యం వల్లనో, లేకపోతే అధికారులు పట్టించిన తప్పు దోవ వల్లనో ఈ రోజు 10 యూనివర్సిటీలకు వైస్ ఛాన్సలర్సు ఉంటే, తెలంగాణాకు 4 వి.సి.లు రావలసిన పరిస్థితి స్పష్టంగా ఉంటే, నిన్న కాక మొన్న ఒక్క వి.సి. ని మాత్రమే వేశారు. మిగతావన్నీ ఇతర ప్రాంతాల వారిని ఫిలప్ చేశారు. ఈ విధంగా ముఖ్యమంత్రి గారి ప్రవర్తన ఉంటే, ప్రాంతీయ తత్వాలు అభివృద్ధి కాకుండా ఎలా వుంటాయి? కాబట్టి ముఖ్యమంత్రి గారు మాకు ఇంకో యూనివర్సిటీలో వేకెన్సీ ఉంది. దానికైనా కనీసం తెలంగాణా ప్రాంతం వారిని వి.సి.గా పోస్టు చేయాలి. తెలంగాణా ప్రజల ఘోషను అర్థం చేసుకోవలసిన అవసరం ఉంది. మేము న్యాయంగా రావలసిన వాటా గురించి మట్లాడుతున్నాము. మా ప్రాంతానికి న్యాయంగా 5 వైస్ ఛాన్సలర్ల పోస్టులు రావలసి ఉంది. 42% వేకెన్సీ పోస్టులు గైడ్‌లైన్సు ప్రకారం సెలక్టు చేయాలి. కాని ఈ గైడ్‌లైన్సును ఈ ప్రభుత్వం ఒక్కసారి కూడా అమలు చేయలేదు. తుంగలోకి తొక్కారు. వాటిని సరిదిద్దవలసిన అవసరం ముఖ్యమంత్రిపై ఉంది.

ఇటీవల ఒక గ్రామానికి చెందిన ఒక రైతు ఏదో పురుగుల మందు కొనుక్కుందామని సిటీకి వచ్చాడు. ఈ మధ్య గ్రామాలలో వర్షాలు బాగా కురిశాయి. దేవుడి దయ ఉండి, వ్యవసాయం చేసుకుందాం అని జేబులో వెయ్యి రూపాయలు పెట్టుకుని, పురుగుల మందు కొందామని సిటీకి వచ్చాడు. కొత్తగా పట్నం వచ్చాడు. వింతలు విశేషాలు అట్లా ఇట్లా చూస్తున్నాడు. ఈ లోపల ఆ జేబులో ఉన్న వెయ్యి రూపాయల నోటును ఎవరో కొట్టేశారు. రోడ్డు పక్కన కూర్చుని ఏడవటం ప్రారంభించాడు. అయ్యో, పట్నం వస్తినే, పురుగుల మందు కొనుక్కుని పోదామని, ఏంది నా పరిస్థితి

అని. అంతలో అక్కడ మూడు రంగుల ఖండువా వేసుకున్న వ్యక్తి వచ్చాడు. ఏమయ్యా, ఎందుకేడుస్తున్నావని అడిగేడు.

మిస్టర్ డెప్యూటీ ఛైర్మన్ : ప్రొవోక్ చేయడం ఎందుకు?

శ్రీ ఎ. రేవంత్ రెడ్డి : ప్రొవోక్ చేయడం కాదు అధ్యక్షా. వాస్తవం. ఎందుకయ్యా ఏడుస్తున్నావని అంటే, అయ్యా నా వెయ్యి రూపాయలు పోయాయి అని అన్నాడు. ఆ పెద్ద మనిషి అతడిని కూర్చోబెట్టి, భోజనం పెట్టించి, బస్సు కిరాయికి రూ. 50 ఇచ్చి, అతనిని పంపించాడు. ఆ రైతు ఊరికి పోయి అందరికీ చెప్పేడు. నేను హైదరాబాదు పోతే నాకిట్లా జరిగింది, ఒకాయన వచ్చిండు, నాకు భోజనం పెట్టించిండి, బస్సు కిరాయి ఇచ్చి నన్ను పంపించాడని అందరికీ చెప్పుకున్నాడు. కాని ఆ అమాయక రైతుకి తెలియంది ఒకటే. ఆ వెయ్యి రూపాయలు కొట్టేసింది ఆ పెద్ద మనిషే. ఈ రోజు ఈ ప్రభుత్వం మేము మీకు ఇళ్లు ఇస్తున్నాము, లేకపోతే మీకు రూ. 200 పెన్షను ఇస్తున్నాము అని ఏదైతే చెబుతున్నదో ఈ రోజు ఉప్పులు, పప్పులూ, స్టీలు, సిమెంటు, అన్ని రేట్లూ కూడా పెరిగిపోయాయి. రూ. 80 ఉండే సిమెంటు ఈ రోజు రూ. 250 అయింది. రూ. 12000 ఉండే స్టీలు రూ. 40,000 అయింది. రూ. 20-25 ఉండే నూనె రూ. 60 అయింది. ఈ రాష్ట్రంలో నిత్యావసర వస్తువులు అన్నిటి ధరలూ పెరిగాయి. మూడింతలు పెరిగాయి. ప్రభుత్వం ప్రజల జేబులు కొట్టి, మళ్లీ వాళ్లకు ఉచితంగా అవి చేస్తున్నాం, ఇవి చేస్తున్నాం అంటోంది.

నేను కోరుకునేది ఒకటే. నిజంగా ప్రజల సంక్షేమం కోసం చేస్తే, ఇండైరెక్టుగా పెంచడం వల్ల స్టీలు గాని, సిమెంటు గానీ, ఉప్పులు గానీ, పప్పులు గాని ఎంత పెంచిందో ఈ ప్రభుత్వం ఒకసారి ఆలోచిస్తే, ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ పథకాలు ఎంతవరకూ అమలు చేస్తున్నదో చెబితే, ఈ ప్రభుత్వం యొక్క నిజాయితీ ప్రజలకు తెలుస్తుంది.

అధ్యక్షా, వ్యవసాయ రంగం మీద ఆధారపడే వెటర్నరీ డాక్టర్లు గాని, పశువుల సంక్షేమం గాని పట్టించుకోవలసిన అవసరం ప్రభుత్వానికి ఉంది. అయితే, ఈ రోజు రాష్ట్రంలో వెటర్నరీ డాక్టర్లు గాని, కాంపౌండర్లు గాని మొత్తం స్టాఫ్ ఎంత ఉంది? దానిలో ఉన్న వేకెన్సీలు ఎన్ని? ఈ వెటర్నరీ శాఖలో దాదాపు 52% వేకెన్సీలు ఉన్నాయి. అవి డాక్టర్లు గాని, కాంపౌండర్లు గాని, స్టాఫ్ గాని. రైతులను ఆదుకునే విధంగా వీటిని సరిదిద్దాల్సిన బాధ్యత ప్రభుత్వం మీద ఉంది.

Subject to correction, ఈ దేశంలో ఇంటర్నేషనల్ ఏర్‌పోర్టులు 12 ఉంటే, ప్రతి ఇంటర్నేషనల్ ఏర్‌పోర్టుకి ఆ ప్రాంతంలో ఉండి ఆ ప్రజానీకానికో, దేశానికో పాటుపడిన నాయకుని పేరు పెట్టాలి. లేకపోతే ఆ ప్రాంతానికి చెందిన పేరు పెట్టాలి. లేకపోతే, ఆ ప్రాంతం నుంచి పోరాటం చేసిన నాయకుని పేరు పెట్టాలి. కాని ఈ రోజు ఈ దేశం ఆర్థికంగా సరళీకృత విధానంలో ముందుకు వెళ్లడానికి గాను పెద్దలు కీర్తిశేషులు పి.వి. నరసింహారావు గారు ఈ విధానాన్ని ప్రకటిస్తూ ఒక మాట చెప్పడం జరిగింది. ఆ విషయాన్ని సభలో అందరూ మరచిపోయినట్లున్నారు. సరళీకృత విధానాలు అమలు పరచి, వాటి ఫలాలు రావాలంటే, కనీసం 10 సంవత్సరాలు పడుతుంది.

సా. 6.30

కీ.శే.పి.వి.నరసిహారావుగారి సరళీకృత విధానాలు అమలులోకి తెచ్చిన పెద్ద మనషి ఆ నాడు చెప్పిన వ్యాఖ్యలు. ప్రపంచంలోనూ, ఈ దేశంలో కూడా ప్రతి ఒక్కరూ కీర్తించే పి.వినరసింహారావుగారు ఈ ప్రాంతం నుంచి వచ్చిన వాడే. మేము కోరుకునేది అధ్యక్షా, నిజంగా అన్ని ప్రాంతాలల్లో ఆ ప్రాంత నాయకులను గాని, ఆ ప్రాంతం నుంచి పోరాటం చేసిన నాయకుల పేర్లను ఇంటర్ నేషన్ ఎయిర్ పోర్టులకు ఏవిధంగానైతే స్ఫూర్తిదాయకంగా పెట్టారో ఆవిధంగా ఇక్కడ కూడా పెట్టాలి. ఈ ప్రాంతం, ఈ తెలుగు ప్రజల కోసం పోరాటం చేసిన ఎన్.టి.రామారావుగారి పేరును పెట్టినా, ఈ దేశాన్ని అభివృద్ధిపథంలోకి నడిపిన కీ.శే.పి.వి.నరసింహారావుగారి పేరును పెట్టినా మాకు ఇబ్బంది లేకుండా ఉండేది, బాధ లేకుండా ఉండేది. నిజంగా నా మనస్సులో చాలా బాధగా ఉంది అధ్యక్షా.

MR.DEPUTY CHAIRMAN : The house is adjourned to meet again at 10.00 a.m tomorrow the 29th February, 2008.

Then the House adjourned at 6.32 p.m to meet again at 10.00 a.m on 29.02.2008.

- - - - -